భర్తృహరి సుభాషితము

SL NO. 510

13470

ఉపోద్ఘాతము

"విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం।
నహి......విజానాతి...............॥

పాఠకమహాశయులారా!

భారతదేశ మంతటిలోను తెనుఁగుదేశము ఆధ్యాత్మికప్రభా భాగ్యమున నితోధికముగ తులతూగుచున్నదని పలువురు చరిత్రకారులు వ్రాసియున్నారు. దానికిఁ బ్రధానకారణ మాదినుండియు నాంధ్రదేశము నైతిక ప్రజ్ఞయందు విఖ్యాతిని గడించుటయే రాజకీయవాతావరణ మొకప్రక్క వివిధరీతుల ప్రణాళికాభేదములతో నాట్యమాడుచున్నను భక్తి పారతంత్ర్యము నాంధ్రులు మరవలేదు. ఆధ్యాత్మిక ప్రభానిలయంబులగు ననేకోద్గ్రంథములు మాతృభాషయందు జనించి పలువురు పండిత ప్రకాండుల మూలమున నాంధ్రమున వెలువడి యాంధ్రుల తరింపఁజేసినవి. అట్టివానిలో నీభర్తృహరిసుభాషిత[illegible]ను స్థానము వహించుననుట సాహసము కానేరదు. మరియు సుభాషితమగ్రి సాంప్రదాయములనే గాక వివిధ శృంగారరీతుల నిర్విఘ్నముగ కవల నైతిక వైరాగ్యపుటాలవాలముగఁ జేసి యాగ్ర[illegible]డు. [illegible]ందు బొందుపరచి హరియొక్క ప్రజ్ఞాపాండిత్యవిశేషము ___ గ్రంథమును రచియించినభర్తృహరులు. ఈతని మాతృభాషా[illegible]ము నుగ్గడింప సామాన్యులన న కనుపదించిన లత్[illegible] మాతృకకు విలువ దగ్గకుండ నాంధ్రము దానికి తాత్పర్య[illegible] శ్రీశాదికవీంద్రుల ప్రజ్ఞాబాహుళ్య మనంతమే. ఇట్టి వచ్చునా ఈ దిక్ష్యమును వ్రాయబూనుట నావంటివానికి సాహసమన నెచ్చిరాదు. కాని గ్రంథపఠనోత్సుకత యందలి వాత్సల్యమే దీనికి హేతువు.

ఇట్లు,
వ్యాఖ్యాత.

విషయసూచిక

నీతిశతకము.

శృంగారశతకము.

వైరాగ్యశతకము.

పుష్పగిరి తిమ్మకవి నీతిశతకములోని పద్యములు.

శ్రీ

భర్తృహరి సుభాషితము.

పద్యతాత్పర్యసహిత శతకత్రయము.

— అవతారిక —

మహాత్ముండును అఖిలార్థవేదియునగు భర్తృహరియను యోగి పుంగవుండు లోకవ్యవహారంబుల నెఱింగి పరమదయాళుండై లోకానుగ్రహేచ్ఛతో నీతి శృంగార వైరాగ్య రూపంబుల వర్ణించు సుభాషిత త్రిశతి యనునొక ప్రబంధమును రచింపబూని యది నిర్విఘ్నముగ గొనసాగుటకు తొల్త మంగళాచరణము చేయుచున్నాడు.

—మంగళా చరణము—

శ్లో. దిక్కాలాద్యన వచ్ఛిన్నా నన్త చిన్మాత్రమూర్తయే
స్వానుభూత్యేకమానాయ నమశ్శాన్తాయ తేజసే.

క. అచ్ఛము దిక్కాలాద్యన
వచ్ఛిన్నానంతచిద్ధ్రు ♦ వఘనంబు నిజ
స్వచ్ఛానుభూతి మానము
సచ్ఛాంతము తేజమే న ♦ జస్రముఁ దలతున్.

భర్తృహరిసుభాషితము.

తా. కాలము దిశలు మొదలగువాని కపరిచితంబును స్వానుభవమువలననే తెలియఁదగినదై శాంతస్వరూపంబగు పరంజ్యోతి రూపంబున కేను నమస్కారము చేయుచున్నాను.

అవతారిక. గ్రంథకర్త తాను రచింపబోవు శతకత్రయంబందు మొదట నీతిశతకముఁ జెప్పుచున్నాడు. అందున తొలుత మూర్ఖపద్ధతిని గైకొని వర్ణించు చున్నాడు.

నీతిశతకము.

మూర్ఖపద్ధతి

శ్లో. బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవ స్మయ దూషితాః॥
అబోధోప హతాశ్చాన్యే జీర్ణమంగే సుభాషితం.

తే. గీ. బోద్ధలగువారు మత్సర ♦ పూర్ణమతులు
ప్రబలగర్వవిదూషితుల్ ♦ ప్రభువులెన్న
నితరమనుజు లబోధోప ♦ హతులు గాన
భావమున జీర్ణ మయ్యె సు ♦ భాషితంబు. 2

తా. విద్వాంసులు నే చెప్పుమాట మంచి దని యెఱింగియు అసూయచే దాని నంగీకరింపరు. ఇఁక ప్రభువులన్నో గర్వాంధులై నా మాట వినరు ఇఁక నితర జనులకు నే చెప్పునది వినతగిన యర్హత లేదు. కావున సుభాషితము (మంచిమాట) భావమందే అణగి యున్నది. ఐనను ఎటులనో చెప్పెదను.

శ్లో. అజ్ఞ స్సుఖ మారాధ్య స్సుఖతర మారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రంజయతి. 3

క. తెలియని మనుజుని
దెలుపందగు సుఖతరముగఁ ♦ దెలుపగ వచ్చుం
దెలిసినవానిం దెలిసియు
దెలియని నరు దెల్ప బ్రహ్మ ♦ దేవునివశమే. 3

తా. ఏమియు జ్ఞానములేని వాని కేవిషయమైన సుఖముగాఁ దెలియజేయవచ్చును. జ్ఞానము కలవానికి సుఖతరముగా తెలియ జేయవచ్చును కాని కొంత తెలిసియుఁ గొంత తెలియకయు మెలగువాని కేవిషయమైన బ్రహ్మగూడ బోధింపఁజాలడు. ఇతరు లసలే తెలుపలేరు.

శ్లో. ప్రసహ్య మణి ముద్ధరే న్మకరవక్త్రదంష్ట్రాన్తరాత్
సముద్ర మపి సంతరే త్ప్రచలదూర్మిమాలాకులం
భుజంగ మపి కోపితం శిరసి పుష్పవ ద్ధారయేత్
న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్. 4

చ. మకరముఖాంతరస్థ మగు ♦ మానికముం బెకలింపవచ్చుఁ బా
యక చలదూర్మికానికర ♦ మైనమహోదధి దాటవచ్చు మ
స్తకమునఁ బూవుదండవలె ♦ సర్పము నైన భరింపవచ్చు మ
చ్చిక ఘటియింప మూర్ఖజన ♦ చిత్తముఁ దెల్ప నసాధ్య మేరికిన్. 4

తా. ఒకానొకప్పుడు శింశుమారమను మొసలి నోటియందుండు మాణిక్యమును సులభముగాఁ దీయవచ్చును. సదా తరంగములతోఁ గూడిన మహాసముద్రము నైనను దాటవచ్చును. బుసకొట్టుచున్న సర్పమును ఎట్లో మంత్రౌషధ్యుపాయముల చేత నైనఁ బుష్పదామముగా తలయందు ధరింపవచ్చును. ఐనను మూర్ఖుని మనసు రంజింపఁ జేయుట సాధ్యము గాదు. ఆ దెవ్వనికి శక్యము గాదు.

శ్లో. లభేత సికతాసు తైల మపి యత్నతః పీడయన్
పిబేచ్చ మృగతృష్ణికాసు సలిలం పిపాసార్దితః
కదాచి దపి పర్యటన్ శశవిషాణ మాసాదయేత్
న తు ప్రతినివిష్ట మూర్ఖజనచిత్త మారాధయేత్

తే. గీ. తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ♦ ద్రావవచ్చుఁ
దిరిగి కుందేటి కొమ్ము ♦ సాధింప వచ్చుఁ
జేరి మూర్ఖుల మనసు రం ♦ జింప రాదు. 5

తా. ఏవిధముగా నైనను యిసుకలో నూనె తీయవచ్చును. ఎట్లయినను ఎండమావులలో పరుగెత్తి నీరు ద్రావవచ్చును. తిరిగి కుందేటి గొమ్ము నెట్లయినను బ్రయత్నించి తేవచ్చును. కాని మూర్ఖుని జేరదీసి వానిని సంతోష పెట్టుట సాధ్యము గాని పని.

శ్లో. వ్యాళం బాలమృణాళతంతుభి రసౌ రోద్ధుం సముజ్జృంభతే
భేత్తుం వజ్రమణిం శిరీషకుసుమప్రాన్తేన సన్నహ్యతి
మాధుర్యం మధుబిన్దునా రచయితుం క్షారాంబుధే రీహతే
మూర్ఖాన్ యః ప్రతినేతు మిచ్ఛతి బలాత్సూక్తైః సుధాస్యందిభిః.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచే ♦ గట్టన్ విజృంభించు వాఁ
డురువజ్రంబు శిరీరపుష్పములచే ♦ నూహించు భేదింపఁ దీ
పరచింపన్ లవణాబ్ధికిన్ మధుకణ ♦ ప్రాప్తిం బొనర్పించు ని
ద్ధరణిన్ మూర్ఖుల దెల్ప నెవ్వడు సుధా ♦ ధారానుకారోక్తులన్. 6

తా. తామర తూండ్లయందలి దారములతో మదపుటేనుఁగును గట్టఁజూచు వాఁడును, *మిక్కిలి కఠినమైనదగు రత్నమును దిరిసెన పువ్వుతో గోయఁజూచు వాఁడును, ఒకస్వల్పమైన నీటిపట్టుగాక భూమికి మూడురెట్లు పెద్దదగు మహాసముద్రమునందు మధుకణ మొకటి జారవిడచి తీపిచేయదలచువాఁడును, ఎంత యవివేకులో అట్లే అమృతము లొలుకు మాటలచే మూర్ఖుని రంజిపజేయ దలచువాఁడు నంతకంటె మిక్కిలి యవివేకి.

శ్లో. స్వాయత్త మేకాంత హితం విధాత్రా
వినిర్మితం ఛాదన మజ్ఞతాయాః
విశేషత స్సర్వవిదాం సమాజే
విభూషణం మౌన మపండితానామ్. 7

తే. గీ. స్వవశము హితము మూఢతా ♦ చ్ఛాదనంబు
గాఁగ నీగతి నిర్మించె ♦ గమల భవుఁడు
సర్వ విదులగు సుజనుల ♦ సభలలోన
మౌనమె విభూషణము మూఢ ♦ మానవులకు. 7

తా. మూర్ఖులు తమ మూఢత్వమును మూసిపెట్టుకొనుటకై బ్రహ్మ వారికి మౌనము సృజించినాడు. మౌనమే వారికి పండితజనుల నడుమ నొకయలంకారము వలె నున్నది. కాన వారు మాటలాడకుండుటయే శ్రేయము.

శ్లో. యదా కించిజ్ఞోహం గజఇవ మదాంధస్స మభవం
తదాసర్వజ్ఞోస్మీ త్యభవ దవలిప్తం మమ మనః
యదాకించి త్కించి ద్బుధజన సకాశా దవగతం
తదా మూర్ఖో స్మీతి జ్వరఇవ మదో మే వ్యపగతః. 8

చ. తెలివి యొకింత లేనియెడఁ ♦ దృప్తుఁడనై కరిభంగి సర్వముం
దెలిసితి నంచు గర్వితమ ♦ తిన్ విహరించితిఁ దొల్లి యిప్పు డు
జ్జ్వల మృతులైన పండితుల ♦ సన్నిధి నించుక బోధ శాలినై
తెలియని వాఁడనై మెలఁగి ♦ తిం గతమయ్యె నితాంత గర్వమున్. 8

తా. నేను స్వల్పజ్ఞానము గలవాఁడనై మదించిన యేనుగవలె కన్నుమిన్ను గానక సర్వముఁ దెలిసికొంటి నని గర్వించితిని. ఇప్పుడు పండిత లోకమువలన శాస్త్రముల బోధంబు నాచారము కొంచము కొంచెముగాఁ దెలిసికొనినవాఁడనై యిగివరకుండు గర్వము విడచి తెలియనివాఁడనై మెలఁగితినిగదా యని తెలిసికొంటిని.

శ్లో. క్రిమికులచితం లాలాక్లిన్నం విగంధిజుగుప్సితం
నిరుపమరసప్రీత్యా ఖాదన్ ఖరాస్థి నిరామిషం
సురపతి మపి శ్వా పార్శ్వస్థం విలోక్య న శఙ్కతే
నహిగణయతి క్షుద్రోజన్తుః పరిగ్రహఫల్గుతాం.

చ. క్రిమిసముదాయసంకులము ♦ గేవలనింద్యము పూతిగంధహే
యమును నిరామిషంబును ఖ ♦ రాంగభవంబగు నెమ్ముఁగుక్కదా
నమలుచుఁ జెంతనున్న సుర ♦ నాథునిఁ గన్గొని సిగ్గుఁజెంద ద
ల్పమనిజస్వభావము ద ♦ లంపదు నీచపుఁ బ్రాణి యెయ్యెడన్.

తా. ఒకకుక్క యొక యెముక కొరకెను. అది గాడిద యెముక. దానియందు మాంస మేమియులేదు. పైగా పుచ్చిపోయి దుర్వాసన కలిగి యున్నది. అటువంటి యెముకను కుక్క ప్రేమతోఁ దినుచున్నది. ఆసమయమున దేవేంద్రుడు దగ్గరనున్నను లజ్జించునది కాదు. అనగా నీచజంతువు తా నొకవస్తువు స్వీకరించుటనే చూచును గాని యది యెంత అసహ్యకరమైనను దానిని పాటింపదు

అవతారిక. అజ్ఞానమువలన గలుగు చెడుగులనుఁ దెల్పుచు జ్ఞానమే యావశ్యకమైనదని తెలుపుచున్నాడు.

శ్లో. శిర శ్శార్వం స్వర్గా త్పశుపతి శిర స్తః క్షితిధరం
మహీధ్రా దుత్తుంగా దవని మవనే శ్చాపిజడధిం
అధో గంగాసేయం పద ముపగతా స్తోకమథవా
వివేక భ్రష్టానాం భవతి వినిపాత శ్శతముఖం. 10

శా. ఆకాశంబుననుండి శంభుని శిరం ♦ బందుండి శీతాద్రి సు
శ్లోకం బైన హిమాద్రినుండి భువి భూ ♦ లోకంబు నందుండి య
స్తోకాంభోధిఁ బయోధినుండి పవనాం ♦ ధోలోకముం జేరె గం
గా కూలంకష పెక్కుభంగులు వివేక ♦ భ్రష్టసంపాతముల్. 10

తా. త్రిలోకంబులందును ఖ్యాతివహించిన గంగానది మొదట స్వర్గమునుండి మహేశ్వరుని మస్తకమునందును, అక్కడనుండి హిమాలయపర్వతముమీదను, హిమవత్పర్వతమునుండి భూమియందును, వానినుండి సముద్రమునందును, సముద్రమునుండి పాతాళలోకమునకును, వరుసగా పడుచు వచ్చెను. ఈవిధముగ స్థానమునుండి జారిన వారి కనేకవిధముల క్రిందుగాబోవుట కలుగుచున్నదో అట్లే మూర్ఖుల పాట్లనేకవిధములుగా నుండును.

శ్లో. శక్యో వారయితుం జలేన హుతభుక్ఛత్రేణ సూర్యాతపో
నాగేంద్రో నిశితాంకుశేవ సమదో దండేన గా ర్ధభః
వ్యాధి ర్భేషజసంగ్రహైశ్చ వివిధై ర్మంత్రైః ప్రయోగై ర్విషం
సర్వస్యౌషధ మస్తి శాస్త్రవిహితం మూర్ఖస్య నాస్త్యౌషధమ్. 11

చ. జలముల నగ్నిఛత్రమునఁ ♦ జండమయూఖుని దండతాడనం
బుల వృషగార్ధభంబులను ♦ బోల్పగు మత్తకరీంద్రమున్ సృణిం
జెలఁగెడు రోగమౌషధము ♦ చే విషముందగు మంత్రయుక్తి ని
మ్ములఁ దగఁజక్కఁజేయనగు ♦ మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే. 11

తా. నీటిచేత నిప్పును, గొడుగువలన యెండను, కొట్టుటచే వృషభ గార్దభములను, శూలముచే మదించిన యేనుఁగును, ఔషధమువలన రోగమును, మంత్రముచే విషము నివారింపవచ్చును. కాని మూర్ఖుని మూర్ఖతను మాన్పదగిన యౌషధము గాని మంత్రములు గాని లేవని చెప్పవచ్చును.

2. విద్వత్పద్ధతి.

అవతారిక. మూర్ఖపద్ధతికి వ్యతిరేకమయిన విద్వత్పద్ధతి విశదీకరించుచున్నాడు.

శ్లో. శాస్త్రోపస్కృత శబ్ద సుందరగిర శ్శిష్య ప్రదేయాగమా
విఖ్యాతాః కవయో వసన్తి విషయే యస్య ప్రభోర్నిర్ధనాః
తజ్జాడ్యం వసుధాధిపస్య సుధియ స్త్వర్థం వినాపీశ్వరా
కుత్స్యాస్స్యుః కుపరీక్షకైర్నమణయో యైరర్ఘతః పాతితాః. 12

చ. సకలకలావిభూషితులు శబ్దవిదుల్ నయతత్త్వబోధకుల్
ప్రకట కవీంద్రు లేన్నృపతి ♦ పజ్జను నిర్ధనులై చరింతు రా
వికృతపు జాడ్యమా దొరది ♦ విత్తములేకయవారు పూజ్యులం
ధకజన దూషితంబులు ఘ ♦ నంబులుగావె యమూల్యరత్నముల్ 12

తా. సమస్తశాస్త్రముల నభ్యసించి నీతి వేదాంత శాస్త్రముల నుపదేశింప సమర్థులై ఏరాజుదగ్గరనైన యుండగా వారు దరిద్రులైనచో నాలోప మాప్రభులదే గాని వారిది కాదు. జాత్యంధులు రత్నములఁ జూచి తిరస్కరించిన మాత్రమున వాని విలువ తగ్గునా ?

శ్లో. హర్తు ర్యాతి సగోచరం కిమపిశం పుష్ణాతి యత్సర్వదా
హ్యర్థిభ్యః ప్రతిపాద్యమాన మనిశం ప్రాప్నోతి వృద్ధిం పరామ్
కల్పాన్తేష్వపి న ప్రయాతి నిధనం విద్యాఖ్య మన్తర్ధనం
యేషాం తాన్ప్రతి మాన ముజ్ఝత నృపాః కస్తైః సహస్పర్ధతే. 13

ఉ. హర్తకుఁ గాదు గోచర మ ♦ హర్నిశమున్ సుఖపుష్టిసేయు స
త్కీర్తి ఘటించు విద్యయను ♦ దివ్యధనం బఖిలార్థకోటికిం
బూర్తిగ నిచ్చినం బెరుఁగుఁ ♦ బోదు యుగాంతపువేళనైన భూ
భర్తలు తద్ధనాధికుల ♦ పట్టున గర్వము మాను టొప్పగున్. 13

తా. ధనమును తస్కరులు తస్కరించెదరు గాని విద్యాధన మట్లు తస్కరించుటకు శక్యము గానిది. విద్య దివారాత్రియులందు సుఖ మిచ్చును. నిష్కళంకమగు కీర్తిఁ దెచ్చును. ధన మెవరికైన నిచ్చిన తఱుగును గాని విద్యాధన మెందఱి కిచ్చినను దరుగుండదు. ప్రళయకాలమందైనను విద్యకు నశింపులేదు. కనుక విద్యాధికుల వద్ద ధనపరులగు రాజులు గర్వము పక్కియుండుట మంచిది.

శ్లో. అధిగతపరమార్థాన్ పండితాన్ మావమంస్థా
స్తృణమివ లఘులక్ష్మీర్నైవ తాన్ సంరుణద్ధి
అభినవమదరేఖాశ్యామగండస్థలానాం
న భవతి బిసతంతు ర్వారణం వారణానామ్.

తే. గీ. ప్రభులు పండితు లగువారి వలన గర్వ
కలన మానుఁడు వారు మీ ♦ కలిమి తృణము
లీలఁ బోలింప లేమి మృ ♦ ణాళ గుణము
భూరి మదవారణములకు ♦ వారణంబె. 14

తా. మదగజమును గాలి కెగిరిపోవు తామరతూండ్ల దారములచే బంధింప లేనట్లు రాజుల ధనము పండితులను స్వాధీన పరచుకొనలేదు. పండితులు రాజులను తృణమట్లు చూచినను పండితుల పట్ల రాజలోకము గర్వము లేకుండవలయును.

శ్లో. అమ్భోజినీవనవిహారవిలాసమేవ
హంసస్య హన్తి నితరాం కుపితో విధాతా
సత్వస్య దుగ్ధజలభేదవిధౌ ప్రసిద్ధాం
వైదగ్ధ్యకీర్తి మపహర్తు మసౌ సమర్థః. 15

చ. వనజభవుండు కోపమున ♦ వాహనమైన మరాళ భర్తకున్
వనజవనీ విహారకల ♦ నంబుఁ దొలంగఁగ జేయుఁ గాని గుం
భనమున దుగ్ధజీవనవి ♦ భాగవిధాన నిరూఢనై పుణీ
జనిత మహా యశోవిభవ ♦ సారము హంసకు మాన్పఁ జాలునే.

తా. విధాత దానెక్కు హంసను కోపంబుచే తామరవనమునందు విహరించు వేడుక మాన్పగలడు. గాని నీటిని పాలను విడదీయుటవలన బుట్టిన దానికీర్తిఁ బోగొట్ట జాలడు. అటులనే పండితులపై రాజులకుఁ గోపమువచ్చిన తమదేశమందుండి లేవగొట్టగలరుగాని సర్వశాస్త్ర పరిశీలనా చాతుర్యముఁ జెఱుపజాలరు.

శ్లో. కేయూరాణి న భూషయన్తి పురుషం హారా న చంద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తే ఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్. 16

ఉ. భూషలుగావు మర్త్యులకు ♦ భూరి మయాంగద తారహారముల్
భూషిత కేశ పాశమృదు ♦ పుష్పసుగంధ జలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితుఁ జేయుఁ బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము♦ భూషణముల్ నశియించునన్నియున్.

తా. పురుషులకు గొప్పవగు బంగారపునగలు అందము కలుగజేయవు. వివిధ పుష్పములచే నలంకరించుట చేతను, గంధము, పన్నీరు మొదలగు సువాసనద్రవ్యములపై పూతలును అందము కలిగింపనేరవు. పురుషుని కందమైనది వాగ్ధాటియే. అదియే అందమయినది నశింపనిది. మిగిలినవన్నియు నశించునని భావము.

శ్లో. విద్యానామ నరస్య రూప మధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః
విద్యా బంధుజనో విదేశగమనే విద్యాపరా దేవతా
విద్యా రాజసు పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః. 17

ఉ. విద్య నిగూఢగుప్తమగు • విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి • విద్య గురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్టదైవతము • విద్యకు సాటిధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము • విద్య నెఱుంగనివాఁడు మర్త్యుడే. 17

తా. మనుజులకు విద్యయే దాచుకొనిన ధనము. విద్యయే రూపమును, కీర్తిని దెచ్చును. సుఖింప జేయునది విద్యయే. విద్య గురువువంటిది. దేశాంతరముల కేగిన విద్యయే బంధువు. విద్యాధనమునకుఁ దగినధనమే ప్రపంచమున లేదు. దేవుని సహాయమున్నట్లే. పండితులగు రాజులు విద్యను పూజింతురు. అట్టి విద్య నెఱుంగని వాడు ద్విపాదపశువని చెప్పుదురు.

శ్లో. క్షాన్తిశ్చేత్కవచేన కిం కిమరిభిః క్రోధోఽస్తిచేద్దేహినాం
జ్ఞాతిశ్చేదనలేన కిం యదిసుహృద్దివ్యౌషధైః కిం ఫలం
కింసర్పైర్యదిదుర్జనః కిముధనైర్విద్యానవద్యాయది
వ్రీడాచేత్కిము భూషణైస్సుకవితా యద్యస్తి రాజ్యేనకిం. 18

చ. క్షమ కవచంబు క్రోధ మది • శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి
త్రము దగుమందు దుర్జనులు • దారుణ పన్నగముల్ సువిద్య వి
త్తము ముచితలజ్జ భూషణము • దారుకవిత్వము రాజ్య మీక్షమా
పతిముఖపదార్థముల్ గలుగు • పట్టునఁ దక్కవచాదు లేటికిన్. 18

తా. క్షమ గలిగియున్నచో బాధలు దప్పించుకొనుటకు వేఱుగా కవచమక్కఱ లేదు. క్రోధమును మించిన శత్రువులేదు సమస్తము నిర్మూలించుటకు దాయాది యున్న చాలును. వేఱుగా నగ్నిహోత్రి దక్కఱలేదు. స్నేహితుని మించిన ఔషధము లేదు. ప్రాణములు దీయుటకు దుర్జనులున్నచో సర్పము లక్కఱలేదు. విద్యయే ధనము. తగినంత లజ్జ కలిగియుండుటయే అలంకారము. లోకులను వశముఁ జేసికొనుటకు మంచి పాండిత్యముగాని కవిత్వముగాని యుండినఁ జాలును. రాజ్య మక్కఱలేదు.

శ్లో. దాక్షిణ్యం స్వజనే దయా పరిజనే శాఠ్యం సదా దుర్జనే
ప్రీతి స్సాధుజనే నయో నృపజనే విద్వజ్జనే చార్జవమ్

శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే కాంతాజనే ధృష్టతా
యేచైవం పురుషాః కలాసు కుశలా స్తేష్వేవలోకస్థితిః. 19

చ. వరకృప భృత్యులందు నిజ ♦ వర్గమునం దనుకూలవృత్తిగా
పురుషులయందు శాఠ్యమును ♦ బుధులయం దనురక్తి దాల్మి స
ద్గురువులయందు గౌరవము ♦ కోవిదులందు నయంబు రాజులం
దరి జనులందు శౌర్యము మృ ♦ గాక్షులయందుఁ బ్రగల్భభావ మీ
వరుసఁ గళాప్రవీణులగు ♦ వారలయందు వసించు లోకముల్. 19

తా. దయ సేవకులందును, బంధువులయం దిష్టతయును, దుర్జనులందు కాఠిన్యము, మంచివారలయందు అనురాగము, ఓర్మి పెద్దలయందును, గౌరవము గురువులయందును, ప్రభువులయందు నీతిప్రవర్తనయు, శత్రువులయందు శౌర్యము, అంగనలందు గాంభీర్యము గలిగి యీవిధముగా నడచుకొను వారలయందు లోక మనుకూలముగా నుండును.

శ్లో. జాడ్యం ధియో హరతి సించతి వాచి సత్యం
మానోన్నతిం దిశతి పాప మపాకరోతి
చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం
సత్సంగతిః కథయ కిం న కరోతి పుంసామ్. 20

తే. గీ. సత్యసూక్తి ఘటించు ధీ ♦ జడిమ మాన్పు
గౌరవ మొసంగు జనులకుఁ ♦ గలుష మడఁచుఁ
గీర్తిఁ బ్రకటించుఁ జిత్త ♦ విస్ఫూర్తిఁ జేయు
సాధుసంగంబు సకలార్థ ♦ సాధనంబు. 20

తా. సజ్జనుల స్నేహము సకలార్థ సాధనము. ఎట్లన సత్యసంభాషణ కలిగించుచున్నది. బుద్ధిమాంద్యముఁ బారద్రోలుచున్నది. గౌరవము దెచ్చుచున్నది. చెడుబుద్ధుల నడంచుచున్నది. యశశ్చంద్రికల దిశాంతముల వరకుఁ జాటుచున్నది. మనస్సును రంజింపుచున్నది. సాధుసంగము మనుష్యులకు జేయని మేలొక్కటియుగూడ లేదు.

శ్లో. జయంతితే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి తేషాం యశః కాయే జరామరణజం భయమ్.

క. సుకృతాత్ములు రససిద్ధులు
సుకవీంద్రులు విజయ నిధులు ♦ సుమ్ము తదీయా
ధిక కీర్తి శరీరంబులు
ప్రకట జరామరణ జన్మ ♦ భయ రహితంబుల్. 21

తా. కవిసత్తములు ధన్యాత్ములు రసపూర్తిగలవారు. అందుచే నుత్తమ జయస్వభావులు కనుక దమ కీర్తిదేహములకు చావు పుట్టుకల భయములేక యుండును.

3. మానశౌర్య పద్ధతి.

శ్లో. క్షుత్క్షామోపి జరాకృశోపి శిథిలప్రాయోపి కష్టాం దశా
మాపన్నోపి విపన్నదీధితిరపి ప్రాణేషు నశ్యత్స్వపి
మత్తేభేంద్ర విభిన్నకుంభ పిశితగ్రాసైక బద్ధస్పృహః
కిం జీర్ణం తృణ మత్తి మానమహతామగ్రేసరః కేసరీ. 22

ఉ. గ్రాసములేక స్రుక్కిన జ ♦ రాకృశమైన విశీర్ణమైన సా
యాసము నైన నష్టరుచి ♦ యైనను ప్రాణభయార్తమైన సం
త్రాస మదేభకుంభ పిశి ♦ తగ్రహలాలసశీలసాగ్రహా
గ్రేసరభాసమాన మగు ♦ కేసరి జీర్ణ తృణంబు మేయునే. 22

తా. కేసరి యాకలిచే నెంతమాడినను ముసలితనముచే నెంతచిక్కినను అవయవ పటుత్వము దప్పినను ఆయాస స్థితియందున్నను, కాంతిఁ దప్పినను ప్రాణము పోవునంతటి విచారమైనను భయముచే మెలగు మత్తేభ కుంభస్థలమునే దినును గాని గడ్డిని మాత్రము దినుట కిచ్చగించునా? ఇచ్చగింపదు. ఇట్లే మానముగలవాడెన్నటికిని చెడ్డ పనులను జేయబూనడు.

శ్లో. స్వల్పస్నాయువసావసేకమలినం నిర్మాంస మప్యస్థి గోః
శ్వా లబ్ధ్వా పరితోష మేతి నచ తత్తస్య క్షుధా శాంతయే

సింహో జంబుక మంక మాగతమపి త్యక్త్వా నిహంతిద్విపం
సర్వః కృచ్ఛ్రగతోపి వాంఛతి జన స్సత్త్వాను రూపంఫలమ్. 23

ఉ. స్నాయువసావసేకమలి ♦ న మ్మగునెమ్ము గ్రహించి జాగిలం
బాయతమోద మందు జనఁ ♦ దాఁకలి దానికిఁ జెంతనున్న గో
మాయువు దాఁనిఁ జూచి పరి ♦ మార్చక సింగము దంతిఁగూల్చు నే
చాయల నెల్లవారు నిజ ♦ సత్త్వ సమానఫలార్థులే గదా! 23

తా. అసహ్యకరమగు కంపుకలిగిన యొకసన్నని పశువు యెముక మాంసమే లేనిది కుక్కకు దొరికినచో నదిసంతోషించును. కాని దానియాకలి దీరదు. సింహము దగ్గర నక్కయున్నను జంతుజాలమంతయు తమశక్తికి లభించిన ఫలమునే కోరును.

శ్లో. లాంగూలచాలన మధ శ్చరణావఘాతం
భూమౌ నిపత్య వదనోదరదర్శనంచ
శ్వా పిండదస్య కురుతే గజపుంగవస్తు
ధీరం విలోకయతి చాటుశతైశ్చ భుంక్తే. 24

ఉ. వాలము ద్రిప్పు నేలఁబడి♦వక్త్రముఁ గుక్షియుఁ జూపుఁ గ్రిందటం
గాలిడు ద్రిప్పఁ బిండమని ♦ కట్టెదుటన్ శునకంబు భద్రశుం
డాలము శాలితండులగు ♦ డంబులు చాటువచశ్శతంబుచే
నోలి భుజించు ధైర్యగుణ♦యుక్తిగఁ జూచు మహోన్నతస్థితిన్. 24

తా. శునకము ఆకలిగానున్నప్పుడు తనకు బిండము వేయువానిదగ్గరకుఁ జేరి తోఁకను ప్రొట్టనుజూపును. క్రిందబడి దొర్లును. నేలను ద్రిప్పును. అది నీచజంతువగుట చే యట్లు చేయుచున్నది. గాని మదపుటేనుఁగు మంచిమాటలతో మావటీఁడు తనకు బెల్లము, బియ్యము బెట్టుచుండఁ దినుచు ధైర్యముగా నుండును.

శ్లో. పరివర్తిని సంసారే మృతః కోవా న జాయతే
స జాతో యేన జాతేన యాతి వంశ స్సమున్నతిమ్. 25

తే. గీ. ప్రాణిలోకంబు సంసార ♦ పతిత మగుట
వసుధ పైగిట్టి పుట్టని ♦ వాఁడు గలఁడె
వానిజన్మంబుసఫల మె ♦ వ్వాని వలన
వంశ మధికోన్నతి వహించి ♦ వన్నెకెక్కు. 25

తా. ప్రాణికోటి తాను జేసికొనినపుణ్యపాపములననుసరించి చావు పుట్టుకలుకలుగును. తిరిగితిరిగి సంసారచక్రమందుఁ దగుల్కొని పుట్టని వాఁడెవ్వఁడుగలఁడు? పుట్టినవాఁడు ఊరక పుట్టినంతమాత్రమునఁ బ్రయోజనములేదు. ఎవఁడు పుట్టి తన వంశమునకు వన్నె దెచ్చునో యాతని పుట్టుకయే పుట్టుక. లేనియెడల యాతనిపుట్టుక వ్యర్థము.

శ్లో. కుసుమస్తబకస్యేవ ద్వయీవృత్తిర్మనస్వినః
మూర్ధ్ని వా సర్వలోకస్య శీర్యతే వన ఏవ వా. 26

తే. గీ. కుసుమగుచ్ఛంబునకుఁ బోలె ♦ బొసగు శౌర్య
మానవంతున కివి రెండు ♦ మహితగతులు
సకలజనమస్తకప్ర ♦ దేశముల నైన
వనమునం దైన జీర్ణ భా ♦ వంబు గనుట. 26

తా. ఏమనుష్యునకు మానశౌర్యములు గలవో వాఁడు పుష్పమునకున్న రెండు మార్గములు గలవాఁడగుచున్నాఁడు. పుష్పము మనుజుల తలయందుండి కాలక్రమమున జీర్ణించును. లేక వనమునందే జీర్ణించును. అట్లే మనుజుఁడుగూడ సకలజనులచేతను శిరసావహింపబడి కాలక్రమమున జీర్ణించును, లేదా వనమందే జీర్ణించుచున్నాఁడు.

శ్లో. సంత్యన్యేపి బృహస్పతిప్రభృతయ స్సంభావితాః పంచషా
స్తాన్ప్రత్యేష విశేషవిక్రమరుచీ రాహుర్న వైరాయతే
ద్వావేవ గ్రసతే దివాకరనిశాప్రాణేశ్వరౌ భాస్వరౌ
భ్రాతః పర్వణి పశ్య దానవపతి శ్శీర్షావశేషాకృతిః. 27

మ. గురుముఖ్యుల్ గల రేవురార్వురుశుభాం ♦ గుల్ ఖేచరుల్ వారితో
వరవిక్రాంతివిహారి రాహు వెపుడున్ ♦ వైరంబుసేయండు భా

స్వరుల౯ భాస్కరయామినీచరులనే ♦ బాధించుచున్నాఁడు ద
త్వరతన్ మస్తకశేషమూర్తియగు నా ♦ దైత్యుండుగర్వంబునన్. 27

తా. మంగళస్వరూపులును, తేజోవంతులు అగు బృహస్పతి మొదలగువార లైదారుగురుండగా రాహువు పరాక్రమవర్తనులగు వారలతో వైరమూనక తేజోవంతులగు శశిదివాకరులతోనే బగఁబూని పర్వదినములందు వారిని గబళించుచున్నాఁడు.

శ్లో. వహతి భువనశ్రేణిం శేషః ఫణాఫలకస్థితాం
కమఠపతినా మధ్యేపృష్ఠం సదా సచ ధార్యతే
తమపి కురుతే క్రోడాధీనం పయోధిరనాదరా
దహహ మహతాం నిస్సీమాన శ్చరిత్రవిభూతయః. 28

మ. భువనశ్రేణి వహించు శేషుఁడు ఫణా ♦ భోగంబుపై సంతతం
బవలీలన్ భరియించుఁ బృష్ఠమున గూ ♦ ర్మాధీశ్వరుం డాతనిన్
ధవళక్రోడ వశాత్ము జేయు నతని౯ ♦ వారాశి యశ్రాంతిచే
నవురా! ధీరచరిత్రసంపద లసం ♦ ఖ్యాత ప్రభావోన్నతుల్. 28

తా. పదునాల్గు లోకములు నొకదానిపైనొకటి దొంతిగాయుండ వానిని ఆదిశేషుడు తనపడగలచే మోయుచున్నాఁడు. ప్రళయకాలమందు బాతాళమంటిన యాకూర్మమును ఆదివరాహము ధరించుచున్నది. కాన మానశౌర్యవంతుల ప్రభావము లాశ్చర్యకరములుగదా.

శ్లో. వరం ప్రాణోచ్ఛేద స్సమదమఘవన్ముక్తకులిశ
ప్రహారైరుద్గచ్ఛద్బహులదహనోద్గార గురుభిః
తుషారాద్రేస్సూనో రహహ పితరి క్లేశవివశే
న చాసౌ సంపాతః పయసి పయసాం పత్యు రుచితః. 29

చ. సమధికభీషణ జ్వలన ♦ జాలవినిర్గమదుస్సహంబుచే
సమదసురేంద్రముక్తకులి ♦ శక్షతిచే నుచితంబు ప్రాణఘా
తము హిమవత్కుమారునకుఁ ♦ దండ్రి నిశాతశతారపాతఖే
దమున మునుంగుచున్నతఱి ♦ దా జలరాశి దొలంగ న్యాయమే. 29

తా. దేవేంద్రుడు తనవజ్రాయుధముచే హిమవంతుని గొట్టుచుండ హిమవంతుని కుమారుడగు మైనాకుడు సముద్రములో దాగుట పాడిగాదు. ఇంద్రుడు గర్వించి వజ్రాయుధముచే నగ్నికణములు రేగునట్లు కడునుత్సాహముగా వేయు వేట్లచే జచ్చుట చాలమంచిది. అంతియే కాని తండ్రి బాధపడుచుండగా తానుదాగుట దగదు.

శ్లో. య దచేతనోపి పాదైః స్పృష్టః ప్రజ్వలతి సవితురినకాన్తః
త త్తేజస్వీ పురుషః వరకృతనికృతిం కథంసహతే. 30

తే. గీ. అర్కకాంత మచేతనం ♦ బయ్యు సవితృ
పాదములు సోకినంతనే ♦ ప్రజ్వరిల్లు
గాననభిమానవంతుఁ డెం ♦ దయిన శత్రు
కృతతిరస్కార మెట్లు స ♦ హింపనేర్చు? 30

తా. సూర్యుని కిరణములు సోకినంతనే సూర్యకాంతమణి మండుచున్నది. అది అచేతనము. అచేతనవస్తువులే మండుచుండ శత్రువుల యనాదరము మాన శౌర్య సంపన్నుడైన పురుషు డెట్లు సహించగలడు.

శ్లో. సింహ శ్శిశురపి నిపతతి మదమలినకపోలభిత్తిషు గజేషు
ప్రకృతి రియం స త్త్వవతాం న ఖలు వయ స్తేజసాం హేతుః. 31

క. విదళింప నుఱుకుసింగపుఁ
గొదమయు మదమలినగండ ♦ కుంజరములపై
నిది బలశాలికి నైజము
గద తేజోనిధికి వయసు ♦ కారణ మగునే? 31

తా. కేసరికిశోరము మదించిన యేనుగునుజూచి దానిమీద కెగిరిపడుటకై ప్రయత్నించును. బలవంతుల కదిలక్షణము (స్వభావము) తేజోవంతులకును, బలవంతులకును వయస్సుతోఁ బనిలేదు.

4. అర్థపద్ధతి.

శ్లో. జాతి ర్యాతు రసాతలం గుణగణ స్తత్రాప్యధో గచ్ఛతాత్
శీలం శైలతటా త్పతత్వభిజన స్సందహ్యతాం వహ్నినా

శౌర్యే వైరిణి వజ్రమాశు నిపత త్వర్థోస్తు నః కేవలం
యే నైకేన వినా గుణా స్తృణలవప్రాయా స్సమస్తాఇమే. 32

ఉ. జాతి దొలంగుఁగాత గుణ ♦ శక్తి రసాతలసీమకుం జనుం
గాత కులంబు బూది యగుఁ ♦ గాత నగంబుననుండి శీలముం
బాతముఁ జెందుఁ గాత బహు ♦ భంగుల విత్తమెమాకు మేలు వి
ఖ్యాత గుణంబులెల్లఁ దృణ ♦ కల్పము లొక్కధనంబు లేవడిన్. 32

తా. కులము చెడిపోయినను, గుణసామర్థ్యంబు లడుగంటినను వంశము బూది యైనను స్వభావము పర్వతాగ్రముననుండి పడి యధోగతి పాలైనను మాకు ధనమే ప్రధానము. ప్రసిద్ధికెక్కిన పూర్వోక్తగుణములు విడుచుశేల యనగా ధనములేక పోవుటచే యవియన్నియు నిష్ప్రయోజనములు.

శ్లో. యస్యాస్తి విత్తం సనరః కులీనః సపండిత స్స శ్రుతవాన్ గుణజ్ఞః
సఏవ వక్తా సచ దర్శనీయః సర్వేగుణాః కాంచన మాశ్రయన్తి. 33

క. ఏనరునకు విత్తముగల
దానరుఁడు కులీనుఁ డధికుఁ ♦ డార్యుఁ డతండే
ధీనిధి ధన్యుడు నేర్పరి
నానాగుణగణము కాంచ ♦ నంబున నిలుచున్. 33

తా. ప్రపంచమున డబ్బెవ్వనికి గలదో వాఁడు విద్య, మంచినడవడి, బుద్ధి, పుణ్యాత్ముడు సామర్థ్యములు కలవాడగుచున్నాడు. సకల గుణములును బంగారమును బట్టియే యుండును.

శ్లో. దౌర్మంత్ర్యాన్నృపతి ర్వినశ్యతి యతి స్సంగాత్సుతో లాలనా
ద్విప్రోనధ్యయనా త్కులం కుతనయా చ్ఛీలం ఖలోపాసనాత్
హ్రీర్మద్యా దనవేక్షణా దపి కృషిః స్నేహః ప్రవాసాశ్రయా
న్మైత్రీ చాప్రణయాత్సమృద్ధి రనయాత్త్యాగాత్ప్రమాదాద్ధనమ్. 34

మ. యతి సంగంబున బాలుఁడా దరముచే ♦ జ్యాభర్త దుర్మంత్రిచే
శ్రుతిహీనిన్ ద్విజుఁడన్వయంబు ఖలుచే ♦ గ్రూరాప్తిచే శీల ము

ర్ధతిచే మిత్రత చూపులేమి గృషి మ ♦ ద్యపాప్తిచే సిగ్గు దు
ర్మతిచే సంపదలున్ నశించు జెడున ♦ ర్థంబుల్ ప్రమాదంబునన్.

తా. యోగి సంగమమువలన పుత్రుని లాలనము చేయుట చేతను, రాజు దుర్మం త్రుల మాటవినుట చేతను బ్రాహ్మణుఁడు వేదశాస్త్రాధ్యయనము లేకపోవుట చేతను దుష్పుత్రుని వలన కులము దుర్జనులస్నేహముచే శీలము, కల్లుద్రాగుటవలన లజ్జయు అనురాగములేమి మైత్రియు, పరామర్శలేమి కాలము, నీతిలేమివలన సంపదయు అపాత్రదానముచే కార్యములు నశించి పోవును.

శ్లో. దానంభోగో నాశ స్తిస్రోగతయో భవన్తి విత్తస్య
యోన దదాతి న భుఙ్క్తే తస్య తృతీయాగతి ర్భవతి. 35

క. దానము భోగము నాశము
పూనికతో మూడు గతులు ♦ భువి ధనమునకున్
దానము భోగము నెఱుఁగని
దీనుని ధనమునకు గతి దృ ♦ తీయమె పొసఁగున్. 35

తా. దానము, భోగము, నాశము యనిమూడు మార్గములుగా ధనము భూమి యందు ఖర్చగును. ఒకరికీయక దా ననుభవింపక యుంచు ధనమునకు మూడవదైనట్టి నాశనమే ప్రాప్తించును.

శ్లో. మణి శ్శాణోల్లీఢ స్సమరవిజయీ హేతిదళితో
మదక్షీణో నాగ శ్శరది సరి దాశ్యానపులినా
కలాశేష శ్చంద్ర స్సురతమృదితా బాలవనితా
తనిమ్నా శోభన్తే గళి తవిభవా శ్చార్థిషు నరాః. 36

ఉ. శాణవిఘృష్టరత్నమును ♦ శస్త్రహతుం డగుశూరుడున్ మద
క్షీణగజంబు సైకతవి ♦ శిష్టశరన్నదియున్ నవక్షపా
ప్రాణవిభుండు చండసుర ♦ తాలసబాలికయున్ ధనైకవి
శ్రాణనశూరులుం గడు గృ ♦ శత్వమునం బ్రభఁగాం తురిద్దరన్. 36

తా. రత్నమును సానమీద యరుగదీయుట చేతను, శూరుడు శస్త్రములచే దెబ్బలుదినుట వలనను, మదజలము స్రవించుటచే యేనుగయు శరత్కాలమందు కొంచమెండి యిసుకతిన్నెలుగల నదియు ఒకేకళగల చంద్రుడును, ముగ్ధబాలిక గాఢరతివలనను, ద్రవ్యము యాచకులకిచ్చి దరిద్రుడైన యాతడును, ఎంత కృశించినను ఆదాతృత్వమే వారికి శోభ కలిగించును.

శ్లో. పరిక్షీణః కశ్చిత్ స్పృహయతి యవానాం ప్రసృతయే
స పశ్చాత్సంపూర్ణః కలయతి ధరిత్రీంతృణసమామ్
అతశ్చానేకాన్తా గురులఘుతయార్థేషు ధనినా
మవస్థా వస్తూని ప్రథయతిచ సంకోచయతి చ.

ఉ. చేరి యొకండు నెవ్వఁబడు ♦ చిక్కినఁ జేరెఁడు శాలిధాన్యమే
కోరు నతండు పిమ్మట న ♦ కుంఠధనోన్నతుఁడై వసుంధరం
బూరికి సాటిగాఁ దలఁచు ♦ భూరి ధనాఢ్యుల చొప్పనేకమై
గౌరవమున్ లఘుత్వమును ♦ గైకొను వస్తువులందు నెల్లెడన్. 37

తా. ఒకడు దారిద్ర్యముచే బాధపడు చున్నప్పుడు పుడిసెడుయవలనే కోరుచున్నాడు. కాని యేకారణమువలననైన వానికేభాగ్యమబ్బినచో భూమిని గడ్డిపోచవలె దృణీకరించును. ఏమనుజులకైనను ధనమధిక మగుటవలన వారల క్రియ మనేకరీతులనూరి ఒకేవస్తువందు యెక్కువ తక్కువ భేదము సూచించెదరు.

శ్లో. రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేనాం
తే నాద్య వత్స మన లోక మముం పుషాణాం
తస్మింశ్చ సమ్య గనిశం పరిపుష్యమాణే
నానాఫలం ఫలతి కల్పలతేవ భూమిః. 38

తే. గీ. ధరణి ధేనువుఁ బిదుకంగఁ ♦ దలచి తేని
జనులఁ బోషింపు మధిప వ ♦ త్సముల మాడ్కి
జనులు పోషింపఁబడుచుండ ♦ జగతి కల్ప
లత తెఱంగున సకలఫ ♦ లంబు లొసఁగు. 38

తా. భూమియను ధేనువును పిదుకదలచినచో జనుల నందఱను బిడ్డలవలె గాపాడుము. ఆకారణముగా రక్షించినచో భూమి కల్పవృక్షమువలె కోరిన వాని నన్నిటిని యిచ్చును.

శ్లో. సత్యానృతాచ పరుషా ప్రియభాషిణీచ
హింస్రాదయాళు రపి చార్థపరా వదాన్యా
నిత్యవ్యయా ప్రచురనిత్యధనాగమాచ
వారాంగనేవ నృపనీతి రనేకరూపా. 39

తే. గీ. సత్య మనృతంబు పరుషోక్తి సరసభాషి
ణి హింసయు దయయు లోభంబు నీగి
కనకసంగ్రహవ్యయములు గలుగు వార
రమణి పోలిక బహురీతి రాజనీతి.

తా. వెలయాలివలె రాజనీతియు నిజము పలుకునట్లు కన్పడును, అబద్ధములాడునట్లు కన్పడును, ప్రియోక్తులచే రంజింపజేయును, క్రూరకార్యములను కలిగియుండుటయు, ధనలోభముం జూపకపోవుటయు, దానము సేయునట్లు కన్పడును, ఒకప్పుడు ధన వ్యయము గలిగియుండుటయు, ఒకప్పుడు ధనసంగ్రహము కలిగియుండుటయు నానా విధములుగా నుండును.

శ్లో. ఆజ్ఞా కీర్తిః పాలనం బ్రాహ్మణానాం
దానం భోగో మిత్రసంరక్షణంచ
యేషా మేతే షడ్గుణా న ప్రవృత్తాః
కోర్థ స్తేషాం పార్థివోపాశ్రయేణ.

తే. గీ. ఆజ్ఞయును గీర్తియును భూసు ♦ రావనంబు
దానమును భోగమిత్రసం ♦ త్రాణనములు
షడ్గుణంబులు గలుగ వే ♦ జనులయందు
వారిఁ గొల్చిన ఫల మేమి ♦ వసుమతీశ. 40

తా. ఏరాజునందు శాసనము, దిశాంతములవరకు వ్యాపించిన కీర్తియు, బ్రాహ్మణ రక్షణ, పాత్రాపాత్ర మెఱిఁగి దానముచేయుట, లోభిత్వములేక సమస్త భోగములందుట, శరణాగత రక్షణ అను నాఱుగుణంబులుండవో యారాజును సేవించుట నిష్ప్రయోజనము.

శ్లో. య ద్ధాత్రా నిజఫాలపట్టలిఖితం స్తోకం మహద్వా ధనం
తత్ప్రాప్నోతి మరుస్థలేపి నితరాం మేరౌచ నాతోధికమ్
తద్ధీరో భవ విత్తవత్సు కృపణాం వృత్తిం వృథా మాకృథాః
కూపే పశ్య పయోనిధా వపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్. 41

చ. వనజభవుడు నెన్నొసట ♦ వ్రాసినసొమ్ము ఘనంబొ కొంచమో
విను మరుభూమికేగిన ల ♦ భించును మేరువుఁ జేరఁ బోయినన్
ధనమధికంబు రాదు కడు ♦ దైన్యముమాను ధనాఢ్యులందు న
వ్వననిధి నూత దుల్యము గ ♦ వారి గ్రహించుటఘుంబుచూడుమా.

తా. ఏమనుజునకైనను బ్రహ్మదేవుఁడు నొసటయం దెంతధనము కలుగునటు వ్రాసినాఁడో యాధనము ఈషణ్మాత్రమైనను తక్కువగాక స్మశానభూమి యందైనను లభించును. బంగారము నిండిన మేరుపర్వతము జేరినను యంతకంటె నెక్కువ లభింపదు. కావున ధనవంతులయొద్ద దీనఃుగా యుండుటచేత నిందగలుగునేగాని ధనమెక్కువ రాదు. బావియందు కుండ ఎంతనీరు గ్రహించునో సముద్రము నందంతే గ్రహించును. గాని బావికంటె సముద్రము పెద్దదయినను ఎక్కువనీరు గ్రహింపదుగదా?

5. దుర్జన పద్ధతి

శ్లో. అకరుణత్వ మకారణవిగ్రహః
పరధనే పరయోషితి చ స్పృహా
సుజనబన్ధు జనే ష్వసహిష్ణుతా
ప్రకృతిసిద్ధ మిదంహి దురాత్మనామ్. 41

తే. గీ. కారణము లేనికలహంబు ♦ గరుణ లేమి
పరవధూపరధనవాంఛ ♦ బంధుసాధు
జనములం దసహిష్ణుత్వ ♦ మనఁగ జగతిఁ
బ్రకృతి సిద్ధంబు లివి దుష్ట ♦ నికరమునకు. 42

తా. దుర్జనుల నాదరింప గూడ దెందుచేత ననగా వారికి దయ యుండదు. కారణము లేకుండగనే పోట్లాడుదురు. పరస్త్రీలను సదా కోరుచుందురు. పర ధనాపహరణమునకై ప్రయత్నింతురు. సుజనులయందు బంధువులయందు ఓర్మి కలిగి యుండరు.

శ్లో. దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోపిసన్
మణినా భూషిత స్సర్పః కి మసౌ న భయంకరః. 43

తే. గీ. విద్యచే భూషితుండయి ♦ వెలయుచున్నఁ
దొడరి వర్జింప నగుఁ జుమీ ♦ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ♦ శస్తమస్త
కం బయినపన్నగము భయం ♦ కరము గాదె. 43

తా. పాము పడగయందు రత్నమున్నను యాజంతువు క్రూరమైన దగుటచే పరిత్యజించుచున్నాము. అట్లే దుర్జనుడు చదువుకున్నవాడయినను వాని దుష్టత్వమును బట్టి త్యజింపవలయును.

శ్లో. జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతశుచౌ దంభశ్శుచౌ కైతవం
శూరే నిర్ఘృణతా మునే ర్విమతితా దైన్యం ప్రియాలాపిని
తేజస్వి న్యవలిప్తతా ముఖరతా వక్త వ్యశక్తి స్థిరే
తత్కో నామగుణో భవేత్స గుణినాం యోదుర్జనై ర్నాంకితః. 44

శా. హ్రీరమ్యుంజడుఁగాఁగ సువ్రతుని మా ♦ యింగా శుచిం దంభిగా
శూరున్ నిర్దయుఁగా మునిన్ విమతిగా ♦ శ్రోత్రప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిగా ♦ సద్వక్త వాచాలుఁగాఁ
గ్రూరుం డెన్ని సుధీగుణంబు దురితా ♦ రూఢంబు జేయుంగదా. 44

తా. దుర్జనులు లజ్జగలవానిని వివేకము లేనివానిగను, వ్రతానుష్ఠుని డాంబికుని గాను, సహజ నిర్మలుఁడగువానిని కపటిగాను శౌర్యవంతుల నిర్దాక్షిణ్యవంతునిగాను, మానిని తెలివిలేనివానిగాను, అమృతము లొలుకునట్లు మాట్లాడువానిని రసహీనుని గాను, తేజముగలవానిని గర్విగాను, పండితుని వాచాలునిగాను దలంచెదరు.

శ్లో. లోభ శ్చేదగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః
సత్యం చేత్తపసాచ కిం శుచి మనో యద్యస్తి తీర్థేన కిం
సౌజన్యం యది కిం బలేన మహిమా యద్యస్తి కిం మండనైః
సద్విద్యా యది కిం ధనై రపయశో యద్యస్తి కిం మృత్యునా. 45

చ. వగ గొనులోభముం బిశున • భావము సత్యము చిత్తశుద్ధియుం
దగుసుజనత్వమున్ సుమహి • తత్వము విద్యయు లోకనిందయుం
దగిలిన దుర్గుణంబు మరి • తంబుఁ దపంబును దీర్థసేవ భృ
త్యగణము సొమ్ములుం ధన• చయంబును జావును వేఱయున్నదే.45

తా. దుర్గుణములలో లోభమే మిగుల నిందార్హమయినది. పాతకములలో మొదటిపాతకము కొండెములు చెప్పుటయే దానివలన నరకకూపమున బడవలసివచ్చును. నియమములలో సత్యనియమమును మించినదిలేదు. నిర్మలమైన మనస్సుగలిగి యుండుటయు మోక్షదాయకమైన పుణ్యతీర్థము. మంచితనముకన్న సేనకాసమూహమును గౌరవముకన్న యలంకారమును, సువిద్యకంటె మించినధనమును ప్రపంచమునందు లేవు.

శ్లో. శశీ దివసధూసరో గళితయౌవనా కామినీ
సరో విగతవారిజం ముఖ మనక్షరం స్వాకృతేః
ప్రభు ర్ధనపరాయణ స్సతతదుర్గతి స్సజ్జనో
నృపాంగణగతః ఖలో మనసి సప్త శల్యానిమే. 46

చ. దినమలినాంగుఁడైనహిమ • దీప్తియుఁ బ్రాయము దప్పునాతియున్
వనరుహశూన్యమౌకొలను • వర్ణితరూపునిరక్షరాస్యమున్
ధనపరుఁడైనరాజు సత • తంబును లేమిని గుందుసాధువున్
జనపతిచెంత దుర్జనుఁడు • శల్యము లే డివి నామనంబునన్ 46

తా॥ పగలు తేజముపోయిన చంద్రుడును యౌవనము గడచిన స్త్రీయును తామర పువ్వులు లేని తటాకము అందకాడయి చదువులేక పోవుటయు మిగుల ద్రవ్యాశగల ప్రభువు సదా దారిద్ర్యముకలిగిన సజ్జనుఁడును, రాజాంగణస్థ దుర్మార్గుడును యీయేడును నాకు శల్యములవలె నొచ్చును.

శ్లో. న కశ్చిచ్చండకోపానా మాత్మీయోనామభూభుజామ్
హోతారమపి జుహ్వానం స్పృష్టో దహతి పావకః.

క. మనుజులలో నెవ్వఁడు దగఁ
దనవాఁ డనువాఁడు దుష్ట ♦ ధరణీశునకుం
దనకయి వ్రేలిమి వ్రేల్చెడు
జనుని తనువుఁ గాల్చు వాయు ♦ సఖుఁ డదయుండై. 47

తా॥ తనకొఱకే హోమము చేయుచున్నను సిద్ధపడియున్న వానినిగూడ గాల్చునట్టి నిప్పువంటివాడగు రాజున కెంతయిష్టముగా మెలగినను రాజానుగ్రహుఁడు కానేరడు. కావున వారిని యాశ్రయించ గూడదు.

శ్లో. మౌనా న్మూకః ప్రవచనపటు ర్వాచకో జల్పకో వా
ధృష్టః పార్శ్వే భవతి చ వసన్ దూరతోఽప్యప్రగల్భః
క్షాంత్యా భీరుర్యది న సహతే ప్రాయశో నాభిజాతః
సేవాధర్మః పరమగహనో యోగినా మప్యగమ్యః. 48

ఉ. మౌనముచేత మూఁగయు స ♦ మంచితవక్తృ ప్రలాపి చెంగటం
బూని వసింప దిట్ట దమ ♦ ముందట దవ్వుగ నుండె నేని శా
లీనుఁడు దాల్మి భీరుఁ డవ ♦ లిప్తుఁడు దాలిమి లేనిబంటు భూ
జానులసేవ దుష్కర మ ♦ సాధ్యము యోగులకైన నిద్ధరన్. 48

తా. ప్రభువులు మితిగా మాట్లాడినవానిని మూఁగవానిగను, యుక్తాయుక్తముగా మాట్లాడిన ప్రేలరిగాను, ఎల్లప్పుడు దగ్గరగాయున్న దిట్టతనము గలవాఁడనియు, దూరముగా నున్నచో శక్తిలేని వాఁడనియు, ఓర్పు కలిగియున్నచో పిరికియనియు ధైర్యవంతుడయిన శాంతము లేనివాఁడనియుఁ జెప్పుదురు. కావుఁన రాజులను గొల్చుట మునులకైనను కష్టతమమయినది.

శ్లో. ఉద్భాసితాఖిలఖలస్య విశృంఖలస్య
ప్రోద్గాఢవిస్మృతనిజాధమకర్మవృత్తేః
దైవా దవాప్య విభవస్య గుణద్విషోస్య
నీచస్య గోచరగతై స్సుఖమాస్యతే కైః. 49

చ. ఖలు లగువారలం దురధి ♦ కారసమర్థులఁ జేసి తా నిర
ర్గళగతియై నికృష్టనిజ ♦ కర్మము విస్మృతిపా లొనర్చి ని
శ్చలగుణవైరియై విధివ ♦ శంబున సంపద గాంచి తుళ్లుచున్
మెలఁగు నృపాలుదేశమున ♦ మేలులభించునె యెట్టివారికిన్. 49

తా. సుజనుల నిష్టపడక కుజనుల కధికారములిచ్చి గొప్పకు దెచ్చినట్టి వాఁడును తన యిష్టానుసారముగ సంచరించువాఁడును సిగ్గులేనివాఁడయి పూర్వము జేసిన నీచపుబనులను మఱచి దురదృష్టవశమున గలిగిన యైశ్వర్యముచే మదించి సుగుణంబుల నొల్లక యుండువాఁడును నీచుఁడునైన ప్రభువు యొక్క పాలనమందు నివసించు వాఁడెవ్వఁడును సుఖింపనేరఁడు.

శ్లో. ఆరంభ గుర్వీ క్షయిణీ క్రమేణ
లఘ్వీ పురావృద్ధి ముపైతి పశ్చాత్
దినస్య పూర్వార్ధ పరార్ధ భిన్నా
ఛాయేవ మైత్రీ ఖలసజ్జనానామ్. 50

తే. గీ. మొదలఁ జూచిన గడుగొప్ప ♦ పిదపఁ గుఱుచ
యాదిఁ గొంచము తర్వాత ♦ నధిక మగుచుఁ
దనరు దినపూర్వపరభాగ ♦ జనితమయిన
చాయపోలిక గుజనస ♦ జ్జనులమైత్రి. 50

తా. కుజనుల స్నేహము ఉదయకాలమునందలి నీడవలె మొదట పెద్దదిగా నుండి క్రమముగా తగ్గిపోవును సుజనుల స్నేహము మిట్టమధ్యాహ్నపు నీడవలె చిన్నదిగానుండి క్రమ క్రమముగా హెచ్చును. ఈ రెంటిలో నేది శ్రేయమో విచారించి గ్రహింపవలయును.

శ్లో. మృగమీనసజ్జనానాం తృణజలసంతోషవిహితవృత్తీనాం
లుబ్ధకధీవరపిశునా నిష్కారణ మేవ వైరిణో జగతి. 51

తే. గీ. కసవుచే నీటిచే మోద ♦ కలనచేత
బ్రతుకు మృగ మీన సజ్జన ♦ ప్రకరమునకు
శబరకైవర్తసూచక ♦ జనులు జగతిఁ
గారణము లేనిపగవారు ♦ గారె తలఁప. 51

తా. నీటిచేఁ జేపలును, గడ్డిచే జంతువులును, సంతోషముచే సజ్జనులును బ్రతుకుచుండగాఁ జేపలను జాలరివాండ్రును మృగములను కిరాతకులును సజ్జనులను కొండెగాండ్రును బాధపెట్టుచున్నారు. పై పన్నియు కారణములేని కలహములే కదా!

6 సుజనపద్ధతి.

శ్లో. వాంఛా సజ్జనసంగతౌ పరగుణే ప్రీతి ర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితిరతి ర్లోకాపవాదా ద్భయం
భక్తి శ్శూలిని శక్తి రాత్మదమనే సంసర్గముక్తిః ఖలై
రేతే యేషు వసంతి నిర్మలగుణా స్తేభ్యోనమః కుర్మహే. 52

మ. సుకృతిశ్రేష్ఠులగోష్ఠియుం బరగుణ ♦ స్తోమంబునం బ్రీతి దే
శికసంసేవయు విద్యయందు రుచి స్వ ♦ స్త్రీ కేళి లోకాపవా
దకథాభీతియు విష్ణుభక్తి దమనో ♦ ద్యచ్ఛక్తియున్ సాధుదూ
షక సాంగత్యవిముక్తియుం గలమనీ ♦ షావంతులం గొల్చెదన్. 52

తా. సుజన సహవాస మందాసక్తియు, పరుల మంచిగుణములకు సంతోషించుట, సువిద్యల యందాసక్తియుండుట, స్వస్త్రీ కేళినే కోరుట, లోకాపవాద భీతియు, దైవ భక్తియుండుట యను సుగుణంబు లెవ్వరికి గలవో వారు వందనార్హులుగాన వందనము జేయుచున్నాను.

శ్లో. విపది ధైర్య మథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః
యశసి చాభిరతి ర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధమిదం హి మహాత్మనామ్. 52

ఉ. ఆపదలందు ధైర్యగుణ ♦ మంచితసంపదలందు దాల్మియున్
భూపసభాంతరాళమునఁ ♦ బుష్కలవాక్చతురత్వ మాజి బా
హాపటుశక్తియుఁ గా యశము ♦ నందనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతి ♦ జన్యగుణంబులు సజ్జనాళికిన్. 53

తా. మనోధైర్యము ఆపత్కాలమందు గలిగియుండుట సంపదకాలమందు ఓర్పు కలిగియుండుట విద్వత్సభలందు వాక్చాతుర్య మగపడునట్లుమాట్లాడుట రణమునందు భుజశక్తి గలిగియుండుట, కీర్తిబడయుకొనుట యందాసక్తియు, విద్యయందు మిగుల నాసక్తి యనెడి యీగుణములు మహాత్ములకు స్వభావసిద్ధములై యుండును.

శ్లో. కరే శ్లాఘ్య స్త్యాగ శ్శిరసి గురుపాదప్రణయితా
ముఖే సత్యావాణీ విజయి భుజయోర్వీర్య మతులం
హృది స్వచ్ఛా వృత్తి శ్శ్రుత మధిగతం చ శ్రవణయో
ర్వినా ప్యైశ్వర్యేణ ప్రకృతి మహతాం మండనమిదం. 54

చ. కరమున నిత్యదానము ము ♦ ఖంబున సూనృతవాణి యూఁదలం
గురుచరణాభివాదన మ ♦ కుంఠిత వీర్యము దోర్యుగంబునన్
వరహృదయంబునన్ విశద ♦ వర్తన మంచితవిద్య వీనులన్
సురుచిరభూషణంబు లివి ♦ సూరులకున్ సిరిలేనియప్పుడున్. 54

తా. చేతులతో సదా దానము చేయుట, సదా సత్యమునే మాట్లాడుట, గురు పాదారవిందములను శిరస్సున దాల్చుట, భుజయుగమునకు జయము నిచ్చుబలమును, నిర్మలమగు మనస్సును, చెవులకు శాస్త్రశ్రవణమును నివి సత్పురుషులకు నైశ్వర్యములు లేకపోయినను గొప్పయలంకారములు.

శ్లో. ప్రాణాఘాతా న్నివృత్తిః పరధనహరణే సంయమ స్సత్యవాక్యం
కాలే శక్త్యా ప్రదానంయువతిజనకథామూకభావః పరేషామ్
తృష్ణా స్రోతో విభంగో గురుషు చ వినయస్సర్వభూతానుకంపా
సామాన్యం సర్వశాస్త్రేష్వనుపహతవిధి శ్శ్రేయసా మేష పంథా. 55

మ. పరహింసాపరకీయవిత్తహరణా ♦ భావంబు సత్యవ్రతా
దరముం దానపర్వత మన్యవనితో ♦ దంతోక్తి మూకత్వముం
బరతృష్ణాఝురభంజనంబు గురున ♦ మ్రత్వంబునుం బ్రాణిభృ
త్కరుణాశాస్త్రసమత్వసద్విధులు భ ♦ ద్రప్రాప్తికిన్మార్గముల్. 55

తా. ఇతరులను హింసింపకుండుటయు, యితరులధనాపహరణాసక్తుడు గాకుండుటయు, సత్యమునం దాసక్తియు, శక్త్యనుసారంబుగా దానముం జేయుటయు, పరాంగనలమాటలు చెప్పకొనకుండుటయు, గురుజనులందు వినయవర్తనమును జంతుసముదాయమందు దయయునను నివి మంచిమార్గములు.

శ్లో. సమ్పత్సుమహతాం చిత్తం భవే దత్యల్ప కోమలం
ఆపత్సుచ మహాశైల శిలాసంఘాతకర్కశమ్. 56

తే. గీ. సంపదలుగల్గుతఱి మహా ♦ జనులహృదయ
మభినవోత్పలకోమలం ♦ బగుచు వెలయు
నాపదల నొందునపుడు మ ♦ హామహీధ
రాశ్మసంఘాతకర్కశం ♦ బై తనర్చు. 56

తా. మహానుభావులు సంపదగలిగియున్నప్పుడు గర్వముంజెందక యప్పుడు వికసించినతామరపువ్వులోలె నుందురు. దారిద్ర్యముచే కృశించినను పెనుకొండయొక్క గండశిలలవలె ధైర్యము చెడక యుందురు.

శ్లో. ప్రియా న్యాయ్యా వృత్తి ర్మలిన మసుభంగే ప్యసుకరం
త్వసన్తో నాభ్యర్థ్యా స్సుహృదపినయాచ్యః కృశధనః

విపద్యుచ్చైః స్థైర్యం పదమనువిధేయంచ మహతాం
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్. 57

మ. అసమానప్రియనీతివర్తనము ప్రా ♦ ణాంతంబునందుం మలీ
మస మార్గాప్రియ మదుష్టయాచన మసం ♦ పత్త్వార్థనాభావమున్
వ్యసనావాప్తిని ధైర్యముం బుధజనా ♦ త్యంతానుకూలత్వమీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహా ♦ ర్యశ్రేణికిం దెల్పెనో. 57

తా. న్యాయమగు నడవడినే యిష్టపడుట, ప్రాణాపాయమందైనను దుష్కార్యములు చేయకుండుట, ఏవిషయమందునగాని నీచుల ప్రార్థింపకుండుట, ప్రాణస్నేహితుఁడైనను ధనహీనుఁడయ్యేనేని యాచింపకుండుట, ఆపత్కాలమందు ధైర్యమును గలిగియుండుట, పండితుల కిష్టమైన వ్యాపారంబునే చేయుట, అనెడి యీదుస్సాధ్యమైన అసిధారావ్రతము నెవ్వరు మహాత్ములకు బోధించిరో తెలియదు.

శ్లో. ప్రదానం ప్రచ్ఛన్నం గృహ ముపగతే సంభ్రమవిధిః
ప్రియంకృత్వా మౌనం సదసి కథనం చాప్యుపకృతేః
అనుత్సేకో లక్ష్మ్యాం నిరభిభవసారాః పరకథాః
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్. 58

మ. ప్రాసగం దానము గుప్త మర్థిభవనం ♦ బుం జేరు-చో సంభ్రమో
ల్లసదుత్తానవిధానముం బ్రియవిధుల్ ♦ గావించి మౌనంబు రా
జసభం మిత్రకృతప్రకాశనము గు ♦ ర్వాసకర్మవై ముఖ్య మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు ♦ మహార్యశ్రేణికిం చెల్పెనో. 58

తా. చేసినదానము ఇతరులకు దెలియకుండుట, యింటికివచ్చిన యాచకు నాదరించుట, ఆతనికి గావలసినది యన్యుల కెరుకపరచకుండుట, రాజవిద్వత్సభలందు తన స్నేహితుడు చేసినయుపకారము వెల్లడించుట, సంపదయున్నతటి గర్వము లేకుండుట, ఇతరుల విషయములు నిందారహితముగా మాట్లాడుట యనెడి యీ యసిధారావ్రత మెవ్వడు సుజనబృందమునకు నేర్పిరోకదా?

శ్లో. సంతప్తా యది సంస్థితస్య పయసో నామాపి న శ్రూయతే
ముక్తాకారయతా తదేవనలినీ పత్రస్థితం దృశ్యతే
అంతస్సాగర శుక్తిమధ్య పతితం తన్మౌక్తికం జాయతే
ప్రాయేణాధమమధ్యమోత్తమజుషా మేవంవిధావృత్తయః. 59

ఉ. నీరము తప్తలోహమున ♦ నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళి ♦ నీదళసంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మ ♦ ణిత్వము గాంచు సమంచిత ప్రభం
బౌరుష వృత్తు లిట్లధమ ♦ మధ్యము నుత్తముఁ గొల్చువారికిన్. 59

తా. కాలిన యినుముపై జలముఁ బోసినచో పేరులేకుండ నశించును. ఆనీరే తామరాకుపై బడి తళతళ ముత్యమువలె ప్రకాశించును. ఆనీరె ముత్యపు చిప్పలో బడి రత్నరూపము నొందును అట్లగును గానే లోకంబున, నరుని మధ్యముని ఉత్తముని సేవింప వారి కధమమధ్యమోత్తమ గుణంబులు పట్టుబడును

శ్లో. ప్రీణాతి యస్సుచరితైః పితరం సపుత్రో
యద్భర్తు రేవ హిత మిచ్ఛతి తత్కళత్రమ్
తన్మిత్ర మాపది సుఖేచ సమక్రియం య
దేతత్త్రియం జగతి పుణ్యకృతో లభంతే. 60

చ. జనకుని బూజలం గడు బ్ర ♦ సన్నుని జేయునతండు పుత్రుఁడే
వనిత మెలంగు భర్తృవశ ♦ వర్తినియై యది సత్కళత్రమే
జనుఁడు విపత్తి సౌఖ్యసదృ ♦ శక్రియుఁడాతఁడు మిత్రు డీత్రయం
బును జగతిన్ లభించు గడుఁ ♦ బుణ్యము జేసిన యట్టివారికిన్.60

తా. భక్తిమీర తండ్రిని బూజించి యాతని మెప్పుబడయునతండే నిజమయిన పుత్రుడు. భర్త. సుఖముగోరునదే మంచి భార్య. కష్టమందు గాని సుఖమందు గాని కలిమి చెలిమి గలిగియుండువాడే నిజమైన స్నేహితుడు. అత్యధిక పుణ్యాత్ములకే యిట్టి ముగ్గురు లభింతురు.

శ్లో. నమ్రత్వేనోన్నమంతః పరగుణకథనైః స్వాన్గుణాన్ఖ్యాపయన్త
స్స్వార్థాన్సంపాదయంతో వితతపృథుతరారంభయత్నాః పరార్థే
క్షాంత్యైవాక్షేపరూక్షాక్షరముఖరముఖాందుర్జనాన్దుఃఖయన్తః
సంతస్సాశ్చర్యచర్యా జగతి బహుమతాః కస్యనాభ్యర్చనీయాః.

చ. నతులగుచున్ మహోన్నతిఁ ద ♦ నర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతి బ్రకటించుచు బరజన ♦ ప్రియకార్యసమర్థతన్ నమం
చిత నిజకార్య సంగ్రహముఁ ♦ జేయుచు నిష్ఠుర వాదులన్ క్షమా
ధృతి నిరసించుచుం బరఁగు ♦ ధీరులు పుణ్యులు గారెయేరికిన్. 61

తా. వినయవర్తనచే గొప్పదనమందుచు పరులమంచి గుణంబుల నుగ్గడించుచు దమ గుణంబుల బయలుపెట్టుకొనుచు నితరకార్యార్థమై దిరుగుచు దమకార్యాము చక్కబెట్టుకొనుచు తమ్ము కఠినముగా మాట్లాడువారిని తమయోరిమిచే దిరస్కరించెడి మహాత్ములకు నమస్కారము చేయుచున్నాను.

7 పరోపకారపద్ధతి.

శ్లో. భవంతి నమ్రాస్తరవః ఫలోద్గమై
ర్నవాంబుభి ర్భూరివిలంబినో ఘనాః
అనుద్ధతాస్సత్పురుషాస్సమృద్ధిభిః
స్వభావ ఏవైష పరోపకారిణామ్.

తే. గీ. తరువు లతిరసఫలభార ♦ గురుత గాంచు
నింగి వ్రేలుచు నమృతమౌ ♦ సంగు మేఘుఁ
డుద్ధతులు గారు బుధులు సమృద్ధి చేత
జగతి నుపకర్తలకు నిది ♦ సహజ గుణము. 62

తా. రసాల పనసాది వృక్షములు ఫలభారముచే వంగియున్నవి. నూత్న జలభారముచే మేఘములు వంగియున్నవి. సుజనులు సర్వసంపదలతోఁ గూడినవారైనను గ

గ్వముఁ జెందక యాచింపకయే దానధర్మములుఁ జేయుదురు. పరోపకారాసక్తుల కది సహజగుణముకదా?

శ్లో. శ్రోత్రం శ్రుతేనైవ నకుండలేన
దానేన పాణి ర్నతుకంకణేన
విభాతి కాయః కరుణాపరాణాం
పరోపకారేణ నచందనేన. 63

తే. గీ. అమరుఁ జెవి శాస్త్రమునఁ గుండ ♦ లమునఁ గాదు
వలయమున నొప్పు దీవిచే ♦ వెలయుఁ బాణి
యరుదయాఢ్యుల మేన ప ♦ రోపకార
కలన రాణించు గంధంబు ♦ వలన గాదు. 63

తా. పరోపకారశీలురకు శాస్త్రశ్రవణమువలననే కర్ణములకలంకారమగును గాని బంగారు కుండలముచేత గాదు సత్పాత్రదానమే వారిచేతుల కలంకారముగాని కంకణముఁ చేతగాదు. వారి శరీరమునకు పరోపకారమే యలంకారముగాని చందనాది పైపూతలచేత గాదు.

శ్లో. పద్మాకరం దినకరో వికచం కరోతి
చంద్రో వికాసయతి కైరవచక్రవాలమ్
నాభ్యర్థితో జలధరోపి జలం దదాతి
సంత స్స్వయం పరహితే విహితాభియోగాః. 64

తే. గీ. ద్యుమణి పద్మాకరము విక ♦ చముగఁ జేయుఁ
గుముదహర్షంబుఁ గావించు ♦ నమృతసూతి
యర్థితుఁడు గాక జల మిచ్చు ♦ నంబుధరుఁడు
సజ్జనులు దారె పరహితా ♦ చరణమతులు. 64

తా. తామరలచే సూర్యుఁడు యాచింపబడకయే వానిని వికసింపఁ జేయుచున్నాడు. కలువలచే యాచింపబడకయే చంద్రుఁడు వానిని వికసింపఁ జేయుచున్నాడు. జనులచే మేఘుడు యాచింపబడకయే జలము కురియించుచున్నాడు. కావున

[illegible]

శ్లో. ఏతే సత్పురుషాః పరార్థఘటకా స్స్వార్థాన్ పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థ ముద్యమభృతః స్వార్థావిరోధేన యే
తేమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నంతి యే
యేతు ఘ్నంతి నిరర్థకం పరహితం తే కే న జానీమహే. 65

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థ ప్రాపకుల్ సజ్జనుల్
తమకార్యంబు ఘటింపఁజేయుచున్ బరహితార్థవ్యాప్రుతుల్ మధ్యముల్
తమ కై యన్యహితార్థ ఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థభం
గముగావించెడు వారి కెవ్వరొ యెఱుంగ శక్యమే యేరికిన్.65

తా. తమకార్యములను విడచి పరుల కుపకార మొనర్చునట్టివా రుత్తములు. తమ కార్యములఁ జేసికొనుచు నితరుల కుపకార మొనరించెడివారు మధ్యములు. తమకార్యముకొఱకు నితరులకార్యముఁ జెడగొట్టువారు మనుష్యులను రక్కసులుగాన నధములు. తమ కేప్రయోజనము లేకయే యితరులకార్యముల జెరచువా రెట్టివారో తెలిసికొన శక్యము గాదు.

శ్లో. పాపాన్నివారయతి యోజయతే హితాయ
గుహ్యం నిగూహతి గుణాన్ ప్రకటీకరోతి
ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే
సన్మిత్రలక్షణ మిదం ప్రవదంతి సన్తః 66

తే. గీ. అఘమువలన మఱల్చుహి తార్థకలితుఁ
జేయు గోప్యంబు దాఁచుఁ బోషించు గుణము
విడువఁ డాపన్ను లేవడ నీవి నిచ్చు
మిత్రు లక్షణంబుల నొలఁగిరి చూడఁ. 66

తా. సుజనులు పాపకృత్యమునుండి మఱల్చుట, మంచికర్మములం జేయుచు మిత్రుని రహస్యముల గుప్తముగానుంచుట, సుగుణంబుల నభివృద్ధిఁ జేసికొనుచు సహాయమాపదలందు [illegible] మిత్రుని [illegible].

శ్లో. క్షీరేణాత్మగతోదకాయ హి గుణా దత్తాః పురా తేఽఖిలాః
క్షీరోత్తాపమవేక్ష్య తేన పయసా స్వాత్మా కృశానౌ హుతః
గన్తుం పావక మున్మన స్తదభవ ద్దృష్ట్వా తు మిత్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్రీ పున స్త్వీదృశీ. 67

ఉ. క్షీరము మున్ను నీటికి కొసఁ ♦ గెన్ స్వగుణంబులు దన్నుఁ జేరుటన్
క్షీరము దప్తమౌట గని ♦ చిచ్చున కీనె నిజాంగము న్బయః
పూర సుహృద్విపత్తిఁ గని ♦ వహ్నిఁ జొచ్చె జలము గ్రమ్మఱన్
నీరము గూడి శాంతమగు ♦ నిల్చు మహాత్ముల మైత్రి యీగతిన్. 67

తా. పాలు తన్ను జేరిన నీటికి తెల్లదనము, తియ్యదనము మొదలగు తనగుణము లన్నియు నిచ్చి మైత్రి జేసుకొనును. పిదప నా పాలగ్నిచే తపించుట జూచి సహింపలేక యగ్నియందు తనశరీరము దగ్ధము జేసుకొనును. తనస్నేహితుడగు నీరున కిట్టి యాపద వచ్చెనని దుఃఖించి పాలు నిప్పులో పడిపోవుటను యత్నింపగా జలమునచ్చి కలియుటచే యూరడిల్లును. కావున సత్పురుషుని స్నేహ మిట్లే యుండును.

శ్లో. ఇత స్స్వపితి కేశవః కుల మిత స్తదీయద్విషా
మితశ్చ శరణార్థినాం శిఖరిణాం గణాః శేరతే
ఇతోఽపి బడబానలః సహ సమ స్తసంవర్తకై
రహో వితతమూర్జితం భరసహంచ సింధోర్వపుః. 68

చ. ఒకయెడఁ బవ్వళించు హరి ♦ యొక్కెడ వసియించు రాక్షస
ప్రకరము లొక్కచో నడఁగు ♦ బర్వతసంఘము లొక్కెడన్ బలా
హకములతోడ నుండు బడ ♦ బాగ్నియు విస్తృతమూర్జితంబునుం
బ్రకటభరక్షమం బగుచు ♦ భాసిలు నౌర సముద్రమెంతయున్. 68

తా. పదునాలుగు గజంబుల కుక్షియందుగల విష్ణువు సముద్రమునం దొకచోట బరుండును. మఱొకచోట బడబాగ్ని యుండును. వేఱొకచోట నింద్రాదులకు భయపడి పరుగిడి వచ్చిన మైనాకాది మహాపర్వతము లున్నవి. అయినను అంతులేని సముద్రమెంతయుఁ బ్రకాశించుచున్నది.

శ్లో. జాతః కూర్మః స ఏకః పృథుభువనభరా యార్పితం యేన పృష్ఠం
శ్లాఘ్యం జన్మ ధ్రువస్య భ్రమతి నియమితం యత్ర తేజస్విచక్రం
సఞ్జాతవ్యర్థపక్షాః పరహితకరణే నోపరిష్టాన్న చాధో
బ్రహ్మాణ్డోదుంబరాంత ర్మశకవ దపరే జంతవో జాతనష్టాః. 69

చ. వితతజగద్భరంబు దన ♦ వీఁపునఁ దాల్చినకూర్మనాథుడున్
సతతము చంద్రభాస్కరుల ♦ చక్రముఁ ద్రిప్పుధ్రువుండు సజ్జనుల్
ప్రతిభ నజాండజంతుఫల ♦ రంధ్రవశేన్మశకంబులట్లనిం
దితవిఫలార్థ సంగతి జ ♦ నించి నశించుఁ దదన్యజంతువుల్. 69

తా. అవతారములలో నాదికూర్మము పదునాల్గుభువనములను దనవీపున భరించు చున్నది. అవతారములలో నెల్లయాదియే ధన్యజీవి ధ్రువుఁడు జ్యోతిశ్చక్రమును దిప్పుచున్నాఁడు. కాన యాతఁడు ధన్యుఁడు. వారిద్దరి మధ్యగా సమస్తప్రాణులు, పుట్టుచు, గిట్టుచున్నవి. ఈప్రాణుల గతి మేడిపండులోని దోమల విధముగా నున్నది గదా?

శ్లో. తృష్ణాంఛింది భజ క్షమాం జహి మదం పాపే రతిం మా కృథాః
సత్యం బ్రూ హ్యనుయాహి సాధుపదవీం సేవస్వ విద్వజ్జనమ్
మాన్యా న్మానయ విద్విషోప్యనునయ ప్రఖ్యాపయ ప్రశ్రయం
కీర్తిం పాలయ దుఃఖితే కురు దయా మేత త్సతాం చేష్టితం. 70

శా. ఆశాసంహారణంబు నోర్మియు మద ♦ త్యాగంబు దుర్దోషహాం
ఛాశూన్యత్వము సత్యమున్ బుధమతా ♦ చారంబు సత్సేవయున్
వైశద్యంబును శత్రులాలనము మా ♦ న్యప్రీతియుం బ్రశ్రయ
శ్రీశాలిత్వము దీనులందుఁ గృపయున్ ♦ శిష్టాళికిన్ ధర్మముల్. 70

తా. సజ్జనవ్యాపారముసేవియు, ఆశలేకుండుట, ఓర్మికలిగి యుండుట, విద్యవలనిమదము నడఁచుట, పాపపుబనులను జేయకుండుట, సత్యమందాసక్తి యుండుట, సన్మార్గవర్తనము కలిగియుండుట, విద్వజ్జనులం గొలుచుట, పూజ్యులను బూజించుట, పగవారలైనను లాలించుట, సిద్ధులయెడ గౌరవముగనుండుట, కీర్తిని రక్షించుకొనుట, దుఃఖితులందు దయకలిగి యుండుట.

శ్లో. మనసి వచసి కాయే పుణ్యపీయూషపూర్ణా
స్త్రిభువనముపకారశ్రేణిభిః ప్రీణయన్తః
పరగుణపరమాణూన్ పర్వతీకృత్యనిత్యం
నిజహృది వికసంత స్సంతిసంతః కియంతః. 71

చ. హృదయవచశ్శరీరముల ♦ నెంతయుఁ బుణ్యసుధాప్రపూర్ణులై
ముదముబహూపకారముల ♦ మూఁడుజగంబులకుఁ ఘటించుచున్
వదలక సాధుసద్గుణాల ♦ వఁబులు గొండలు సేసి మెచ్చుచున్
మదిని వికాసయుక్తు లగు ♦ మాన్యులు గొందఱు వొల్చురిద్ధరన్ . 71

తా. మనసా వాచ శరీరంబుల పుణ్యమనే అమృతముచే నింపబడినవారై ఆనందంబును, ఉపకారము, త్రిలోకంబుల నుల్లసిల్లజేయుచున్నారును, ఇతరుల కొంచపుగుణములను గొప్పవిగాజేసి మనస్సునందు యానందించే సుజనులు కొందఱే కలరుగాని పెక్కుమంది లేరు.

8 ధైర్య పద్ధతి.

శ్లో. రత్నైర్మహార్ఘై స్తుతుషు ర్న దేవా
న భేజిరే భీమవిషేణ భీతిమ్
సుధాం వినా నప్రయయు ర్విరామం
న నిశ్చితార్థా ద్విరమంతి ధీరాః. 72

తే. గీ. తనిసిరే వేల్పు లుదధి ర ♦ త్నముల చేత
వెఱచిరే ఘోర కాకోల ♦ విషము చేత
విడిచిరే యత్న మమృతంబు ♦ వొడముదనుక
నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు 72

తా. రాక్షసులు, దేవతలు, అమృతాసక్తిచే పాలసముద్రమును తఱచిరి. అందు మొదట రత్నములు బుట్టెను. ఆరత్నములతో దేవరాక్షసులు సంతోషింపలేదు. కొంతకాలమునకు ముల్లోకంబుల దహించివైచు హాలాహలంబను మహావిషముఁ బుట్టినది.

దానికి వారు భయపడలేరు. వారు కోరిన యమృతము పుట్టువఱకు విలుకాటను మానలేదు. అట్లే ధైర్యసంపన్నులు ప్రారంభించిన కార్యమగువఱకు తమయభిప్రాయము వదలరు.

శ్లో. ప్రారభ్యతే న ఖలువిఘ్నభయేన నీచైః
ప్రారభ్య విఘ్నవిహతా విరమంతి మధ్యాః
విఘ్నై ర్ముహుర్ముహు రపిప్రతిహన్యమానాః
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజంతి. 73

శా. ఆరంభింపరు నీచమానవులు ♦ ఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురురువి ♦ ఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ♦ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ♦ ప్రజ్ఞానిధుల్ గావునన్. 73

తా. విఘ్నములు కలుగునని భయముచే యధములు ఏపనిని యారంభింపరు. మధ్యములు ఏపనినైన మొదలుపెట్టి మధ్యనాటంకములు గలిగెనేని మానివేయుదురు. ధైర్యమే మొదటిగుణముగాగల యుత్తములు తాము ప్రారంభించినపని నెఱవేరువఱకు మాటిమాటికి విఘ్నములు గలిగినను విడువక చేయుదురు.

శ్లో. క్వచి త్పృథ్వీశయ్యః క్వచి దపిచ పర్యంకశయనః
క్వచి చ్ఛాకాహారః క్వచి దపిచ శాల్యోదనరుచిః
క్వచి త్కంథాధారీ క్వచి దపిచ దివ్యాంబరధరో
మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖం. 74

మ. ఒకచో నేలను బవ్వళించు నొకచో ♦ నొప్పారుఁ బూసెజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో ♦ నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంతధరించు నొక్కొకతఱిన్ ♦ యోగ్యాంబర శ్రేణి లె
క్కకు రానీయఁడు కార్యసాధకుఁడు దుః♦ఖంబున్ సుఖంబున్ మదిన్.

తా. కార్యసాధకుఁడు తన పని నెఱవేఱుటకు యెట్టికష్టములనైనను గాని లెక్కసేయఁడు కార్యసాధనమునకై యొకప్పుడు కటిక నేలమీద గాని మృదువైన పరుపు పఱువబడిన పర్యంకమునందు గాని పరుండును. కందమూలములను గాని లేక పంచ

భక్ష్య పరమాన్నమునుగాని భుజించును. సహస్రాక్షులు గలిగిన చింకిబొంతనుగాని కాంచన పీతాంబరమునుగాని ధరించును.

శ్లో. నిందంతు నీతి నిపుణా యది వాస్తువంతు
లక్ష్మీః సమావిశతు గచ్ఛతువా యథేష్టమ్
అద్యైవవా మరణమస్తు యుగాంత రేవా •
న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః. 75

శా. నీతి ప్రౌఢ విహారులైన నిపుణుల్ ♦ నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతిం జెందిన సంపదల్ నిలువనీ ♦ గాఢంబుగా పోఁగనీ
ఘాతం బప్పుడు పొందనీ నియతిమై ♦ గానీ యుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబు దప్పరుగదా ♦ నిత్యంబు ధీరోత్తముల్. 75

తా. బుద్ధిమంతులు పరులు తమ్ము భూషించినను, దూషించినను, మరణమిప్పుడే కలిగినను. లేక యుగాంతంబునకు కలిగినను, నీతిపదమును మాత్రమును దప్పక యుందురు.

శ్లో. కాంతా కటాక్షవిశిఖా నఖనంతి యస్య
చిత్తం ననిర్దహతి కోప కృశానుతాపః
కర్షంతి భూరివిధయాశ్చ న లోభపాశై
ర్లోకత్రయం జయతి కృత్స్న మిదం సధీరః. 76

ఉ. మానవతీకటాక్షశిత ♦ మార్గణముల్ విదలింపఁ జాల వె
వ్వానిమనంబు కోపమయ ♦ వహ్ని దహింపదు లోభపాశసం
తానము మాల్యచందన వి ♦ తానములున్ వెతసేయనోపఁగా
వ్వానివశంబునన్ మెలఁగు ♦ వాఁడుజయించుజగంబులన్నియున్.

తా. ఏమనుజుని మనస్సు లతాంగివాడితూపులు భూషింపలేవో, కోపాగ్నికిం ధనముకాడో పేరాసలు లేక లోభమనెడి త్రాళ్లకు చిక్కక, భోగ భాగ్యంబులకుఁ గరఁగఁడో, గనుక వాఁడే సమస్త లోకములను జయించును.

శ్లో. కదర్థితస్యాపి హి ధైర్యవృత్తే
ర్నశక్యతే ధైర్య గుణః ప్రమార్ష్టుమ్
అధో ముఖస్యాపి కృతస్య వహ్నే
ర్నాధ శ్శిఖాయాతి కదాచి దేవ. 77

తే. గీ. నియతిచేతఁ గదర్థితుం ♦ డయిన ధైర్య
పరుని ధైర్యగుణంబు మా ♦ న్పంగఁ దరమె
క్రిందుసేయంగఁ బడినట్టి ♦ కృష్ణ పథుని
కీలయొందయిన మీఁదుగాఁ ♦ గెరలుఁ గాదె. 77

తా. మండుచున్న యగ్నిని దలక్రిందుఁజేసినచో దానిజ్వాల క్రిందికిపోనట్లు ధైర్యవంతు నెంతభంగపరచినను వాని ధైర్యము జెడదు.

శ్లో. వరం తుంగాచ్ఛృంగా ద్గురుశిఖరిణః క్వాపివిషమే
పతిత్వాయం కాయః కఠినదృషదంతే విదలితః
వరంన్యస్తో హస్తః ఫణిపతిముఖేతీక్ష్ణదశనే
వరంవహ్నౌపాత స్తదపి న కృత శ్శీలవిలయః. 78

చ. ఉరుతర పర్వతాగ్రమున ♦ నుండి దృఢం బగు ఱాతిమీఁద స
త్వరముగఁ ద్రెళ్లి కాయము హ ♦ తంబుగఁ జేయుట మేలు గాలిమే
పరిదొరవాఁత గేలిడుట ♦ బాగుహుతాశన మధ్యపాతముౕ
వరమగుఁజారుశీలగుణ ♦ వర్జన మర్హ్వముగాదు చూడఁగన్. 78

తా. గొప్ప కొండచివరభాగమునుండి పెద్దరాతిపై నతితొందరగా దేహమును పలుగగొట్టుకొని చచ్చుటమంచిది. లేక పదునైనకోరలుగలిగిన యాదిశేషుని ముఖమందు చేతులుంచుట గొంత మంచిది. అగ్నిజ్వాలలయందుబడి భస్మమగుట మేలుకాని సుగుణముల విడుచుట మాత్రము మంచిదికాదు.

శ్లో. వహ్ని స్తస్య జలాయతే జలనిధిః కుల్యాయతే తత్‌క్షణా
న్మేరుః స్వల్పశిలాయతే మృగపతి స్సద్యః కురంగాయతే

వ్యాలో మాల్య గుణాయతే విషరసః పీయూషవర్షాయతే
యస్యాంగేఖిలలోకవల్లభతమం శీలం సమున్మీలతి. 79

చ. అతనికి వార్ధికుల్యయగు ♦ నగ్ని జలంబగు మేరుశైల మం
చిత శిలలీలనుండు మద ♦ సింహము జింక తెఱంగుఁ దాల్చుఁ గో
పితఫణి పూలదండయగు ♦ భీష్మవిషంబు సుధారసంబగున్
క్షితి జనసమ్మతంబగు సు ♦ శీలమదెవ్వని యందు శోభిలున్. 79

తా. సుశీల మదెవ్వనియందు ప్రకాశించి యుండునో యాతనికి సహించు నట్టియగ్ని నీటివలె చల్లగను, పాడవగు మేరుపర్వతము చిన్న రాయివలెను, దాటరాక్య ముగాని సముద్రము చిన్న కాలువగాను, మదించిన సింహము సాధువగు జింక వంటిదిగాను, విషరోషములచే గూర్చిన మైన యురగము పూలదామము వలెను, కాకోలవిషమమృతముతో సమానముగను ఇట్లు దుఃఖకరము లగునవి సుఖవంతము లగును.

శ్లో. ఛిన్నోఽపి రోహతి తరుః
క్షీణోఽప్యుపచీయతే పున శ్చంద్రః
ఇతి విమృశన్త స్సన్తః
సన్తప్యన్తే న విప్లుతా లోకే. 80

తే. గీ. ఖండితంబయ్యు భూజంబు ♦ వెండి మొలచు
క్షీణుఁడయ్యును నభివృద్ధిఁ ♦ జెందుసోముఁ
డివ్విధమున విచారించి ♦ యొడలు కి
జనములకు దాపమొందరు ♦ సాధు జనులు. 80

తా. చెట్టు ఖండితమైనను తిరిగి మొలచును చంద్రుడు క్షీణించిపోవుచున్నను తిరిగి యభివృద్ధిఁ జెందును. ఈవిధముగనే శీలవంతులు కష్టకాలమందు దుఃఖితాత్ములు కాక తరు చంద్రులవలె యభివృద్ధిఁ జెందెదమని తలపోయుదురు. కనుక వారెల్లపుడు నిత్యసంతోషులే.

శ్లో. ఐశ్వర్యస్య విభూషణం సుజనతా శౌర్యస్య వాక్సంయమో
జ్ఞానస్యోపశమః శ్రుతస్య వినయో విత్తస్య పాత్రేవ్యయః

అక్రోధ స్తపసః క్షమా ప్రభవితుర్ధర్మస్య నిర్వ్యాజతా
సర్వేషా మపి సర్వకారణమిదం శీలం పరం భూషణం. 81

ఉ. జానుగ భూతికిం దొడవు ♦ సజ్జనభావము శౌర్యలక్ష్మికిన్
మౌనము నీతివిద్యకు శ ♦ మంబు సుబుద్ధికి విత్తవృద్ధికిం
దానము దాల్మి శక్తికిని ♦ ధర్మ నిరూఢి కదంభవృత్తియుం
బూనికతోడ సర్వగుణ ♦ భూషణ మెన్నఁగ శీలమేసుమీ. 81

తా. సంపదకు కలిగినతత్ర మంచితనంబును, శౌర్యమునకు వాక్చాతుర్యతయు విద్యకుఁ దగిన నేర్పరితనంబును సుబుద్ధికి దగిన వినయమును భాగ్యమునకుఁ దగిన సత్పాత్ర వినియోగమును తపస్సుకు గోపము లేమియు సామర్ధ్యమునకు సహనమును ధర్మమునకు కపటము లేకపోవుటయును అలంకారమై యలంకారములకు సుస్వభావము పెద్ద యలంకారమై యుండును.

9 దైవపద్ధతి.

శ్లో. నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం సురాః సైనికాః
స్వర్గో దుర్గ మనుగ్రహః ఖలుహరే రైరావణో వారణః
ఇత్యాశ్చర్య బలాన్వితోపి బలభి ద్భగ్నః పరైః సంగరే
తద్వ్యక్తం ననుదైవమేవ శరణం ధిక్ ధిక్ వృథా పౌరుషమ్. 82

చ. గురుఁడు గురుఁడు వాలు శత ♦ కోటి సుపర్వులు వాహినీపతుల్
సురభవనంబు గోట మధు ♦ సూదనుఁడున్ సయిదోడు దంతి ది
క్కరిపతిగాఁగ నొప్పు బల ♦ ఘాతియు దాయల కోడె నాజిలో
శరణము దైవమే పురుష ♦ శక్తి నిరర్థక మెన్ని భంగులన్. 82

తా. సురేంద్రునకు సలహాలు నిచ్చువాతడు బృహస్పతి. కొండలరెక్కలను గొట్టినను మొక్కవోని వజ్రము ఆయుధము. దేవతలా సైనికులు. స్వర్గమాతని కోట. సర్వలోకాధినాయకుండగు శ్రీమహావిష్ణువను అనుగ్రహపాత్రుఁడైన నాడు ఐరావత

ము సాహసముగాఁ గలవాఁడు. ఇట్లసంత బలసంపన్నుఁడైనను ... గలదే ... గాఁబ
డు. కావున దైవమే ప్రధానముగాని పౌరుషమెంతయు వ్యర్థము.

శ్లో. భగ్నాయస్య కరండ పిండితతనో ర్గ్లానేంద్రియస్య క్షుధా
కృత్వాఖు ర్వివరం స్వయం నిపతితో నక్తం ముఖే భోగినః
తృప్తస్త త్పిశితేన సత్వర మసౌ తేనైవ యాతః పథా ·
స్వస్థాస్తిష్ఠత దైవమేవ హి పరం వృద్ధౌ క్షయే కారణం. 83

ఉ. రాతిరి మూషకంబు వివ ♦ రం బొనరించి కండరి బద్ధము
భీతిలి చిక్కి యాసచెడి ♦ పెద్దయు డస్సిన పామువాత సం
పాతముఁ జెందె దానిఁ దిది ♦ పాము దొలంగె బిలంబు త్రోవనే
యేతఱి హానివృద్ధులకు ♦ నొక్కటి దైవమ కారణంబగుఁజా. 83

తా. ఒకానొక రాత్రి యొకయెలుక క్షుద్బాధ కాఁగలేక యొకపెట్టెకు రంధ్ర
మొనరించి లోనప్రవేశించెను. అంతనుఁబూర్వ మొకపాము పెట్టెలో చిక్కి యాహా
రములేక చచ్చుటకు సిద్ధముగా యుండెను. ఎలుక రాగనే యాయెలుకనుఁ దిని ఎలుక
చేసిన రంధ్రముగుండా పోయి ప్రాణము రక్షించుకొనెను. ఆహారము కొరకుపోయిన
ఎలుక పాముపాలఁబడుటయు చావసిద్ధముగా యున్న పాము బ్రతుకుటయుఁ జూడగా
యేతఱినైనను హానివృద్ధులకు దైవమే ప్రధానముగుట స్పష్టమేకదా.

శ్లో. యథాకన్దుక పాతేనో
త్పతత్యార్యః పతన్నపి
తథా త్వనార్యః పతతి
మృత్పిండపతనం యథా. 84

క. కందుకమువోలె సుజనుఁడు
గ్రిందంబడి మగుడమీఁదికి ♦ న్నెగయుఁ జూవీ
మందుఁడు మృత్పిండమువలె
గ్రిందంబడి యడఁగి యుండు ♦ గృపణత్వమునన్. 84

తా. క్రిందఁబడ్డ బంతి పైకి లేచునట్లు భక్తితో నిండిన మానవుఁడు క్రిందపడినను తిరిగి పైకి వచ్చును. మట్టిముద్ద క్రిందఁ బడినచో తిరిగి లేవలేనట్లు భక్తిరహితుఁడు క్రిందుగా పడినచో దిరిగి లేవఁ జేరఁడు.

శ్లో. ఖల్వాటో దివసేశ్వరస్య కిరణైః సంతాపితో మస్తకే
వాంఛం దేశ మనాతపం విధివశాత్ తాలస్య మూలం గతః
తత్రాప్యస్య మహాఫలేన పతతా భగ్నం సశబ్దం శిరః
ప్రాయో గచ్ఛతి యత్ర దైవహతకః తత్రైవ యాంత్యాపదః. 85

మ. ధర ఖల్వాటుఁ డొకండు సూర్యకరసం ♦ తప్తప్రధానాంగుఁడై
త్వరతోడన్ బరువెత్తి చేరి నిలిచెన్ ♦ దాళద్రుమచ్ఛాయఁ ద
చ్ఛిరముం దత్ఫల పాతవేగమున వి ♦ చ్చెన్ శబ్దయోగంబుగాఁ
బోరి దైవోపహతుండు వోవు కడకుం ♦ బోవుం గదా యాపదల్.

తా. బట్టతలవాఁడొకఁడు నిశితసూర్యకిరణంబులకుఁ దాళజాలక యొక తాళవృక్ష నీడను నిలువఁబడెను. ఇంతలో నొక తాళఫలము వానితలపై బడి తల బ్రద్దలయ్యెను. కావున దైవానుగ్రహము లేనప్పుడెచ్చటను కష్టములే ప్రాప్తించును.

శ్లో. గజ భుజంగ విహంగ మబంధనం
శశి దివాకరయో ర్గ్రహపీడనం
మతిమతాంచ విలోక్య దరిద్రతాం
విధి రహో బలవానితి మేమతిః. 86

తే. గీ. ఫణులు గజములుఁ బక్షులుఁ ♦ బట్టు వడుట
రవి సుధాకరులకునైన ♦ రాహు బాధ
బుద్ధిమంతుల లేమియుఁ ♦ బొసఁగఁ జూచి
విధి బలాఢ్యుఁ డటంచు భా ♦ వింతుమదిని. 86

తా. పట్టుకొన శక్యముగాని ఏనుగులు, పక్షులు పట్టుబడుచున్నవి. తేజోవంతులును, మల్లోకమును దమకాంతితో నిండింపఁజేయు సూర్య చంద్రులను రాహువు పట్టి పీడించుచున్నాఁడు. ఔరా! దైవమాయ యెట్టిదో యెఱుంగలేము గదా!

శ్లో. సృజతి తావ దశేష గుణాకరం
పురుష రత్న మలంకరణం భువః
తదపి తత్ క్షణ భంగి కరోతి చే
దహహ కష్ట మపండితతా విధేః. 87

క. గుణమణిఖనియగు పూరుష
మణిధరణికి రవణముగన ♦ మర్చినవిధి యా
గుణవంతుని వెసఁదునిమిన
గుణహీనునిగాఁగ నెన్ను ♦ గొనరే ధాతన్. 87

తా. బ్రహ్మ సర్వగుణ సంపన్నుండును, ప్రపంచమున కలంకార భూతుండగు వానిని బుట్టించి త్వరగా వానిని మృత్యుముఖమునఁ బడవైచినచో నా బ్రహ్మను తెలివి తక్కువవానిగా భావింతురు ఎటులైనను దైవమే ప్రధానముగదా?

శ్లో. అయ మమృతనిధానం నాయకో ప్యోషధీనాం
శతభిషగనుయాతః శ్శంభుమూర్ధ్నోవతంసః
విరహయతి న చైనం రాజయక్ష్మా శశాంకం
హతవిధి పరిపాకః కేన వాలంఘనీయః. 88

చ. శతభిషగాఢ్యుఁడున్ సతత ♦ శంభు వతంసమునయ్యు నోషధీ
తతులకు నాధుఁడయ్యును సు ♦ ధారస శేవధియయ్యు దారకా
పతి దనరాజయక్ష్మ భవ ♦ బాధలఁ బాపఁగ నోపఁడక్కటా
హతవిధికృత్య మెవ్వనికి ♦ నైన జగంబున దాఁట వచ్చునే. 88

తా. అమృతముండు తావున చంద్రుడుండును. సంజీవినీ మొదలగు మూలికా సముదాయనకు ప్రభువు. ఈతనితోఁ గూడనొక వందమంది వైద్యులుందురు. పైగా లయకారకుండగు శంభుని శిరమందుండువాడు అయినను తనకుగల క్షయ బాధమాన్పుకొనఁ జాలడు. కావున పాపిష్టిదైవముయొక్క నియోగము దప్పింప నేరికి శక్యము గాదు.

శ్లో. ప్రియసఖ విపద్దండాఘాతప్రపాతపరంపరా
పరిచయబలే చింతాచక్రే నిధాయ విధిః ఖలః
మృద మివ బలా త్పిండీ కృత్య ప్రగల్భకులాలవ
ద్భ్రమయతి మనో నో జానీమః కి మత్ర విధాస్యతి. 89

చ. కలితవిపత్తిదండపద ♦ ఘట్టనసేయుచు మన్నుకై వడిన్
ఖలుఁడు విధాత పిండితము ♦ గా నొనరించి నితాంతచింత యన్
బలితవుసారెపై నిలిపి ♦ పాయక చందము ద్రిప్పుచున్నఁవా
డలమి కులాలరీతిఁ దెలి ♦ యంగలవారమె యేమిసేయునో? 89

తా. కుమతుడగు బ్రహ్మ వానిచిత్తమును కష్టులచేతను, చింతయనెడి చక్రము నందు త్రిప్పివేయుచున్నాడు. ఏమి చేయుట కిట్లు త్రిప్పుచున్నాడో తెలియకున్నది.

శ్లో. విరమ విరమాయాసా దస్మా ద్దురధ్యవసాయతో
విపది మహతాం ధైర్యధ్వంసం యదీక్షితు మీహసే
అయి జడ విధే కల్పాపాయే వ్యపేతనిజక్రమాః
కులశిఖరిణః క్షుద్రా నైతే న వా జలరాశయః. 90

చ. దొసఁగులు వచ్చువేళ గుణ ♦ ధుర్యు లధైర్యగుణంబు సర్వముం
బన చెడునంచుఁ జూచెదవు ♦ పాపపు దైవమ యీ దురాగ్రహ
వ్యసనము మానుమాను ప్రళ ♦ యంబున వీతనిజక్రమంబులై
ససి సెడ వించుకంతయును ♦ సాగరముల్ గులపర్వతంబులున్. 99

తా. దుష్టదైవమా! మహాత్ములకు కష్టములు కలిగించి వారిధైర్యము పోగొట్టఁ జూచెదవు కాని యుగాంతమందు సప్తకుల పర్వతములును, సప్తసముద్రములును, తమ మేరఁదప్పినను మరల నవి దమ తమ మేరలయందే నిలకొనునుగదా!

శ్లో. దైవేన ప్రభుణా స్వయం జగతి య ద్యస్య ప్రమాణీకృతం
తత్తస్యోపనమే న్మనా గపి మహా న్నైవాశ్రయః కారణమ్

సర్వాశాపరిపూరకే జలధరే వర్షత్యపి ప్రత్యహం
సూక్ష్మా ఏవ పతంతి చాతకముఖే ద్విత్రాః పయోబిందవః 91

గీ. ఎవ్వనికి నిజ్జగంబున ♦ నెంతఫలము
దైవకృతమగునది వొందుఁ ♦ దప్పకతనిఁ
గారణముగాదు పెనుఁబ్రాపు ♦ ఘనునిఁజేరు
చాతకము వాఁతబడునల్ప ♦ జలకణములు.

తా. లోకంబునం దెవ్వని కెంతఫలము బ్రహ్మచే నిశ్చయింపబడినదో దానిని వాఁ డవశ్యము బొందఁగలఁడు. కనుక గొప్పవారి నాశ్రయించిన నంతకంటె యెక్కువ ధనము బొందలేఁడు. ఎట్లన మేఘుఁడు జనులచే యాచింపబడకయే వలసినంత వర్షము గురియించుచున్నాడు. వర్షముకొరకై కను పెట్టుకొనియుండిన చాతకపక్షి నోటియందు ఒకటిరెండు చుక్కలుకంటె నెక్కువ పడుట లేదు గదా?

10 కర్మపద్ధతి.

శ్లో. నమస్యామో దేవాన్నను హతవిధేస్తేపి వశగా
విధిర్వంద్యస్సోపి ప్రతినియతకర్మైకఫలదః
ఫలంకర్మాయత్తం కిమమరగణైః కించవిధినా
నమస్తత్కర్మేభ్యో విధిరపినయేభ్యః ప్రభవతి. 91

చ. శిథిలతలేనిభక్తినతి ♦ సేయుదు వేల్పుల కానువర్వులున్
విధివశవర్తులావిధియు ♦ విశ్రుతకర్మఫల ప్రదాతయ
య్యధికఫలంబు కర్మవశ ♦ మట్లగుటంబనియేమి వారిచే
విధికధికంబు గర్మమని ♦ వేమరుమ్రొక్కి భజింతుఁ గర్మమున్. 92

తా. సకల ఫలములనిచ్చు దేవతలకు నమస్కరించుదము. ఆదేవతలు గూడ బ్రహ్మకు వశులైనవారు కావున బ్రహ్మను పూజించుదము. బ్రహ్మగూడ కర్మకు బూర్వమే యేర్పడియుండు ఫలమునే యిచ్చును. కావున వీనలతో బనియేమి? సకల ఫలములకు ప్రధానమైన కర్మకే యనేకసాష్టాంగనమస్కారములు జేయుదము.

శ్లో. బ్రహ్మాయేన కులాలవన్నియమితో బ్రహ్మాండ భాండోదరే
విష్ణుర్యేన దశావతార గహనే క్షిప్తోమహా సంకటే
రుద్రోయేన కపాలపాణి పుటకే భిక్షాటనం సేవతే
సూర్యోభ్రామ్యతినిత్యమేవ గగనే తస్మైనమః కర్మణే. 93

చ. నలువ కులాలుభంగి నలి ♦ సహ్రభ వాండమునందు దేనిచే
నిలిచె దశావతార వన ♦ నిక్షితుడయ్యె మురారి దేనిచేఁ
బెలుచఁ గపాలహస్తుఁడయి ♦ భిక్షుకుడయ్యెఁ బురారి దేనిచే
నలరవి దేనిచే దిరుగు ♦ నాఘనకర్మము వంద్యమే కదా. 93

తా. బ్రహ్మ దేనిచే సర్వప్రపంచములందు జీవరాసులను కుమ్మరివాడు కుండలను జేయురీతిగా సృజించుచున్నాడో, శ్రీమహావిష్ణువు దేనిచే దశావతారముల నెత్తి పెనుకష్టములకు లోనయ్యెనో దేనిచే శివుడు మనుజ పునుకను పాత్రగా జేసుకొని బిచ్చమెత్తుకొనుచుండెనో, సూర్యుడు దేనిచే యొకనిముషమైన నిలువక యాకాశమున దిరుగుచుండెనో, యట్టి సర్వనియమన శక్తిగల ఘనకర్మమునకు నమస్కారము చేయుచున్నాను.

శ్లో. యా సాధూంశ్చఖలాన్ కరోతివిదుషో మూర్ఖాన్హితాన్ ద్వేషిణః
ప్రత్యక్షం కురుతే పరోక్షమమృతం హాలాహలం తత్క్షణాత్
తామారాధయ సత్క్రియాం భగవతీం భోక్తుం ఫలం వాంఛితం
హే సాధోవ్యసనైర్గుణేషు విపులే ష్వాస్థాంవృథా మాకృథాః. 94

మ. ఖలునిన్ సజ్జనుఁగాఁగ మూర్ఖజను సం ♦ ఖ్యావంతునిం గాఁగ దా
యల సన్మిత్రులఁగా నగోచరముఁ బ్ర ♦ త్యక్షంబుగాఁ బ్రాణహృ
త్కలనంబైన మహావిషం బమృతముం ♦ గాఁజేయు సత్కర్మము
జ్వల నిష్ఠానిధివై భజింపుము వయ ♦ స్యా వాంఛితార్థాప్తికిన్. 94

తా. నేస్తకాడా! నిత్యైన నొకకోటిక బడయదలంచితివేని సుజనులను కుజనులను గాను, మూర్ఖులను విద్వాంసులను గాను శత్రువులను హితులను గాను, ఇంద్రియ [illegible]

కలిగిన ఘనకర్మకు నమస్కారము చేయుము. అట్లుగాక నిజస్త్రీపురుషులను బట్టి తివేని వవి క్లేశముతో గూడిన ఫలమిచ్చును గాన వానికొఱకై వ్యర్థముగా బాటు పడకుము.

శ్లో. శుభ్రం సద్మ సవిభ్రమాయువతయః శ్వేతాతపత్రోజ్జ్వలా
లక్ష్మీ రిత్యనుభూయతే చిర మనుస్యూతే శుభే కర్మణి
విచ్ఛిన్నే నితరా మనంగ కలహ క్రీడాత్రుటత్తంతుకం
ముక్తాజాల మివ ప్రయాతి ఝడితి భ్రశ్యద్దిశో దృశ్యతాం. 95

చ. లలిత నికేతనప్రియు వి ♦ లాసవతీ ధవళాత పత్రస
ద్విలసిత వై భవంబనుభ ♦ వింపఁ బడున్ సుకృతాను వృత్తిచేఁ
జెలువగు పుణ్యకర్మము న ♦ శించిన నంగజ సంగరత్రుట
త్కలిత గుణోరుహారక ♦ కాయములట్లు దొలంగు సంపదల్.

తా. చెలికాడా! తొల్లి జన్మంబునం జేసిన పుణ్యములవలన నాకర్మఫలము మొదలెగక యనువర్తించుచుండగా సుందరభవనంబులును, సుందరాంగనలును, చెంగుచెంగున బోవు యాడుహరిణములవలె నొయ్యారంబుగఁ బోవు జవరాండ్రములను, సమస్త దేశపరిపాలనంబును మొదలగునవి యనుభవింపఁబడును. అట్టి పుణ్యకర్మము తీఱిపోయినేని వెంటనే యిదివఱకుండిన భోగ భాగ్యంబులన్నియు మన్మథకేళియందు దారము తెగి నలుగడల చెదరిపోయిన ముత్యములవలె నశించును.

శ్లో. గుణవ దగుణవ ద్వా కుర్వతా కార్యమాదౌ
పరిణతి రవధార్యా యత్నతః పండితేన
అతిరభస కృతానాం కర్మణా మావిపత్తే
ర్భవతి హృదయదాహీ శల్యతుల్యో విపాకః. 96

తే. గీ. సగుణ నిర్గుణ కార్యముల్ ♦ సలుపు సుమతి
చేతఁ బరిణతిగనుఁ బ్రీతి ♦ క్షింపఁ దగును
బరుష కర్మ విపాకంబు ♦ ఫలముదనుక
హృదయము దహించుశల్యంబు ♦ సిరి జగసి. 96

తా. బుద్ధిమంతుఁడు తానొక కార్యముఁ జేయ సంకల్పించినతటి యాకార్యమున కెట్టిఫలము కలుగునో యాలోచించవలయును. అట్లాలోచింపకుండ తొందరపడి చేసి నచో నగిమరణకాలమువరకు శల్యమువలె మనస్సు దహించునట్లుగాఁ పరిణమించును.

శ్లో. స్థాల్యాం వైదూర్యమయ్యాం పచతి తిలఖలం చాదనైశ్చందనౌఘైః
సౌవర్ణైర్లాంగలాగ్రైర్విలిఖతి వసుధా మర్కతూలస్య హేతోః
ఛిత్త్వాకర్పూరఖండాన్ వృతిమిహ కురుతే కోద్రవాణాంసమంతాత్
ప్రాప్యేమాం కర్మభూమింనభజతి మనుజో యస్తపోమందభాగ్యః.

మ. చెలువౌ రత్నఘటంబు నందతఁడు సు ♦ శ్రీఖండ ఖండంబులం
దిలపిణ్యాకము వండె నారుగల క ♦ ద్లిన్ సప్తపర్ణావృతుల్
నిలిపెన్ జిల్లెడు దూదికై పుడమి దు ♦ న్నెన్ బైఁడినాఁగేళ్ళని
మ్ముల కర్మక్షితిఁబుట్టి యెవ్వఁడు దపం ♦ బుల్ సేయఁ డపాత్రిజ్ఞ
తన. 97

తా. కర్మ జేయుటకుఁ దగినభూమిని బ్రాపించియు ఎవఁడు కర్మ యాచరింప డో యాతఁడు, మట్టిపాత్రతో వండదగిన తెలగపిండిని రత్నములచే నిర్మింపబడిన పాత్రతో వండువానితోను, పరికిమాలిన జిల్లెడుద్రేళ్ళకొరకు బంగరునాఁగేళ్ళతో భూమిని దున్నువానితోను మంచిగంధపుతరువులనరకి వానితో వాళ్ళకు వెలుగు వేయు వానితోను పోల్పబడును.

శ్లో. నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం
విద్యాపి నైవ నచ యత్న కృతాపి సేవా
భాగ్యాని పూర్వతపసా ఖలు సంచితాని
కాలేఫలంతి పురుషస్య యథైవవృక్షాః. 98

తే. గీ. రమ్యరూపంబు విద్యయు ♦ రాజసేవ
కులము శీలంబుఁ జాలవు ♦ ఫల మొసంగఁ
బూర్వ పుణ్య సంచిత భాగ్య ♦ ములు ఫలించుఁ
గాలమునఁ బనసాది వృ ♦ క్షముల కరణి. 98

తా. పురుషునకు ఙంగముగాని, విద్యగాని, రాజును సేవించుటవలనగాని, మంచి కులముచేతగాని, సుశీలము వలనగాని, అంత్యపెట ముంగి ఫలమొసగ దాలదు. పూర్వ జన్మంబున జేసినపుణ్యమే కాలమున వనసాగి వృక్షములవలెనే ఫలమొసంగును.

శ్లో. మజ్జత్వంభసి యాతు మేరు శిఖరం శత్రూన్ జయాత్వాహవే
వాణిజ్యం కృషిసేవనాది సకలా విద్యాః కలాః శిక్షతాం,
ఆకాశం విపులం ప్రయాతు ఖగవత్కృత్వా ప్రయత్నం పరం
నాభావ్యం భవతీహ భాగ్య వశతో భావ్యస్య నాశః కుతః. 99

చ. సలిలముఁ జొచ్చిసంగరసి ♦ శైలముఁ జేరిన వైరివీరులం
గెలిచినరాజసేవఁదిల ♦ కించినవేగము లభ్యసించినం
గళలతెఱం గెఱింగినఖ ♦ గత్వముఁ దాల్చిన గర్మవిఘ్నతా
కలన నభావ్యమైన పని ♦ గాదు వినాశము లేదు భావికిన్. 99

తా. ఏమనుజుడైనను నీటియందు జొచ్చినను మేరుపర్వత మెక్కినను గణంబున వైరివీరుల గెలిచినను, ప్రభుసేవ జేసినను చతుర్వేదముల నామూలాగ్రముగ దెలిసికొనినను సమస్తకళల నెఱింగినను ప్రయత్నించి పక్షివలె నాకాశమున నెగిరినను కర్మ వశంబగుటవలన భావ్యముకాని పనికాకుండగనే యుండును రాబోవున దయి తీరును.

శ్లో. వనే రణే శత్రు జలాగ్ని మధ్యే
మహార్ణవే పర్వతమస్తకేవా
సుప్తం ప్రమత్తం విషమస్థితంవా
రక్షంతి పుణ్యాని పురాకృతాని. 100

క. కాననమున రణమున సలి
లానల రిపు మధ్యమమున మహాబ్ధి నగాగ్ర
స్థానమున మత్తు నిద్రితుఁ
బూనికతోఁ బూర్వ పుణ్య ♦ ములు రక్షించున్. 100

తా. ఎవఁడయినను తొల్లిజన్మంబున నేమయినఁ బుణ్యమాచరించినచో, యాతఁడు క్రూరారణ్యములందు సంచరించినను, మహాసంగ్రామములో బోరుచుండినను, అగ్నిజ్వాల మధ్యమునుండినను, లోతైన నీటిప్రదేశమం దుండినను, శత్రువులనడుమ చిక్కుబడినను, కొండశిఖరమం దున్నను, నిదురించు చున్నను. వాని పూర్వపుణ్యములు వానికే యపకారము గలుగకుండఁ గాపాడును.

శ్లో. భీమం వనం భవతి సత్య పురం ప్రధానం
సర్వోజనః సుజనతా ముపయాతితస్య
కృత్స్నాచ భూర్భవతి సన్నిధి రత్న పూర్ణా
యస్యాస్తి పూర్వ సుకృతం విపులం నరస్య. 101

తే. గీ. భువనమునఁ బూర్వ సంభృత • పుణ్యరాశి
యగుచు నుదయంబు గాంచిన • సుగుణ నిధికి
వనము పురమగుఁ బరులాత్మ • జనములగుదు
రవని నిధిరత్న పరిపూర్ణ • యయి ఫలించు. 101

తా. ఎవఁడు పురాకృత పుణ్యము గలిగినవాఁడో యాతనికి సింహ శార్దూలాది భీకర వన్యమృగములతో గూడిన యరణ్యమొక మహాసౌందర్యమగు పట్టణముగాను, శత్రువులందరును మిత్రులుగాను నగుదురు. మఱియు యాతని భూమి రత్నగర్భమై యుండును.

మ. యమునా నీల సరోజ సౌరభ రస • వ్యాసంగి భృంగీనిలో
పము కంఠద్యుతి లిప్తశేష భుజగ • ప్రాలంబ జాంబూనదా
ద్రి మహాకార్ముక రూఢగూఢ పదమా • ర్గీనసంపద్యుక్త త్రివి
క్రమశాతాంబక పాతితాంబర చర • క్రివ్యాత్పురాట్పాలకా.

మాలిని. ప్రథమగణపరీతా • పాపజీమూత వాతా
కమలభువనసూతా • గణ్యలీలాకిరాతా
శమితదనుజ నేతా చారువక్త్రాంబు జాతా
సమరజయసమేతా • సామవేదాంతగీతా.

క. సుమనో నాయక సంభృతి
సుమనోర్చిత పదబిసప్రసూనభవానీ
సుమనోహార సురసిర్ఘ్ర
సుమనోదామార్హ్వ జాట • జూటోద్దేశా.

గ ద్య ము.

ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్ష వీక్షాపాత్ర చేనుఁగు
లక్ష్మణకవిరాజపౌత్ర తిమ్మనార్యపుత్ర విద్వజ్జన
విధేయ లక్ష్మణకవి నామధేయ ప్రణీతంబయిన
సుభాషిత రత్నావళి కావ్యంబునందు నీతి
శతకంబున మూర్ఖాది దశప్రకరణం
బులు గల ప్రథమాశ్వాసము.

సుభాషిత త్రిశతియందు నీతిశకము సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శృంగారశతకము.

1 స్త్రీ ప్రశంస.

—అవతారిక—

యోగీశ్వరుఁడగు భర్తృహరి, నీతిమాని శృంగారమును సేవించ గూడదు. కావున శృంగారశతకమునకు ముందు నీతిశతకమును వర్ణించి యున్నాడు. వైరాగ్యమునకు విరుద్ధమైనదియు శృంగారానంతముఁ వైరాగ్యము గలుగునుగాన యిప్పుడు శృంగారశతకము జెప్పుచు శృంగారమున కధిదేవతయగు మన్మథునకు నమస్కారము చేయుటయను నమస్కార రూపమంగళముతో లుత నాచరించుచున్నాడు.

శ్లో. శంభు స్స్వయంభు హరయో హరిణేక్షణానాం
యేనా క్రియంత సతతం గృహ కర్మదాసాః
వాచామ గోచర చరిత్ర విచిత్రితాయ
తస్మైనమో భగవతే కుసుమాయుధాయ. 1

ఉ. శంకర పద్మగర్భ ముర ♦ శాసనులన్ భువనేశులన్ నిరా
తంక ధృతిన్ మృగాక్షులకు ♦ దాసులఁ జేసిన మేటికింగురం
గాంక వసంత మిత్రునకు ♦ నంజలిఁ జేసెద వాగతీత ని
శ్శంక చరిత్ర చిత్రునకు ♦ షడ్గుణ హారికి శంబరారికిన్. 1

తా. సృష్టి స్థితిలయ కర్తలగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులను గూడ వనితాజనములకు వశులుగా జేసిన సందేహము లేనిదియు వచింపశక్యముగానిదియునగు గమనం

బున జితింపబడినట్టియు పద్మునిహారియు శంబరాసురునకు వైరియును, శృంగారమున కధిదేవతయునగు యామన్మథరాజునకు వందనమాచరించు చున్నాను.

శ్లో. స్మితేన భావేన చ లజ్జయా భియా
పరాఙ్ముఖైరర్ధకటాక్షవీక్షణైః
వచోభిరీర్ష్యాకలహేన లీలయా
సమస్తభావైః ఖలు బంధనం స్త్రియః. 2

చ. చెలువపుఁ దేట లేనగవు ♦ చేతను భావముచేత సిగ్గుచే
నలువగు లీలచేత సుగు ♦ ణంబులచేఁ గడకంటి చూపుచేఁ
గలహముచేత విందులగు ♦ కందువ మాటలచే నసూయచేఁ
బలుచన నెంత వారవల ♦ పింతులు కాంతులు పెక్కుభంగులన్. 2

తా. సౌందర్యము లేనట్టి చిరునవ్వుచేతను, [illegible] యోగ్యము చేతను లజ్జచేతను సొంపగు విలాసము చేతను [illegible] దెల్పు నేత్రాంతపు చూపులచేతను ప్రణయ [illegible] చేతను [illegible] ముద్దులు మూటగట్టు మాటలచేతను ఓర్వలేమి వలనను, యిదియదియని [illegible] సమస్త భావంబులచేతను యువతులు యువకులను వశపరచుకొందురు.

శ్లో. భ్రూచాతుర్యాత్కుంచితాక్షాః కటాక్షాః
స్నిగ్ధా వాచో లజ్జితాంతాశ్చ హాసాః
లీలామందం ప్రస్థితం చ స్థితం చ
స్త్రీణామేతద్భూషణం చాయుధం చ. 3

తే. గీ. భ్రూలతాక్షేప కుంచిత ♦ స్ఫురణఁ దాల్చు
కలికి చూపులు నెయ్యంపుఁ ♦ బలుకుఁ దీపు
సిగ్గునగవులు చెన్నగు ♦ చిన్నినడలు
కొమ్మలాయుధములు ముద్దు ♦ గుమ్మలకును. 3

తా. లతలనుబోలు కనుబొమలు నీటుగాద్రిప్పి యోరగా జూచు చూడ్కు-
లును, [illegible]

లును హంసవలె మందగమనములు వనితల కాయుధములును భూషణములుగాను గూడ వగును.

శ్లో. క్వచి త్సభ్రూభంగైః క్వచిదపిచలజ్జాపరిగతైః
క్వచి ద్భీతిత్రస్తైః క్వచిదపిచ లీలా విలసితైః
కుమారీణా మేతైర్మదనసుభగై ర్నేత్ర వలితైః
స్ఫురన్నీలాబ్జానాం ప్రకరపరికీర్ణా ఇవదిశః. 4

ఉ. భ్రూలతికావిభంగయుత ♦ ముల్ సభయంబులు సత్రపంబు లు
ద్వేల విలాసముల్ మదన ♦ దీపనముల్ రుచిరంబులైన కాం
తా లసమాననేత్ర వలి ♦ తంబులచే దిశలెల్ల విస్ఫుర
న్నీల సరోజ పత్రములు ♦ నిండెననం గనుపట్టు నెంతయున్. 4

తా. తీగలవలె చలించెడి కనుబొమలుగలిగి నునుసిగ్గును గలిగి సింగమునుజూచి బెదరు యూడుహరిణమువలె తత్తరపాటును విలాసముతో గూడినట్టియు మన్మథోద్రేకముచే నిండబడినదియు కాంతిగలదియు స్త్రీల నేత్రాంతములచే నావరింపబడినదియు, వగుటవలన దిశలన్నియు బాగుగా విడిచినట్లు నల్లగలువలు వెదజల్లబడినటుల కానుపించెడిని.

శ్లో. వక్త్రం చంద్రవికాసి పంకజపరీహాసక్షమేలోచనే
వర్ణః స్వర్ణ మపాకరిష్ణు రలినీ జిష్ణుః కచానాం చయః
వక్షోజా విభకుంభ విభ్రమహరౌ గుర్వీ నితంబస్థలీ
వాచాం హారిచ మార్దవం యువతిషు స్వాభావికం మండనం. 5

ఉ. తమ్ముల నేలుకన్నులు సు ♦ధానిధిఁ బోలుమొగంబు మత్తభృం
గమ్ములగెల్చు కొప్పు కన ♦ కద్యుతి మీఱుమెఱుంగు కుంభి కుం
భమ్ముల నవ్వుగుబ్బచను ♦ బంతులు గొప్పపిఱుందు తేనియ
ల్చిమ్మెడు ముద్దుఁబల్కులును ♦ జేయనిసొమ్ములుసుందరాంగికిన్. 5

తా. పూర్ణచంద్రుని ధిక్కరించు ముఖంబును, తెల్లతామరరేకులను నిరసించు నేత్రములును, పదారువన్నె బంగారపు ఛాయను ధిక్కరించు మేనికాంతియు, ఏనుగ కుంభస్థలమువంటి గబ్బిగను గుబ్బలును, బరువగునవియు పెద్దపెద్దవగు పిఱుదులును, తేనెలొలుకు ముద్దుమాటలును, గండుతుమ్మెదపిల్ల రెక్కల నిరసించు నెరికురులును అను నవియే స్త్రీలకు ధరింపని యాభరణములు.

శ్లో. స్మితం కించి న్ముగ్ధం సరళతరలో దృష్టివిభవః
పరిస్పందో వాచామభినవవిలాసోక్తిసరసః
గతానా మారంభః కిసలయితలీలాపరికరః
స్పృశంత్యా స్తారుణ్యం కిమివ హి న రమ్యం మృగదృశః. 6

ఉ. ఇంచుక ముద్దు లేనగవు ♦ లింపగు నవ్యవిలాససూక్తు ల
భ్యంచిత లోలదృష్టియు న ♦ వారణ పల్లవమంజులంబుని
ర్మించు సలీల యానములు ♦ మేలుగ యౌవనలక్ష్మితోడ న
ర్తించు మృగాక్షిచందముల ♦ ప్రమదంబు ఘటింప జాలవే. 6

తా. ముద్దుల మూటగట్టు చిఱునవ్వులును, సుకోమలకరంబులైన సూక్తులతో, నొప్పువాక్యంబులును, చలించెడి చూపులును, క్రొత్తవియు, నొప్పునవియునగు చిగుళ్ళను విలాసముతో కూడిన నడకలును, నవయౌవనముతో కూడిన వనితల నేకవిధంబుల నానందాంబుధిలో నింపకుండుదురా?

శ్లో. ద్రష్టవ్యేషు కిముత్తమం మృగదృశః ప్రేమప్రసన్నం ముఖం
ఘ్రాతవ్యేష్వపి కిం తదాస్యపవనః శ్రావ్యేషు కిం తద్వచః
కిం స్వాద్యేషు తదోష్ఠపల్లవరసః స్పృశ్యేషు కిం తద్వపుః
ధ్యేయం కిం నవయౌవనే సహృదయై స్సర్వత్ర తద్విభ్రమాః. 7

సీ. చూడఁగఁ దగిన వ ♦ స్తువులందు ఘనముఖ్య
తులలేక తగు వెలం ♦ దుల మొగంబు
వలపు గైకొనఁదగు ♦ వానిలో నెయ్యది
మగువల వదనాబ్జ ♦ మారుతంబు

వీనుల కింపైన ♦ వానియుం దెయ్యది
కోమలాంగుల ముద్దు ♦ గులుకు పలుకు
తనువుసోకిన సుఖం ♦ బొనరించు నెయ్యది
మెలతల సొబగైన ♦ మేను దీవ
తే. గీ. యతివ ధురమెద్ది కాంతాధ ♦ రామృతంబు
సరసజనులకుఁ జింతింప ♦ జాలునెద్ది
పువ్వుఁబోఁడుల వెలలేని ♦ జవ్వనంబు
వెలయునెల్లెడఁ బడఁతుల విభ్రమములు. 7

తా. రసికత్వ మెఱింగినవారు, ప్రేమలుట్టిపడ పూర్ణచంద్రునివంటి మొగము కల జవరాలికంటెఁ జూడదగినదియు, సుందరాంగుల తెలిముద్దు మొగంబుననుండి వీచు కమ్మతెమ్మెరలకంటె మూర్కొనదగినదియు మధారసంబు లొలుకు జవరాలి ముద్దుఁ బలుకుకంటె వినదగినదియు, యౌవనాంగియొక్క దొండపండువంటి యధరపానంబుకంటె గ్రోలదగినదియు, కోమలాంగుల నునుతీగలవంటి మేనుకంటె స్పృశింపదగినదియు, వనితా అవయవౌవనముకంటెను దానికంటె యన్నియెడలను దానియొయ్యారంపు గులుకులకంటెను మించిన వేవియును లేవని జెప్పుదురు.

శ్లో. ఏతా శ్చలద్వలయసంహతి మేఖలోత్థ
ఝంకారనూపుర వారహృత రాజహంస్యః
కుర్వంతి కస్య న మనో వివశం తరుణ్యో
విత్రస్తముగ్ధహరిణీసదృశైః కటాక్షైః. 8

మ. కరచంచన్మణికంకణక్వణరణ ♦ త్కాంచీగుణస్వర్ణనూ
పురనాదాహృతరాజహంసరమణుల్ ♦ పూర్ణేందుబింబాననల్
ధర నెవ్వానిమనంబు సేకొనరు ము ♦ గ్ధత్రస్తవల్గన్మృగీ
తరళాలోకనతుల్యవిభ్రమదృగం ♦ తస్తోమపాదంబులన్. 8

తా. మణులు స్థాపింపబడిన కంకణములు చేతియందుండి కంగుమని మ్రోగు చుండ, మొలనూలి బంగారపుచిరుగజ్జెలు ఝణం ఝణధ్వనులు సేయ, అందియలు గల్లు

గల్లుమని మ్రోయు మురిపెంపునడకలతో పూర్ణచంద్రునివంటి ముఖంబుగల జవరాండ్రు. భయంబుచే బెదరిన యాడుహరిణంపు చూపులం జూచెడి సుందరాంగు లెట్టివారినైన వశపరచుకొందురు.

శ్లో. కుంకుమపంకకళంకితదేహా
గౌరపయోధరకంపితహారా
నూపురహంసరణత్పదపద్మా
కం న వశీ కురుతే భువి రామా. 9

చ. గొనబగుమేన సంకుమద ♦ కుంకుమపంకమెసంగ సిబ్బెపుం
జనుఁగవ రత్నహారములు ♦ సారెపెనంగఁ బదాంబుజంబులన్
మొనసిన గిల్కుటందియల ♦ మ్రోఁతచెలంగ ననంగ వైభవం
బెనయఁ గగుల్కు కల్కి సొబ ♦ గెవ్వనిఁ దావలపింప దిమ్మహిన్.

తా. కుంకుమ, పునుఁగు, జవ్వాది పరిమళద్రవ్యంబులతో మెయినిండ దట్టముగ వలందుకొని, చక్రంబులవలెనుండు గబ్బిగుబ్బలపై ముత్యపుసరులల్లాడుచుండగా, కెం దమ్ములబోలు పాదంబులందలి యందెలు అంచరొదలువలె నింపుగులుక, అందంబున కాటపట్టయిన రతీదేవిని తిరస్కరించు జవరాండ్రకు వశులు గాని వారెవ్వరు?

శ్లో. నూనం హితే కవివరా విపరీత వాచో
యే నిత్య మాహు రబలా ఇతి కామినీస్తాః
యాభి ర్విలోలతర తారకదృష్టిపాతైః
శక్రాదయోఽపి విజితా స్త్వబలాః కథం తాః. 10

చ. అతివలఁ జూచి వీ రబల ♦ లంచు వచించుమహాకవీంద్రు లు
ద్ధత విపరీతవాదు లిది ♦ దబ్బరగాదు విలాసినీ సమం
చిత తరళాక్షిపాతములచే ♦ గెలువంబడి రింద్రముఖ్యులున్
ధృతి నటువంటి వారబల ♦ లేగతినైరి తలంచి చూడగన్. 10

తా. జవరాండ్రఁ జూచి కవీశ్వరులు అబల లందురు. వారిమాటలం దంతయు నబద్ధమే యున్నది. కానిచో బెదరిన బిత్తరి జింకవలె చంచల నేత్రములు గలిగి నల్ల

కన్నుద్దు నొయ్యారముగా దిప్పుచు యోరచూపులచే ఇంద్రాది ప్రముఖులను దమ వశముచేసికొనిన బాలలు రాండ్రబల లెట్లయిరి? కనుక కవులు విపరీత వాదులనియే చెప్పవలెను.

శ్లో. నూన మాజ్ఞాకర స్తస్యాః
సుభ్రువో మకరధ్వజః
యత స్తన్నేత్రసంచార
సూచితేషు ప్రవర్తతే. 11

క. నారీజనముల కాజ్ఞా
కారియగుభటుండు మరుఁడు ♦ గాఁబోలుఁ జుమీ
వారి కటాక్షము సోఁకిన
వారియెడన వాఁడిజూపి ♦ వర్తించుఁ గదా. 11

తా. మన్మధుఁడు సుందరాంగుల చూపులు ప్రసరించినతోడనే తనప్రతాపముఁ జూపుచున్నాడు. కావున స్త్రీలకు మన్మధుఁడు కింకరుడనియే చెప్పవలయును.

శ్లో. కేశాస్సంయమిన శ్శ్రుతే రపిపరం పారంగతే లోచనే
అంతర్వక్త్ర మపిస్వభావ శుచిభిః కీర్ణం ద్విజానాం గణైః
ముక్తానాం సతతాధివాసరుచిరౌ వక్షోజ కుంభావిమౌ
విత్థం తన్వి వపుః ప్రశాంతమపితే రాగం కరో త్యేవ నః. 12

ఉ. వావిరి కన్నుదోయి శ్రుతి ♦ పారగ మెంతయు సంయముల్ కురుల్
భావ శుచిద్విజ ప్రకర ♦ భాజన మెన్న ముఖాంతరంబు ము
క్తావళి రమ్యముల్ కుచము ♦ లక్కట యిట్లు ప్రశాంతమయ్యురా
జీవదళాక్షి మేను విర ♦ చించుచు నున్నది మాకురాగముఁ. 12

తా. ఓలతాంగీ! ముడువబడిన నెఱికురులు శ్రుతిపారముఁ జెందిన నీనేత్రములు నీముఖములోపల సహజముగా శుచిగలపండ్లువరుసలు ముక్తాహారములచే నిండింపబడిన నీగబ్బిగుబ్బలపాలిండ్లు, గలిగి మనోహరంబయి మాకనురాగమును కలిగించుచున్నవి.

శ్లో. ముగ్ధే ధనుష్కతా కేయ
మపూర్వా త్వయి దృశ్యతే
యయా విధ్యసి చేతాంసి
గుణైరేవ సాయకైః. 13

క. శరీరములచే భేదింపక
నిరతముఁ జేసెదవు హృదయ నిర్భేదము భా
సురగుణములచే నద్భుత
కరచాప ప్రౌఢి నీకె కలదు లతాంగీ. 13

తా. ఓ సొగబోఁడీ! శరములచే భేదింపక రూప యౌవనాది గుణములచేత నిత్యము హృదయమును బాధించుచున్నావు. కనుక వింతయగు విలువిద్యాప్రవీణత నీయందున్నయది.

శ్లో. సతి ప్రదీపే సత్యగ్నౌ
సత్సు తారారవీందుషు
వినా మే మృగశాబాక్ష్యా
తమోభూత మిదంజగత్. 14

ఆ. వె. పెక్కు దివియలున్న ♦ జక్కవచెలియున్న
రిక్కరాయఁడున్న ♦ చుక్కలున్న
జిన్నిలేడి చూడ్కిచేడి ♦ య నెడఁబాయు
నప్పు డంధకార ♦ మయ్యె జగము. 14

తా. మహాతేజోవంతుడగు సూర్యుడున్నను, చీకటుల నడచు నక్షత్రములు చంద్రుడున్నను లేడిపిల్లలవంటి బెళుకుచూపులుఁ గా చెడి నావగలాడి లేనప్పుడు ప్రపంచమంతయు చీకటిగానే యున్నట్లుఁ దోచుచున్నది.

శ్లో. ఉద్వృత్తః స్తనభార ఏష తరళే నేత్రే చలే భ్రూలతే
రాగాధిష్ఠిత మోష్ఠపల్లవ మిదంకుర్వంతు నామవ్యథామ్

సౌభాగ్యాక్షరపంక్తికేవ లిఖితా పుష్పాయుధేన స్వయం
మధ్యస్థాపి కరోతి తాప మధికం రోమావలిః కేనసా. 15

చ. గరువపుఁ జన్నులుం బెళుకుఁ ♦ గన్నులు నిల్కడలేని కన్బొమల్
మురియుచు నెఱ్ఱఁబాఱు జిగి ♦ మోవియుఁ దాపముఁజేయఁగాదగున్
స్మరలిఖితోరుభాగ్యలిపి ♦ జాలమనందగు మధ్యవర్తియై
పరఁగిన రోమరాజియును ♦ బాయక తాపముఁ జేయనాయమే. 15

తా. పటువగు గబ్బిగుబ్బలును, చపలత్వముగల నేత్రములును, సదాచలించు కనుబొమలును, మిక్కిలి నెఱ్ఱబారిన యధరంబును తాపముచేయగా దగిన మన్మథునిచేత వ్రాయబడిన భాగ్యరేఖయనదగు మధ్యనున్న నూగారుకూడ తపింప జేయును గాదా!

శ్లో. ముఖేచ దందరికాంతేన
మహానీలైః శిరోరుహైః
కరాభ్యాం పద్మరాగాభ్యాం
రేజే రత్నమయీవ సా. 16

తే. గీ. మిగుల శశికాంతమైన నె ♦ మ్మొగము చేత
నెఱి మహానీల రుచులైన ♦ నెఱుల చేత
జలజరాగము లయినహ ♦ స్తములచేత
రత్నమయ మనఁ గామినీ ♦ రత్న మమరె. 16

తా. ఆముద్దులాడి మొగము చంద్రునితో సమానమయినది. దాని కురులు నీలముమ ధిక్కరించుచున్నవి. దానికరములు పద్మములవలె నెఱ్ఱవయినవి. కావున యాపె రత్నములచేఁ జేయబడిన కాంతారత్న మనబడుచున్నది.

శ్లో. గురుణా స్తనభారేణ
ముఖ చన్ద్రేణ భాస్వతా
శనైశ్చరాభ్యాం పాదాభ్యాం
రేజే గ్రహ మయీవసా. 17

క. గురువగు కుచభారంబును
సరస కళాభాస్వ దాస్య ♦ చంద్రుండు శనై
శ్చరము లగుచరణములుఁ గల
కరిగమన దనర్చె నౌర ♦ గ్రహారూప యనన్. 17

తా. వనితల స్తనములు భారమగునవి. సూర్య చంద్రులఁ బోలు మొగంబుగల వారు. మంద గమనములుగల పాదములు. కాబట్టి యాపనితలు గ్రహములచే చేయబడి నటు లున్నారు.

శ్లో. తస్యాః స్తనౌ యదిఘనౌ జఘనంచ హారి
వక్త్రంచ చారుతవ చిత్తకిమాకులత్వమ్
పుణ్యం కురుష్వయది తేషు తవాస్తివాంఛా
పుణ్యై ర్వినా నహి భవంతి సమీహితార్థాః. 18

చ. సుదతి పయోధరంబు లతి ♦ సుందరముల్ జఘనంబు రమ్యమౌ
వదనము హృద్యమంచుఁ జల ♦ వర్తనమేటికి నీకుఁ జిత్తమా
కదలక వానిపైఁ దలఁపు ♦ గల్గినఁ బున్నెము లాచరింపు మిం
పొదవ లభించునే సుకృత ♦ యోగము లేక సమీహితార్థముల్. 18

తా. ఆలతాంగి జిగిబిగిగనున్న గబ్బిగుబ్బల పాలిండ్లం జూచియు, ముద్దులొలుకు దాని ముఖంబుఁజూచియు, ఓ మానసమా! నీవూరటజెందిన బనియేమి యున్నది. పుణ్యములు లేకపోయిన వాంఛితార్థములు కలుగవు గనుక వానియందు నీకుభోగేచ్ఛ యున్న పుణ్యము లాచరింపుము.

శ్లో. ఇమేతారుణ్యశ్రీ నవపరిమళాః ప్రౌఢసురత
ప్రతాప ప్రారంభా స్స్మరవిజయ దానప్రతిభువః
చిరం చేతశ్చోరా అభినవ వికారైక గురవో
విలాస వ్యాపారాః కిమపి విజయంతే మృగదృశామ్. 19

చ. కనఁదగు నిండుజవ్వనపుఁ ♦ గల్మికిఁ దావులు ప్రౌఢ సంగమం
బునకు నుపక్రమక్రియలు ♦ పుష్ప ధనుర్జయ దానదక్షవా

బ్మనసిజ చిత్తహారులు వి ♦ కారనిదానములైన కామినీ
జనుల విలాసకృత్యములు ♦ సంతత రమ్యతరంబు లెన్నఁగన్. 19

తా. హరిణ నేత్రములవంటి నేత్రములుగల జవరాండ్రి శృంగారపు చేష్టలు, వారి యౌవనంపు సొంపును, తొల్త వెలువరించునవియు, మన్మథునకు జయము నిచ్చు కార్యశీఘ్రముగలమాటలను, కందర్పునిరీతి మనంబుల హరించునవియు నాశ్చర్యములకు మొదటికారణములయిన స్త్రీ విలాసంపదల నాలోచింపగా మిగుల మనోరంజకములయినవి గదా!

శ్లో. ప్రణయమధురాః ప్రేమోద్గారా రసాశ్రయతాం గతాః
ఫణితిమృధురా ముగ్ధప్రాయాః ప్రకాశిత సంమదాః
ప్రకృతి సుభగా విస్రంభార్ద్రాః స్మరోదయ దాయినో
రహసి కిమపి స్వైరాలాపా హరంతి మృగీదృశాం. 20

చ. ప్రణయశ్రీ మధురంబులుజ్జ్వల రస ♦ ప్రాచుర్యముల్ ప్రేమభూ
షణముల్ దర్శిత హర్షముల్ రుచిరవి♦శ్వాసార్ద్రముల్ హృద్యముల్
ఫణితి ప్రావ్యము లంగజ ప్రభవముల్ ♦ ప్రాణేశ్వరీ నర్మభా
షణముల్ నామదిఁగొల్లలాడెడి రహ ♦ స్యక్రీడలం దెప్పుడున్. 20

తా. ప్రణయమను సంపదచే తీయనైనవియు, ప్రకాశవంతమగు రసంబుచే ప్రచురమూలైనవియు, అలంకారము అనురాగముగా గలదియు, చూచినతోడనే సంతోషించునవియు, నమ్మకంబుచే దడసినవియు, మన్మథోద్రేకముతో గూడిన ప్రియురాలి నగవుమాటలు నాహృదయంబును దాచదగిన వాక్యములచే హరింపబడినవి.

శ్లో. విశ్రమ్య విశ్రమ్య వనే ద్రుమాణాం
ఛాయాసుతన్వీ విచచార కాచిత్
స్తనోత్తరీయేణ కరోద్ధృతేన
నివారయంతీ శశినో మయూఖాన్. 21

చ. విరహకృశాంగియైన ఘన ♦ వేణియొకర్తు వనంబులోపలం
దరువుల నీడలందు నుచి ♦ తంబుగ మాటికి విశ్రమించి బం

ధురగతి సంచరించెఁ జను ♦ దోయిని బయ్యెదకొంగుఁ గేలఁదా
వెరవుగఁ బూని యగ్గలపు ♦ వెన్నెలకాఁక దొలంగఁజేయుచున్. 21

తా. ఒకవనములో నొకానొక లతాంగి విరహతాపమున గృశించి వేడుకగా విహరింపవచ్చి యందుగాయు పండువెన్నెల వేఁడిమికాగలేక పైఁటచెరంగునెత్తి యది తనకుసోకకుండ నడ్డముగా బెట్టుకొని వెన్నెలలులేని చెట్లనడుగు నీడలం దప్పుడప్పుడు అలపుదీర్చుకొనుచు నందుఁ దిరుగుచుండెను.

శ్లో. ఆదర్శనే దర్శన మాత్రకామా
దృష్ట్వా పరిష్వంగ సుఖైకలోలాః
ఆలింగతాయాం పునరాయతాక్ష్యా
మాశాస్మహే విగ్రహయో రభేదమ్. 22

ఉ. బాలిక నన్నుఁ గన్గొనని ♦ పట్టునదర్శనమాత్ర మబ్బినం
జాలు నటంచుఁగోరె మఱి ♦ చక్కఁగఁ గన్నుల నన్నుఁజూచి ప్రో
యాటు కవుంగిలింపవలె ♦ నంచుఁ దలంచెఁ దమిఁగవుంగిటన్
మేలుగఁ జేర్చుకొన్న నిరు ♦ మేనులు నొక్కటిసేయఁగోరితిన్. 22

తా. ఒకవగలాడి నన్ను చూడకుండ యున్నంతకాలము చూపు కలిగిన చాలునని తలంచితిని. దైవయోగంబువలన యామెనుఁ జూచుట తటస్థించెనేని యొకసారి కౌగలింపవలయునని దలఁచితిని. అదృష్టవశమున నావగలాడి బిగియార కవుంగలింత గలిగినప్పుడు మాయిరువురి మేనులు యేకమై యుండవలయునని దలఁచితిని. జవరాలి సౌఖ్యమునకు మితిలేనిది కావున యెంత యనుభవించినను దృప్తి గలుగదు.

శ్లో. మాలతీ శిరసి జృంభణోన్ముఖీ
చందనం వపుషి కుంకుమావిలమ్
వక్షసి ప్రియతిమామనోహరా
స్వర్గ ఏష పరిశిష్ట ఆగతః. 23

చ. తలపయి మాలతీ కుసుమ ♦ దామము నెమ్మెయి గుంకుమంబుతో
గలసినకమ్మతావి విరి ♦ గందపుఁ బూఁత వెడందఱొమ్మున నం

దళితకుల నీలకుంతల మ ♦ దాలస నీలసరోరుహాక్షియుం
గలుగుట నింద్రభోగమన ♦ గాఁ దగదే మఱివేఱె యున్నదే. 23

తా. శిరస్సునందు పరిమళముల విరజిల్లు మాలతీకుసుమదామము ధరించి, మై నిండ కుంకుమ, పునుగు మొదలగు వానితో నలదుకొనియు, ముఖంబున తుమ్మెద రెక్కలను నిరసించు ముంగురులును, గబ్బిగుబ్బల భారంబున మందత్వమును, నీలోత్ప లములను మించు నేత్రములు గలిగిన పూవుబోణితోడి సౌఖ్యముదొరకిన నింద్రభోగ మనియే తలంపవలయును.

శ్లో. ప్రాఙ్మామేతిమనా గనాగతరసంజాతాభిలాషం తతః
సవ్రీడం తదనుశ్లథీ కృతతను ప్రత్యస్త ధైర్యంపునః
ప్రేమార్ద్రం స్పృహణీయ నిర్భరః క్రీడాప్రగల్భం తతో
నిశ్శంకాంగ వికర్షణాధిక సుఖం రమ్యం కులస్త్రీ రతమ్. 24

ఉ. ఆది మితాదరం తద ♦ నంతర మంచితరాగమంత ల
జ్జోదయ రమ్యమంత శిథి ♦ లోద్యమ మంత నితాంతధైర్యవి
చ్ఛేదము ప్రేమపూరము వి ♦ శేషవివిక్త విహారమంత నా
హ్లాద కరాంగ సంగము కు ♦ లప్రమదారత మల్పసౌఖ్యమే. 24

తా. తొల్త మితాదరంబుగలిగి పిమ్మట గౌరవముతోగూడిన అనురాగమును మరియొక క్షణములో సిగ్గుచేగలుగు బుజ్జగింపుతనంబును, నంతలోనే ఖేదాభిప్రాయం బును మఱొకక్షణములో ధైర్యమును నంతలో రహస్యగతియు మఱికొంతకాలమునకు హృదయాహ్లాదకరంబగు శరీరసంయోగంబును గలిగించునట్టి కులకాంతపొందు స్వల్ప సౌఖ్యము గానేరదు.

శ్లో. ఉరసి నిపతితానాం స్రస్తధమ్మిల్లకానాం
ముకుళితనయనానాం కించిదున్మీలితానామ్
ఉపరి సురతఖేద స్విన్నగండస్థలానా
అధరమధు వధూనాం భాగ్యవంతః పిబంతి. 25

ఉ. అక్కునవ్రాలి కొప్పువిడి ♦ యల్లలనాడఁగఁ గన్నుదామరల్
చక్కఁగ మోడ్చి చొక్కి పురు ♦ షాయిత సంజనిత శ్రమంబు నం
జెక్కులు ఘర్మబిందువులు ♦ చిందఁగ వీఁదొనరించు బోంట్ల మే
ల్సొక్కపు మోవితేనె చవిఁ ♦ జూతురు భాగ్యము గల్గునేర్పరుల్.

తా. ఉరంబగు ఆ్రొమ్మువ్రాలి కొప్పువిడిపోయి యల్లలనాడుచు తెలిపద్మములబోలు నేత్రములు కొంతమూసి, యువసంభోగమువలన నలసినొలసి నున్ జెక్కులు చెమర్ప, హృదయానందంబు కలుగజేయు పూవుబోండ్ల యధరామృత సారం కొక్క పుణ్యవంతులకే దొరకును.

శ్లో. ఆమీలిత నయనానాం
యః సురత రసోను సంవిదంభాతి
మిథు నై ర్మిథోవధారిత
మవిత థమితమేవ కామనిర్వహణమ్. 26

తే. గీ. కన్ను లరమోడ్చి విహరించు ♦ చున్నవారి
సురత భోగంబు తెలివితోఁ ♦ బరఁగె నేని
రమ్యమగు నిది కామ ని ♦ ర్వహణమనుచు
నాయికా నాయకులకు ని ♦ ర్ణయముగాదె. 26

తా. నేత్రములు సగము మాత్రమే మూసికొని ఏయువకీ యువకులు సురతంపు రసమును తెలివితో మానసంబు లందనుభవింతురో అదియే కామపురుషార్థముయొక్క సిద్ధియని రతిరాజ్యమేలిన నాయికా నాయకులచే నిశ్చయింపబడినది.

శ్లో. ఇద మనుచిత మక్రమశ్చ పుంసాం
యదిహ జ్వరాస్వపి మాన్మథా వికారాః
యదపి చన కృతం నితంబినీనాం
స్తనపతనావధి జీవితం రతం వా. 27

చ. ఇది యుచితంబుగానిపని ♦ యిమ్మహిలో మగవారి కెంతయుఁ
మదన సుఖాభిలాషములు ♦ మానకయున్కి జరాభరంబునం

గోదము మిటారి ముద్దు చను ♦ గుబ్బలు జాఱిన వెన్క బోంట్లకుం
మదన సుఖంబు జీవితము♦మాన్పదు తామర చూలి జాణయే. 27

తా. మగవారికి వృద్ధాప్యమువచ్చినను, స్త్రీలకు ముద్దు చనుగుబ్బలు జాఱిన తరువాతను సంభోగేచ్ఛ గలిగించు బ్రహ్మ జాణయని చెప్పవీలులేదు.

శ్లో. రాజం స్తృష్ణాంబురాశే ర్నహి జగతిగతః కశ్చిదేవావసానం
కోవార్థో ర్థైః ప్రభూతై స్స్వవపుషిగళితే యావనే సానురాగే
గచ్ఛామస్సద్మయావ ద్వికసిత నయనేందీవ లోకినీనా
మాక్రమ్యా క్రమ్యరూపం ఝుడితిన జరయాలుప్యతే ప్రేయసీనాం.

శా. ఆశాసాగర పారమేరికిని శ ♦ క్యంబానే చేరంగ భో
గాశాయుక్తము జవ్వనంబు గళితం ♦ బైనన్ ధనంబేల ధా
త్రీశా యింటికింబోదుమే ప్రియవధూ ♦ హృద్యోల్లసద్రూపరే
ఖా శోభాతిశయంబా దుర్భరజరా ♦ క్రాంతంబు గాకుండఁగన్. 28

తా. ఆశయను మహాసముద్రము దాటనేరికి శక్యముగాదు. కావున భోగాశా సహితంబగు రూప యావనములు జాఱినవెనుక ధనముండిన మాత్రమేమి లాభము? కనుక రాజా! ప్రియకాంతల రూపరేఖా యావనాదుల వృద్ధాప్యముచే మాసిపోక మునుపే యింటికిబోయి మాజవరాండ్రతో సుఖసుగా నుందుము.

శ్లో. రాగస్యాగారమేకం నరక శతమహాదుఃఖ సంప్రాప్తి హేతు
ర్మోహస్యో త్పత్తిబీజం జలధరపటలం జ్ఞానతారాధిపస్య
కందర్ప స్యైకమిత్రం ప్రకటిత వివిధస్పష్టదోషప్రబంధం
లోకేస్మి న్నహ్యానర్థ వ్రజకులభవనం యావనాదన్య దస్తి. 29

చ. రతిపతిచేతి వాలు ఘన ♦ రాగవిలాసము నీతివైరి దు
ర్గతి శతదుఃఖ మోహాజని ♦ కారణ ముజ్జ్వలబోధ తారకా
పతి నిబిడాభ్రబృందము శు ♦ భప్రతిబంధము దోషసంఘసం
గతమగు నేఁగి జవ్వనము ♦ కన్న జగంబున వేఱెయున్నదే. 29

తా. యౌవనము అనురాగము కలిగించును. నరక పరంపరలు కలిగించి దుఃఖముల పాలొనర్చును. పరకాంతాపహరణమున కుద్యుక్తునిజేయును. అజ్ఞానమును ప్రకాశింపజేసి మేఘములు చంద్రుని గప్పునట్లు జ్ఞానమును మరుగు పరచును. మన్మథవికారమునకు లోబరచును. ప్రకటితముగా పలుపాపములఁ జేయించును. ఇటువంటి కష్టములు కలిగించునది యౌవనముకంటె మఱియొక టీజగమందు లేదు.

శ్లో. శృంగార ద్రుమనీరదే ప్రసృమరక్రీడా రససోతసి
ప్రద్యుమ్న ప్రియబాంధవే చతురవాఙ్ముక్తా ఫలోదన్వతి
తన్వీ నేత్ర చకోర పార్వణవిధౌ సౌభాగ్య లక్ష్మీ నిధౌ
ధన్యః కోపిన విక్రియాం కలయతే ప్రాప్తేనవే యౌవనే. 30

ఉ. మారుని కూర్మిచుట్టము స ♦ మంచిత కేళి రసహ్రదంబు శృం
గార మహీజ నీరదము ♦ కంజముఖీజన దృక్చకోర రా
కార జనీశమండలము ♦ కాంతవచోమణివార్ధి యౌవనం
బారయఁ జెందుచో వికృతి♦నందనివాఁడె కృతార్థుఁ డిమ్మహిన్. 30

తా. నీరునకు పారుదలవలె రతికేళీరసము విచ్చలవిడిగ బ్రవర్తింపఁ జేయునదియు కూర్మిచుట్టమువలె కందర్పునకుఁ దోడై యుద్రేకింప జేయునదియు, సాగరము ముత్తియంబుల నీనునట్లు ముద్దులొలుకు నెఱజాణంపు మాటలకు నీటు గలిగించునదియు, పూర్ణచంద్రుఁడు చకోరపక్షుల కుల్లాసము గలిగించునట్లు సుందరాంగుల కన్నుఁగవల కుల్లాసము గలిగించెడిదియు, ఆశ్చర్యమగు జక్కదనంపు సిరినిగిడుకొన జేయునదియు, నైన యెలజవ్వనము పొడసూపగా ధన్యుఁడెవ్వడో యొకఁడు విషయవాంఛ నొందకయుండునుగాని, యందఱట్లుండరు.

శ్లో. సంసారేస్మి న్నసారే కునృపతి భవనద్వార సేవాకళంక
వ్యాసంగ వ్యస్తధైర్యం కథ మమల ధియో మానసం సంనిదధ్యుః
యద్యేతాః ప్రోద్యదిందు ద్యుతిసిచయ భృతో నస్యు రంభోజనేత్రా
ప్రేంఖత్కాంచీ కలాపా స్తనభర వినమన్మధ్య భాజస్తరుణ్యః 31

చ. జలజ విలోచనంబులును ♦ సన్నపుఁ జందుర కావిచీరలుం
గులుకు మెఱుంగుఁ జన్నులును ♦ గొంచెపుఁ గన్నులు రత్నకింకిణీ

కల రశనా గుణంబులును ♦ గల్గిన కాంతలు గల్గరేని గా
సిలి మతిమంతులేటికి వ ♦ సింతురు రాజగృహాంగణంబులన్. 31

తా. వెల్లనైన తామరరేకులవంటి నేత్రములును, లేతచంద్రున కీడువచ్చు సన్నవగు బట్టలును, బలితంపు గుబ్బలును, వాలు కన్నులును, రతనములచే స్థాపింపబడిన గంటలధ్వనితో కూడిన బంగారుమొలనూలును, కలిగినట్టిరమ్యారూపిణులగు జవరాండ్రు లేనిచో భాగ్యవంతులును, బుద్ధిమంతులును రాజగృహంబులందు మతిలేకయుందురు.

శ్లో. సిద్ధా ధ్యాసిత కందరే హరవృషస్కంధావరుగ్ణద్రుమే
గంగాధౌత శిలాతలే హిమవత. స్థానేస్థితే శ్రేయసి
కః కుర్వీతశిరః ప్రణామ మలినం మ్లానంమనస్వీ జనో
యద్విత్రస్త కురంగశాబనయనా నస్యు స్స్మరాస్త్రంయస్త్రియః. 32

శా. గంగాధౌతశిలాతలంబు హరగో ♦ స్కంధప్రదేశాహతో
త్తుంగక్ష్మాజము సిద్ధసేవిత గుహా ♦ స్తోమంబు శీతాచలో
త్సంగంబుండఁగ నెవ్వఁడోపు నృపసా ♦ దంబుల్ దలం దాల్పసా
రంగీ శాబవిలోచనల్ మనసిజా ♦ స్త్రంబుల్ సతుల్ లేనిచోన్. 32

తా. గంగాజలంబులచే దడుపఁబడిన రాతిప్రదేశములును, శివుని వాహనంబగు నందీశ్వరునిచే బడగొట్టబడిన తరురాజంబులును సిద్ధసేవితంబగు కొండగుహలును కలిగిన హిమపర్వతముండగాఁ నాడుహరిణచూపులవంటిఁ జూపులుగలిగి మన్మధాస్త్రంబులవందగు నారీజనము లేకున్నచో రాజసేవ నెవడంగీకరించును!

శ్లో. సంసార తవపర్యంత
పదవీ నదవీయసీ
అంతరా దుస్తరానస్యు
ర్యది రే మది రేక్షణాః. 33

తే. గీ. అమిత సంసారనీకు ప ♦ ర్యంతపదవి
గతిదలంప దవీయసి ♦ గాదుసూవె

యర్ధి నీలోనఁ గడవంగ • నలవి గాని
ఖంజరీటాయతాక్షులు • గలుగరేని. 33

తా. ఓసారములేని సంసారమా! నీపొలిమేరను జేరవలయునన్న నడుమనుంద రాంగులు దాటనీయకుండ నున్నారు. వారు లేకపోయినచో నీహద్దు యిప్పుడున్నంత దవ్వుగా యుండక సమీపమందే యుండును.

3 పక్షద్వయనిరూపణము.

శ్లో. దిశవనహరిణేభ్యోవంశకాండచ్ఛవీనాం
కబళముపలకోటిచ్ఛిన్నమూలంకుశానామ్
శకయువతికపోలాపాండుతాంబూలవల్లీ
దళ మరుణనఖాగ్రైః పాటితంవా వధూభ్యః. 34

చ. శిలమొన మూలముల్ చిదిమి • చెన్నుగ వేణుశరీరకాంతిచే
లలితములైన దర్భకబ • ళంబులు లేళ్లకు నిమ్ముకానలోఁ
గలితశకాంగనావిపుల • గండవిపాండురనాగవల్లికా
దళముల గోళ్లఁ ద్రుంచి వని•తాతతికైన నొసంగు మిమ్ములన్. 34

తా. ఓమనుజుడా! విరక్తికలవాడవైనచో, నడవికిఁబోయి యెదురులేక వచ్చెడి జింకలకు, వెదురుడొంకల ప్రభలచే రమ్యంబులగు, గఱికపోచలను, శిలాగ్రంబుల భేదించి మేఁతపెట్టుము. అనురక్తికలవాడవగుచో సంసారమందుండి ప్రియురాలకు రమ్యంబులగు నాడుచిలుక చెక్కిళులవలె నించుకధవళమగు తమలపాకులను గోళ్ళతో ద్రుంచి యిమ్ము.

శ్లో. అసారాస్సంత్వేతే విరతివిరసా వాధ విషయా
జుగుప్స్యంతాం యద్వా నను సకలదోషాస్పద మితి
తథాప్యేత బ్భూమా నహి పరహితా త్పుణ్య మధికం
న చాస్మిన్ సంసారే కువలయ దృశోరమ్య మపరం. 35

చ. దురిత నిదానముల్ సకల • దోషగృహంబులు సారహీనముల్
పరిణతి ఘోరముల్ విషయ • పద్ధతు లెంతయు కుత్సితంబు లి

ద్ధరను బరోపకార సుకృ ♦ తంబును బోలవు పుణ్యముల్ మనో
హార తరవస్తువుల్ కువల ♦ యాక్షుల కన్నను గల్గవెవ్వియుఁ. 55

తా. పాపకారణంబును సర్వదోషవాసంబును, కడపట ననర్థముగలిగించునవి యును మిగుల కూరంబులునగు విషయవాంఛలు కుత్సితంబులగుటచే నరుల కుపకార మొనరించుటకంటె పుణ్యకార్యంబులు స్త్రీలకంటె రమ్యవస్తువులు జగాన గానము.

శ్లో. మాత్సర్య ముత్సార్య విచార్య కార్య
మార్యా స్సమర్యాద మిదంవదంతు
సేవ్యా నితంబాః కిము భూధరాణా
ముతస్మరస్మేర విలాసినీనామ్.

ఉ ఆరయ మత్సరంబు విడ ♦ నాడి సమంచితకార్యనిశ్చయో
దారవిచారులై సరస ♦ తన్ వచియింతురుగాక సజ్జనుల్
ధారుణి సేవ్యముల్ గిరిని ♦ తంబములో మరికాక మన్మథ
స్మేరవిలాసినీ జనవి ♦ శేష నితంబములో తలంపఁగఁ. 36

తా. సత్పురుషులు విచారణచేసి పక్షపాతంబును విడచి భూమిలో మంచిదిది యని నిర్ణయించుటకు పర్వతప్రాంతములు మంచివందురా? లేక మన్మథప్రకాశితము లగు స్త్రీల కట్టిప్రదేశములు మంచివందురా?

శ్లో. సంసారే స్వప్నసారే పరిణతితరలే ద్వే గతీపండితానాం
తత్త్వజ్ఞానామృతౌఘప్లవలలితధియాం యాతుకాలః కథంచిత్
నోచే న్ముగ్ధాంగనానాం స్తనజఘనఘనా భోగసమ్భోగినీనాం
స్థూలోపస్థసలీషు స్థగితకరతలస్పర్శలీలోద్యమానామ్. 37

శా. సారం బెక్కడ లేక మిథ్యయగు సం♦సారంబునన్ మార్గముల్
బాలంజూచిన రెండు పండితులకున్ ♦ బ్రహ్మానుసంధాన యో
గారూఢత్వము రూపవద్యువతివతి ర ♦ మ్యస్థూల మీనధ్వజా
గారన్యస్తక రారవిందకృత యో ♦ గ్యస్పర్శలీలాస్తియున్. 37

తా. నిస్సారమైయుండు సంసారమునందు బుద్ధిమంతులకు నడచుకొను మార్గములు రెండేకలవు. మొదటిది తత్వజ్ఞానమనెడి యమృతము ననుభవించుచు సంసారము గడపుట. రెండవది, చక్రములబోలు చన్నులును బలితంపు కటిప్రదేశములుకల జవరాండ్రతో విలాసముగా సంసార సుఖమనుభవించుట.

శ్లో. ఆవాసః క్రియతాం గాంగే
పాపహారిణి వారిణి
స్తనద్వయే తరుణ్యా వా
మనోహారిణి హారిణి. 38

తే. గీ. అఖిల పాతక భయహారి ♦ యైన గాంగ
వారి యందైన యువమనో ♦ హారియగుచు
హారి యగుకల్కికుల్కుమి ♦ టారి చన్ను
దోయి యందైన వాసంబు ♦ సేయవలయు. 38

తా. సమస్త పాపంబులఁబోఁగొట్టు గంగాజలంబులందు స్నానమొనరించి దాని తీరమున వసించి నిశ్చలుండై యుండుట స్వర్గాపవర్గములనందగును. లేక ముత్తియంపు సరులుయిటునటు కొట్టుకొన జిగి గుబ్బలయందు రమించుచు నిహలోకసౌఖ్యములనైన నందదగును.

శ్లో. కి మిహ బహుభిరుక్తైర్యుక్తి శూన్యైః ప్రలాపై
ర్ద్వయ మిహ పురుషాణాం సర్వదా సేవనీయం
అభినవ మదలీలాలాలసం సుందరీణాం
స్తనభర పరిఖిన్నం యౌవనం వా వనం వా. 39

చ. కనుగొన యుక్తియుక్తములు ♦ గానివి మాటలు వేయు నేటికిన్
గొనబుగ రెండుమానవుల ♦ కుఁ భజనార్హములైన వస్తువుల్
వినుత నవీన చారు మద ♦ విభ్రమ లాలస సుందరీజన
స్తన భర ఖిన్నమైయమరు ♦ యౌవనమున్ వనమున్ వసుంధరన్.

తా. సారములేని మాటల నేకము లాడుటవలన ప్రయోజనమేమి? మన్మథ వికారంబు సాంప్రమీాఱ, క్రొక్కారుసియౌవ్న స్తనద్వయముచే సొంపు కాంచియున్న సుందరాంగి రొయొలజవ్వనంబనుభవించి యిహసుఖంబేని, లేక పుణ్యములాచరించి తపస్సుచేసి యాముష్మికసుఖంబేని పురుషుడు సదా యీరెంటినే బొందవలయునుగాని వేరెద్దియుం దగదు.

శ్లో. సత్యం జనా వచ్మి నపక్షపాతా
లోకేషు సప్తస్వపి తథ్యమేతత్
నాన్యన్మనోహారి నితంబినీభ్యో
దుఃఖైక హేతు ర్నచ కశ్చిదన్యః. 40

తే. గీ. తథ్యము వచింతుఁ బక్షపా ♦ తమున గాదు
నిఖిల జగములయందిది ♦ నిక్కవంబు
తొయ్యలులకన్న రమ్యవ ♦ స్తువులు లేవు
వారలే కష్టములకెల్లఁ గారణములు. 40

తా. నేను సత్యమునే చెప్పుచున్నాను పక్షపాతము చెప్పను. వనితలకన్న రమ్యమగు వస్తువేదియు లేదు. అఖిలజగంబులం దీమాట నిజము. వనితలే కష్టములకెల్ల గారకులు.

4 కామినీగర్హణము.

శ్లో. కాంతే త్యుత్పలలోచనేతి విపులశ్రోణీభరేత్యున్నమ
త్పీనోత్తుంగపయోధరేతి సుముఖాంభోజేతి సుభ్రూరితి
దృష్ట్వా ముహ్యతి మోదతేభి రమతేప్రస్తౌతివిద్వానపి
ప్రత్యక్షాశుచిభస్త్రికాం స్త్రియమహోమోహస్యదుశ్చేష్టితం.

మ. మలభూయిష్ఠపుఁ దోలుబొమ్మయగు కొ ♦ మ్మఁ జూచివిద్వాంసుఁడుం
బులిన శ్రోణి మనోహర స్తని నవాం ♦ భోజాస్య నీలోత్పలా

ర్త్రి లతాతన్వి యటంచు మత్తుఁడగుహ♦ర్షించుఁ్ రమించున్ బళీ
బళియంచుర్ వినుతించు మోహవికృతుల్ ♦ భావింపగాఁ జిత్రముల్.

తా. సమస్తము నెఱింగిన విద్వాంసుఁడు మలమూత్రములతో నిండియుండిన వనితనుఁజూచి యామె వలుపిఱుఁగు లాఁడియనియు బలువగు గబ్బిగుబ్బలు గలదనియు, ముఖమప్పుడు వికసించిన తామరపద్మమనియు లతంబోలిన దేహమనియు, కనుబొమలు మన్మథుని బాణముతే దీరిచినట్టులున్నవనియు, నూహించి చిత్తక్షోభకలిగి స్మృతిదప్పి పడును. ఆడుచు పాడుచు మోహవికారుఁడై బాగుబాగని కొనియాడును. జగంబున మోహవికారముల యొక్క సయ్యాటమేమని చెప్పగలము.

శ్లో. స్మృతా భవతి తాపాయ
దృష్టా చోన్మాదకారిణీ
స్పృష్టా భవతి మోహాయ
సా నామ దయితా కథమ్. 42

క. తనుఁ దలఁచినఁ బరితాపము
గనుఁగొనఁ జిత్తభ్రమంబుఁ ♦ గడు వేడుక ము
ట్టిన మోహంబు నొసంగెడు
వనిత దయిత యనుచుఁ బలుక ♦ వచ్చునె జగతిన్. 42

తా. తన్నుదలచినంతనే బాధయు, చూచినంతమాత్రమున మనోచపలత్వమును ఆనందమున స్పృశించినంతమాత్రాన మోహంబు కలుగజేయు స్త్రీని ప్రియురాలని పిలువకూడదు.

శ్లో. తావదేవామృతమయీ
యావ ల్లోచనగోచరా
చక్షుష్పథా దతీతాతు
విషాద వ్యతిరిచ్యతే. 43

తే. గీ. ఎంతలోనింతి కన్నుల ♦ యెదుట నిలుచు
నంతలో నింపువాటించు ♦ నమృతమట్ల

కాక లోచనమార్గంబు ♦ గడచె నేని
గరళమునకన్నఁ బ్రాణసం ♦ కటము జేయు. 43

తా. జగంబున నారీరత్నముకంటె మించిన యమృతములేదు. అట్టి సుందరాంగి కంటికి మఱుగయ్యెనా కాలకూటవిషమునకు మించి ప్రాణముల నలంచును.

శ్లో. నామృతం న విషం కించి
దేకాం ముక్త్వా నితంబినీమ్
సై వామృతలతా యుక్తా
వియుక్తావిషవల్లరీ. 44

ఆ. వె. పడతి నొక్కదాని ♦ విడచి యించుక యమృ
తంబులేదు భువి వి ♦ షంబు లేదు
అమృత లతలతాంగి ♦ యనురాగవతి యైన
గాక మెలఁగె నేని ♦ గరళవల్లి. 44

తా. బలితంపు గబ్బిగుబ్బలచే నలరారు యౌవనాంగితో కూడి యుండునప్పు డమృతము గ్రోలినట్లున్నది. అట్టిపూవుబోడి యెడబాసినచో విషమువలె ప్రాణముల నలంచుచున్నది. కావున నారీరత్నముకంటె యమృతముగాని కాకోలవిషయముగాని మఱియొకటిలేదు.

శ్లో. ఆవర్తస్సంశయానా మవినయభవనం పట్టణంసాహసానాం
దోషాణాంసన్నిధానం కపటశతమయంక్షేత్రమప్రత్యయానాం
స్వర్గద్వారస్య విఘ్నం నరకపురముఖం సర్వమాయాకరండం
స్త్రీ యంత్రం కేన సృష్టం విషమమృతమయం ప్రాణిలోకస్య పాశః

మ. నరకద్వారము సాహసాకరము పుణ్య ♦ స్వర్గవిఘ్నంబు దు
స్తరమాయాసెకపేటి దంభనిధిదో ♦ షస్థానమప్రత్యయో
త్కర సుక్షేత్రము కాలకూట మమృతా ♦ కారంబు స్త్రీయంత్రమున్
ధరనెవ్వాఁడు సృజించెఁ బూరుషగళో ♦ ద్బంధక్రియాపాశమున్. 45

తా. పరిమితిలేని సందేహముల కలిగించి వినయములేనిదై మిక్కిలిసాహసము కలదియై, కపటముకలదియు, అవిశ్వాసము కలిగించునదియు, స్వర్గప్రాప్తి లేకుంటఁ జేయునదియు నరకమునకుమార్గము జూపునదియు సకలమాయల సేకరించి యుంచిన పెట్టెవంటిదియుఁ జూపునకమృతమైయుండి హృదయంబున విషముకలదియు పురుషుల కెల్ల బంధనమైనదియునగు వనితా యంత్రము నేకుత్సితుడు నిర్మించెనో కదా?

శ్లో. నో సత్యేన మృగాంక ఏషవదనీ భూతోనచేందీవర
ద్వంద్వంలోచనతాంగతం న కనకై రప్యంగయష్టిఃకృతా
కింత్వేవం కవిభిః ప్రతారితమనా స్తత్త్వం విజానన్నపి
త్వఙ్మాంసాస్థిమయం వపుర్మృగదృశాం మందోజనస్సేవతే. 46

చ. అలనెల కామినీవదన ♦ మై జనియింపఁగలేదు కల్వలున్
నెలఁతకుఁ గన్నులై యునికి ♦ నిక్కము గాదు కడానిచే నొడల్
వలనుగఁ జేయలేదు కవి ♦ వంచితమానసుఁడై వివేకియున్
దుల మలినాంగనాతను స ♦ మాశ్రయుఁడై విహరించుమందతన్.

తా. వనితల మొగము చంద్రుని బోలియుండలేదు. కన్నులు నల్లకలువలు కావు. శరీరము బంగారముతో చేయబడియుండలేదు. అయినను కవులు స్త్రీలనట్లు వర్ణింపగా మూఢుడు విని స్త్రీ దేహము తోలు కండ నెముకలతో కూడినదని యెఱిగియు దానిని సేవించుచున్నాడు.

శ్లో. లీలావతీనాం సహజావిలాసా
స్తఏవమూఢస్య హృదిస్ఫురంతి
రాగో నలిన్యా హి నిసర్గసిద్ధ
స్తత్ర భ్రమత్యేవ ముదాషడంఘ్రిః. 47

తే. గీ. లలితమైనట్టి లీల లీ ♦ లావతులకు
సహజమది మూఢునకు మది ♦ సందడించుఁ
బద్మినికి రాగగరిమ స్వా ♦ భావికంబు
తేఁటి పనిలేక దానిలోఁ ♦ దిరుగుచుండు. 47

తా. ఎఱ్ఱదనము తామరపద్మమునకు సహజమైనను తేనెటీగ తనకొఱకే యని భ్రమించునట్లు, జవరాండ్రకు నొయ్యారంపువగలు కూడఁబుట్టినవే యయినను మూఢుడది యెఱుఁగక వారలసుందరత్వమున కాశపడును.

శ్లో. యదేత త్పూర్ణేందుద్యుతిహర ముదారాకృతి పరం
ముఖాబ్జం తన్వంగ్యాః కిల వసతి యత్రాధరమధు
ఇదం త త్కింపాకద్రుమఫల మిదానీ మతిరసం
వ్యతీతేస్మి న్కాలే విషమివ భవిష్యత్యసుఖదమ్. 48

శా. రాకాకైరవ మిత్రకాంతిహరమై రమ్యాధరోష్ఠామృతా
స్తోకంబై విలసిల్లుచున్న రమణీ ♦ శుంభన్ముఖాబ్జంబు కిం
పాకక్ష్మాజఫలంబగున్ రుచిరమై ♦ ప్రారంభకాలంబునం
గాకోలంబు తెఱంగునన్ నరులకుం ♦ గష్టంబొసంగుందుదిన్. 48

తా. పున్నమచంద్రున కీడగుననియు, సౌందర్యవతియనియు, యధరమందు దేని గలదనియు చెప్పఁబడు సుందరాంగుల కెమ్మోము యౌవనకాలమం దమృతమువలెనుండి వార్ధక్యమునందు విషమువలె దుఃఖమైపోవును.

శ్లో. ఉన్మీలత్త్రివళితరంగవలయా ప్రోత్తుంగపీనస్తన
ద్వంద్వేనోద్యత చక్రవాకయుగళా వక్త్రాంబుజోద్భాసినీ
కాంతాకార ధరా న దీయ మభితః క్రూరాశయానేష్యతే
సంసారార్ణవ మజ్జనం యదితదా దూరేణసంత్యజ్యతాం. 49

ఉ. చన్నులు చక్రవాకములు ♦ చక్కని మోముఁ గరంబు లబ్జముల్
గన్నులు మీలు నాభి సుడి ♦ గాఢనితంబము సైకతంబుగా
వెన్నికఁ గన్న బోటియను ♦ నేటికి దవ్వుల నుక్కచాల మే
లెన్న భవాబ్ధి మజ్జనమ ♦ దేమియుఁ గోరని వారి కిమ్మహిన్. 49

తా. చక్రవాకములబోలు చన్నులును, సుందరవదనమును, కరంబులును పద్మంబులును, మత్స్యంబులను కనులును, వలిపిఱుదులను యిసుకతిన్నెలును కలిగి నదితో

సమానంబగు స్త్రీ యను నదిలోను, సంసారసాగరమను సముద్రములో మునుంగుట కష్టము లేకపోయిన దూరముగనుండుటయే మంచిది.

శ్లో. జల్పంతి సార్ధమన్యేన
పశ్యంత్యన్యంసవిభ్రమాః
హృద్గతం చింతయంత్యన్యం
ప్రియః కోనామ యోషితామ్. 50

తే. గీ. ఒకనితోఁ గూడి భాషింతు ♦ రొక్కనరుని
జూతురు విలాససంపద ♦ సొంపు గులుకు
మఱియు నొక్కని దలఁతురు ♦ మనసు లోనఁ
గూర్చు ప్రియుఁడెవ్వఁడో ముద్దు ♦ గుమ్మలకును. 50

తా. ముద్దుగుమ్మలకు ప్రియుఁడెవఁడో తెలిసికొనలేము. ఏమన ఒకనితో ప్రియముగ మాట్లాడుదురు. వేరొకని నొయ్యారముగ జూతురు. మఱొకనిని మనమునందు దలతురు. ఇట్టి రీతులనుండువారికి ప్రియుఁ డెవ్వడని చెప్పగలము?

శ్లో. అపసర సఖే దూరా దస్మా త్కటాక్షవిషానలా
త్ప్రకృతివిషమా ద్యోషిత్సర్పా ద్విలాసఫణాభృతః
ఇతరఫణినా దష్టశ్శక్య శ్చికిత్సితు మౌషధై
శ్చతురవనితాభోగిగ్రస్తం త్యజంతిహిమంత్రిణః. 51

ఉ. చూపు విషంబు విభ్రమము ♦ సొంపు ఫణాఫలకంబు గావధూ
రూపము దాల్చుభోగినికి ♦ రూఢిగ దూరముగాఁ దొలంగుమీ
దాపుగ సర్పదష్టునకుఁ ♦ దప్పువిషంబుమహౌషధంబులం
బాపవధూభుజంగవిష ♦ భగ్నునిచెంతకుఁ బోరుమాంత్రికుల్. 51

తా. చూపులను విషంబును, శృంగారవిభ్రమము పడగలుగాగను కాంతాకారంబును బొందినసర్పమునకు నిశ్చయముగా దవ్వుగలండవలయును. సర్పదష్టునకు మంత్రౌషధములచే బాధ నివారింపనగును. కాంతాసర్ప విషంబుచే భగ్నుడైనవాని దగ్గరకు మాంత్రికులు దఱిఁ జేరరు.

శ్లో॥ విస్తారితం మకరకేతన ధీవరేణ
స్త్రీసంజ్ఞితం బడిశమత్ర భవాంబురాశౌ
తేనా చిరాత్త దధరామిషలోలమర్త్య
మత్స్యాన్వికృష్య స పచ త్యనురాగవహ్నౌ. 52

ఉ. చేరి మనోజధీవరుని ♦ చేత భవాంబుధిలోన నంగనా
కారముఁ బూనియున్న పెను ♦ గాలము చిమ్మఁగనయ్యె దానిచే
భీరు జనాధరామిషముఁ ♦ బేర్మిభుజించు నరాండజంబులన్
వారక సారెకుందిగిచి ♦ వందు మరుం డనురాగవహ్నిలోఁ. 52

తా. శృంగారనాథుండగు మన్మథుఁడు సంసారమనెడి సాగరమందు స్త్రీ యనుగాలమును విసరి ఆస్త్రీ కెమ్మోవియను ఎరకు దగుల్కొన్న మనుజులను చేపలను పట్టి యనురాగమను నగ్నిలోగాల్చెను.

శ్లో॥ కామినీ కాయకాంతారే
కుచపర్వత దుర్గమే
మా సంచర మనః పాంథ
తత్రాస్తే స్మరతస్కరః. 53

క. స్తనపర్వత దుర్గమమై
ఘనమగు కాంతాశరీర ♦ కాంతారము నం
జనఁబోకు మనః పాంథుఁడ
కనలుచు మరుఁడనెడి దొంగ ♦ గలఁ డచ్చోటన్. 53

తా. ఓమానసతెరువరీ! వలువ గబ్బిగుబ్బలను పర్వతములచే జొరశక్యముకాని కాంతాశరీరమనెడి కాననమందు మరుఁడనెడి దొంగ దాగియున్నాడు. కావున యా కాననమందుఁ గాలుబెట్టకుము. ఆయడవియందు బ్రవేశించిన నీమానమెల్ల వాఁ డపహరించును.

శ్లో. వ్యాదీర్ఘేణ చలేన వక్రగతినా తేజస్వినా భోగినా
నీలాబ్జద్యుతినాహినా వరమహం దష్టోనతచ్చక్షుషా
దష్టేసంతి చికిత్సకా దిశిదిశి ప్రాయేణ ధర్మార్థినో
ముగ్ధాక్షీక్షణవీక్షితస్య నహిమే వైద్యోనవాప్యౌషధం. 54

చ. ఉరగము ముట్టెనానరుల ♦ కుర్విని వెజ్జులు ధర్మశీలురై
గరళము నెక్కుడింతు రది ♦ కంబుగ నాయతమేచకోత్పల
స్ఫురణ వహించి వక్రగతిఁ ♦ బూనిన మానిని చూపుసోకినం
బురుషున కెందు మందులును♦బొందవు పొందరు వెజ్జులెవ్వరున్.

తా. బుద్ధిమంతులగు భిషగ్వరులు సర్పదష్టునకు మందిచ్చి నివారింతురు. తెలితామర పద్మమువంటి నేత్రములు కలిగి యొయ్యారంపు చూపులుగల స్త్రీ దృష్టి తగిలిన మనుజునకు మందులెన్ని యిచ్చినను లాభంబులేదు. వైద్యులక్కడకు పోనే పోరు.

శ్లో. ఇహ హి మధురగీతం నృత్త మేతద్రసోయం
స్ఫురతి పరిమళోసౌ స్పర్శఏష స్తనానాం
ఇతిహత పరమార్థై రింద్రియైర్భ్రామ్యమాణః
స్వహితకరణధూర్తైః పంచభిర్వంచితోస్మి. 55

ఉ. ఈమృదుగాన మీనటన ♦ మీకుచమర్దన మీసుధారసం
బీమహనీయ సౌరభము ♦ నింతులయందుఁ దనర్చునంచు న
న్నేమఱఁజేసి యాత్మహిత ♦ మిచ్చినభంగి మెలంగి యింద్రియ
గ్రామము మోసపుచ్చె హిత♦కార్య విహీనుడనైతి నక్కటా. 55

తా. ఆహా! అమృధుమధురమైన గానము, ఆనడక, ఆకుచమర్దన, ఆసుధారసము, ఆమహాసౌరభము అనుభవించవలెగాని యని నన్ను వంచించి మనస్సున కుద్రేకముగల్గించి యింద్రియంబులు నన్ను నష్టపెట్టినవి. నేను హితకార్య విహీనుడనయితిని.

శ్లో. న గమ్యో మంత్రాణాం నచ భవతి భైషజ్యవిషయో
న చాపి ప్రధ్వంసం వ్రజతి వివిధై శ్శాంతికశతైః

భ్రమావేశా దంగే కమపి విదధద్భంగ మసకృత్
స్మరాపస్మారో యం భ్రమయతి దృశంఘూర్ణయతిచ. 56

ఉ. అరయ మంత్రగమ్యమును ♦ నౌషధ సాధ్యముఁగాదు శాంతికా
చారశతంబులం జెడదు ♦ చండతరభ్రమకల్పనోద్ధతిక్
భూరి వికారమంగములఁ ♦ బూన్చుచు మన్మథజన్యమీ యప
స్మారము లోచనద్వయము ♦ సారెకుఁద్రిప్పెడుఁ జక్రముంబలెక్.56

తా. జగంబున నపస్మారరోగంబు మంత్రౌషధంబులచే గాని శాంతికర్మలచే గాని కుదర్పవచ్చును. మన్మథోద్రేకముచే గలిగిన నపస్మారరోగము మంత్రౌషధంబులచేగాని శాంతికర్మలచేగాని కుదుర్చు టశక్యము. మన్మథార్జితోన్మాదముబుట్టి నేత్రద్వయంబులు చక్రమువలె తిరుగుచున్నవి.

శ్లో. జాత్యంధాయచ దుర్ముఖాయచ జరాజీర్ణాఖిలాంగాయచ
గ్రామీణాయచ దుష్కులాయచ గళత్కుష్ఠాభిభూతాయచ
యచ్ఛంతీషు మనోహరం నిజవపుర్లక్ష్మీలవ శ్రద్ధయా
పణ్యస్త్రీషు వివేకకల్పలతికా శస్త్రీషురజ్యేత కః. 57

చ. విడువక పుట్టుగుడ్డునకు ♦ వృద్ధశరీరికిఁ గుష్ఠరోగికిన్
జడునకు జాతిహీనునకు ♦ జారు నిజాంగములొక్కరూకకై
కడువడి నిచ్చు వారిగుణ ♦ కల్పలతల్ విదళించు కత్తులం
బడుపుఁ బడంతులం దనదు ♦ భావము జేర్చునె యెవ్వడేనియున్.57

తా. లోకములో వెలకాంతలు ఎవ్వడైనగూడ పుట్టుగుడ్డికి, ముసలివానికి తమ శరీరములను స్వల్పధనంబులకై వారి కప్పగింతురు. సకలార్థ సాధనమగు వివేకముఁ బాడుచేయుచు నిట్టియేహ్యకార్యముల కొడిగట్టు వెలయాలి యెడ నెంతవివేకహీనునికైనను రక్తిపుట్టనేరదు.

శ్లో. వేశ్యాసౌ మదన జ్వాలా
రూపేంధన సమేధితా

కామిభి ర్యత్రహూయంతే
యౌవనాని ధనాని చ. 57

క. రూపేంధనవర్ధిత వే
శ్యాపంచశరాగ్నికీల ♦ యం దంగజపూ
జాపరతంత్రులు వేల్తురు
దాపుగఁ దమజవ్వనములు ♦ ధనములుఁ గడఁకన్. 58

తా. వెలవెలంది ఒకమన్మథాగ్నిజ్వాల. ఈజ్వాల చక్కదనమనెడి సమిధలచే పెంపొందింపబడినది. కాముకులు తమయౌవనమనెడి ధనమును వేల్తురు.

శ్లో. కశ్చుంబతికుల పురుషో
వేశ్యాధరపల్లవం మనోజ్ఞ మపి
చారభటచోరచేటక
నటవిటనిష్ఠీవనశరావమ్. 59

క. జార భట చోర చేటక
చార నటప్రభృతి నీచ ♦ జన నిష్ఠీవా
ధార శరావము వార
స్త్రీ రమ్యాధరము సంస్పృ ♦ శింతురె కులజుల్ 59

తా. చోరులు, భటులు, విటులు, కొండెగాండ్రు, చారులు మొదలగు దుష్టాత్ముల నిష్ఠీవముల కాలవాలమైన వెలయాలి యధరచుంబనమునకు సత్కులజాడు ఆశపడడు.

శ్లో. మధు తిష్ఠతి వాచి యోషితాం
హృది హాలాహల మేవ కేవలం
అత ఏవ నిపీయతే ధరో
హృదయం ముష్టిభి రేవ తాడ్యతే. 60

చ. కలదుగదా సుధారసము ♦ కంజదళాక్షుల ముద్దుఁబల్కులన్
వెలయుఁ గదా హాలాహలము ♦ వీరల చిత్తమునందుఁ గావునం
బలుమఱుఁ బల్లవాధరము ♦ బానమొనర్తురు నిండు వేడుకన్
బలితపు ఱొమ్ము ముష్టితల ♦ పాతములం బ్రహరింతు రెంతయున్. 60

తా. జవరాండ్ర నోటియందు సుధారసమున్నది. హాలాహలముతో నిండియున్నది హృదయము. అందువలననే పురుషులు వారికెమ్మోవి నాదరముతోఁ గ్రోలుదురు. పిడికిళులతో హృదయమును కొట్టుదురు.

5 సువిరక్త దుర్విరక్త పద్ధతి.

శ్లో. ధన్యాస్త ఏవ ధవళాయతలోచనానాం
తారుణ్య దర్పఘనపీన పయోధరాణామ్
క్షామోదరో పరిలసత్త్రివళీ లతానాం
దృష్ట్వా కృతిం వికృతమేతి మనో న యేషామ్. 60

చ. కలికి మెఱుంగు వాలుఁ దెలి ♦ గన్నులు సన్నపుఁ గౌనుదీఁగె పై
నలరెడు నద్వళీలతలు ♦ నంచిత యౌవన దర్పలక్ష్మి చేఁ
గులికెడు సిబ్బెపున్వలుఁద ♦ గుబ్బలునుం గలయించుఁ బోండ్ల రూ
పులఁ గని నిర్వికారులగు ♦ పూరుషులే కృతకృత్యులిద్ధరన్. 61

తా. తెల్లతామరఱేకుల నిరసించు కన్నుఁగవగలిగి యౌవనమున గ్రిక్కిరిసి లలితంపు చన్గవగలిగి కనకనలాడుచు సన్న డుముమీఁద యోగ్యమైన వలువలును తీగలను, గల్గిఁ జూపట్టు స్త్రీ రూపములఁ జూచి వికారమునొందనివారే ధన్యులు.

శ్లో. బాలే లీలాముకుళిత మమీ మంథరా దృష్టిపాతాః
కింక్షిప్యంతే విరమవిరమ వ్యర్థ ఏష శ్రమస్తే
సంప్రత్యన్యే వయ ముపరతం బాల్యమాస్థావనాంతే
క్షీణో మోహస్తృణ మివ జగజ్జాల మాలోకయామః. 62

ఉ. మానిని యేల చిమ్మెదవు ♦ మాపయి మంథర దృష్టిపాతము
ల్మానుము నీశ్రమంబు విఫ ♦ లంబిది వింతలమైతి మిత్తఱిన్

మానుగ జవ్వనంబడఁగె ♦ మానసవృత్తి వనంబు గోరెన
జ్ఞానము నష్టమయ్యె యవ ♦ నంబుగఁ జూచెద మెల్లలోకముల్.

తా. ఓస్త్రీరత్నమా! నీవిషపుచూపులు మాపై బ్రసరింపజేయకుము. నీప్రయత్నమంతయు వృథాయగును. మేమాశ్చర్యము పొందితిమి. యౌవనము దాటిపోయినది. మామానసము కాననంబును కాంక్షించుచున్నది. మాకు సర్వప్రపంచము తృణప్రాయమై యున్నది. అజ్ఞానాంధకారమునుండి జ్ఞానలోకము నందితిమి.

శ్లో. ఇయం బాలా మాం ప్రత్యనవరత మిందీవరదళ
ప్రభా చోరం చక్షుః క్షిపతి కి మభిప్రేత మనయా
గతో మోహోస్మాకం స్మరకుసుమ బాణవ్యతికర
జ్వర జ్వాలా శాంతా తదపి న వరాకీ విరమతి. 63

ఉ. నీలసరోజపత్రికమ ♦ నీయ విభాహరణ ప్రవీణ దృ
గ్జాలము లీలతాంగి వెద ♦ చల్లెడు నాపయి నేమిగోరెనో
తూలె సమస్తమోహ విక్రుతుల్ ♦ రతివల్లభ భిల్ల భల్లభూ
జ్వాల లడంగె మాకుఁ దన ♦ వైఖరి మానదు జోటినేఁటికిన్. 63

తా. ఈసుందరాంగి దేనినో వాంఛించి నామీదకు నల్లకలువలకాంతి నిరసించు తనవిషమ చూపులనుఁ బరపుచున్నది. పూవిల్తుని పుష్పబాణపు మంట లడగిపోయినవి. మోహము నశించినది. వనితయుం దాసక్తి లేదు. ఇఁకనైన నావనిత తనసహజగుణంబు లగు కామవికారమును విడచుట మంచిదని యభిప్రాయము.

శ్లో. రే కందర్పకరం కదర్థయసి కిం కోదండటంకారితైః
రేరే కోకిల కోమలైః కలరవైః కింవా వృథాజల్పసి
ముగ్ధే స్నిగ్ధ విదగ్ధ ముగ్ధ మధురైర్లోలైః కటాక్షైరలం
చేతశ్చుంబిత చంద్రచూడ చరణ ధ్యానామృతంవర్తతే.

ఉ. ఓరి మనోజసూనశర ♦ మూరక చిమ్మకు మిన్నకేకువాఙం
కారము లేల చేసెదు పి ♦ కద్విజ యోమృగశాబకాక్షి నీ

చారు విలోకనంబు లిఁక ♦ జాలును నాహృదయంబు శంకరో
దార పదాబ్జ చింతన సు ♦ ధారస తత్పరమయ్యె నియ్యెడన్. 46

తా. మన్మథా! నీపుష్పశరంబులు మాపై ప్రయోగించి వృథాపరచుకొనకుము. ఓ గండుకోయిలా! నీహుంకారంబుల నికగట్టిపెట్టుము. ఓ కాంతామణీ! నీవిలాసంపు చూపుల మాపై బరపకుము. మా మానసంబు నీశ్వరపాద పద్మంబుల ధ్యానమున మునిగి యున్నది.

శ్లో. విరహేపి సంగమః ఖలు
పరస్పరం సంగతం మనోయేషామ్
హృదయమపి విఘటితం చే
త్సంగో విరహం విశేషయతి. 65

క. విరహమునందైనఁ బర
స్పర మను రాగులకుఁ బొందు ♦ భాసిలు మనసె
వ్వరి కెనయదు వారలకును
విరహము హెచ్చుగ నొనర్చు ♦ వెస సంగతియున్. 65

తా. యువతీ యువకుల మనంబులొండొంటితోఁ గలిసియుండెనేని, కాలవశమున వారెడబాసియుండిరేని, వారిరువురు కలిసియుండినట్లుగనే యగుదురు. హృదయము వేఱుపడియుండెనా వారుకలసియున్నను విడిపోయి నట్లేయగును.

శ్లో. కిం గతేన యది సా న జీవతి
ప్రాణితి ప్రియతమా తథాపికిమ్
ఇత్యుదీక్ష్య నవ మేఘమాలికాం
న ప్రయాతి పథిక స్స్వమందిరమ్. 66

క. చననేటికిఁ బ్రేయసి జీ
వనవతియగు నేని ప్రాణ ♦ వతిగాని తఱిం
బనియేమని యొక తెరువరి
చనఁడింటికి నవ్యజలద ♦ సమయము నందున్. 66

తా. ఒకానొక పాంథుడు నూత్నమేఘముఁ జూచి తనప్రియురాలు విరహానలంబుచే బ్రతికియున్నను, చచ్చినను నేమిలాభంబని గృహోన్ముఖుడు కాలేదు.

శ్లో. విరమత బుధా యోషిత్సంగాత్సుఖాత్క్షణ భంగురా
త్కురుత కరుణామైత్రీ ప్రజ్ఞావధూ జనసంగమం
న ఖలు నరకే హారాక్రాంతం ఘనస్తనమండలం
శరణ మథవా శ్రోణీ బింబంరణన్మణి మేఖలం. 67

మ. మనసింపొందఁగ ధీరులార కరుణా ♦ మైత్రీ మనీషా క్షమా
వనితా సంగమ మాచరింపుఁ డెపుడున్ ♦ భామాసుఖం బస్థిరం
బని వర్జింపుఁడు హారరమ్యకుచముల్ ♦ ప్రాంచన్మణీ మేఖలా
ధ్వనితాలంబి నితంబమున్ నరకబా ♦ ధల్ మాన్పిరక్షించునే. 67

తా. బుద్ధిమంతులారా! కరుణ, స్నేహము, శాంతముగల స్త్రీ సంయోగముఁ జేయుఁడు. స్త్రీలతోడి సౌఖ్యము క్షణకాలముగదా! స్త్రీల స్తనద్వయముగాని, చిరుగజ్జెల వడ్డాణముచే నేలాడు బలితంపు వెలుదపిఱుందులుగాని నరకబాధలు బోగొట్టజాలవు.

శ్లో. యదా యోగాభ్యాస వ్యసనకృశయోరాత్మమనసో
రవిచ్ఛిన్నా మైత్రీ స్ఫురతి కృతినస్తస్య కిము తైః
ప్రియాణా మాలాపై రధర మధుభిర్వక్త్ర విధుభిః
ననిశ్వాసామోదైః సకుచకలశా శ్లేషనురతైః. 68

చ. ఎనసిన యోగమార్గ రతి ♦ యెవ్వని డెందములో వెలుంగుతో
గొనకొని యేకమై వెలుఁగు ♦ గూరిమి మీఱఁగ వాని కేటికిన్
వనితల ముద్దుపల్కులును ♦ వాతెరతేనియలూర్పు దావులున్
గొనబగు మోముఁజందురులు ♦ గుబ్బల గాగిటఁజేర్చు కూటముల్.

తా. ఎవనిమానసము యోగాభ్యాసనిష్ఠకు లోబడి యందలి మహదానంద మనుభవించునో యట్టిపూజ్యునకు జవరాండ్ర వలపుమాటలతోను, అధరామృతముతోను,

కింతు బ్రవీమి బలినాం పురతః ప్రసహ్య
కందర్పదర్పదళనే విరలా మనుష్యాః. 73

తే. గీ. సమద కుంజర కుంభ భం ♦ జనులు మఱియు
నుగ్ర మృగరాజు వధ దక్షు ♦ లుర్విఁ గలరు
తెలియుచుగాలేరు కందర్ప ♦ దర్పదళన
నిపుణజనులని చాటింతు ♦ నిఖిల సభల. 73

తా. మదించిన యేనుఁగునుఁ జంపువారు భెడిదమైన సింగముచే జంపువారు కలరు. కాని మన్మథుని వాడిబాణముల నివారించువారు లేరని మిగుల బలీయుల మ్రోలనేని జంకావంతయు లేక చెప్పుచున్నాను.

శ్లో. సన్మార్గే తావదాస్తే ప్రభవతిచనర స్తావదేవేంద్రియాణాం
లజ్జాం తావద్విధత్తే వినయమపి సమాలంబతేతావదేవ
భ్రూచాపాకృష్టముక్తా శ్శ్రవణపథగతా నీలపక్ష్మాణ ఏతే
యావల్లీలావతీనాం నహృది ధృతిముషో దృష్టిబాణాః పతంతి. 74

శా. సారాచారముఁబూనునింద్రియములన్ ♦ శాసించు లజ్జాన్వితుం
డై రాజిల్లుఁ బ్రశాంతిఁజేకొనునరుం ♦ డందాఁక నెందాఁక దు
ర్వారంబుల్ శ్రుతిమార్గగాములు సుదా ♦ రభ్రూధనుర్ముక్తముల్
నారీవీక్షణబాణముల్ చొరవు వి ♦ న్నాణంబుగా డెందముల్. 74

తా. విలుకాండ్రు చెవులకు వింటిని వంచి నారినిలాగి నల్లనిగఱులతో గూడిన బాణముల విడుచునటుల జవరాండ్రు కన్బొమలువంచి చెవులకు గడచుకొను నేత్రద్వయమునుండి నల్లనిరెప్పలతో నీటుగా వాడిచూపుల బరపకుండు నంతకాలము పురుషుడు సద్వర్తనము, నింద్రియనిగ్రహము, లజ్జావినయములు గల్గియుండును. వారట్టి చూపులు బరపినేని యవి యెల్లనుండ నేరవు.

శ్లో. ఉన్మత్తప్రేమసంరంభా
దారంభంతే యదంగనాః

తత్రి ప్రిత్యూహా మాభాతుం
బ్రిహ్మాపి ఖలు కాతరః. 75

క. ప్రేమావేశభరంబున
భామాజను లాచరించు ♦ పని మరలింపం
దామరవిరిలోఁ బొడమిన
యాంమేటికినైన నలవి ♦ యగునెతలంపన్. 75

తా. భామామణులు బలియమగు వలపున చెడనినైన తత్తఱపడి మంచిదైనను, చెడ్డదైనను చేయబూనినచో దానినడ్డగింప బ్రహ్మకైన శక్యముగాదు. ఇఁక నితరుల మాట చెప్పనేల.

శ్లో. తావన్మహత్వం పాండిత్యం
కులీనత్వం వివేకతా
యావ జ్జ్వలతి నాంగేషు
హతః పంచేషుపావకః. 76

క. కులశీల వివేకంబులు
దొలఁగక నరులందు నిల్చు ♦ దుర్భర మదన
జ్వలనము సర్వాంగంబులు
నెలకొను నందాఁక నంత ♦ నిలువం గలవే. 76

తా. మనుష్యదేహంబున నెంతవఱకు దుర్భరమగు మన్మథాగ్ని ప్రవేశింపదో యంతకాలము జ్ఞానము, వంశంబు, శీలంబులు మొదలగునవి నిలుచును. ప్రవేశించెనా యవి నిలువవు.

శ్లో. శాస్త్రజ్ఞోపి ప్రిగణితనయో ప్యాత్తబోధోపి బాఢం
సంసారేస్మి న్భవతి విరలో భాజనం సద్గతీనాం
యే నైతస్మి న్నిరయనగరద్వార ముద్ఘాటయంతీ
వామాక్షీణాం భవతి కుటిలా భ్రూలితా కుంచి కేవ. 77

తే. గీ. శాస్త్రవిదుఁడైన బుధుఁడైన ♦ సనయుఁడైన
సద్గతికిఁ బోవుటరిది సం ♦ సార సరణి
యమపురద్వారముల కవా ♦ టములఁ గుంచి
కనులు బలె విప్పుచున్నవి ♦ కలికి బొమలు. 77

తా. షట్శాస్త్ర పారంగతుఁడైనను, విద్వాంసుఁడైనను, సర్వశాస్త్ర విశారదుఁడైనను సంసారసాగరమందుండి సద్గతికిఁ బోజాలడు. ఏలనన ఈసంసారమార్గమున యమపురపు ద్వారకవాటములవలె స్త్రీ కనుబొమలు తెరచియుండును.

శ్లో. కృశః కాణః ఖంజ శ్శ్రవణ రహితః పుచ్ఛవికలో
వ్రణీ పూయక్లిన్నః క్రిమికుల శతై రావృతతనుః
క్షుధా క్షామో జీర్ణః పిఠరక కపాలార్పితగళః
శునీ మన్వేతి శ్వా హతమపి చ హంత్యేవమదనః 78

చ. కరముకృశించి కాల్విఱిగి ♦ కన్నులు గానక పుచ్ఛహీనమై
పురుగులు గ్రమ్ముచున్న వ్రణ ♦ పుంజము మేనలమంగ నాఁకటం
బరవశమై ఘటీముఖ క ♦ పాల గళంబగుకుక్క వెంటితో
నరిగెడుఁ గూళజంతువుల ♦ నైన వధించు మనోజుడక్కటా. 78

తా. మిక్కిలి చిక్కి, యొకకాలు విరిగిపోయి, గ్రుడ్డిదై తోకలేనిదై, దేహమంతయు పుచ్చిపురుగులతో నిండి, ఆకలిబాధ కోర్వలేక యుండినకుక్కగూడ యాడుకుక్కను జూచెనా! దానివెంటఁ బరుగెత్తును. ఔరా! మన్మధుడు దుష్టజంతువులఁ గూడ బాధపెట్టుచున్నాడు.

శ్లో. స్త్రీముద్రాం ఝషకేతనస్య పరమాం సర్వార్థ సమ్పత్కరీం
యేమూఢాః ప్రవిహాయ యాంతికుధియో మిథ్యాఫలాన్వేషిణః
తేతేనైవ నిహత్య నిర్దయతరం నగ్నీకృతాముండితాః
కేచి త్పంచశిఖీ కృతాశ్చ జటిలాః కాపాలికాశ్చాపరే. 79

చ. స్మరునకు సర్వలోకజయ ♦ సంపద లీయఁగఁజాలు ప్రౌఢలం
దరుణుల నిందసేయుట న ♦ ధర్మలు కొందఱు మానవుల్ దిగం

బరులును బ్రహ్మచారులుఁ గ ♦ పాలకపాణులు దండహస్తులై
తిరుగుచు నున్న వారు రతి ♦ దేవుని మీఱిన భోగమబ్బునే. 79

తా. సమస్త లోకములలోను మన్మథునకు జయము గూర్పగల స్త్రీలను దూషించుటచే గొందఱు ధర్ములు దిగంబరులుగను కొందరు బ్రహ్మచారులుగను, భిక్షులుగను, మఱికొందరు సన్యాసులుగను తిరుగుచున్నారు. మన్మథుని దూషించిన వారికి భోగమబ్బదుగదా.

శ్లో. విశ్వామిత్ర పరాశర ప్రభృతయో వాతాంబుపర్ణాశనా
స్తేపి స్త్రీముఖపంకజం సులలితం దృష్ట్వైవ మోహంగతాః
శాల్యన్నం సఘృతం పయోదధియుతం భుంజంతి యేమానవా
స్తేషా మింద్రియ నిగ్రహో యదిభవే ద్వింధ్యఃప్లవే త్సాగరే. 80

చ. వన దళ వాతముల్ మెసవు ♦ వారు పరాశర కౌశికాదులా
ఘనులును సుందరీ జనులఁ ♦ గన్గొని మోహితచిత్తులై రిహె
చ్చిన ఘృతపాయసాన్నము భు ♦ జించెడి వారలకున్ మనోజయం
బు నెగడునేని వింధ్యము స ♦ ముద్ర జలంబుల దేలియాడదే. 80

తా. పరాశర కౌశికాది మహామునులు శరీర రక్షణకై నీటిని ఆకులను గాలిని గూడ నుపయోగించెడివారు. అట్టివారు సుందరాంగుల జూచి మోహితులైరిగదా? నెయ్యిపాలతో గూడిన వరిఅన్నమును భుజించు మనుజులే యింద్రియ నిగ్రహము గలిగియున్నచో వింధ్యపర్వతము సముద్రములో బడి యొకయాకువలె తేలియాడవలసియేయున్నది.

6 ఋతువర్ణనపద్ధతి.

శ్లో. పరిమళభృతో వాతా శ్శాఖా నవాంకురకోటయో
మధుర విరుతో త్కంఠాభాజః ప్రియాః పికపక్షిణా

విరళవిరళస్వేదోద్గారా వధూవదనేందవః
ప్రసరతి మధౌ ధాత్ర్యాం జాతో న కస్యగుణోదయః. 81

చ. వలపు వహించె గంధగిరి ♦ వాతపరంపర భూరిభూజశా
ఖలు చిగిరించె నింపెసఁగె ♦ గాకలి కోకిలలంచుఁ జెక్కులం
బలుచని ఘర్మబిందువులు ♦ భామలకుం బ్రసరించె నెయ్యెడం
జెలువు ఘటింపఁ జాలదు వి ♦ శేషవసంత సమాగమంబిలన్. 81

తా. గంధగిరియందలి వాయువులు పరిమళములై యున్నవి. భూరితరుశాఖలు చిగిర్చి సొంపుగ కనుపట్టుచున్నవి. కోకిల లతిమధురగానములు శ్రవణానందమగు నెల్లెడ వినవచ్చుచుండెను. వనితా జనుల చెక్కిళ్ళయందు చిఱుచెమట బిందువులు పుట్టుటచే మఱింత యుపభోగ్యముగా నున్నవి. ఇట్టి వసంతఋతువు ప్రతివ్యక్తి కానందదాయకమై యుండునుగదా?

శ్లో. మధు రయం మధురై రపి కోకిలా
కలకలై ర్మలయస్యచ వాయుభిః
విరహిణః ప్రహిణంతి శరీరిణో
విపది హన్త సుధాపి విషాయతే. 82

తే. గీ. నిండుకొని వచ్చుగందంపుఁ ♦ గొండచల్ల
గాలియును బికకాకలి ♦ కారవంబు
విరహిజనుల వధించె న ♦ వ్వేళఁ గాన
నమృతమును విషమగు విప ♦ త్ప్రాప్తియందు. 82

తా. ఆవసంత ఋతువునందు వియోగినీ వియోగవంతులకు మలయమారుతము లనుభవించియు, కోకిలారావముల వినియు బాధ జెందుదురు. కష్టకాలమునం దమృతముఁగూడ విషముగనే దోచును.

శ్లో. ఆవాసః కిలికించితస్య దయితాః పార్శ్వే విలాసాలసాః
కర్ణే కోకిలకామినీకలరవ స్స్మేరో లతామండపః

గోష్ఠీ సత్కవిభి స్సమం కతిపయై ర్ముగ్ధా స్సితాంశోః కరాః
కేషాంచిత్సుఖయంతి చాత్రహృదయం చైత్రేవిచిత్రా స్స్రజః. 83

చ. ఘనకిలికించిత ప్రచుర ♦ కాంతలు చెంత బికాంగనా కల
స్వనములు వీనులందు సుమ♦శాలి నికుంజము పుష్పమాల్యముల్
వినుత కవిప్రసంగమును ♦ వెన్నెలు తేటలు భాగ్యవంతులౌ
జనులకుఁ జైత్రమాసమున ♦ సౌఖ్యమొనర్చుసుగంధితోయముల్.

తా. ఈఋతురాజమగు వసంతకాలమందున మన్మధుని ధిక్కరించుచు చంచల నేత్రములతో రూరగా చూచుచు శృంగారంపు చేష్ట లుపరించుచు జెలువొందుచుం డెడి తీగబోండ్లును శ్రవణానందముగ గానము జేయు నాడుకోయిలలును, పత్రంబుల కనుపించకుండఁ బూచిన పూపొదరిండ్లును సరస వచన దక్షులగు కవిపుంగవులతోడి ముచ్చటలును, సొంపారు రే రాజు వెన్నెలలును, సౌభాగ్యసంపన్నులగు కొందఱికి మాత్రమే గల్గి వారిని సుఖింపఁజేయును.

శ్లో. పాంధస్త్రీ విరహానలాహుతికలా మాతన్వతే మంజరీ
మాకందేషు పికాంగనాభి రధునా సోత్కంఠమాలోక్యతే
అప్యాస్తే నవపాటలా పరిమళ ప్రాగ్భార పాటచ్చరా
వాంతిక్లాంతి వితానతానవకృత శ్రీఖండశైలానిలాః. 84

చ. వరలు వియోగినీ విరహ ♦ వహ్నికి నాహుతిలీలఁ బొల్చుభా
సుర సహకార మంజరులఁ ♦ జూచి మదించెఁ బికంబులత్తఱిన్
సురత పరిశ్రమాతిశయ ♦ నూదనముల్ విహరించెబాటలీ
పరిమళభారచోరములు ♦ బంధుర చందన శైలవాతముల్. 84

తా. వసంతకాలమునఁ దివ్యమామిడి చెట్లయందు పూగుత్తి కనుపించుచున్నది. పావిన్నఅగ్ని నెట్లో యట్లె యాపూలగుత్తియు పరదేశమందుండు పురుషుల నెడబాసి గాసిపడు జవరాండ్ర మన్మధాగ్ని యత్యధికముగాఁ జేయుచున్నది. కోవెలలు మిక్కి లి యాతురతతో దానిని మెసవుటకైఁ జూచుచున్నవి. తత్కాలమందు సంభోగశ్రమ బోవునట్లు పాటలీ పుష్పపరిమళంబుల నెత్తికొనివచ్చి మలయమారుతము శ్రమఁ దీర్చుచుండెను.

శ్లో. ప్రథితః ప్రణయవతీనాం
తావ త్పద మాతనోతు హృదిమానః
భవతి న యావచ్చందన
తరుసురభి ర్మలయ పవమానః. 85

గీ. అంగజుని గంధ సింధురం ♦ బనగఁ బరఁగు
మలయజ సుగంధి మలయాద్రి ♦ మారుతంబు
మలయ దెందాఁక నందాఁక ♦ మానవతుల
మానసంబుల నెలకొని ♦ మానమమరు. 85

తా. మన్మధునియొక్క మదగజమనందగు మంచిగంధపువాసనతో నొప్పు మలయాద్రి యందలి గాలి యెంతవరకుండునో యంతపర్యంతము వనితా మానసంబులందు మానము నిల్చియుండును.

శ్లో. సహకార కుసుమ కేసర
నికర భరామోద మూర్ఛిత దిగంతే
మధుర మధువిధుర మధుపే
మధౌ భవే త్కస్యనోత్కంఠా. 86

తే. గీ. సరస సహకార కుసుమ కే ♦ సర సమూహ
గురుతరామోద మయదిగం ♦ తరము మధుర
మధు విధుర మధుపము మధు ♦ మాస సమయ
మెవ్వనికి వేడ్క వాటింప ♦ దిజ్జగమున. 86

తా. వసంతకాలమందు తియ్యమావులు పూచి వాటివాసన నలుగడల వ్యాపించుచున్నది. గండుతుమ్మెదలు పూదేనియఁద్రావి పాటలు పాడుచున్నవి. ఇట్టి కమ్మవాసనలచేతను తుమ్మెదపాటలచేతను మరులు కొలంపు వసంతము రాగా నెవ్వనికి మనుకెళియం దిచ్ఛపుట్టదు!

శ్లో. అచ్ఛాచ్ఛచందనరసార్ద్రతరా మృగాక్ష్యో
ధారాగృహాణి కుసుమానిచ కౌముదీచ

మందో మరు త్సుమనస శ్శుచి హార్మ్యపృష్ఠం
గ్రీష్మే మదంచ మదనంచ వివర్ధయంతి. 87

చ. అతిసిత చందనార్ద్రరుచి ♦ రాంగులు భామినులున్ సుగంధ సం
గతమగు మందమారుతము ♦ కౌముదియున్ జలయంత్ర గేహము
న్నత శుచిసౌధభాగము ఘ ♦ నంబగు వాసనఁ బూనుపుష్పసం
తతియు మదంబు దర్పకుని ♦ దర్పము బెంపుగఁజేయు వేసవిన్. 87

తా. వేసవిని అచ్చంపు గంధము మేన నలందుకొనుటచే చల్లనగు దేహములు గలిగిన జవరాండ్రును, మల్లెపూవులును, వెన్నెలయును జాజిపూవుల వాసనతోఁ గూడిన మారుతమును, చంద్రకాంతశిల లమర్పబడిన మేడలును జనులకు తాపము పెంపుఁజేసి రతిపతి వికారము వృద్ధిజేయును

శ్లో. స్రజో హృద్యామోదా వ్యజనపవన శ్చంద్రకిరణాః
పరాగః కాసారో మలయజరస శ్శీధు విశదమ్
శుచి స్సౌధోత్సంగః ప్రతనువసనం పంకజదృశో
నిదాఘార్తా వేత ద్విలసతిలభంతే సుకృతినః. 88

ఉ. కమ్మనిదండలున్ సురఁటి ♦ గాడ్పులు వెన్నెలయుం బరాగవుం
ముమ్మను మంచిగంధమును, ♦ సన్నపు వల్వలు సీధుపానముం
దమ్మికొలంకు మేడయును ♦ దామరసాక్షు లనంగనొవ్వ భో
గమ్ములు పుణ్యవంతులకుఁ ♦ గాని లభింప వటంద్రు వేసవిన్. 88

తా. గుమగుమ వాసనవేయు దండలును, చలతాళపత్రమునుండి హాయిగవీచు గాలులును, గమ్మనగు పుష్పొడియు, మంచిగంధము, సన్నని బట్టలును, తామరతటాకము, చలువరాతితోఁ గూడిన హర్మ్యము, కందర్పుని ధిక్కరించు స్త్రీలును గలవేసవి పుణ్యాత్ములకే లభించును.

శ్లో. సధాశుభ్రం ధామ స్ఫురదమలరశ్మి శ్శశిధరః
ప్రియా వక్త్రాంభోజం మలయజ రసశ్చాతి సురభిః

స్రజో హృద్యామోదాస్త దివమఖిలం రాగిణిజనే
కరోత్యంతః క్షోభం న తు విషయసంసర్గవిముఖే. 89

తే. గీ. కలువ చెలియును బూవుదం ♦ డలును మంచి
గందమును గేళిసౌధంబుఁ ♦ గలికిమోముఁ
గాముకునకు వికారంబు గలుగఁ జేయుఁ
గలఁక వాటింప వెపుడు ని ♦ ష్కాముకునకు. 89

తా. సుందరాంగి మోము, పుష్పమాలలును, మంచిగంధము కేళికాభవనము కామవంతునకే వికారము గల్గించును గాని విషయవిరక్తునేమియుఁ జేయజాలవు.

శ్లో. తరుణీ వైషా దీపిత కామా
వికసిత జాజీ పుష్పసుగంధిః
ఉన్నత పీన పయోధర భారా
ప్రావృట్ తనుతే కస్య న హర్షమ్. 90

క. కామోద్దీపకయు సము
ద్దామ పయోధర విరాజి ♦ తయు జాజిసుమ
స్తోమ సుగంధియునై స
ర్వామోదమొనర్చెఁ బ్రావృ ♦ డంగనబళిరే. 90

తా. ఈవర్షకాలము కామమురెట్టింపఁ జేయుచు మేఘసముదాయముచే ప్రకాశించుచు జాజిపూల సువాసనతో కూడినదై యందఱకు సంతోషదాయకమై యున్నది. నిజముగ వర్షకాలము తరుణింబోలి యున్నది.

శ్లో. వియ దుపచితమేఘం భూమయః కందళిన్యో
నవకుటజకదంబామోదినో గంధవాహాః
శిఖికులకలకేకారావరమ్యా వనాంతాః
సుఖిన మసుఖినం వా సర్వముత్కంఠయంతి. 91

చ. జలధర మాలికా ఖచిత ♦ చారు నభంబు నవాంకుర ప్రభా
లలిత మహీతలంబును గ ♦ లన్వన కేకికులోల్లసద్వన

స్థలములు జాతినీపకుట • జస్ఫుటగంధిల గంధవాహముల్
నెలకొని యెల్లవారలకు • నిండు ముదంబు ఘటించె నత్తరిన్. 91

తా. మేఘపంక్తులచే గప్పబడిన యాకాశంబును, క్రొత్తమొలకల కాంతిచే నొప్పుభూమియు, నెమిళ్ళ గుంపుల కోలాహలముతోఁ గూడిన వడవిపట్టులును, కొండమల్లియల వాసనతోఁ గూడిన మారుతంబులును, నాసమయంబున సర్వజన సంతోషదాయకమైయుండును

శ్లో. ఉపరిఘనం ఘనపటలం
తిర్యగ్గిరయోపినర్తితమయూరాః
క్షితిరపి కందళధవళా
దృష్టింపథికః క్వ పాతయతి. 92

తే. గీ. మీఁదమబ్బులమోసులు • మిసిమిచూపఁ
బుడమియునుగందళమ్ములఁ • బొదలనాడు
నెమ్మిగమితోడదెసలశై • లమ్ములుండ
విరహిజనుఁడెందుదనదృష్టి • విరియఁజేయు. 92

తా. ఆకసమంతయు కాఱుమేఘములచే నలముకొనియున్నది. మేఘపంక్తిఁ జూచి నెమిళ్ళాడెడు కొండలు నలువైపుల నున్నవి. క్రొమ్మొలకలచే నిండి భూమియున్నది. ఎటుజూచినను గామోద్దీపకములైయుంటచే ప్రియురాలిని బాసిన బాటసారి యెటుఁ జూడజాలక యున్నాడు.

శ్లో. ఇతో విద్యుద్వల్లీ విలసితమితః కేతకితరోః
స్ఫురద్గంధఃప్రోద్యజ్జలద నినద స్ఫూర్జితమితః
ఇతః కేకిక్రీడా కలకలరవః పక్ష్మలదృశాం
కథంయాస్యంత్యేతే విరహదివసా స్సంభృతరసాః. 93

ఉ. ఇక్కడఁ గ్రొమ్మెఱుంగు దివె • లిక్కడఁ గేతకి గంధవైభవం
బిక్కడ భూరిగర్జితము • లిక్కడ మత్తమయూరని స్వనం

బక్కటు యీరసోజ్జ్వలము ♦ లైనదినంబులు మన్మథార్తి పెం
పెక్కు వియోగినీ జనుల ♦ కెట్లు చనంగల వెన్నిచూడగన్. 93

తా. తళతళమనెడి విద్యుత్కాంతులు, కేతకీకుసుమవాసనలు, మేఘగర్జనములు, మయూరధ్వనులు, నివి యన్నియు శృంగారరసంబుప్పొంగ జేయునవి. పురుషుల నెడ బాసియున్న యువతులు మరుసామ్రాజ్యంబగు నిట్టిదినము లెట్లుగడుపుదురో తెలియదు.

శ్లో. అసూచీసంచారే తమసి నభసి ప్రౌఢజలద
ధ్వనిప్రాజ్ఞంమన్యే పతతి పృషతానాంచ నిచయే
ఇదం సౌదామిన్యాః కనకకమనీయంవిలసితం
ముదంచ మ్లానించ ప్రథయతి పథిస్వైరసుదృశాం. 94

చ. ఘనతిమిరంబు సూదికవ ♦ కాశ మొసంగమి మీఁద వారిద
స్వనముల మిన్ను పిక్కటిల ♦ వారికణంబులు రాలుచుండఁగా
గనకపు రేఖలందెగడు ♦ కారుమెఱుంగులు జారకామినీ
జనములకున్ ముదంబును వి ♦ షాదమునుం బ్రకటించె దోవలన్. 49

తా. కారుచీకటులు కడునట్టముగా నలందుకొనగాను, భీకరమైన యుఱుములచే మిన్నెల్ల మ్రోగుచుండగాను, వారికణములు రాలుచుండగాను, బంగారు రేఖల నిరసించు తటిల్లతికలును, యభిసారికులకు గాఁబోవు తమ్ము వెలిపుచ్చుటచే యనుమానము గలిగించుచున్నవి.

శ్లో. ఆసారేణ న హర్మ్యతః ప్రియతమై ర్యాతుం బహి శ్శక్యతే
శీతోత్కంప నిమిత్త మాయతదృశా గాఢం సమాలింగ్యతే
జాతా శ్శీకరశీతలాశ్చ మరుతో రత్యంతఖేదచ్ఛిదో
ధన్యానాం బత దుర్దినం సుదినతాం యాతి ప్రియాసంగమే. 95

ఉ. కేరుచు మేడనుండి వెలి ♦ కింజన శక్యముగాకయుండె నా
సారముచేత శీతమున ♦ జవ్వని కౌఁగిలిగ్గె శీకరో
దార సమీరణంబు సుర ♦ తశ్రమవారణమయ్యె దుర్దినం
బారయక నయ్యెడన్ సుదిన ♦ మయ్యె గృతార్థుల కంగనారతిన్. 95

తా. వర్షదినమున జనులను బయటికిఁ బోనీయకుండ వడగండ్లు కురిసి జలి పుట్టించి వడఁకునట్లు జేయుచున్నది. వర్షదిన మందరికు బాధాకరమైనను ప్రియురాలి సంగమభాగ్యంబువలన పుణ్యాత్ములకది సంతోషదినమైయున్నది. ఎట్లన వడగండ్లు చికిలి వారిని బయటికిఁ బోనీయక తమయిందునిభ్యాసలతో సుఖముగా యుండునట్లు జేయును. దుర్దినమైనను బుణ్యాత్ములకు ప్రియవనితా సౌఖ్యమబ్బించి సుదినమై యొప్పుచున్నది.

శ్లో. అర్ధం సుప్త్వా నిశాయాః స్సరభససురతాయాసఖిన్నశ్లథాంగః
ప్రోద్భూతాసహ్యతృష్ణో మధుమదనిరతో హర్మ్యపృష్ఠేవివిక్తే
సమ్భోగక్లాంతకాంతా శిథిలభుజలతావర్జితంకర్కరీతో
జ్యోత్స్నాభిన్నాచ్ఛధారం పిబతి న సలిలం శారదంమందపుణ్యః. 96

చ. ప్రియముగ రేసగంబు నిదు ♦ రించి నితాంతగతాంతవిహ్వలుం
డయి దగఁజెంది యాసవమ ♦ దాలసుఁడై రతిభిన్నకామినీ
శయమునఁ గర్కరీ గళిత ♦ చంద్రవిభాచ్ఛ శరజ్జలంబులా
రయ గృతపుణ్యుఁడింపెసగఁ ♦ ద్రాగు రహస్థితసౌధసీమలన్. 96

తా. గమ్యహర్మ్యంబుల నడిరేయివరకు నిదురించి సురువడిరతిచే నాయాస మొంది దాహముగలిగి మకరందాముల ద్రావుటచే మత్తిల్లి యొడలు తెలియక పునఃరతి యందలసియున్న ప్రియురాలి పక్కయందు నచ్చపు దెలివెన్నెలతోఁ గూడిన తెల్లగ బడినదారను పుణ్యాత్ముండే త్రాగును.

శ్లో. హేమంతే దధిదుగ్ధసర్పిరశనా మాంజిష్ఠవాసోభృతః
కాశ్మీరద్రవసాంద్రదిగ్ధవపుషః ఖిన్నావిచిత్రై రతైః
వృత్తోరుస్తనకామినీ జనకృతాశ్లేషాగృహాభ్యంతరే
తాంబూలీ దళపూగపూరిత ముఖాధన్యా స్సుఖంశేరతే. 97

చ. ఘృత దధిదుగ్ధభోజన మొ ♦ గిన్ భుజియించి సురంగవస్త్రముల్
హితముగఁ దాల్చి కుంకుమము ♦ హెచ్చుగ మేననలంది ధన్యుల
ద్భుత రతిఖిన్నులై విడెము ♦ పుక్కిటనుంచి పృథుస్తనాంగనా
కృతపరిరంభులై కదుర ♦ మింతురు మేడలలోన సీతునన్. 97

తా. హేమంతమున నెయ్యి, పాలు, పెరుగుతో కూడిన భోజన మొనరించి కుంకుమాది సుగంధిద్రవ్యముల మేనఁబలంది పుణ్యాత్ములగువారు నోటినిండ తాంబూల మించుకొని గబ్బిగుబ్బలాండ్రి స్తనప్రదేశములనదిమి బిగించుచు కౌఁగిలలోఁబడి రమ్య హర్మ్యంబులలో హాయిగ నుందురు.

శ్లో. ప్రోద్యత్ప్రౌఢప్రియంగుద్యుతి భృతివికసత్కుందమాద్యద్ద్విరేఫే
కాలే ప్రాలేయవాతప్రచలవిలసితోదారమందారదామ్ని
యేషాం నో కంఠలగ్నా క్షణమపి తుహినక్షోదదక్షా మృగాక్షీ
తేషా మాయామయామా యమసదనసమా యామినీ యాతి
యూనామ్. 98

స్రగ్ధర. ప్రోద్యత్ప్రౌఢప్రియంగు ♦ స్ఫుటరుచియుతమై ♦ పుల్లమల్లీమతల్లీ
మాద్యత్సారంగమై హై ♦ మనపవనచల ♦ న్మంజుమందారభూజా
తద్యోతంబైన హేమం ♦ తమున విరహాసం ♦ తప్తులౌ వారికెల్లన్
సద్యామాయామరాత్రుల్ ♦ చనువిషమయమ ♦ స్థానసాదృశ్యమూర్తిన్

తా. దట్టముగాఁబెరుగు చెట్లకాంతి దళుకొత్తుచు, అప్పుడే వికసించిన మొల్లల తేనియ గ్రోలి మత్తిలి చెలరేగెడి తుమ్మెదలచే నిమ్ముచూపుచు, మంచుగాలివలన విడిపోయిన రేకులుగల మందారపుదండలు మెండుకొనుచు గబ్బిగుబ్బల వెచ్చదనమును మంచుతుంపరల చలివలన మానుపుకొనుచు, కల్వకంటి యెవరి కంఠసీమను కౌగలించుకొనదో యాయువకుల కారాత్రి విరహభారముచే నిడుదయై యెట్టెటో గడలిపోవును.

శ్లో. చుంబంతో గండభిత్తీ రలకవతిముఖే సీత్కృతాన్యాదధానాః
వక్షస్సూత్కంచుకేషు స్తనభరపులకోద్భేదమాపాదయంతః
ఊరూనాకంపయంతః పృథుజఘనతటా త్స్రంసయంతోంశుకాని
వ్యక్తం కాంతాజనానాం విటచరితభృతశ్శైశిరావాంతివాతాః. 99

ఉ. చెక్కులు ముద్దుగొంచు ముఖ ♦ సీమను సీత్కృతులన్ ఘటించుచుం
జక్కని చన్గవం బులక ♦ జాలములన్ మొలపించుచుం గటిం

జెక్కున చేలముం దొలఁగఁ ♦ జేయుచు శైశిరమారుతంబులిం
పెక్కఁగఁ గాంతలందు విట ♦ కృత్యముఁ బూనిచరించునిత్తఱిన్.99

తా. శిశిరచలిగాలులు విటకానివలె జవరాండ్ర చెక్కుల ముద్దుగొంచు, ముఖంబున సీత్కృతులుఁ జేయుచు, స్తనద్వయమునఁ బిగించిన రవికనువదులుఁజేయుచు కౌడలవాడించుచు, నానంద మొనగూర్చుచున్నది.

శ్లో. కేశా నాకులయన్ దృశో ముకుళయన్ వాసో బలా దాక్షిప
న్నాతన్వన్పుల కోద్గమం ప్రకటయన్నంగేషు కమ్పం శనైః
వారం వార ముదారసీత్కృతకృతో దంతచ్ఛదాన్ పీడయన్
ప్రాయశ్శైశిరఏష సమ్ప్రతి మరుత్కాంతా సుకాంతాయతే. 100

ఉ. వేసలి కొన్నినల్ చెదర ♦ విప్పుచు గన్నుల మూయఁజేయుచుం
బూనిన సీత్కృతుల్ నెఱపు ♦ మోవులనొక్కుచుసీవులూడ్చుచున్
జానుగ మేనులం బులక ♦ జాలములన్ వెలయించుచున్ బర
స్త్రీ నికరంబునందు బతి ♦ రీతి జరించుసమీరుడత్తఱిన్. 100

తా. శిశిరఋతువునందలి చలిగాలి స్త్రీల కురులఁ గలంచుచు కన్నుల మూయించుచు, పెదవుల నొక్కుచు, మేనంతయు బులకరింపఁ జేయుచు నితరవనితలయందు వాయుదేవుడు భర్తవలె సంచరించును.

వ. ఉపనిషదర్థవేద్య చరి ♦ తోగ్రభవామయవైద్య వాసరా
ధిపశశివహ్నినేత్ర సము ♦ దీర్ణపవిత్రచరిత్ర సత్కృపా
స్నపిత సమస్తలోక కర ♦ సంగత దివ్యపినాక భీకర
ద్విపసురవైరిభంజన సు ♦ ధీజనరంజక నిర్గతాంజనా.

ఉత్సాహ. తారకాసురారిజనక ♦ దక్షయాగభంజనా
తారకాచలేంద్రివాస ♦ దానకల్పభూరుహా
తారకాధినాయకావ ♦ తంసభవపయోధిసం
తారకాభిధానయాతు ♦ ధానవైరిసన్నుతా.

క. దండధరచండవిక్రమ
దండనపాండిత్యమండి ♦ తప్రబలభుజా
దండ సుపర్వాలయకో
దండ యఖండ ప్రమోద ♦ తాండవలోలా.

గద్యము.

ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర యేనుఁగు
లక్ష్మణకవిరాజపౌత్ర తిమ్మనార్యపుత్ర వివిధ విద్వజ్జన
విధేయ లక్ష్మణకవి నామధేయ ప్రణీతంబయిన
సుభాషిత రత్నావళి కావ్యంబునందు శృం
గార శతకంబున స్త్రీప్రశంసాది
పంచప్రకరణంబులుగల
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

అధికశ్లోకములు.

శ్లో. భవంతో వేదాంతప్రణిహితధియా మాప్తగురవో
విచిత్రాలాపానాం వయమపి కవీనా మనుచరాః
తథా ప్యేత ద్బ్రూమో నహి పరహితాత్పుణ్య మధికం
న చాస్మిన్ సంసారేకువలయదృశో రమ్యమపరమ్.

శా. చింతింపన్ నిగమాంతతత్పరులకుం ♦ జెన్నౌగురుల్ మీరు మే
మంతేవాసులమే కవీశ్వరులకు ♦ ట్లయ్యుం దెగం బల్కఁగా
బంతం బూనితి మాపరోపకృతికిన్ ♦ బాగైన పుణ్యంబునుం
గాంతారత్నముమించుసొంపు నెదియుం ♦ గాదీ మహాసంసృతిన్

శ్లో. మత్తేభకుంభపరిణాహిని కుంకుమార్ద్రే
కాంతాపయోధరతటే రతిఖేదఖిన్నః
వక్షో నిధాయ భుజపంజరమధ్యవర్తీ
ధన్యః క్షపాం క్షపయతి క్షణలబ్ధనిద్రః.

తే.గీ.కుంకుమార్ద్రంబు జితకుంభ ♦ కుంభమైన
కాంతకుచకుంభమున రతి ♦ శ్రాంతుఁ డగుచు
లీల నెద గ్రుమ్మి బిగికౌఁగి ♦ లింతఁ జిక్కి
హాయిగా గూర్కుచును బుచ్చు ♦ రేయి సుకృతి.

శ్లో. సుధమయోపిక్షయరోగశాంత్యై
నాసాగ్రముక్తాఫలకచ్ఛలేన
అనంగసంజీవనదృష్టశక్తి
ర్ముఖామృతం తే పిబతీవచంద్రః.

తే.గీ.అమృతమయుఁ డయ్యుఁ జంద్రుఁ డ ♦ నంగజీవ
నౌషధం బయ్యు దనదుక్ష ♦ యంబు మాన్ప
నలవి గామి ముక్కరముత్తి ♦ యంబుపేర
నబల! యానెడినో నీము ♦ ఖామృతంబు.

శ్లో. ఏతత్కామఫలంలోకే
యద్ద్వయో రేకచిత్తతా
అన్యచిత్తకృతే కామే
శవయోరివ సంగమః.

క. మానసము లిరువు రొక్కటి
గా నుంచియుఁ గూడుటయ • కామఫలం బౌం
డైన తెఱంగునఁ గూడినఁ
బీనుగులంకూడినట్లు • వెరయుం గాదే.

శ్లో. ఏకో రాగిషు రాజతే ప్రియతమాదేహార్ధహారీ హరో
నీరాగేష్వపి యో విముక్తలలనాసంగో న యస్మాత్పరః
దుర్వారస్మరబాణపన్నగవిషజ్వాలావలీఢో జనః
శేషః కామవిడంబితో హి విషయాన్ భోక్తుం న మోక్తుం క్షమః.

శా. రామం గూడియు సామువే నొసగియున్ • రాజిల్లె దా రాజులన్
రామాసంగవిదూరుఁడై పరముఁడై • రాజిల్లె నీరాగులం
గామారాతి యొకండ యక్కరణిభో • గం బూనఁగా మానఁగా
గామక్రూరశరాహిదష్టు డగునే • కష్టుండు దా నేర్చునే.

శ్లో. అజితాత్మసు సంబంధః
సమాధికృతచాపలః
భుజంగకుటిలస్తబ్ధో
భ్రూవిక్షేపః ఖలాయతే.

క. అజితాత్మసమాగతమును
భుజంగకుటిలఁబుస్తబ్ధ • భూతంబు సమా
ధిజనితచాపలమును నై
కుజనుంబలె నొప్పు బామల • కులుకుఁ ద్రిప్పుల్.

శ్రీరస్తు

వైరాగ్యశతకము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరమణ ధృత మృదంగ గ
భీర ధిమింధిమి నినాద భేద క్రమ యో
గ్యారంభ గుంభనటన
శ్రీరంజిత సుఖ నివేశ ♦ శ్రీ సోమేశా.

---

1. తృష్ణాదూషణము.

శ్లో. చూడోత్తంసితచారుచంద్రకలికాచంచచ్ఛిఖాభాస్వరో
లీలాదగ్ధవిలోలకామశలభ శ్శ్రేయోదశాగ్రేస్ఫురన్
అంతస్స్ఫూర్జదపారమోహతిమిరప్రాగ్భార ముచ్చాటయం
శ్చేత స్సద్మనియోగినాం విజయతే జ్ఞానప్రదీపోహరః.

చ. కలిత వతంసితేందుకలి ♦ కాశిఖచే విలసిల్లిచిత్త భూ
శలభము నుగ్గుసేసి శుభ ♦ సారదశాగ్రమునన్ వెలుంగుచున్
బలవ దపారమోహభర ♦ బాధ తమోహరణంబుసేయుచుం
దెలివి వెలుంగు పొల్చుశివ ♦ దేవుఁడు యోగిమనోగృహంబులన్. 1

తా. శివుఁడను జ్ఞానమనుదీపము. శిరోభూషణముగా నొనర్చుకొనిన చంద్రకళ యనెడి వత్తిచే మన్మథుండను శలభమును బూదిచేసి మంగళమనెడి వత్తిమొనను వెలుగుచు లోనున్న యజ్ఞానమును బోగొట్టుచు జ్ఞానమను వెలుఁగునిచ్చు శంభుఁడు యోగీశ్వరుల మనంబు లందుండును.

శ్లో. భ్రాంతం దేశ మనేకదుర్గవిషమం ప్రాప్తం న కించిత్ఫలం
త్యక్త్వా జాతికులాభిమాన ముచితం సేవా కృతా నిష్ఫలా
భుక్తం మానవివర్జితం పరగృహేష్వాశంకయా కాకవ
త్తృష్ణే జృంభసిపాపకర్మనిరతే నాద్యాపి సంతుష్యసి. 2

చ. విసిగితి దుర్గదుర్విషయ ♦ విభ్రమయుక్తిఁ గులాభిమానముం
బసచెడ సేవఁ జేసితి వి ♦ పన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితి బ్రి ♦ యత్నము నిష్ఫలమై నశించె సం
తసపడ వుగ్రకర్మపిశు ♦ నత్వముఁ జూపెద వాశ యేటికిన్. 2

తా. పోవుట కశక్యమైన కొండలు, విషమ సంకటప్రదేశముల గడచితినిగాని ప్రయోజనము లేకపోయినది. మేలైన వంశమునను భాగ్యవంతులఁ గొలిచి యేలాభము పొందలేదు. పరుల యిండ్లయందు గాకివలె తిరిగి భుజించితిని. నిష్ప్రయోజనమైన పనులఁ జేయించెడి ఓ దురాశా! నీకింత చెడుబుద్ధియేమి?

శ్లో. ఉత్ఖాతం నిధిశంకయా క్షితితలం ధ్మాతాగిరేర్ధాతవో
నిస్తీర్ణ స్సరితాం పతిర్నృపతయో యత్నేన సంతోషితాః
మంత్రారాధన తత్పరేణ మనసా నీతా శ్శ్మశానేనిశాః
ప్రాప్తః కాణవరాటకోపి నమయా తృష్ణేసకామాభవ. 3

చ. నిధియనుశంక భూతలము ♦ నిచ్చలుఁ ద్రవ్వితి నావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరి ♦ ధాతువు లూఁదితి రాజుఁ గొల్చితిన్
వ్యధగాని ఘోరమంత్రజప ♦ మర్ధి నొనర్చితి గవ్వయైన నే
విధమునఁ బొందనైతిఁ గద ♦ వే ముదమందఁగదే దురాశరో! 3

తా. భూమియందు పాతుయున్నదని పెల్లగించితిని. బంగారము దొరకునని కొండధాతువులనెల్ల మూసలో బెట్టి యగ్నియందుంచి యూదితిని. ధనసంపాదనకై సముద్రములదాటి ద్వీపాంతరముల కేగితిని. రాజానుసారముగ మెలఁగితిని. ఐశ్వర్యవంతుఁడ నగుదునని దేవతారాధనమైన మంత్రాదులఁ జపించుచు ప్రేతభూమి యందుండితిని. కాని గడ్డిపోచయైనను లభింపలేదు. దురాశా! యింకనైనను సంతోషింపుమా!

శ్లో. ఖలోల్లాపా స్సోఢాః కథ మపి తదారాధనపరై
ర్నిగృహ్యాంతర్బాష్పం హసిత మపి శూన్యేన మనసా
కృతోవిత్తస్తంభ ప్రతిహతధియా మంజలి రపి
త్వ మాశే మోఘాశే కి మపర మతో నర్తయసి మామ్. 4

చ. పలువలు పల్కుమాట లోక ♦ భంగి సహించితి బాష్పవారిలో
పలనె హరించి శూన్యమగు ♦ భావమునన్ వెడనవ్వునవ్వితిం
బొలుపఱి విత్తజాడ్యహత ♦ బుద్ధుల కంజలిచేసితిం గటా
తలకక యింక నేపనికి ♦ దార్చెదు నన్ను దురాశ నీ విటన్. 4

తా. దుష్టాత్ముల ములుకులవంటి పలుకులనాడ నెటులనో సహించితిని. వారి మాటలకు గన్నులనీరు గమ్మబోగా లోపలనే యడంచి వారు నన్ను మెచ్చుకొనుటకై వెడనవ్వు నవ్వితిని. ద్రవ్యరోగంబుచే నన్నమర్యాదజేసిన వారికి జేయెత్తితిని. దురాశా! నాచేనిక నెట్టిపనులఁ జేయింతువో కదా!

శ్లో. అమీషాం ప్రాణానాం తులితబిసినీపత్రపయసాం
కృతే కిం నాస్మాభి ర్విదళితవివేకై ర్వ్యవసితం
యదాఢ్యానా మగ్రే ద్రవిణమదనిస్సంజ్ఞమనసాం
కృతం వీతవ్రీడై ర్నిజగుణకథాపాతక మపి. 5

మ. నళినీపత్రగతాంబుచంచలము లై ♦ న్నం బ్రాణముల్ వీనికై
గళితప్రజ్ఞత మేము చేయనియన ♦ త్కార్యంబు లేదేమియుఁ
బలవద్విత్తమదాతిరేకజనితా ♦ పస్మారు లైనట్టి లు
బ్ధుల మ్రోలన్ నిజసద్గుణస్తుతిమహా ♦ దోషంబు గావించుటన్. 5

తా. ధనగర్వాంధులయొద్ద మాగుణములను లజ్జవిడచి స్తుతించుకొంటిమి. తామర యాకునందలి బిందువుతో సమమగు ప్రాణముగా సాడఁగోరి మా తెలివితక్కువే మాచే యనేక యకృత్యములఁ జేయించినది. అందుచే మేము జేయని యకృత్య మీజగంబున లేదు.

శ్లో. క్షాంతం నక్షమయా గృహోచిత సుఖంత్యక్తం న సంతోషతః
సోఢో దుస్సహశీతవాతతపనక్లేశో నతప్తం తపః
ధ్యాతం విత్త మహర్నిశం నియమితప్రాణై ర్న శంభోః పదం
తత్తత్కర్మ కృతం యదేవ మునిభిస్తైస్తైఃఫలై ర్వంచితాః. 6

మ. క్షమచేగా దవమానమోర్చుట మహా ♦ సంతుష్టిచే గాదు గే
హమునందైన సుఖంబు మానుట తపో ♦ వ్యాసక్తిచేఁ గాదు దు
ర్దమ శీతోష్ణజయంబు కాదు హరుపై ♦ ధ్యానంబు విత్తంబుపై
నమరెఁ మాకు మునీంద్రకృత్యములు లే ♦ వాసత్ఫలాభ్యున్నతుల్. 6

తా. మే మవమానంబుల నోర్చుట క్షమచేగాదు. మనఃపూర్వకముగా సంతుష్టయుండక సుఖమును మానలేదు. శీతోష్ణాదుల జయించితిమిగాని తపముఁ జేయలేదు. ఇట్లు ధనముకై పెనగులాడితిమేకాని శివచరణంబుల ధ్యానింపలేదు. మౌని కృత్యములఁ జేసినను ధనాశాపరుల మవుటచే మునీంద్రుల ఫలముఁ బొందలేక పోయితిమి.

శ్లో. భోగా న భుక్తా వయమేవ భుక్తా
స్తపోన తప్తం వయమేవ తప్తాః
కాలోనయాతో వయమేవయాతా
స్తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః. 7

క. భోగానుభవంబు తపో
యోగము కాలంబు చనుట ♦ యును ఘనతృష్ణో
ద్యోగ విరామము లే దహ
హా గురుతవహించి తృష్ణ ♦ యలజడి దెచ్చెన్. 7

తా. సుఖంబు లందలేదు. తపస్సు చేయలేదు. మంచికాలము దాటిపోయినది. అంత్యదశ నొందినాము కాని ఆశ నశింపనదికాదు. మేము వృద్ధుల మైనాము.

శ్లో. వలిభి ర్ముఖ మాక్రాంతం పలితై రంకితం శిరః
గాత్రాణి శిథిలాయంతే, తృష్ణైకా తరుణాయతే. 8

క. కరచరణాద్యవయవముల
భర ముడిగెన్ వళులు మొగము ♦ పై నిండారెన్
శిర సెల్లఁ దెల్లఁ బాఱెను
దరి మాలిన తృష్ణయొకఁడె ♦ తరుణతఁ బూనెన్. 8

తా. అవయవములెల్ల ముడుతలు పడినవి. శిరస్సంతయు బూడిద గుమ్మడికాయ వలె నెరసినది. శరీరపటుత్వము దప్పినది కాని దురాశ నశింపక నవయౌవనముగనే యున్నది.

శ్లో. నివృత్తా భోగేచ్ఛా పురుష బహుమానో విగళితః
సమానా స్స్వర్యాతా స్సపది సుహృదో జీవితసమాః
శనై ర్యష్ట్యుత్థానం ఘనతిమిరరుద్ధేచ నయనే
అహో ధృష్టః కాయ స్తదపి మరణాపాయచకితః. 9

శా. భోగాపేక్షదొలంగె బూజ్యత నెడెం ♦ బోరానిమిత్రుల్ మహా
భాగుల్ సెల్లిరి దండమూతగొనుటల్ ♦ ప్రాప్తించెఁగన్నుల్ తమో
రోగచ్ఛన్నము లయ్యె దేహము జరా ♦ రూఢంబు ప్రాణానిల
త్యాగాపాయభయంబునన్ వడఁకెడుం ♦ దానెంతసమ్మూఢమో. 9

తా. భోగములం దాశలేదు. గౌరవము నశించినది. సుస్నేహితులందరు జమునిఁ జూడఁబోయిరి. వృద్ధత్వ మావహించినది. కఱ్ఱె యాధారమయ్యెను. చత్వారము చే నేత్రము లగుపడుటలేదు. శరీరము మరణమనిన భయ మొందుచున్నది. ఆశ్చర్య మెం దులకు? ఇదంతయు దురాశా ప్రభావమేగదా?

శ్లో. ఆశానామ నదీ మనోరథజలా తృష్ణాతరంగాకులా
రాగగ్రాహవతీ వితర్కవిహగా ధైర్యద్రుమధ్వంసినీ
మోహావర్తసుదుస్తరాతిగహనా ప్రోత్తుంగ చింతాతటీ
తస్యాః పారగతా విశుద్ధమనసో నందంతి యోగీశ్వరాః. 10

చ. కలితమనోరథంబు లుద ♦ కంబులు తృష్ణలు భూరివీచికా
వళు లనురాగముల్ మకర ♦ పర్ణము మోహవితర్కముల్ సుడుల్

పులుఁగులు గాఁగ ధైర్యఖల • భూజముఁ గూల్చుదురాశపేరి పు
ష్కలనది దాటి నిత్యసుఖ•సంపద గాంతురు యోగిపుంగవుల్. 10

తా. కోరికలనెడి నీరుగల్గి దురాశయనెడి తరంగములచే గొట్టుచు ప్రేమలను మొసళ్ళుకలిగి వితర్కమనెడి పక్షితోఁగూడి, ధీరత్వమనే ఫలతరువుఁ బడగొట్టు దురాశయను మహానదిని దాటి యోగులు సదానందులగుదురు.

---

2 విషయపరిత్యాగవిడంబనము.

శ్లో. న సంసారోత్పన్నం చరిత మనుపశ్యామి కుశలం
విపాకః పుణ్యానాం జనయతి భయం మే విమృశతః
మహద్భిః పుణ్యౌఘై శ్చిరపరిగృహీతా హి విషయాః
మహాంతో జాయంతే వ్యసన మివ దాతుం విషయిణామ్. 11

చ. భవమున బుట్టు సత్క్రియలు • భంబని చూడముపుణ్యకర్మగా
రవ ఫలమైన సంపద క • రంబు భయావహమెన్ని చూచినం
బ్రవిమల పూర్వపుణ్యసము • పార్జిత చందన ముఖ్యభోగ వై
భవమును భోగశీలుర క • పాయముఁ జేయును వృద్ధిబొందెడున్.

తా. సంసారసాగరమందు జనించిన క్రియలు మంచివని తలంపుము. విచారణ చేసినచో పూర్వపుణ్యార్జిత ఫలమైన ఐశ్వర్యము చాలభయంకరమైన దగును. స్వచ్ఛమైన పూర్వపుణ్యనాశంబున నార్జింపబడిన సుగంధాదులు మొదలగు సుఖసంపద సౌఖ్యాపేక్ష గల్గించును.

శ్లో. అవశ్యం యాతార శ్చిరతర ముషిత్వాపి విషయాః
వియోగే కో భేద స్త్యజతి న జనో యత్స్వయ మమూన్
వ్రజంతః స్వాతంత్ర్యా దతులపరితాపాయ మనసః
స్వయం త్యక్తా హ్యేతే శమసుఖ మనంతం విదధతి. 12

చ. ఉరుగతితోడ నేఁగు దడ ♦ వుండియు భోగము లట్టివానిఁ దా
నరుఁడు పరిత్యజింపఁడు క ♦ నంగన దద్వరహంబు భిన్నమే
పురుషుని భోగముల్ విడిచి ♦ భూరిమనోవ్యధ లాచరించు నా
పురుషుఁడె భోగముల్ విడిచి♦పొందునిరామయ శాంతి సౌఖ్యముల్.

తా. విషయ భోగములు చిరకాలము నుండి తమంతతామే విడిచిపోవును. అట్లు విడిచిపోవుటచే సంతాపము గలుగుచున్నది. పురుషుఁడు విషయభోగములు తనంత తాను విడిచెనేని వానిమానసవీధిని చరించెడి తృష్ణశాంతినొంది దానిచే మిక్కిలి సుఖమునంగును. కనుక విషయములు వాని యంతట నేవిడిచి చనుకకంటె పురుషుడా విషయసుఖములు వదలుట శ్రేయము.

శ్లో. బ్రహ్మజ్ఞానవివేకినో మలధియః కుర్వంత్యహో దుష్కరం
యన్ముంచ న్త్యుపభోగభాఙ్జ్యపి ధనా న్యేకాంతతో నిస్పృహాః
న ప్రాప్తాని పురా న సంప్రతి నచ ప్రాప్తౌ దృఢప్రత్యయా
వాంఛామాత్రపరిగ్రహాణ్యపి పరిత్యక్తుం న శక్తావయం. 13

చ. అనఘులు బోధపూర్ణులు మ ♦ హాత్ములు భోగనిదానమౌ మహా
ధనముఁ బరిత్యజింతురు గ ♦ తస్పృహులై పరమాద్భుతంబుగా
మునుపును బొంద కిప్పుడును ♦ ముట్టక యింకను జెందలేక నె
మ్మనమునఁ దోచుభోగముల ♦ మానఁగజాలముమేమొకింతయున్.

తా. సర్వసుఖములం కాధారమగు ధనమును పరిత్యజించుట దుష్కరము. బ్రహ్మజ్ఞానముచే రంజిల్లువారు యట్టిదుష్కరమగు ధనపరిత్యాగముఁ జేయుదురు. మాకొంట్లను వెనుకధనసంపదలేదు. ఇప్పుడు ధనసంపదబ్బలేదు. ముందు కలుగునని నమ్మికలేదు. అందుచే యనుభవింపబడక మనస్సున కోరబడుచు మాత్రమేయుండుటచే విడువనశక్తులమై యున్నాము.

శ్లో. ధన్యానాంగిరికందరేషువసతాంజ్యోతిః పరంధ్యాయతా
మానందాశ్రు జలంపిబంతిశకునానిశ్శంకమంకేశయాః
అస్మాకంతుమనోరథోపరచిత ప్రాసాదవాపీతట
క్రీడాకాననకేళికౌతుకజుషామాయుఃపరిక్షీయతే.

చ. గిరిగుహాలన్ వసించి వృష ♦ కేతన చింతన మాచరించు స
త్పురుషుల సమ్మదాశ్రు కణ ♦ పుంజము గ్రోలుచునంకశయ్యలం
దిరవు గనుందు బక్షులు స ♦ మిద్ధమనః కృతసౌధ వాపికా
వరవన కేళిశైలురగు ♦ వారల కాయువె వీక్షితం బగుఁన్. 14

తా. పర్వతగుహలందు నిశ్చలుఁడై పరబ్రహ్మను భవజనితమైన యానందము వలన వచ్చుబాష్పవారి నొడిగుందు జంకులేరి వ్రాలి పక్షులుత్రాగునంతటి నిశ్చలులై కాలముగడపు వారల యాయువే సార్థకము. మంచిమనస్సుచే మేడలు, చెరువులు, ఉద్యానవనములు మొదలగు వానిని గల్పించుకొని కల్లక్రీడ లనుభవించెడివారల యాయుర్దాయము నిరర్థకము.

శ్లో. భిక్షాశనం తదపి నీరస మేకవారం
శయ్యా చ భూః పరిజనో నిజదేహ మాత్రం
వస్త్రం సుజీర్ణ శతఖండమయీ చ కంథా
హాహా తథాపి విషయా న్న జహాతి చేతః. 15

చ. నిరతముఁ దిండి బిచ్చమగు ♦ నీరస మద్దియు నొక్క పూఁటయే
ధరణితలంబు సెజ్జ సత ♦ తంబును దోడు శరీరమాత్రమే
చెఱఁగుల చేరతున్క గమి ♦ చేత నమర్చిన బొంత పుట్ట మీ
కరణి మెలంగినన్ విషయ ♦ కాంక్ష లోకింతయుఁ బాయవక్కటా.

తా. సదా భిక్షాటనమే జీవనాధారము అదియు నొక్కపూటయే. భిక్షతిండి యైన రుచిలేనిది. భూమియే పాన్పయి యున్నది. శరీరము మాత్రమే తోడు. చింకి బొంతయే బట్ట. ఇట్టి తక్కువ దశయందున్నను విషయ వాంఛలు పోకయున్నవి. ఔరా! ఏమివింత?

శ్లో. స్తనౌ మాంసగ్రంథీ కనకకలశా విత్యుపమితౌ
ముఖం శ్లేష్మాగారం తదపిచ శశాంకే న తులితమ్
స్రవ న్మూత్రక్లిన్నం కరివరశిర స్స్పర్ధి జఘన
మహో నింద్యం రూపం కవిజన విశేషైర్గురుకృతం. 16

చ. స్తనములు మాంసపిండములు ♦ చక్కని బంగరు కుండ లంచు నా
ననము కపాలయంబు తుహి ♦ నద్యుతితుల్యమటంచు మూత్రభా
జనజఘనస్థలంబు కరి ♦ చారుశిరస్సమ మాచుఁ గామినీ
జనమలినాంగముల్ సుకవి ♦ చాతురి వర్ణనకెక్కె నిమ్మహిన్.

తా. స్తనద్వయము మాంసపుముద్దలయినను హేమ కుంభములనియు, ముఖము తెమడ జొల్లులతో కూడినదైనను చంద్రబింబ మనియు, మొల చెమటచేతడసి యసహ్యమైనదైనను ఏనుఁగుకుంభముల కెనయగుచున్నదనియు నిట్లు యసహ్యభాజనములగు వానిని కండ్లు గా కొందరు కవులు కాముకుల రంజించుటకై వర్ణించుచుదురు.

శ్లో. ఏకో రాగిషు రాజతే ప్రియతమా దేహార్ధ హారీహరో
నీరాగేషు జనో విముక్త లలనా సంగో న యస్మాత్పరః
దుర్వార స్మరబాణపన్నగ విషవ్యావిద్ధముగ్ధో జనః
శేషః కామ విడంబికాన్న విషయాన్ భోక్తుంనమోక్తుం క్షమః 17

చ. కాముకులందు మే సగముఁ ♦ గాంతకు నిచ్చిన శంకరుండె ని
ష్కాములలోనఁ బంచశర ♦ శాసను కన్నఁబరుండుఁ గల్గఁడు
ద్దామ మనోజ బాణవిష ♦ దగ్ధులు తక్కిన మూఢు లోప శే
సీమల భామినీ సుఖముఁ ♦ జేరి భుజింపఁ బరిత్యజింపఁగన్. 17

తా. ఈశ్వరుఁడు ప్రియురాలికే తనసగదేహముచేసి కొనుటవలన నతనికంటె కాముకులలో గొప్పవాడులేడు. నిష్కాములలో శివుడే పెద్ద. తక్కిన కామాంధు లెవ్వరు స్త్రీ సౌఖ్యము నొందుటకు, విడచుటకు సమర్థులు కారుగదా?

శ్లో. అజానందాహాత్మ్యం పతతు శలభా దీపదహనే
సమీనోప్యజ్ఞానా ద్బడిశయుత మశ్నాతు పిశితం
విజానంతో ప్యేతే వయ మిహ విపజ్జాల జటిలా
న్న ముంచామః కామా నహహా గహనో మోహామహిమా. 18

చ. తెలియక నాశహేతువగు ♦ తీవ్రతరానలకీలలోపలన్
శలభము చొచ్చుగాఁక మతి ♦ చాలక మీనము గాలపుం గొనం

గలపిశితంబు తా మెసఁగు ♦ గాక యెఱింగియు మేముదుఃఖదో
హాల వనితా సుఖంబు విడ♦నాడము మోహ మహత్వమెట్టిదో. 18

తా. అవివేకముచే శలభము దీపపు శిఖయందుబడి మృతినొందుచున్నది. జ్ఞానహీనమై గాలమునందు చిక్కుకొని మత్స్యము చెడుచున్నది. అవి తెలియక చేయుటచే నిరపరాధులు. మేమెఱింగియు దుఃఖప్రదమగు స్త్రీ సౌఖ్యము విడువఁజాలకున్నాము. అందువలన మేము సాపరాధులము. అహా! మోహమహిమ తెలియ లేము గదా?

శ్లో. తృషా శుష్య త్యాస్యే పిబతి సలిలం శీతమధురం
క్షుధార్త శ్శాల్యన్నం కబళయతి మాంసాదికలితం
ప్రదీప్తే కామాగ్నౌ సుదృఢతర మాలింగతి వధూం
ప్రతీకారం వ్యాధేః సుఖ మితి విపర్యస్యతి జనః. 19

ఉ. శీతలవారిఁ ద్రావు వడఁ ♦ జెందిననాఁడు క్షుధార్తుఁ డిష్టమృ
ష్టాతతభక్ష్యమాంసకలి ♦ తాన్నము సాపడు మన్మథాగ్నితా
పాతురుఁ డైనవాఁడు జవ ♦ రాలి గవుంగిటిలోనఁ జేర్చు నీ
రీతిని రోగశాంతికర ♦ కృత్యము భోగమనంగఁ జెల్లునే. 19

తా. వడగొట్టినవాఁడు చల్లనీటిచే దప్పికఁ దీర్చుకొనుచు ఆకలియైనవాఁడు రుచికరములగు వంటకములతోడి భోజన మొనర్చును. మన్మథాగ్ని కాహుతియైనవాఁడు జవరాలిని కవుఁగిలించుకొనును. ఈవిధముగ రోగశాంతి యగు కార్యములను సౌఖ్యమన జెల్లునే?

శ్లో. తుంగం వేశ్మ సుతా స్సతా మభిమతా స్సంఖ్యాతిగా స్సంపదః
కల్యాణీ దయితా వయ శ్చ నవ మిత్యజ్ఞానమూఢో జనః
మత్వా విశ్వ మనశ్వరం నివిశతే సంసార కారాగృహే
సందృశ్య క్షణభంగురం త దఖిలం ధన్యస్తు సన్న్యస్యతి. 20

చ. పొడవులు మాడువుల్ ఘనులు♦పుత్రులు పెక్కులురమ్యసంపదల్
పడఁతుక చారుశీల యొల ♦ ప్రాయమటంచు నరుండుమూఢుఁడై

కడు జగమెల్ల శాశ్వతము • గాఁ గొని సంసృతి బందిలోవలం
బడునిది మాయయంచు మతి • మంతుఁడు దావిడుచున్ సమస్తమున్.

తా. ఎత్తగు రమ్యహర్మ్యంబులు, సుగుణులగు పుత్రులు మహదైశ్వర్యము గుణవతియగు పెండ్లము ఎలజవ్వనము మఱియు ప్రపంచము నిత్యమని యజ్ఞానియగు మనుఁడు నమ్మి సంసారసాగరమున దుముకుచున్నాడు. పుణ్యాత్ముఁ డవియెల్ల నస్థిరమని గ్రహించి సన్న్యాసియగుచున్నాడు

3. యాచ్ఞాదైన్యదూషణము.

శ్లో. దీనాదీనముఖై స్సదైవ శిశుకై రాకృష్టజీర్ణాంబ రా
క్రోశద్భిః క్షుధితై ర్నిరన్నవిధురా దృశ్యా న చే ద్గేహినీ
యాచ్ఞాభంగ భయేన గద్గదగళత్రుట్యద్విలీనాక్షరం
కో దేహీతివదేత్స్వదగ్ధజఠరస్యార్థే మనస్వీ పుమాన్. 21

ఉ. ఆఁకొని యేడ్చు లేఁజిఱుత • లన్నముకై తనకొంగులాఁగ బె
ల్లాకట సోలుచుండెడుని • జాంగన దుర్దశఁ జూడఁడేని యా
చ్ఞా కలనావిభంగ భయ • సంభృత గద్గదశూన్యకంఠుఁడై
చేకొని దేహియంచడుగ • జేరునె కాలినపొట్ట కెవ్వఁడున్. 21

తా. ఆకలి బాధకోర్వక నేడ్చుచిన్నపిల్లలు తనచిరిగినపైట కొంగులాగుచుండగా నీచావస్థనొందెడి భార్యను చూడఃపోయిన పాడుపొట్టకై యాచించినచో యేరు శమియు దూలవాడుదురోయను భీతిచే "దేహి" యని యడుగఁజాలడు.

శ్లో. అభిమతమహామానగ్రంథిప్రభేదపటీయసీ
గురుతరగుణగ్రామాంభోజస్ఫుటోజ్జ్వలచంద్రికా
విపులవిలసల్లజ్జావల్లీవితానకుఠారికా
జఠరపిఠరీ దుష్పూరేయం కరోతి విడంబనం. 22

శా. మానగ్రంథివిభేదనక్షమము శుం ♦ భద్ధైర్యగాంభీర్యము
ఖ్యానేకప్రియసద్గుణాంబుజసమూ ♦ హజ్యోత్స్న లజ్జాలతా
హానిస్ఫారకుఠారధార జఠరం ♦ బన్నట్టి పెన్భాన యా
రా నిండారదు దైన్యవృత్త్యభినయ ♦ ప్రాగల్భ్యముం జూపుచున్.

తా. కడుపునిండకుండ [illegible]వరాసట్టి మానమునుగూడఁ బోగొట్టుచున్నది. గొప్ప గుణములనెల్ల వెన్నెల యందలి దామరలవోలె సంకోచింపఁ జేయుచున్నది. గొడ్డలి తీగను ద్రుంచునట్లు లజ్జను బోగొట్టుచున్నది. ఎంతనిండించినను నిండదుగాదా! మఱియు యాచనఁగూడ చేయించును.

శ్లో. పుణ్యే గ్రామే వనే వా మహతి సితపటచ్ఛన్నపాలీం కపాలీ
మాదాయ న్యాయగర్భద్విజహుతహుతభుగ్ధూమధూమ్రోపకంఠే
ద్వారం ద్వారం ప్రవిష్టో వర ముదరదరీ పూరణాయ క్షుధార్తో
మానీ ప్రాగైస్సనాథో న పునరనుదినం తుల్యకుల్యేషుదీనః. 23

చ. అవనిసురావళీహుతహు ♦ తాశనకోమలధూమధూమలా
ప్రవిశదవాటియందు వన ♦ భాగమునందుఁ గపాలపాణి యై
భవనములందు భిక్షగొని ♦ ప్రాణముదాల్చుట కొంతమేలు బాం
ధవులను జేరి వేఁడి కడు ♦ దైన్యముఁ జెందుటకంటె మానికిన్. 23

తా. స్వరసహితముగ ద్విజులు మంత్రోచ్చారణ జేయుచు వేల్చునగ్నిహోత్రములనుండి వచ్చుపొంగలచే నావరింపబడిన పుణ్యగ్రామమందుగాని, కాననమందుగాని క్షుద్బాధ తీర్చుకొనుటకై యిల్లిల్లుదిరిగి భిక్షమెత్తుకొనుట గొంతమేలనవచ్చును. అంతియేగాని తనసాటి బంధువుల నడుమ యాచించు దీనవృత్తినుండుట శ్రేయముకాదు.

శ్లో. గంగా తరంగ శీకర శీతలాని
విద్యాధరా ధ్యుషిత చారుశిలాతలాని
స్థానాని కిం హిమవతః ప్రళయం గతాని
య త్సావమానపరపిండరతా మనుష్యాః. 24

తే. గీ. పూతగంగోర్మిశీకర • శీతలములు
లలితవిద్యాధరాధ్యాశి • లాతలముల
హిమగిరిస్థానములు నశి • యుంచె నొక్కొ—
వరులు నిందితపరపిండ • నిరతు లగుట. 24

తా. ఇతరు లవమానపూర్వకము గాబెట్టు భోజనమును దినటకంటె, గంగాతరంగములవలన చల్లనివాయువులతోకూడి విద్యాధరాదులు విహరించెడి మనోహరశిలాప్రదేశములతోకూడిన హిమవత్ప్రాంతములందు సుఖముగావసించి కాలముబుచ్చుట మనుష్యులకు మిక్కిలి శ్రేయస్కరము.

శ్లో. కిం కందాః కందరేభ్యః ప్రళయ ముపగతా నిర్ఝరా వా గిరిభ్యః
ప్రధ్వస్తా వా తరుభ్య స్సరసఫలభృతో వల్కలీనశ్చ శాఖాః
శిక్ష్యంతే యన్ముఖాని ప్రసభ మపగత ప్రశ్రయాణాం ఖలానాం
దుఃఖోపాత్తాల్పవి త్తస్మయపవనవశాన ర్తితభ్రూలతాని. 25

మ. ఇలఁ గందంబులు మూలముల్ మడిసెనో • యేల్లింకెనోకొండలం
ఫలముల్ నారలు వృక్షశాఖలయడం • బాడయ్యెనో చూడఁ గే
వలదుఃఖాప్త మితార్ధగర్వపవన • వ్యానర్తితభ్రూలస
త్ఖలభూపాస్యము లర్ధిఁ జూచెదరు భ్రాంతస్వాంతులై యాచకుల్.

తా. ధనగర్వంబున మరియాదతప్పి బొమలెగాదిగద్రిప్పు దుష్టాత్ముల యాచించుటకు, కందమూలఫలములు నాశనమైనవా? కొండలయందలి యేరులన్నియు నెండినవా? రుచిగాదినుటకు జెట్లయందలి తియ్యనిపండ్లు కట్టుటకు నారలు పాడయినవా? ఇవేవియు గలుగనప్పుడు వారిని యాచించు టెందులకు?

శ్లో. పుణ్యై ర్మూలఫలైః ప్రియే ప్రణయినీ వృత్తిం కురుష్వాధునా
భూశయ్యానవవల్కలై రకరుణై రుత్తిష్ఠ యావో వనమ్
క్షుద్రాణా మవివేకమూఢమనసాంయ త్రేశ్వరాణాంసదా
విత్త వ్యాధివికావిహ్వలగిరాం నామాపి న శ్రూయతే. 26

చ. పరివిమలకందమూలఫల ♦ పంక్తుల జీవిక(జేయు మిర్వపై
నవనవపల్లవంబుల నొ ♦ నర్చుము పానుపు లెమ్ము పావనా
టవికిని బోవుమయ్యెడ దృ ♦ ఢదరివిణామయదుర్వికారగ
రవవికలోకులై మెలఁగు ♦ రాజుల పేరును జెప్పఁజెవ్వడున్. 26

తా. నీకు నీచుల గొలిచి బ్రతుకరాదను కోరికయున్నచో కందమూలఫలాదు లదిని భూమియె పాన్పు జేసికొని క్రొత్తక్రొత్తచిగుళ్లే పక్కగాయమర్చుకొని నారబట్టలు దాల్చి యరణ్యమున సంచరింపుము. అనీవియుందు ధనమదముచే తాలుతూలుగా మాట్లాడు నీచప్రభువులతో సంబంధముండదు. అందుచే కానమందు నీస్వేచ్ఛకే మియు అంగముకాదు.

శ్లో. ఫలం స్వేచ్ఛాలభ్యం ప్రతివనమఖేదం క్షితిరుహాం
పయస్స్థానే స్థానేశిశిరమధురం పుణ్యాసరితాం
మృదుస్పర్శా శయ్యా సులలితలతాపల్లవమయీ
సహంతేసంతాపం తదపి ధనినాం ద్వారి కృపణాః 27

చ. కలవు పచేళిమంబు లయి ♦ కానలలోపలఁ బండ్లు భ్రమాకులం
గలవు పవిత్రివాహినులఁ ♦ గమ్మనిశీతలవారిపూరముల్
గలవు చివుళ్ళపాన్పులవి ♦ గై కొననేరకదీనులై ధనా
ఢ్యులగవనిన్ వసించినరు ♦ లోలిసహింతురుతీవ్రితాపముల్. 27

తా. వనంబులందలి తరుశాఖలన్నియు దివ్యనిపండ్లతోఁగూడియున్నవి. గంగావర్ణదాది పవిత్రనదులందు సదా దివ్యానీరు ప్రవహించుచున్నది. మృదువగు పల్లవశయ్యాతలంబులున్నయవి. పైవానితో దృప్తిఁజెందక దరిద్రులై గొప్పవారలవంచను నిలువబడి పెక్కుబాధల నొందదరేల?

శ్లో. యే వర్ధంతే ధనపతిపురః ప్రార్థనా దుఃఖభాజో
యే చాల్పత్వం దధతివిషయాక్షేపపర్య స్తబుద్ధేః
తేషా మంతస్స్ఫురితహిసితం వాసరాణాం స్మరేయం
ధ్యానచ్ఛేదే శిఖరికుహరిగ్రావశయ్యానిషణ్ణః. 28

చ. ధనపతిమ్రోల నిల్చి కడు ♦ దైన్యముఁజూపెడు వారలెవ్వరో
ఘనవిషయాభిలాష మతి ♦ కల్పనమీరిన నీచులెవ్వరో
మొనయుచు ఘోరదుష్టదిన ♦ ముల్ మదినవ్వి తలంతు నాత్మచిం
తనము తుదిన్ గుహాంతరము ♦ నన్ రుచిరోపల తల్పశాయినై. 28

తా. ఐశ్వర్యవంతులఁజేరి కడుదరిద్రులుగా నెవరు నటింతురో, ఎవరింద్రియార్థములయొక్క కోరికలవలన మానసమునందుపాపముగల నైచ్యముతో నుందురో, వారి దుర్దినములఁగూర్చి, విరక్తిఁబొంది గిరిగుహాలందుఁజేరి శిలశయ్యాయందుండి సమాధియనంతరము "ఎట్లానినముల గడపితిమో?" యని ఆశ్చర్యచకితుఁడనై లోలోనన నవ్వుకొందును.

శ్లో. యేసంతోష నిరంతరప్రముదితాస్తేషాం న భిన్నోముదో
యే త్వన్యే ధనలుబ్ధసంకులధియ స్తేషాం న తృష్ణాహతా
ఇత్థం కస్య కృతే కృత స్సవిధినా తాదృక్పదంసమ్పదాం
స్వాత్మన్యేవ సమాప్త హేమమహిమా మేరు ర్నమే రోచతే.

మ. వరసంతోషనిరంతరప్రముదితుల్ ♦ వర్ణింప నెవ్వారు ని
ర్భరముల్ వారికి మోదముల్ కనకలు ♦ బ్ధస్వాంతు లౌవారికిన్
విరతిం బొందదు తృష్ణ యెవ్వరికిఁ గా ♦ వింపంబడెఁ బ్రహ్మచే
స్థిర సంపన్నిధి మేరు వాత్మధృతల ♦ క్ష్మీకంబు నాకిష్టమే. 29

తా. దైవికముగా దొరకినవాటితో తృప్తిఁజెందు పురుషులకు నానందమేమియు జెడక పెరుగుచునే యుండును దరిద్రుడనైన పేరాసఁ జెందియుండు వానికి తృష్ణ పోవకయే యుండును నిత్యానంగునకు మేరువువచ్చి పడినను నపేక్షగలుగదు. పేరాస గలవానికి మేరువైనను జాలదు. అట్టి మేరువెవ్వని కుపయోగపడకుండుటచే నాకును సమ్మతము గాదు.

శ్లో. భిక్షాహార మదైన్య మప్రతిముఖం భీతిచ్ఛిదం సర్వదా
దుర్మాత్సర్యమదాభిమానమథనం దుఃఖౌఘవిధ్వంసనం

చ. ప్రవిమలకందమూలఫల ♦ పంక్తుల జీవికఁ జేయు ముర్విపై
నవనవపల్లవంబుల నొ ♦ నర్పుము పానుపు లెమ్ము పావనా
టవికిని బోవుమయ్యెడ దృ ♦ ఢదారిద్రనామయదుర్వికారగో
రవవికలోకులై మెలఁగు ♦ రాజుల పేరును జెప్పఁ జెవ్వడున్. 26

తా. నీకు నీచుల గొలిచి బ్రతుకరానను కోరికయున్నచో కందమూలఫలాదు లదిని భూమియెపాన్పు జేసికొని క్రొత్తక్రొత్తచిగుళ్లే పక్కయమర్చుకొని నారబట్టలు దాల్చి యరణ్యమున సంచరింపుము. అనీవియందు ధనమదముచే తాటుమాటుగా మాట్లాడు నీచప్రభువులతో సంబంధముండదు. అందుచే కాననమందు నీస్వేచ్ఛకే మియు అంగము కాదు.

శ్లో. ఫలం స్వేచ్ఛాలభ్యం ప్రతివనమఖేదం క్షితిరుహాం
పయస్థ్సానే స్థానేశిశిరమధురం పుణ్యసరితాం
మృదుస్పర్శా శయ్యా సులలితలతాపల్లవమయీ
సహంతేసంతాపం తదపి ధనినాం ద్వారి కృపణాః 27

చ. కలవు పచేళిమంబు లయి ♦ కానలలోపలఁ బండ్లు భ్రమాకులం
గలవు పవిత్రవాహినులఁ ♦ గమ్మనిశీతలవారిపూరముల్
గలవు చివుళ్ళపాన్పులవి ♦ గైకొననేరకదీనులై ధనా
ఢ్యులగవనిన్ వసించినరు ♦ లోలిసహింతురుతీవ్రతాపముల్. 27

తా. వనంబులందలి తరుశాఖలన్నియు దివ్యనిపండ్లతోఁగూడియున్నవి. గంగావర్ణదాది పవిత్రనదులందు సదా దివ్యనినీరు ప్రవహించుచున్నది. మృదువగు పల్లవశయ్యాతలంబులున్నయవి. వైవానితో దృప్తిఁజెందక దరిద్రులై గొప్పవారలవంచను నిలువబడి పెక్కుబాధల నొందదరేల?

శ్లో. యే వర్ధంతే ధనపతిపురః ప్రార్థనా దుఃఖభాజో
యే చాల్పత్వం దధతివిషయాక్షేపపర్యస్తబుద్ధేః
తేషా మంతస్స్ఫురితహసితం వాసరాణాం స్మరేయం
ధ్యానచ్ఛేదే శిఖరికుహరగ్రావశయ్యానిషణ్ణః. 28

చ. ధనపతిమ్రోల నిల్చి కడు ♦ దైన్యముఁజూపెడు వారలెవ్వరో
ఘనవిషయాభిలాష మతి ♦ కల్పనమీరిన నీచులెవ్వరో
మొనయుచు ఘారిదుష్టదిన ♦ ముల్ మదినవ్వి తలంతు నాత్మచిం
తనము తుదిన్ గుహాంతరము ♦ నన్ రుచిరోపల తల్పశాయినై. 28

తా. ఐశ్వర్యవంతులఁజేరి కడుదరిద్రులుగా నెవరు నటింతురో, ఎవరింద్రియార్థముల యొక్క కోరికలవలన మానసమునందుపాయముగల నైచ్యములో నుందురో, వారి దుర్దినములఁగూర్చి, విరక్తిఁబొంది గిరిగుహాలందుండి శిలాశయ్యయందుండి సమాధియనంతరము "ఎట్లాదినముల గడపితిమో?" యని ఆశ్చర్యచకితుఁడనై లోలోనన నవ్వుకొందును.

శ్లో. యేసంతోష నిరంతరప్రముదితాస్తేషాం న భిన్నోముదో
యే త్వన్యే ధనలుబ్ధసంకులధియ స్తేషాం న తృష్ణాహతా
ఇత్థం కస్య కృతే కృత స్సవిధినా తాదృక్పదంసమ్పదాం
స్వాత్మన్యేవ సమాప్త హేమమహిమా మేరు ర్నమే రోచతే.

మ. వరసంతోషనిరంతరప్రముదితుల్ ♦ వర్ణింప నెవ్వారు ని
ర్భరముల్ వారికి మోదముల్ కనకలు ♦ బ్ధస్వాంతు లౌవారికిన్
విరతిం బొందదు తృష్ణ యెవ్వరికిఁ గా ♦ వింపంబడెఁ బ్రహ్మచే
స్థిర సంపన్నిధి మేరు వాత్మధృతల ♦ క్ష్మీకంబు నాకిష్టమే. 29

తా. దైవికముగా దొరికినవాటితో తృప్తిఁజెందు పురుషులకు నానందమేమియు చెడక పెరుగుచునే యుండును దరిద్యమునకై పేరాసఁ జెందియుండు వానికి తృష్ణ పోవకయే యుండును నిత్యానందునకు మేరువువచ్చి పడినను నపేక్షగలుగను. పేరాస గలవానికి మేరువైనను జాలదు. అట్టి మేరువెవ్వని కుపయోగపడకుండుటచే నాకును సమ్మతము గాదు.

శ్లో. భిక్షాహార మదైన్య మప్రతిముఖం భీతిచ్ఛిదం సర్వదా
దుర్మాత్సర్యమదాభిమానమథనం దుఃఖౌఘవిధ్వంసనం

సర్వత్రాన్వహ మప్రయత్నసులభం సాధుప్రియం పావనం
శంభోస్సత్రమ వార్యమక్షయనిధిం శంసంతియోగీశ్వరాః. 30

మ. అభివర్ణింతురు యోగిపుంగవులు భి ♦ క్షాహారముం భూతదై
న్య భయక్రోధ మదాభిమాన జడిమా ♦ హంకారముం సత్సుఖ
ప్రభవం బశ్రమ లభ్యమూర్జిత మవా ♦ ర్యం బక్షయం బుగ్రదుః
ఖభిదాదక్షము శంభుసత్రము మహా♦కైవల్య సత్పాత్రమున్. 30

తా. భిక్షయే యాహారమయినది దీనత్వము కలుగనిది అడ్డము లేనిది, సదా భయము పోగొట్టునది, అజ్ఞానగర్వముల బాధించునది, కష్టముల నివారించుచు ప్రతి దినము నిష్ప్రయత్నముగ దొరకునదియగు శివపూజ వారింపరాని నిక్షేపముగా యోగి పుంగవులు వక్కాణించెదరు.

---

4 భోగాస్థైర్యవర్ణనము.

శ్లో. భోగే రోగభయం కులే చ్యుతిభయం విత్తే నృపాలాద్భయం
మానే దైన్యభయం బలే రిపుభయం రూపే జరాయాభయం
శాస్త్రే వాదభయం గుణే ఖలభయం కాయే కృతాన్తాద్భయం
సర్వం వస్తుభయాన్వితం భువినృణాం వైరాగ్య మేవా భయం.31

చ. బలగుణభోగ రూపకుల ♦ భర్మ కళేబర శాస్త్ర మానముల్
బలిఖల రుగ్జరాచ్యుతి నృ ♦ పాలయ మప్రతివాది దైన్య సం
కుల భయయుక్తముల్ నరుల ♦ కుం భువినెవ్వియునిర్భయంబులే
నెలకొని యెన్నిభంగులను♦నిర్భయ మొక్క విరాగమే సుమీ. 31

తా. మనుజులశక్తి వైరులచేతను, సుగుణంబులు దుష్టులచేతను భోగములు రోగములచేతను, అందము ముసలితనముచేతను, కులము చెడిపోవుటవలనను, ధనము రాజులవలనను, జమునిచే దేహము, పాండిత్యము ప్రతివాదముచేతను, మనస్సుదీనత్వమువలనను నాశనమగును. నాశనముకానిది యొక్క విరక్తియే.

శ్లో. ఆక్రాంతం మరణేన జన్మ జరయా విద్యుచ్చలం యౌవనం
సంతోషో ధనలిప్సయా శమసుఖం ప్రౌఢాంగనా విభ్రమైః
లోకై ర్మత్సరిభి ర్గుణా వనభువో వ్యాళై ర్నృపాదుర్జనై
రస్థైర్యేణ విభూతయోప్యుపహతా గ్రస్తం న కిం కేన వా. 32

చ. జననము చావుచేత శమ ♦ సౌఖ్యము కాంతలలీలచేత జ
వ్వనము జరార్తిచేత గుణ ♦ వర్గము కూళలచేత రాజు దు
ర్జనములచే ముదంబు ధన ♦ రాగముచే సిరులెల్ల లేమిచే
వినిహతిఁ జెందె దోషపరి ♦ విద్ధముగాదె తలంప నెద్దియున్. 32

తా. పుట్టుకను చావుస్వరూపముతో నాశనము జేయుచున్నది. కాంతి సౌఖ్యము స్త్రీలీలచే గలతనొందుచున్నది. యౌవనము ముదిమి పాడుచేయుచున్నది. సుగుణములన్నియు దుర్జనులచే పాడుచేయ బడుచున్నవి. రాజు దుర్మంత్రములఁజెప్పు వారల వలన పాడగుచున్నాడు. దరిద్ర్యాశ సంతోషమును చెఱుపుచున్నది. నిలుకడ లేని సంపదలు. ఇట్లు ప్రతివిషయము దోషసహితమైనదే గదా!

శ్లో. ఆధివ్యాధిశతై ర్జనస్య వివిధై రారోగ్య మున్మూల్యతే
లక్ష్మీ ర్యత్ర పతంతి తత్ర వివృతద్వారా ఇవ వ్యాపదః
జాతం జాత మవశ్య మాశు వివశం మృత్యుః కరో త్యాత్మసా
త్తత్కిం నామ నిరంకు శేన విధినా య న్నిర్మితం సుస్థిరం. 33

శా. ఆధివ్యాధిశతంబుచే జనులధై ♦ ర్యంబెల్ల నిశ్శోభమై
బాధింపంబడు సంపద ల్గలుగునో ♦ ప్రత్యక్షమై ద్వారసం
రోధం బేమియులేకదుర్దశలు చే ♦ రున్ మృత్యువున్ మర్త్యులన్
వేధించున్ విధియేదిసుస్థిరముగా ♦ నిర్మించె తర్కించినన్. 33

తా. మనుష్యులధైర్యము అనేక విధములయిన మనోవ్యాధులచేతను వ్యాధులచేతను నశించుచున్నది. సంపదలున్న నిరాటంకముగా ఆపదలు కలుగును. పుట్టినప్రాణికెల్ల చావు విధింపబడియె యున్నది. బ్రహ్మ నిర్మించిన దేదియు స్థిరముకాదు. నిర్బాధాకరమైనది సృష్టింపబడి యుండలేదు.

శ్లో. భోగా స్తుంగతరంగభంగతరళాః ప్రాణాః క్షణధ్వంసినః
స్తోకాన్యేవ దినాని యౌవనసుఖస్ఫూర్తిః ప్రియాసుస్థితా
తత్సంసార మసార మేవ నిఖిలం బుద్ధ్వా బుధా బోధకా
లోకానుగ్రహపేశలేన మనసా యత్న స్సమాధీయతామ్. 34

ఉ. తుంగ తరంగ భంగముల తో ♦ దులఁదూగు విలోల భోగముల్
భంగపడున్ నిమేషమునఁ ♦ బ్రాణము కొన్నిదినంబులే సుఖం
బంగనలందు నిల్వ మది ♦ నారసి బ్రహ్మవిచారయత్నము
ప్పొంగుచుఁ జేయఁగావలయు ♦ భూరి జగద్ధిత బుద్ధి బండితుల్. 34

తా. భోగములు చంచలములై స్థిరమైనవిగావు. నిమిష మాత్రమైనదే గాని ప్రాణము నిలుకడలేనిది. వనితా సుఖము కొలదిదినములే గాని యావజ్జీవమంతయు నుండదు. కావున పండితులైనవారు సంసార మనిత్యమని యెఱింగి విరక్తినొంది యుండవలయును.

శ్లో. భోగా మేఘవితానమధ్యవిలసత్సౌదామినీచంచలా
ఆయు ర్వాయువిఘట్టితాబ్జపటలీలీనాంబువద్భంగురమ్
లోలా యౌవనలాలనా తనుభృతా మిత్యాకలయ్య ద్రుతం
యోగే ధైర్యసమాధిసిద్ధసులభే బుద్ధింవిధద్ధ్వం బుధాః. 35

చ. జలదములోనికొఱ్ఱి మెఱుఁగు ♦ జాడలు భోగపరంపరల్ మహా
నిలపరిఘట్టితాబ్జదళ ♦ నీరతుషారము జీవితంబు చం
చలతరముల్ వయోభిమత ♦ సౌఖ్యము లీగతి నాలకించి స
భ్యులు పరమాత్మయోగమున ♦ బుద్ధి ఘటించుఁడు సత్వరంబుసన్. 35

తా. మేఘమాలలోని తళుక్కుని మెఱసి మాయమగు మెఱుగు రేఖతో సమానములు భోగములు. తామరయాకు నందలి నీటిబిందువుతో సాటియైనది జీవితము. యౌవన సౌఖ్య మతిచంచల మయినది. కావున బుద్ధిమంతులు సత్వరముగా పరబ్రహ్మ పదార్థము దర్శించుకొనవలెను.

శ్లో. ఆయుః కల్లోలలోలం కతిపయదివసస్థాయినీ యౌవనశ్రీ
రర్థా స్సంకల్పకల్పా ఘనసమయతటిద్విభ్రమా భోగపూగాః
కంఠాశ్లేషోపగూఢం తపసి చ నచిరం యత్ప్రియాభిః ప్రణీతం
బ్రహ్మణ్యాసక్తచిత్తా భవత భవభయాంభోధి పారం తురీతుమ్.

ఉ. ఆయువు వీచిచంచలము ♦ యౌవన మల్పదినోచితంబు పు
ష్పాయుధకేళిజన్యసుఖ ♦ మస్థిర మర్థము వాంఛవోలె సా
పాయము భోగముల్ మెఱపు ♦ లట్లుభ్రమించు భవాబ్ధి లంఘనో
పాయము బ్రహ్మచింతనము ♦ బాయక చేయుడు సజ్జనోత్తముల్.36

తా. తరంగములవలె చంచలమైనది ఆయువు. జవ్వనము అల్పగిన పరిమాణము. విషయసౌఖ్యము లస్థిరములు. దివ్యము వాంఛవలె సాపాయముగలది. సంసారసాగరము దాటుటకు బ్రహ్మచింతనమే నాశ్రయైయున్నది. కావున సదా బ్రహ్మధ్యానైకపరులుకండు.

శ్లో. కృచ్ఛ్రేణామేధ్యమధ్యే నియమితతనుభిః స్థీయతే గర్భవాసే
కాంతావిశ్లేషదుఃఖవ్యతికరవిషమో యౌవనే చోపభోగః
వామాక్షీణా మవజ్ఞావిహసితసతి ర్వృద్ధభావోప్యసాధుః
సంసారే రేమనుష్యా వదత యది సుఖం స్వల్ప మప్యస్తికించిత్.47

ఉ. కాయము గుంచిగర్భనర ♦ కంబున నుండుట దుఃఖమాదియం
దాయతలోచనావిరహ ♦ మబ్బుట దుఃఖము జవ్వనంబునం
బాయక భామినీ సహన ♦ పాత్రము దుఃఖము వృద్ధభావమిం
కేయడ గల్గు సౌఖ్యలవ ♦ మించుకయే జనులార చెప్పుడీ. 37

తా. ప్రథమ విచారకారణము సర్వావయవములు ముడుచుకొని గర్భనరకమం దుండుట రెండవ యౌవనమున స్త్రీవియోగము గలిగిన దుఃఖము. మూడవది ముసలితనము సౌఖ్యముగ గడపుదమన్న స్త్రీల పరిహాసముల పాలగుట. ఇట్టిసంసారమున వీసమయిన సౌఖ్యమున్నదని బుద్ధిమంతులు చెప్పుదురా?

శ్లో. వ్యాఘ్రీవ తిష్ఠతి జరా పరితర్జయంతీ
రోగాశ్చ శత్రవ ఇవ ప్రహరంతి దేహమ్

ఆయుః పరిస్రవతి భిన్నఘటా దివాంభో
లోక స్తథా ప్యహిత మాచర తీతిచిత్రం. 38

చ. కడు వెఱపించుచుండె ముదిమి ♦ గద్దఱిబెబ్బులిమాడ్కి నున్నదె
క్కడుపగదాయులంబలెఁ దె ♦ గుళ్ళు శరీరము నొంచుచున్న వె
ప్పుడు జనుభిన్నకుంభజల ♦ ముంబలె నాయువు లిట్టు లయ్యుదా
రుడుగఁ మానవుల్ దురిత ♦ మొలి నొనర్చుచు నున్నవారహో. 38

తా. శార్దూలముభంగి వృద్ధత్వము సదాభయముకలిగించుచున్నది. శత్రువుల వలె రోగములు దేహమును పీడించుచున్నవి. భిన్నభాండమునుండి జలమువలె నాయువు క్షణములో బోవుచున్నది. ఇట్లయ్యును జనులు పాపకృత్యములే జేయుచున్నారు.

శ్లో. భోగా భంగుర వృత్తయో బహువిధాస్తై రేవ చాయం భవ
స్తత్క స్యేహ కృతే పరిభ్రమత రేలోకాః కృతం చేష్టితైః
ఆశాపాశశతోపశాంతి విశదం చేతస్సమాధాయ తే
కామోచ్ఛిత్తివశే స్వధామని యది శ్రద్ధేయ మస్మద్వచః. 39

చ. తరళతరంబులున్ బహువి ♦ ధంబులు భోగము లీదురంతసం
సరణము వానిచే బొడమె ♦ జాలుఁ బరిభ్రమణంబువానికై
నరులు మదీయభాషణము ♦ నమ్మెదరేని శమప్రసన్నమై
పరగు మనంబు శంభుపద ♦ పద్మయుగ ప్రవణంబు సేయుడీ. 39

తా. బహువిధములుగానున్న భోగములు స్థిరములు కావు. అట్టి యస్థిరములచే జేయబడిన యీసంసారముగుటచే నదియును స్థిరముకాదు. నిస్సారమగు నీసంసారమున దిరుగుటకంటె నేచెప్పుమాట వినుడు. అది యేదన సదా శివధ్యానైక తత్పరులుకండు. అదియే మోక్షసాధనము.

శ్లో. బ్రహ్మేంద్రాదిమరుద్గణా స్తృణకణా న్యత్రస్థితో మన్యతే
యత్స్వాదా ద్విరసా భవంతి విభవా స్త్రైలోక్య రాజ్యాదయః
భోగం కోపి స ఏక ఏవపరమో నిత్యోదితో జృంభతే
భో సాధో క్షణభంగురే తదితరే భోగే రతింమాకృథాః. 40

ఉ. ఎందు వసించి ధన్యుఁడు వి ♦ ధీంద్రముఖామరకోటి నెల్ల నెం
చుం దృణమట్లు దేనిఁ జవి ♦ చూచుటచే రసహీనభావముం
జెందు జగత్ప్రభుత్వములు ♦ జెప్పఁగరాని యనంతకేవలా
నందము దానియందు మది ♦ నాటుము మాను మునీచభోగముల్ 40

తా. ఎవఁడు పరబ్రహ్మపదార్థము తెలిసికొనునో యాతఁడు బ్రహ్మేంద్రాది దేవతలఁగూడ దృణీకరించును. బ్రహ్మజ్ఞానముచే సంతోషయుక్తుఁడయి సంపన్నుఁడై వెలయుచుండును. కేవల మజ్ఞానాంధకారమగు సంసారము విడచి పరబ్రహ్మపదార్థముఁ దెలిసికొన బ్రయత్నింపుము.

---

6 కాలమహిమానువర్ణనము.

శ్లో. సా రమ్యా నగరీ మహాన్స నృపతిస్సామన్త చక్రం చ త
త్పార్శ్వే తస్య చ సా విదగ్ధపరిష త్తాశ్చన్ద్రబింబాననాః
ఉద్రిక్త స్సచ రాజపుత్రనివహ స్తేవందినస్తాః కథాః
సర్వం యస్య వశా దగాత్ స్మృతిపథం కాలాయతస్మై నమః. 41

మ. అది మేలై నపురంబు పూజ్యచరితుం ♦ డారాజు రాణ్మండలం
బది పార్శ్వంబున నావిదగ్ధసభ వా ♦ రబ్జాశ్య లత్యుద్ధతం
బది రాజన్యక మద్ది వందినికరం ♦ బాగాథలుల్ సర్వముం
గదలం జేసిన కాలమూర్తికి నమ ♦ స్కారంబు సత్కీర్తికిన్. 41

తా. అది రమ్యమగు పురరాజము. ఆపురమేలురాజు గొప్పవాఁడు. అతని చుట్టు సామంతరాజులు గొల్చుచున్నారు. పండితబృంద మారాజుతో సరసగోష్ఠి సలుపుచున్నారు. అతని స్తుతిపాఠకు లాతనిని స్తుతించుచున్నారు. అతని ముచ్చటలు మొదలయినవియన్నియు నశించి కేవలము స్మరణమాత్రావశిష్టములై యున్నవి. ఇదంతయు గాలమహిమయే. అట్టికాలంబున కేను నమస్కారంబు జేయుచున్నాను.

శ్లో. యత్రానేకః క్వచిదపి గృహే తత్ర తిష్ఠ త్యథైకో
యత్రాప్యేక స్తదను బహవ స్తత్ర నైకోపి చాంతే
ఇత్థం చేమౌ రజనిదివసౌ దోలయంద్వావివాక్షౌ
కాలః కల్యా భువన ఫలకే క్రీడతి ప్రాణి శారైః. 4

శా. ఏయింటన్ వసియించు పెక్కు లొకఁడా ♦ యింటం బ్రవర్తించునే
చాయన్ నిల్చునొకండు పెక్కులచటన్ ♦ సంధిల్లు నొండైన లే
దాయింటన్ మదినిట్లు రాత్రి దిన రూ ♦ పాక్షద్వయింజిమ్ముచుం
జేయుంగాలుఁడు క్రీడలోకఫలక ♦ శ్రేణిన్ నృశారంబులన్. 4

తా. సంసారమందు నొకయింటిలో పెక్కండుండిన నచట నొకఁడేయుం డును. ఎచట నొకఁడును తర్వాత పెక్కండ్రుగలరో యచట చివరకు నొకఁడైన నుండఁడు. ఇదంతయుఁ జూడగా కాలమను జూదరి భూమియనెడి నెత్తపు బల్లయంద దివారాత్రములనెడి రెండుపాచికల నొర్లించుచు కాళికతోడ ప్రాణులనెడి సారెలతో జూదమాడుచున్నట్లు గోచును

శ్లో. ఆదిత్యస్య గతాగతై రహరహస్సం క్షీయతే జీవితం
వ్యాపారై ర్బహుకార్యభార గురుభిః కాలో న విజ్ఞాయతే
దృష్ట్వా జన్మజరావిపత్తి మరణం త్రాసశ్చ నోత్పద్యతే
పీత్వా మోహమయీం ప్రమాద మదిరా మున్మత్త భూతంజగత్

చ. అనుదినమున్ నశించుఁ బర ♦ మాయువు సూర్యుని రాకపోకలన్
ఘనబహు కార్యభారములఁ ♦ గాలము పోవుటగానరాదు సం
జనన జరామయంబులును ♦ జావును జూచి భయంబులేదు దు
ర్జన భువనంబు మోహమది ♦ రారసవిహ్వలమయ్యె నయ్యయో.

తా. సూర్యోదయాస్తమయములచే నాయువు క్షీణించుచున్నది. జీవితము కొరకు పెద్దకార్యములలో మునిగియుంటచే కాలముపోవుచు నాయువు క్షీణించుట తెలియలేదు. పుట్టుట, ముసలితనము, కష్టములు, గిట్టుట మొదలగువానికి భయముజెం దరు. కేవలము పరాధీనులగ పిచ్చిగొని యున్మత్తుల చేయుదురు.

శ్లో. రాత్రిస్సైవ పునస్సఏవ దివసో మత్వాబుధా జంతవో
ధావంత్యుద్యమిన స్తథైవ విభృత ప్రారబ్ధ తత్తత్క్రియాః
వ్యాపారైః పునరుక్త భుక్త విషయై రేవం విధే నామునా
సంసారేణ కదర్థితా వయమహో మోహాన్న లజ్జామహే. 44

ఉ. వచ్చిన రాత్రులే తిరిగి ♦ వచ్చుట పోయిన వాసరంబులే
వచ్చు టెఱింగి గూఢతర ♦ వర్తనులై పునరుక్త కార్యముల్
నిచ్చలు సేయుచున్ జనులు ♦ నిశ్చయ వృత్తి జరింతు రీభవా
భ్యుచ్చయ రీతిచే జెడి కు ♦ బుద్ధులు సిగ్గువహింప రెంతయున్. 44

తా. రాత్రింబవళ్ళుగాని వాసరంబులుగాని వచ్చిపోయినవే మరలవచ్చునుగాని యంతకంటె విశేషించి రావు. ఈవిషయ మెఱింగియు పూర్వమొనరించిన కార్యములనే మరల జేయుటకు బయిగెత్తుచున్నారు. లజ్జాకరమైన సంసారము నిర్వేదకముగదా! సంసారమందలి లజ్జాకరమైన బ్రతుకువకెంతో సిగ్గుపడవలసిన వారమైయు అజ్ఞానాంధకారమున సిగ్గుపడకుండు టెంతయు వింతగాయున్నవి.

శ్లో. నధ్యాతం పరమీశ్వరస్య విధివత్సంసార విచ్ఛిత్తయే
స్వర్గ ద్వారకవాటపాటనపటు ర్ధర్మోపి నోపార్జితః
నారీపీన పయోధరోరు యుగళం స్వప్నేపి నాలింగితం
మాతుః కేవలమేవ యౌవన వనచ్ఛేదే కుఠారావయం. 45

ఉ. శ్రీరమణీయ శంభుపద ♦ చింతయొనర్చుట లేదు గోపుర
ద్వార కవాట పాటన సు ♦ ధర్మము సేయుటలేదు సుందరీ
హారి కుచోపలబ్ధిఁ గల ♦ నైననెఱుంగము మాతృయౌవనో
దార వనీకుఠారముల ♦ మై జనియించిన వారమిమ్మహిన్. 45

తా. సంసారము వదలునట్లు పరమేశ్వర ధ్యానముఁజేసి మోక్షమైన సంపాదింపలేదు. స్వర్గము నిరాటంకముగఁ బోనిచ్చు ధర్మమైన గణింపలేదు. స్త్రీలతోడి సౌఖ్యము కలలోనైన బొందకపోవుటచే కామపురుషార్థమునకు దూరులమైతిమి. కనుక

తల్లిదండ్రులను దూషించుటకై పుట్టితిమిగాని వేఱుప్రయోజనము కొఱకై పుట్టలేక పోయితిమి.

శ్లో. నాభ్యస్తా భువి వాదిబృందదమనీ విద్యా వినీతోచితా
ఖడ్గాగ్రైః కరికుంభపీఠదళనై ర్నాకం న నీతం యశః
కాంతాకోమలపల్లవాధరరసః పీతో న చంద్రోదయే
తారుణ్యం గతమేవనిష్ఫల మహో శూన్యాలయే దీపవత్. 46

చ. వలనుగ విద్య నేర్చి ప్రతి ♦ వాదుల గెల్చుట లేదు కుంభిని
ర్గళనవిశాతఖడ్గముల ♦ దైవతలోకమునందు గీర్తులున్
నిలుపుట లేదు చారురమ ♦ ణీమధురోష్ఠము గ్రోలలేదుని
ష్ఫలమయి జవ్వనం బరిగె ♦ బాడుగృహం బున దీపముం బలెన్. 46

తా సర్వవిధముల నుపయోగించువిద్య సంపాదించి ప్రతివాదులను గెలువలేదు వీరత్వముబొంది బగవారి యేనుఁగుల కుంభములజీల్చి కీర్తిఁ బొందలేదు. శృంగార ముప్పతిలు చంద్రోదయకాలమున ప్రియురాలి చిగురాకుమోవి నానినవారము గాము ఇట్లు విద్యాధనములేక కీర్తిధనములేక సుఖమునందక కటా! మా జవ్వనమంతయు వ్యర్థమైనది.

శ్లో. విద్యా నాధిగతా కళంకరహితా విత్తంచ నోపార్జితం
శుశ్రూషాపి సమాహితేన మనసా పిత్రోర్న సమ్పాదితా
ఆలోలాయతలోచనాః ప్రియతమా స్స్వప్నేపి నాలింగితాః
కాలోయం పరపిండలోలుపతయా కాకై రివ ప్రేరితః. 47

చ. వినయవిశేషహృద్యలగు ♦ విద్యలు నేర్చుటలేదు నీతిచే
ధనమును గూర్పలేదు తలి ♦ దండ్రుల సేవయుఁ జేయలేదు చ
క్కని చిగురాకు బోండ్ల బిగి ♦ కౌగిలియుం గలనైన లేదు గొ
బ్బున సమయంబు కాకులకుఁ ♦ బోలె గమించె బరాన్నభుక్తులన్ 47

తా కళంకరాహిత్యమగు విద్య నభ్యసింపలేదు. భోగ త్యాగ సాధనమగు ధనము కూడబెట్టలేదు. తల్లిదండ్రుల కిచ్చగించితో బనిచేయలేదు. ప్రియాయంపుచూపుల

వనితల గౌఁగలింపనులేదు. కాలమంతయు బరులకుంచనుండి గాకవలె పొట్టపోసికొను చుంటిమి. కాని మహోత్కృపురుషార్థము గడియింపనేరమయితిమి.

శ్లో. వయం యేభ్యో జాతా శ్చిరపరిగతా ఏవ ఖలుతే
సమం యైస్సంవృద్ధా స్స్మృతివిషయం తేపిగమితాః
ఇదానీమేతే స్మః ప్రతిదివస మాసన్నపతనా
గతాస్తుల్యావస్థాం సికతిలనదీరతరుభిః. 48

ఉ. తాలిమిమాలికన్నతలి ♦ దండ్రిల దోడమెలంగు వారలం
గాలము గోలుపుచ్చెనని ♦ కావరు ఘోరజరాభరార్తులై
తూలుచు నిత్యసన్నిహిత ♦ దుర్దశులై సికతాలగన్నదీ
కూలమహామహీజముల ♦ కన్ సరివత్తురు మూఢమానవుల్. 48

తా. మనల గని పెంచినవారు పోయి చాలకాలమయినది. మన మెవరిలోఁ బెరిగితిమో వారు స్మరణకుమాత్రమే యున్నారు. ఇఁక మేము యిసుకపాలైన యేటిగట్టు నానాటికి చావును సమీపించుచు నిందె యున్నారము.

శ్లో. ఆయుర్వర్షశతం నృణాంపరిమితం రాత్రౌ తదర్థంగతం
తస్యార్ధస్యపరస్య చార్ధమపరంబాలత్వ వృద్ధత్వయోః
శేషం వ్యాధి వియోగదుఃఖసహితం సేవాదిభిర్నీయతే
జీవే వారితరంగచంచలతరే సౌఖ్యంకుతః ప్రాణినామ్. 49

ఉ. ఆయువు నూఱువత్సరము ♦ లందు సగంబు నశించె నిద్రచే
నాయుఱలో సగంబు గత ♦ మయ్యెను బాల్యజరాప్రసక్తిచే
బాయక తక్కినట్టి సగఁ ♦ బాలు గతించు బ్రియాసవృత్తిచే
నాయువు చంచలంబగుట ♦ బ్రాణుల కెట్లు సుఖంబుచేకుఱు. 49

తా. మనుష్యులకు ఆయుర్దాయము నూరువర్షములు. అందు యేబది సంవత్సరములు నిద్రాకాలమగు రాత్రికాలముచేఁ దీఱినది. మిగత సగమునందు సగము ఇరువైయైదేండ్లు అజ్ఞానాసక్తులతో గూడిన బాల్య వృద్ధత్వములవలన గడచినది. మిగిలినయిరువదియైదేండ్లును సంసారమందలి కష్టములతో దీఱినది. అతిచంచలమగు నాయువు కలిగిన సుఖమున కవకాశ మెక్కడిది!

శ్లో. క్షణం బాలో భూత్వా క్షణమపి యువా కామరసికః
క్షణం విత్తైర్హీనః క్షణమపిచ సంపూర్ణవిభవః
జరాజీర్ణైరంగై ర్నట ఇవ వలీమండితతను
ర్నర స్సంసారాంతే విశతి యమధానీయవనికాం 50

ఉ. బాలకుఁడై క్షణంబు యువ ♦ భావయుతుండయి కొంతకాలము
ద్వేల దరిద్రుఁడై క్షణము ♦ విత్తసమన్వితుఁడై క్షణంబుజీ
ర్ణాలస గాత్రుఁడై నటుని ♦ యట్ల నటించి తుదిన్ నరుండు యా
మ్యాలయ నామమైన తెర ♦ యందు జొరంబడు సత్వరంబుగన్. 50

తా. మనుష్యుఁడొకనటకునివలె కొంతకాలము బాలుఁడుగాను, కొంతకాలము కామసుఖను లనుభవించు యౌవనుఁడుగాను, క్షణకాలము గొప్పదరిద్రుడుగాను, మఱి కొంతకాలము ఐశ్వర్యవంతుడుగాను, చూసట్టిముదిమిచే నంగములు సడలి, ముడతలు గల్గిన దేహముతో నటుడాట తుదను తెరలోనికి బోవునట్లు సంసారముచివర యమ పురద్వారముసొచ్చి మఱుగుపడు చున్నాడు.

యతినృపతిసంవాదవర్ణనము.

శ్లో. త్వం రాజా వయమప్యుపాసితగురుప్రజ్ఞాభి మానోన్నతాః
ఖ్యాతస్త్వం విభవై ర్యశాంసికవయో దిక్షుప్రతన్వంతినః
ఇత్థం మాన ధనాతి దూరముభయో రప్యావయో రంతరం
యద్యస్మాసు పరాఙ్ముఖోసి వయమప్యేకాంతతో నిస్పృహాః 51

ఉ. రాజవు నీవు మేము గురు ♦ రాట్కలితప్రతిభాభిమాన వి
భ్రాజి మహోన్నతాత్ములము ♦ భవ్యధనప్రథితుండ వీవు స
ద్రాజి నుతించు మాయశము ♦ దవ్వుసుమీ మనవాసిమమ్ము ని
ర్వ్యాజత జూడవేని యను♦రాగము మాకును లేదు నీయెడన్. 51

తా. నీవుమహారాజువు. మేము గురుముఖముగా బడసిన ప్రజ్ఞావిభవముచే పేరొందిన వారము. నీవైశ్వర్యవంతుడవగుటచే ప్రసిద్ధుడవు. మాకీర్తి కవులచే వర్ణింపబడుచు దిశాంతముల చూరగొనుటచే మేము గూడి ప్రసిద్ధులమే కనుక నీకు మాకును విశేషతారతమ్యములేదు కాబట్టి మాయెడల ననాదరముగా మెలగినచో నీయెడల మేమును యనాదరముగా వర్తించెదము మేము విరక్తులముగాన నీయనాదరము మమ్ముల బాధింపదు సుమా

శ్లో. అర్థానా మీశిషే. త్వం వయమపిచగిరామీశ్మహే యావదర్థం
శూర స్త్వంవాదిదర్పవ్యుపశమనవిధా వక్షయం పాటవం నః
సేవంతే త్వాంధనాఢ్యామతిమలహతయే మామపిశ్రోతుకామా
మయ్యాప్యాస్థానతేచేత్త్వయి మమ సుతిరామేష రాజన్గతోస్మి 52

చ. ధనపతి నీవు మేము విబు ♦ ధశ్రుతిపుంజపదార్థతత్త్వశా
సనులము నీవు శూరుఁడవు ♦ చండతరప్రతివాదిగర్వభం
జనులము మేము నిన్ను ధన ♦ శాలురు మమ్ము భజింతురాశ్రితుల్
వినయము సేయవేని పృథి ♦ వీవర సాగెద మీక్షణంబునన్. 52

తా. రాజా! నీవు ధనములకు రాజువు మేము సర్వశాస్త్రములకు రాజులము. వైరుల నీవడంచుటచె శూరుడవు మేము ప్రతివాదుల నడంచెడి శూరులము ధనాశాపరులు నిన్ను సేవింతురు. శాస్త్రశ్రవణము గోరువారు మమ్ము గొలుతురు. కావున నీకు మాకు భేదమేమియును లేదు మమ్ము నాదరణముగా జూచినచో వేరొండుచోటునకు బోయెదము

శ్లో. వయ మిహ పరితుష్టా వల్కలైస్త్వం దుకూలై
స్సమఇవ పరితోషోనిర్విశేషో విశేషః
సతు భవతి దరిద్రో యస్య తృష్ణా విశాలా
మనసి చ పరితుష్టే కోర్థవాన్ కో దరిద్రః. 53

చ. కలితదుకూలవస్త్రములు ♦ గట్టిననీకును జీర్ణవల్కలం
బులుధరియించుమాకునుబ్ర ♦ మోదముతుల్యములేదు వాసి యు

గ్గల మగుతృష్ణ యెవ్వనికి ♦ గాఢదరిద్రుడు వాడు లేమియుం
గలిమియు నేలసమ్మదవి ♦ కస్వరమానసులైనవారికిన్. 53

తా. నారచీరలు ధరించుమేము కాంచనపీతాంబరముల ధరించు మీరును మన ముభయులము సమాన సంతోషులమేగదా? దరిద్ర్యాసగలవానికి దారిద్ర్యముగాని మన స్సంతుష్టిగలవానికి దరిద్ర్యమక్కరలేదు దారిద్ర్యము లేదు.

శ్లో. ఫలం మల మశనాయ స్వాదు పానాయతోయం
క్షితి రపి శయనార్థం వాససే వల్కలంచ
నవధనమధుపాన భ్రాంతిసర్వేంద్రియాణా
మవినయ మనుమన్తుం నోత్సహే దుర్జనానాం. 54

చ. ఫలములుచాలు జీవికకు ♦ పానముసేయ జలంబుజాలు వ
ల్కలములుజాలు కట్టుటకి ♦ లాతలముల్ శయనింపజాలుని
మ్మలనవవిత్తశీధురస ♦ పానవిజృంభిత మోహలీన చి
త్తులగు నికృష్టభూతుల ♦ దుర్నయమించుకయున్ సహింతునే.

తా. ప్రాణాధారమునకు పండ్లుచాలును. దప్పితీర్చుకొనుటకు తియ్యని జలము చాలును. కట్టుకొనుటకు నారచీరెలు చాలును. నిదురించుటకు భూమి చాలును. మదిర పానపరిమత్తులగు రాజుల నికేసౌఖ్యముకై యాశ్రయించ వలయును.

శ్లో. అశ్నీమహి వయ భిక్షాం, మాశావాసో వసీమహి
శయీమహి మహీపృష్ఠే, కుర్వీమహికి మీశ్వరైః. 55

గీ. చేరిభిక్షాన్న మారగిం ♦ చెదము మేము
కట్టెదము దిక్కు లనియెడి ♦ కలితశాటి
బవ్వళించెద మిలయను ♦ పాన్పుమీద
నేమికార్యముమాకు న ♦ రేంద్రులందు. 55

తా. భిక్షాన్నము భుజించెదము. దిగ్దిక్కుల వస్త్రముగా గట్టుదుము అవని పాన్పున బవ్వళించెదము. ఇట్టిమాకు రాజులతో పనియేమి?

శ్లో. న నటా న విటా న గాయకా, న చ సభ్యేతరవాదచుంచవః
నృపమీక్షితు మత్ర కేవయం, స్తనభారా నమితా నయోషితః 56

క. విట గాయక వైతండిక
నటజనులముగాము పృథుఘ ♦ నస్తన నమితో
త్కట వారకాంతలము గా
మటుగావున నృపునిజూడ ♦ నగునే మాకున్. 56

తా. మేము విటులము, వితండవాదులము, గాయకులము, నటకులము, మన్మథాగ్నివడంచు బలితంపు గబ్బిగుబ్బలు గలిగిన వారకాంతలము గాము. కావున మేము రాజుపాలికి బోనక్కఱలేదు.

శ్లో. విపులహృదయైరన్యైః కైశ్చిజ్జగజ్జనితం పురా
విధృత మపరైర్దత్తం చాన్యైర్విజిత్య తృణం యథా
ఇహ హి భువనాన్యన్యే ధీరాశ్చతుర్దశ భుంజతే
కతిపయపురస్వామ్యే పుంసాం క ఏష మదజ్వరః 57

ఉ. అంచితబుద్ధులైనమను ♦ జాధిపతుల్ జగమెల్ల దొల్లి ని
ర్మించిరి దానిఁ గొందఱు భ ♦ రించిరి యిచ్చిరి గొంద ఱర్థికి
న్మించి జగంబులన్నియును ♦ నెమ్మిభుజించుచుఁ గొంద ఱుండఁగా
బంచపపట్టణేశుల క ♦ వార మదజ్వరమింత యేటికిన్. 57

తా. ప్రపంచమంతయు నుదారమనస్సులతో సృష్టింపచేయబడినది. అటు తర్వాత కొందఱిచే పాలింపబడినది. అటుపిమ్మట గొందఱిచే జయింపబడి తృణమట్లు దానము చేయబడినది. ఇఁక నిప్పుడు గొందఱు ధీరులు సమస్తలోకముల పాలింపుచున్నారు. ఇదంతయు నిట్లులుండ నేవో నాలుగైదు పట్టణంబులేలు వారలింత మదాంధులై కన్నుమిన్ను గానక చరించు టెందుకో?

శ్లో. అభుక్తాయాం యస్యాం క్షణమపి న యాతం నృపశతై
ర్భువ స్తస్యా లాభే కఇవ బహుమానః క్షితిభృతామ్

తదంశస్యాప్యంశే తదవయవలేశేపి పతయో
విషాదే కర్తవ్యే విదధతి జడాః ప్రత్యుత ముదం. 58

చ. ఎడ నిమిషంబులేక ధర ♦ నీశశతంబు భుజించుచున్నయి
ప్పుడమి లభించినన్ మహిమ ♦ పొందునె రాజుల నేల తున్కలో
నడరు లవంబులో దునియ ♦ యం దొకమూలకు సాధులైన వా
రడలక వైపరీత్యమున ♦ వార్షము జెందుదు రెంత మందులో. 58

తా. భూమిని రాజులేలని క్షణము లేదు. ఏరాజో యొకరాజు భూమిని పాలించుచునే యున్నాడు అట్టిరాజునకే యతిశయము లేనప్పుడు అట్టిభూమిలో సహస్రాంశముతోని యొకమూలకు ప్రభువైన తానేమి గొప్పవాడనని పగచుటకు మారుగా యుబ్బుగొందెదరు. ఆహా ఏమి! వీరికింత యవివేకము?

శ్లో. మృత్పిండో జలరేఖయా వలయిత స్సర్వోప్యయం న న్వణుః
స్వాంశీకృత్య సఏవ సంయుగశతై రాజ్ఞాం గణై ర్భుజ్యతే
నో దద్యుర్దదతేథవా కిమపి తే క్షుద్రా దరిద్రా భృశం
ధిగ్ధిక్తాన్ పురుషాధమాన్ ధనకణం వాంఛంతి తేభ్యోపి యే. 59

చ. తగ జలరేఖచే వలయి ♦ తంబగు కొంచపు మంటిముద్దకై
జగడము లాడి యాడి పెలు ♦ చన్ విభజించి భుజించుచున్న దు
ర్భగ నృపులిచ్చువారె తలం ♦ పం గడునీచులు వారియందు నొ
ప్పుగ ధనలేశ కాంక్షగల ♦ పూరుషులుం గడు హీనులేకదా. 59

తా. భూమియంతయు జలరేఖచే చుట్టుకొనబడి యున్నది. అట్టి భూమికై రాజులు తమలోదాము పోట్లాడుకొని తమకై విభజించుకొని యనుభవించుచున్నారు వారా మట్టిపెళ్ళకై పోరాడినవారు గనుక క్షుద్రులు. అదియు పూర్ణముగాలేక కొంతభాగమునే పొందుటవలన దరిద్రులు కావున వారు ఇదివరకు పెట్టియుండలేదు. ఇప్పుడు పెట్టరు. ముందు పెట్టబోరు అట్టివారిని యాచించువారు వారికంటె నీచులు గాన నిందింపదగినవారు.

శ్లో. న జాతః కోప్యాసీ న్మదనరిపుణా మూర్ధ్ని ధవళం
కపాలం యస్యోచ్చై ర్వినిహిత మలంకారవిధయే
నృభిః ప్రాణత్రాణప్రవణమతిభిః కైశ్చి దధునా
నమద్భిః కః పుంసా మయ మతులదర్పజ్వరభరః 60

చ. అతడ సుజన్ముఁ డెవ్వనిన ♦ మంచితశుభ్రకపాల మద్రిజా
పతి కుతుకంబుతోడఁ దల ♦ పై ధరియించె విభూషణంబుగా
క్షితిపయి బ్రాణరక్షణము ♦ చేయుటకై తముఁజేరి కొందఱా
నతు లయి రంచు దుర్మదము ♦ నజ్వర మెటికి మానవాళికిన్. 60

తా. ఎవ్వాని ధవళంపుపునుకను ఈశ్వరు డానందముతో ధరించెనో యాతడే సార్థక జన్ముడు. అట్టిస్థితియందు భూమియందు ప్రాణరక్షణోపాయముగా గొందరు తమ్ముం జేరి వినమ్రులై నంతమాత్రాన దోషయుక్తమగు గర్వమనెడి పెద్దరోగమెందులకు పొందితోగదా?

మనస్సంబోధననియమనము.

శ్లో. పరేషాం చేతాంసి ప్రతిదివస మారాధ్య బహుధా
ప్రసాదంకిం నేతుం విశసి హృదయ క్లేశకలిలం
ప్రసన్నే త్వ య్యంత స్స్వయ ముదితచింతామణిగుణే
విముక్త స్సంకల్పః కి మభిలషితం పుష్యతి నతే. 61

చ. పరులమనంబు లోలిబహు ♦ భంగులఁ గొల్చి ప్రసన్న తాగుణ
స్ఫురణ వహింపఁ జేయుటకు ♦ బూనగ నేటికి నీవు చిత్తమా
స్థిరముగ సుప్రసాదము భ ♦ జించి నిలింపమణీగణోదయ
స్ఫురితగతిన్ మనోరథము ♦ సొంపువహింపదె నీకుమేలుగన్. 61

తా. ఓమానసమా! ఇతరులగొలిచి వారలను ప్రసన్నులుగా చేసికొనుటకు యత్నించెదవేల? నీవే స్వచ్ఛమైన చింతామణివంటి గుణము లలవరచుకొంటివేని కోరికలన్నియు పొందగలుగుదువు. కావున నితరుల గొలువకుము.

శ్లో. పరిభ్రమసి కిం వృథా క్వచన చిత్త విశ్రామ్యతాం
స్వయం భవతి య ద్యథా భవతి తత్తథా నాన్యథా
అతీతయమనుస్మర న్నపి చ భావ్యసంకల్పయ
న్నతర్కితసమాగమా ననుభవాని భోగానహం. 62

ఉ. ఏల పరిభ్రమించెద వ ♦ నేకవిధంబుల వెఱ్ఱిచిత్తమా
తాలిమి విశ్రమింపు మొక ♦ తావున యత్నము లేకయే యగున్
మేలును గీడు నేఁ దలఁప ♦ మించినకార్యము భావికార్యముల్
లాలసవృత్తి ఘోర విధి ♦ లబ్ధఫలంబులు నే భుజించెదన్. 62

తా. మనసా! నాకై యనేకవిధములుగా నలుగడల భ్రమించెదవు ఏది యెట్లు జరుగవలయునో యట్లు జరిగితీరును. అన్యథా జరుగదు కాన నీప్రయత్నముచే నాకేమియు విశేషము కలుగదు. దైవికముగా వచ్చిన భోగములనే పొంది సుఖింతును.

శ్లో. ఏతస్మా ద్విరమేంద్రియార్థగహనా దాయాసకా దాశ్రయ
శ్రేయోమార్గ మశేషదుఃఖశమనవ్యాపారదక్షం క్షణాత్
శాంతం భావ ముపైహి సంత్యజ నిజాం కల్లోలలోలాం గతిం
మా భూయో భజ భంగురాం భవరతిం చేతః ప్రసీ దాధునా. 63

శా. ఆయాసప్రద మింద్రియార్థగహనం ♦ బాతోఁగ వర్జింపుమీ
శ్రేయోమార్గము సర్వదుఃఖనికర ♦ చ్ఛేదార్థ మై చేరుమీ
ధ్యేయాద్వైతముఁ బొందుమీ స్థిరతచే ♦ దీపింపుమీ చిత్తమా
మాయాకేళికి వెండియుం జొరకుమీ ♦ మాలిన్యముల్ వీడుమీ. 64

తా. ఓమనస్సా! సర్వానర్థముల కాలవాలమైన యింద్రియసుఖముల నడంచి జ్ఞానమార్గమున బ్రవర్తింపుము. గంభీర హృదయముతో నాత్మస్వరూపముఁ గనుచు, యతిచంచలమగు నీవృత్తి విడచి నిత్యముకాని యీసంసారముమ విడిచి ఆనందాంబుధిలో నోలలాడుమా!

శ్లో. మోహం మార్జయ తా ముపార్జయ రతిం చంద్రార్ధచూడామణౌ
చేత స్స్వర్గతరంగిణీతటభువా మాసంగ మంగీకురు

కోవా వీచిషు బుద్బుదేషుచ తటిల్లేఖాసుచ స్త్రీషుచ
జ్వాలాగ్రేషుచ పన్నగేషుచ సరిద్వేగేషుచ ప్రత్యయః. 64

చ. దురితపుమోహము౦ దొలఁగఁ ♦ జేయుముసేయుముభక్తి శూలిపై
వరసురవాహినీతటని ♦ వాసము జేకొనుమేటినమ్మికల్
తరగలయందు బుద్బుదవి ♦ తానములందు మెఱుంగుదీగెలం
దరయఁగఁ గీలలందు ఫణు ♦ లందు సుహృజ్జనులందు డెందమా. 64

తా. ఓమానసమా! నీకొకమాట జెప్పెదవినుము. మోహవికారము దొలంగ జేయుము సతతము శివధ్యానతత్పరుండవై గంగాతీర ప్రదేశమునందు వాసము జేయుము. వనితలుగాని, సంపదలుగాని, తరంగమువలెను, నీటిబుడగవలెను, మెఱపుదీగవలెను, నిప్పుకొనవలెను, సర్పమువలెను, నదీవేగమువలెను, చంచలమయినవి. కావున వానినెంతమాత్రము నమ్మదగదు.

శ్లో. చేత శ్చింతయ మా రమాం సకృ దిమా మస్థాయినీ మాస్థయా
భూపాలభ్రుకుటీకుటీవిహరణవ్యాపారపణ్యాంగనాం
కంథాకంచుకితాః ప్రవిశ్య భవనద్వారాణివారాణసీ
రథ్యాపంక్తిషు పాణిపాత్రపతితాం భిక్షామపేక్షామహే. 65

మ. అవనీశభ్రుకుటీకుటీవిహరణ ♦ వ్యాపారపణ్యాంగనన్
భువిలో సంపద నించుకం గొనకుమీ ♦ భోగార్థమై చిత్తమా
శివమోదావహకాశికానగరను ♦ శ్రీరాజమార్గంబులన్
భవనద్వారములందుఁ జేతసిడుస ♦ ద్భైక్షుం బపేక్షించెదన్. 65

తా. మానసమా! రాజానుగ్రహముచే గలుగుచు, నిగ్రహముచే బోవుచు, వెలవెలందివలె చంచలమయిన లక్ష్మిగ్రకాశించి మమ్మలయింపకుము మేము చింకిబొంత గప్పుకొని కాశీపురమున బిచ్చమెత్తుకొని బ్రతుకవలయునని కోరిక యున్నదిసుమా!

శ్లో. అగ్రే గీతం సరసకవయః పార్శ్వయో ర్దాక్షిణాత్యాః
పశ్చా ల్లీలావలయరణితం చామరగ్రాహిణీనాం

యద్యస్త్యేవం కురుభవరసాస్వాదనే లంపటత్వం
నో చే చ్చేతః ప్రవిశ సహసా నిర్వికల్పే సమాధౌ. 66

చ. సరసులు దాక్షిణాత్యకవి ♦ చంద్రులు చెంతలయుండుముందటన్
సురుచిరగీతమున్ వెనుక ♦ శోభిత చామర పాణిమానినీ
కరమణికంకణక్వణముఁ ♦ గల్గిన యేని భవానుభూతిచే
బరగుము గల్గవేని భవ♦ భంజన యోగముఁ బూను మానసా. 66

తా. ఓమనస్సా! సరస వచన రచనా ధురంధురులగు కవిపుంగవులును, వీణాది వాద్యముల వాయించు గాయకులును, వెనుకదెస వింజామరల వీచెడి చెలియల కంకణక్వణములు మొదలగునవి యుండినచో సంసారసుఖ మనుభవింపుము. లేదా తత్క్షణమే నిర్వికారుడవై నిర్వికల్పసమాధిం జేకొని పరబ్రహ్మ పదార్థము జూడుము.

శ్లో. ప్రాప్తా శ్శ్రియ స్సకలకామదుఘా స్తతః కిం
న్యస్తం పదం శిరసి విద్విషతాంతతః కిం
సంపాదితాః ప్రణయినో విభవై స్తతః కిం
కల్పంస్థితం తనుభృతాం తనుభి స్తతః కిమ్. 67

చ. సకలశుభంబు లిచ్చుప్రియ ♦ సంపద వచ్చిననేమి దానిచే
బ్రకట విరోధి మస్తకము ♦ పైఁబదముంచిన నేమి దానిచే
నికట ధనంబుచే హితుల ♦ నేర్పుగ నేలిన నేమి దానిచే
వికృతము గాక ప్రాణికి భు ♦ విం దనువుండిన నేమి దానిచేన్. 67

తా. ఓమానసమా! మనుజులకు కాంక్షల,కోడగూర్చు సంపదలుండినను, వైరులు పాదాక్రాంతులైనను, స్నేహితుల బెక్కండ్రి సంపాదించినను దేహము కల్పాంతము వరకుండినను నివియన్నియును నిత్యశ్రేయ మార్గములుగావు కనుక పైవాటిచో బనిలేదు.

శ్లో. భక్తి ర్భవే మరణజన్మభయం హృదిస్థం
స్నేహో న బంధుషు న మన్మథజా వికారాః

సంసర్గదోషరహితా విజనా వనాంతా
వైరాగ్య మస్తి కిమితః పర మర్థనీయం. 68

చ. హరచరణాబ్జయుగ్మమున ♦ నంచితభక్తి మనంబులో జరా
మరణభయంబు బాంధవస ♦ మాజముపై స్పృహలేమి దుస్సహ
స్మరశరనిగ్రహంబు ముని ♦ మాన్యపవిత్రప్రదేశముల్
పరమవిరక్తియుం గలుగ ♦ భాగ్యమహోన్నతి చేరియున్నదే! 68

తా. ఓ మనసా! శంభుభక్తియు, జరామరణములందు భయమును, భార్యాపుత్రాదులందు విరక్తియు, మన్మథవికారముల నణచుటయు, సజ్జనములగు వనప్రదేశములు గోరవలయును. అందువలన వైరాగ్యము వచ్చును వైరాగ్యమువంటి శ్రేయస్సాధనము మఱియొకటి లేదుగదా?

శ్లో. తస్మా దనంత మజరం పరమం వికాసి
తద్బ్రహ్మ చింతయ కి మేభి రసద్వికల్పైః
యస్యానుషంగిణ ఇమే భువనాధిపత్య
భోగాదయః కృపణ లోకమతా భవంతి. 69

తే. గీ. కావున ననంత మజర మ ♦ క్షర మజంబు
బ్రహ్మము భజింపు మతిచింత ♦ లన్నియులు వలదు
బ్రహ్మసంగికి భువనాధి ♦ పత్యభోగ
పదవియును నీరసం దుచ్ఛమె ♦ పరగు జువ్వె. 69

తా. కావున ఓ మానసమా! యనంతమైనదియు నస్తిత్వప్రష్టమైనదియు సకలప్రదేశముల నావరించియుండు బ్రహ్మమును జింతింపుము అనవసరచింత లేల? ఆబ్రహ్మమునకు వశమంతుడైనవానికి సమస్తలోకాధిపత్యము తదితరముల వంటి యోగ్యమైనవి గాదోచును. గాని తనకు దగినట్లు గోపదు.

శ్లో. పాతాల మావిశసి యాసి నభో విలఘ్య
దిఙ్మండలం భ్రమసి మానసి మానస చాపలేన

భ్రాంత్యాపి జాతు విమలం కథ యాత్మనీనం
తద్బ్రహ్మ న స్మరసి నిర్వృతి మేషి యేన. 70

చ. బలిసదనంబు జొచ్చెదవు ♦ ప్రాకెద వభ్రపదంబు దాటి ది
గ్వలయము సంక్రమించెదవు ♦ వారక చిత్తమ చాపలంబునం
దలప వొకప్పుడుః మఱచి ♦ తప్పియు లోన వెలుంగుబ్రహ్మము
న్దలచెదవేని పొందెదవు ♦ నాశవివర్జితనిత్యసౌఖ్యమున్. 70

తా. ఓమనస్సా! పాతాళలోకము జొచ్చెదవు. ఆకసంబును గడచిపోయెదవు. దిగంతముల జారగొనెదవు నీకట్టి గమనశక్తి గల్గినను వివేకముచే గాకబోయినను భ్రమకలిగినైన నేవేళనుండైను యాత్మస్వరూపమైయున్న పరబ్రహ్మమును స్మరింపవెందులకు? పరబ్రహ్మచింతనముచే యాత్మతృప్తి నొంది యుండుదునుగదా.

౯ నిత్యానిత్యవస్తువిచారము.

శ్లో. కిం వేదైః స్మృతిభిః పురాణపఠనైః శాస్త్రైర్మహావిస్తరైః
స్వర్గగ్రామకుటీనివాసఫలదైః కర్మక్రియావిభ్రమైః
ముక్త్వైకం భవదుఃఖభారరచనావిధ్వంసకాలానలం
స్వాత్మానందపదప్రవేశకలనం శేషా వణిగ్వృత్తయః. 71

ఉ. శ్రీమహితశ్రుతిస్మృతుల ♦ చే బహుశాస్త్రపురాణయుక్తిచే
నేమిఫలంబు లౌక్యజన ♦ వృత్తికి నీ దగు నిర్జరాలయ
గ్రామకుటీనివాసఫల ♦ కర్మముచే ఫలమేమి జన్మదుః
ఖామయభేషజాక్షయమ ♦ హాసుఖ మొక్కటి దక్క నన్నిటన్.

తా. వేద, శాస్త్ర, శ్రుతి, స్మృతి, పురాణాది సద్గ్రంథపఠనవలనగాని, స్వర్గము వకెనయగు పల్లెటూరుయందుండి స్నానాది నిత్యకర్మల నిర్వర్తించినను, నిష్ప్రయోజనమేగాని ప్రయోజన మావంతయు లేదు. పూర్వకర్మల వలనగలుగు సంసార దుఃఖ

సమూహములు గాలాగ్నివలె పోగొట్టునది యాత్మస్వరూపానందానుభవము పొందుట యొక్కటియేదక్క మిగిలినవన్నియూ వ్యర్థములుగదా?

శ్లో. యదా మేరు శ్శ్రీమా న్నిపతతి యుగాంతాగ్ని వలితః
సముద్రా శ్శుష్యంతి ప్రచురమకరగ్రాహనిలయాః
ధరా గచ్ఛ త్యంతం ధరణిధరపాదై రపిధృతా
శరీరే కా వార్తా కరికలభకర్ణాగ్రచపలే 72

చ. స్థిరతరమైన మేరువు న ♦ శించు యుగాంత కృశాను కీలలన్
వరమకరాకరంబు లగు ♦ వారినిధానములెల్ల నింకు భూ
ధరములచే ధరింపబడి ♦ ధారుణి పోడిమి దప్పుగావునం
గరి కలభశ్రవచ్ఛపల ♦ కాయమునం దిక వార్తలేటికిన్. 72

తా. స్థిరమయిన మేరుపర్వతము ప్రళయాగ్నియందు నీరగుచున్నది సర్వజల జంతువుల కాటపట్టయిన మహాసముద్రము ప్రళయాగ్నివలన నెండిపోవుచున్నది. సప్తకుల పర్వతములపై నిలచియున్న భూమి నాశన మగుచున్నది. ఇట్టివానికే చంచలము కలిగియుండగా యేనుగు పిల్ల చెవికొనవలె నతిచంచలమగు కాయము నశింపదని యాయూహ?

శ్లో. గాత్రం సంకుచితం గతి ర్విగళితా భ్రష్టాచ దంతావలి
ర్దృష్టి ర్నశ్యతి వర్ధతే బధిరతా వక్త్రంచ లాలాయతే
వాక్యం నాద్రియతే చ బాంధవజనో భార్యా న శుశ్రూషతే
హా కష్టం పురుషస్య జీర్ణవయసః పుత్రోప్యమిత్రాయతే.

చ. తనువు ముడుంగు బాదగతి ♦ దప్పును దంతము లూడు జీకటుల్
గనుగవ వర్తిలుం జెవుడు ♦ గ్రమ్మును జొంగలు గాఱు మోమునన్
జనములు మాట చేకొనరు ♦ సన్నిధి జేరదు భార్య పుత్రుడుం
గొనకొని శత్రువట్ల తిరు ♦ గుం గడుంగష్టము వృద్ధదేహికిన్. 73

తా. వృద్ధత్వమునందు దేహము ముడుచుకొనును నడక త్రొట్రిల్లుచున్నది. పండ్లూడి పోవుచున్నవి చత్వార మావహించుచున్నది. బధిరత్వము బాధించుచున్నది.

నోటినుండి జొల్లు గారుచున్నది బంధువులు జెప్పిన మాట నాలకింపడు భార్యగూడ నుపచరింపదు. కన్న కుమారుడు పరవశత్వము నొందును. ముదుసలి కష్టము వర్ణింపఁ దరముగాదు. ఇంతకన్నా శేషమైన తరము గాదుగదా?

శ్లో. వర్ణంసితంశిరసివీక్ష్యశిరోరుహాణాం
స్థానంజరాపరిభవస్య తదాపుమాంసమ్
ఆరోపితాస్థిశకలం పరిహృత్యయాన్తి
చండాలకూపమివదూరతరంతరుణ్యః. 74

ఆ. కురులతెలుపుఁజూచి ♦ కొడుకుగాఁడు వీఁడని
ముసలివాని విడిచి ♦ ముదితలెల్ల
దూరముగఁ దొలంగు ♦ దురుసాస్థిశకలమా
మాలనూతివిడిచి ♦ మలఁగుభంగి. 74

తా. కాంతలు వృద్ధుని నెరసిన కేశంబుల పరికించి వీడు పాతుడు కాడనివిడచి పంచముని నీరువాడు నూతి చెఱఁ బెట్టుటవలె దూరముగా పోదురు

శ్లో. యావత్స్వస్థ మిదం కళేబరగృహం యావచ్చ దూరే జరా
యావ చ్చేంద్రియశక్తి రప్రతిహతా యావత్క్షయో నాయుషః
ఆత్మశ్రేయసి తావదేవ విదుషా కార్యః ప్రయత్నో మహాన్
ప్రోద్దీప్తే భవనే తు కూపఖననం ప్రత్యుద్యమః కీదృశః 75

చ. ధృతిగొని రోగముల్ జరయు ♦ దేహము నొంపకముందె యింద్రియ
ప్రతిహతి లేకముందె తన ♦ ప్రాణ విరామము కాకముందె పం
డితజనుఁ డాచరింపఁదగు ♦ శ్రేయఃప్రయత్నము ముక్తికై మహో
ద్ధతశిఖ నిల్లు గాలుతఱిఁ ♦ దాలిమి నూతులు ద్రవ్వఁబోవునే 75

తా. శరీరము రోగములులేక యెంతకాలము బలీయముగా యుండునో యెంతకాలము వృద్ధాప్యము రాక యుండునో యింద్రియము లెట్టుల సమర్థముగా యుండునో, ఆయువెంతకాలము క్షీణింపక యుండునో యంతలోపలనే తనశ్రేయ

స్సాధనమునకు గడంగవలయును. ఎట్లు ప్రథమమున ప్రయత్నించక అంత్యదశయందు ప్రయత్నించినచో యిల్లు కాలుచుండగా నూతిత్రవ్వినట్లగును.

శ్లో. తపస్యంతస్సంతః కిమధినివసామస్సురనదీం
గుణోదారాన్దారాను తపరిచరామస్స వినయం
పిబామశ్శాస్త్రౌఘానుతవివిధకావ్యామృతరసా
న్నవిద్మః కింకుర్మః కతిపయనిమేషాయుషిజనే. 76

మ. తపముల్ సేయుచు దేవతాతటిని చెం • తన్ నిల్తుమో కాక దా
రపరత్వంబుననుందుమో వివిధశా • స్త్రశ్రీవ్యకావ్యామృతం
బుపభోగింతుమొ యేమిసేతుమొహితం • బూహింపఁగా లేమని
త్యపులోకంబున మానవుల్ మితనిమే • షాయుష్కులై యుండగన్.

తా. వరుల స్థిరమగు జగంబున పరిమితితోఁగూడిన కొన్నిరెప్పపాటుల కాల మాయువుఁగలిగియుండుటంబట్టి తపంబొనర్చుచు గంగానదీతీరమునందుందుమా! లేక యనేకశాస్త్రములు వినదగిన కావ్యములు ననెడి యమృతము ననుభవించుచుందుమా! ఇందేది చేయుటకును నిష్టమయినదానిని నిర్ణయింపజాలము.

శ్లో. దురారాధ్యాశ్చామీ తురగచల చిత్తాః క్షితిభుజో
వయం తు స్థూలేచ్ఛా స్సుమహతి పదే బద్ధమనసః
జరా దేహం మృత్యు ర్హరతి దయితం జీవిత మిదం
సఖే నాన్య చ్ఛ్రేయో జగతి విదుషో న్యత్రతపసః. 77

ఉ. వాజిచలస్వభావు లగు • వారు ప్రసన్నులుగారు భూపతుల్
రాజసవృత్తి మానరు దు • రాశయు నెక్కుడు మాకు సొమ్ముపై
దేజమడంచు వృద్ధదశ • దీకొని ప్రాణము నొంచుఁ గాలుఁడు
వ్యాజతపంబు కన్న భువి • నాత్మ హితంబగు కృత్యమున్నదే. 77

తా. వాజివలె నిలుకడలేని మనస్సులుగలిగిన రాజుల యనుగ్రహము సంపాదించుట యెంతయు గష్టము. మనకు యాశయత్యధికమై గొప్పపదవులు గావలయును

మన స్సువిశ్శూరుచుండును వృద్ధత్వ మాకహించి దేహము జీర్ణింపఁ జేయుచున్నది. అత్యంత ప్రియమగు ప్రాణమును మృత్యువు వెన్నాడుచున్నది. కావున నో పేస్త కాడా బుద్ధిమంతులకు తపస్సే శ్రేయస్సాధనమని యెఱుంగవలెను.

శ్లో. మానేమాయినిఖండితే చనసునివ్యర్థం ప్రయాతేర్థిని
క్షీణేబంధుజనే గతే పరిజనేనష్టేశనై ర్యౌవనే
యుక్తం కేవలమేతదేవ సుధియాంయజ్జహ్నుకన్యాపయః
పూతగ్రావగిరీంద్ర కన్దరదరీకుంజే నివాసః క్వచిత్. 78

ఉ. మానముగ్రుంగఁగా ధనము ♦ మట్టముగా నిజబాంధవాశ్రితుల్
దీనతఁజెందియేఁగ నతి ♦ ధిప్రకరంబు నిరాసమైజనన్
మానుగజవ్వనం బరుగ ♦ మాన్యునకుండగు జహ్నుకన్యకా
నూనతరంగ పూతశలి ♦ తోపల శైలనికుంజ వాసముల్. 78

తా. మనోబలంబు పోవురీతి డబ్బు తగ్గునట్లు తనచుట్టములు నాశ్రితులు దైన్యతతోఁ జనునట్లు యాచక సమూహ మాసవిడుచుకొని పోవునట్లు జవ్వనము వెడలునట్లును బూజ్యుఁడగువాఁడు గంగానదియొక్క యాధికమైన యలలచేత బవిత్రమయినట్టియు మనోహర మయినట్టియు శిలలందు కొండలందు బొదరిళ్ళయందు నుండతగును.

శ్లో. రమ్యా శ్చంద్రమరీచయ స్తృణవతీ రమ్యా వనాంతస్థలీ
రమ్యం సాధుసమాగమాగతసుఖం కావ్యేషు రమ్యాః కథాః
కోపోపాహితబాష్పబిందుతరళం రమ్యం ప్రియాయా ముఖం
సర్వం రమ్య మనిత్యతా ముపగతే చిత్తే న కించిత్పునః. 79

ఉ. మంచివి పండువెన్నెలలు ♦ మంచివి పుష్పవనప్రదేశముల్
మంచిది సాధుసంగమస ♦ మాగతసౌఖ్యము చాటువాక్యముల్
మంచివి మంచి దశ్రుయుత ♦ మానవతీముఖ మీసమస్తమున్
మంచిది గా దనిత్య మని ♦ మానసవృత్తి నెఱుంగువారికిన్. 79

తా. చంద్రుని వెన్నెలలు, పచ్చగాయుండు నడవిశట్టులు సజ్జలస్నేహమువలని సుఖము, కావ్యములందలి కథలును, ప్రణయంపు గోపమువలన వచ్చినకన్నీటి బిందు

వుతోఁ గూడిన ప్రియురాలితో సంభోగమును, నివియన్నియును రమ్యకృత్యంబులే యగును. కాని యవి యనిత్యములని దోఁచినా యవిరమ్యములు కానేరవు.

శ్లో. రమ్యం హర్మ్యతలం న కిం వసతయే శ్రావ్యం న గేయాదికం
కిం వా ప్రాణసమాసమాగమసుఖం నైవాధికప్రీతయే
కింతు భ్రాంతపతంగపక్షపవనవ్యాలోలదీపాంకుర
చ్ఛాయాచంచల మాకలయ్య సకలం సంతో వనాంతం గతాః. 80

ఉ. సంతతమున్ సుఖం బొసగ ♦ జాలవె చాల విశాలసౌధముల్
కాంతలసంగమున్ మధుర ♦ గానముల్ వివరించిచూడ సం
భ్రాంతపతంగపక్షభవ ♦ మారుతఘాతవిధూతదీపికా
కాంచిచలంబు సర్వమని ♦ కానల కేగిరి పండితోత్తముల్. 80

తా. సుఖకాలక్షేపమునకు మంచి రమ్యహర్మ్యంబులును, శ్రవణానందమగు గానములును, మిగుల సంతుష్టి నందుటకు గబ్బిగుబ్బలుగల వరాంగ్ర సంగమసుఖంబును, సుఖంబులు కానేరవు. అందుచే సుజనులును, మిడుతల యీకల గాలిచే జలించు దీపమువలె నివియన్నియు జంచలములని కాననములకు బోయిరి.

---

10 శి వా ర్చ న ము.

శ్లో. ఆసంసారం త్రిభువన మిదం చిన్వతాం తాత తాదృ
జ్ఞైవాస్మాకం నయనపదవీం శ్రోత్రమార్గం గతో వా
యోయం ధత్తే విషయకరిణీగాఢరూఢాభిమాన
క్షీబస్యాంతఃకరణకరిణ స్సంయమాలాన లీలామ్. 81

మ. తగ సంసారము నాదినుండియును ద ♦ త్తత్కర్మసంయుక్తి ము
జ్జగముం ద్రిమ్మరు మాకుఁ గానఁబడఁ డే ♦ చందంబునం గర్ణమా

శా. శాంతారావనిశీథకాలముల భా ♦ స్వత్సాంద్రచంద్రాత పా
క్రాంతస్వచ్ఛమరున్నదీపులినయో ♦ గ్యక్షోణిఁ గూర్చుండి జ
న్మాంతోద్వేగుల మైనమేము శివశి ♦ వ్యాప్తోక్తితో నెప్పుడ
త్యంతానందభవాశ్రుసంకులదశా ♦ వాప్తిన్ సుఖం బందుమో. 85

తా. రాత్రులందు ధ్వనులన్నియు నడగిన పిదప ధవళకాంతులతోఁ గూడిన వెన్నెలచే దెల్లగా బ్రకాశిల్లుచున్న గంగానది యిసుకదిన్నెయందు గూర్చుండి మేము సంసారసాగరము దాటశక్యముగానిదని చింతించుచు “శివ శివ శివ” యని ధ్యానించుచు యందుచే గలుగు నానందబాష్పము లుప్పతిల నేత్రములు జాలుకొన్న వారమగుట యెన్నడో గదా?

శ్లో. వితీర్ణే సర్వస్వే తరుణకరుణాపూర్ణహృదయా
స్స్మరంత స్సంసారే విగుణపరిమాణాం విధిగతిమ్
వయం పుణ్యారణ్యే పరిణత శరచ్చంద్రకిరణా
స్త్రియామా నేష్యామో హరచరణ చింతైక శరణాః. 86

చ. కలధన మంతయున్ సెలవు ♦ గా నిడి నూత్నకృపాప్రపూర్ణచి
త్తుల మయి సంసృతిం గుశల ♦ దూరపపాకము గాఁగ దైవముం
దలచుచు గానలో శివప ♦ దస్మృతి నిష్ఠుల మై నయింపగా
గలము శరత్ప్రసన్నమిహి ♦ కాకరరమ్యము లైనరాత్రులన్. 86

తా. మేము మెత్తనిమానసంబునుగలిగి యాచకులకు ధనమంతయు నొసంగి, సంసారమునందు దైవము సేయు కష్టపుగంపగల మనసునదలంచుచు వానినిరోసి తపోవనముఁ జేరి శివచరణారవింద యుగళధ్యానమే రక్షణోపాయముగా యుంచుకొని శరదృతువునందలి పండువెన్నెలలతోఁ గూడిన రాత్రుల నానందముతో గడుపుదుము. ఆభాగ్య మెన్నడుగలుగునో తెలియరాదు.

శ్లో. కదా వారాణస్యా మమరతటినీరోధసి వస
న్వసానః కౌపీనం శిరసి నిదధానోంజలిపుటం
అయే గౌరీనాథ త్రిపురహర శంభో త్రినయన
ప్రసీదేతి క్రోశ న్నిమిషమివ నేష్యామి దివసాన్. 87

ఉ. శ్రీనుతకాశియం దమర ♦ సింధువుచెంగట నిల్చి గోచినిం
బూని పవిత్రమమ్ముద్రఁ దల ♦ మోపి పురాంతక పార్వతీశ శం
భో నిటలాక్ష రక్ష యని ♦ మొఱ్ఱలు పెట్టుచు నిశ్చలాను సం
ధానత యెన్న డే గడపె ♦ దక్క దినముల్ నిమిషంబులై వడిన్. 87

తా. కాశీపురంబున గంగాతీరమున నివసించుచు గోచిని ధరించి తలయందు చేమోడ్చునుంచి ఓపార్వతీశా! త్రిపుర సంహారణా! హేశంభో! నిటలాక్షా! ప్రసన్నుండవు కమ్మని బిగ్గరగ నరచెడి దినములు క్షణముపలె గడచిపోవుట యెప్పుడు గలుగునోకదా.

శ్లో. స్నాత్వాగాంగైః పయోభిశ్శుచిః సుమఫలై రర్చయిత్వావిభోత్వాం
ధ్యేయే ధ్యానం నియోజ్య క్షితిధరకుహరగ్రావపర్యంకమూలే
ఆత్మారామః ఫలాశీ గురువచనరత స్త్వత్ప్రసాదాత్స్మరారే
దుఃఖం మోక్ష్యే కదాహం సమకరచరణే పుంసి సేవాసముత్థమ్. 88

ఉ. వేలుపుటేటఁ దోఁగి సుప ♦ విత్రఫలాదులఁ బూజచేసి ని
న్నోలి మనంబులో నిలిపి ♦ యోగ్య గుహాశిలయందు నాత్మ సం
శీలుడనై ఫలాశినయి ♦ శ్రీగురు వాక్యరతుండనై మహీ
పాలక సేవన శ్రమముఁ ♦ బాసెద నెన్నఁడు మన్మథాంతకా. 88

తా. ఎన్నడు గంగాజలంబులందు స్నానమాచరించి, పరిశుద్ధములగు ఫలపుష్పములతో నిన్ను బూజించి, నీపదారవిందములు ధ్యానించుచు, పర్వతగుహాలందలి రాతి సెజ్జపయి సుఖముగాగూర్చుండి, విషయవాంఛలు మాని, యాత్మస్వరూపమునందే ధ్యానసక్తిగలిగి దేహధారణముకొరకు ఫలమూలంబు లాహారముగాగొని, గురూపదేశమును సదా ధ్యానించుచు, నావలె సమస్తావయవములుగలిగిన యొకపురుషుని గొలుచుటవలన దుఃఖమును, మన్మథాంతకా! నీయనుగ్రహ పాత్రుడనై యెప్పుడు వీడుదునో కదా!

శ్లో. ఏకాకీ నిస్స్పృహశ్శాంతః
పాణిపాత్రో దిగంబరః

కదా శంభో భవిష్యామి
కర్మనిర్మూలనక్షమః. 89

తే. గీ. ఒంటి దిరుగుచుఁ గోరిక ♦ లుజ్జగించి
శాంతిఁ జేకొని పాణి భా ♦ జనుడనై ది
గంబరుడనై సమస్తక ♦ ర్మంబు లెపుడు
మొదలు చెడఁ ద్రుంతుఁ బరమేశ ♦ సదయహృదయ. 89

తా. హే! శంభో! నేను నిస్సంగుడనై, నిరాశాపరుండనై, శాంతాత్ముండనై, భిక్షమెత్తుకొని దిగంబరుడనై, పూర్వకర్మములెల్ల నిర్మూలింపజాలు టెప్పుడో కదా.

శ్లో. పాణిం పాత్రయతాం నిసర్గశుచినా భైక్షేణ సంతుష్యతాం
యత్రక్వాపి నిషీదతాం బహుతృణం విశ్వం ముహుః పశ్యతామ్
అత్యాగేపి తనో రఖండపరమానందావబోధస్పృశా
మధ్వా కోపి శివప్రసాదసులభ స్సంపత్స్యతే యోగినాం. 90

చ. హితునకుఁ బాణిపాత్రస కం ♦ నిచ్చునకుం శుచిభైక్షమాత్రతో
ప్రీతునకు నెట్టితావున వ ♦ సించెడు వానికి విశ్వముం దృణ
ప్రతినిధి జేయువానికిఁ బు ♦ రస్థితుఁ డయ్యు నఖండ సౌఖ్య సం
గతుఁడగు యోగి కేర్పడునొ ♦ కానొకమార్గము శంభుసత్కృపన్ 90

తా. అరచేయినే పాత్రగా నుంచుకొని పవిత్ర భిక్షవలననే తృప్తినొంది, ప్రదేశభేదములేక కూర్చుండుచు, క్షణక్షణము జగమునంతయు దృణప్రాయముగా జూచుచు, బ్రహ్మానంద జ్ఞానమనుభవించుచు నుండెడి యోగులకు చెప్పశక్యము గాని మోక్షమార్గము శంభుకృపవలన నత్యంత సులభముగా లభించును.

11 అవధూతచర్య.

శ్లో. కౌపీనం శతఖండజర్జరతరం కంథా పునస్తాదృశీ
నైశ్చిత్యం నిరపేక్షభైక్షమశనం నిద్రా శ్మశానేవనే
స్వాతంత్ర్యేణ నిరంకుశం విహరణం స్వాంతం ప్రశాంతం సదా
స్థైర్యం యోగమహోత్సవేపిచ యది త్రైలోక్యరాజ్యేనకిం. 91

శా. కౌపీనంబును జీర్ణకంథయు నపే • క్షాశూన్య భైక్షంబు జిం
తాపాయంబు వనశ్మశానముల ని • ద్రావాప్తి దుర్వార స
ద్వ్యాపారంబుఁ బ్రశాంతచిత్తమును యో • గారూఢియున్ వృత్తిసం
క్షేపంబుంగలదేని యోగికిఁ ద్రిలో • కీప్రాభవం బేటికిన్. 91

తా. సహస్రాక్షులు గలిగినగోచిగాని, బొంతయుగాని, విషయచింత లేకుండుటయు, బిచ్చపుదిండి, ప్రేతభూమియందో లేక కాననములందుగాని నిదురించుటయు, స్వేచ్ఛగా దిరుగుటయు, నిర్మలమగు మనస్సు గలిగియుండుట, యోగాభ్యాసమువలన నిలుకడగాని యుండిన త్రిలోక రాజ్యాధిపత్యము వచ్చినను యోగి దృణప్రాయముగా జూచును.

శ్లో. బ్రహ్మాండ మండలీ మాత్రం
కిం లోభాయ మనస్వినః
శఫరీ స్ఫురితే నాబ్ధిః
క్షుబ్ధో న ఖలు జాయతే. 92

క. మండల మాత్రంబగు బ్ర
హ్మాండము లోభకరమగునె • యతి ధీరునకున్
నిండు సముద్రము జలచర
తాండవగతిచే విలోడి • తము గాదు గదా! 92

తా. మహాసముద్రమునందు యొకచేప యెదురుటచే సముద్రము చలింపనట్లు ఆత్మజ్ఞానము బొందినధీరుని బ్రాంతసమూహములకధికారిగా యుంచిరైనను కలచ జాలదు

శ్లో. మాతర్లక్ష్మి భజస్వ కంచి దపరం మత్కాంక్షిణీ మాస్మభూ
ర్భోగేషు స్పృహయాళవస్తవ వశే కానిస్పృహాణామసి
సద్యస్స్యూత పలాశ పత్రపుటికా పాత్రే పవిత్రీకృతే
భిక్షాసక్తుభిరేవ సంప్రతి వయం వృత్తిం సమీహామహే 93

క. అమ్మా లక్ష్మీ నమస్కా
రమ్ములు గావించి నిన్ను ♦ ప్రార్థించెద నా
నెమ్మదిలో విద్యారూ
పమ్మున నేలుకొను ముఖ్య ♦ ఫలమదియకదా. 93

తా. అమ్మా! లక్ష్మీ! మమ్మువిడిచి మరెవ్వరినైన గొలువుము మమ్ము గోరకుము! ఏమన భోగాసక్తిగలవారే నీకిష్టులుగాని, భోగాశలేని మాకును నీకును సంబంధమేమి! నీవులేకున్నచో మాజీవితము జరుగదని యనకుము. ఇప్పుడు మేము పవిత్రము మోదుగాకుల పాత్రగాజేసుకొని బిచ్చమెత్తుకొని దాన మాజీవితము గడుపవలచుకొని యున్నాము. ఇట్లు జీవించు మాకు నీతోటి సంబంధమేమి?

శ్లో. మహీ రమ్యా శయ్యా విపుల ముపధానం భుజలతా
వితానం చాకాశం వ్యజన మనుకూలోయ మనిలః
స్ఫురద్దీప శ్చంద్రో విరతివనితాసంగముదితః
సుఖీ శాంత శ్శేతే ముని రతనుభూతి ర్నృప ఇవ. 94

చ. ధరణి విశాలతల్పము పధానము బాహువు నింగి చందువా
సురటులు గంధవాహములు ♦ శోభన దీపము చంద్రుడుండగా
విరతివధూమణిం గలసి ♦ వేడుక మీఱ సుఖించి శాంతుడై
నిరుపమలీల యోగిశయ ♦ నించు మహీపతి మాడ్కి వడిన్. 94

తా. మూనికి నేలయే పాన్పు. లతవలె నిడుపైన భుజమే తలగడ. ఇంపుగా వీచెడిగాలియే వీవన. చంద్రుడే దీపము. విరక్తియనెడి స్త్రీసంభోగమువలన సంతుష్టాంతరంగుడైయుండు యాముని సర్వసంపన్నుండైన సార్వభౌమునింబోలి సుఖమున నిదురించును.

శ్లో. భిక్షాశీ జనమధ్యసంగరహిత స్స్వాయత్తచేష్టస్సదా
హానాదానవిరక్తమార్గనిరతః కశ్చిత్తపస్వీ స్థితః
రథ్యాకీర్ణవిశీర్ణజీర్ణవసనై స్సంప్రాప్తకంథాసనో
నిర్మానో నిరహంకృతి శ్శమసుఖాభోగైకబద్ధస్పృహః. 95

శా. హానాదాన విరక్త మార్గ నిరతుం ◆ డక్షయ్య భిక్షాశి నా
ధీనార భుఁడు లోక సంగ దురితా ◆ తీతస్వభావుండు ర
థ్యాకీర్ణవిశీర్ణవస్త్రకృతకం ◆ థాసీనుఁడాత్మాంకుర
ధ్యానాసక్తుఁ డొకానొకండు విగతా ◆ హంకారుఁ డొప్పున్ భువిన్.

తా. బిచ్చమెత్తుకొని దేహయాత్రగడుపుచు సర్వజనానుగ్రహపాత్రుఁడై సర్వేంద్రియముల లోబరచుకొని హేయోపాదేయములు బాఱద్రోలి చింకిగుడ్డతో నిర్మించిన బొంత గట్టుకొని, యభిమానాహంకారములనణచి శాంతముచే వచ్చుయానంద మనుభవించుచు నుండువాడు యెవఁడో యొక డరుదుగాయుండును.

శ్లో. చండాలః కిమయం ద్విజాతి రథవా శూద్రోథ కిం తాపసః
కిం వా తత్వవివేకపేశలమతి ర్యోగీశ్వరః కోపికిం
ఇత్యుత్పన్నవికల్పజల్పముఖరై రాభాష్యమాణా జనై
ర్న క్రుద్ధాః పథి నైవ తుష్టమనసో యాంతి స్వయం యోగినః. 96

ఉ. మాలఁడొ వీఁడు విప్రకుల ◆ మండనుఁడో మఱి శూద్రుఁడో తప
శ్శీలుఁడొ సిద్ధుఁడో యనుచు ◆ జెంతలఁ జేరి వికల్పజల్పవా
చాల జనంబులాడఁగ వె ◆ సం గుపితాత్ములు గారు సమ్మదో
ద్వేలురుగారు మిన్నక భు ◆ విన్ విహరింతురు యోగిపుంగవుల్. 96

తా. జనులు మార్గమున బోవుయోగుల జూచి వీడు చండాలుడా? బ్రాహ్మణుడా? శూద్రుడా? తపస్వియా? పరమార్థమును గోరెడి యోగిపుంగవుడా? యని తమ్మాక్షేపింపగా కోపముగాని సంతోషముగాని లేక తలవంచుకొని పోవుదురు.

శ్లో. హింసాశూన్య మయత్నలభ్య మశనం ధాత్రా మరుత్కల్పితం
వ్యాళానాం పశవ స్తృణాంకురభుజ స్సృష్టా స్థలీశాయినః
సంసారార్ణవలంఘనక్షమధియాం వృత్తిఃకృతా సా నృణాం
యా మన్వేషయతాం ప్రయాంతి సతతం సర్వే సమాప్తింగుణాః.97

చ. చిలువల గాలిమేపరులఁ ♦ జేసి తృణాంకురభోజనంబు భూ
తలశయనంబు గోవులకు ♦ దామర చూలి విధించెఁ దత్త్వపే
శలమతులైన వారలకు ♦ సన్నుతవృత్తిఘటించె దానిచే
దొలగు రజస్తమోజనిత ♦ దోషము లెల్ల భజించువారికిన్. 97

తా. పాములు, భూమియందు బరుండు జంతువులు, అవివేకము గలవగుటచే వాని కేప్రాణిహింసయులేని గాలిని గడ్డిని సృజించినాడు. సంసార సాగరమునుండి దరింజేయునట్టి జ్ఞానాత్ములకు వారిశక్తులన్నియు బూర్ణముగా జేర్చి పడయుందగిన బ్రతుకుగల్గించి యున్నాడు.

శ్లో. గంగాతీరే హిమగిరిశిలా బద్ధపద్మాసనస్య
బ్రహ్మధ్యానా ధ్యసన విధినా యోగనిద్రాం గతస్య
కిం తైర్భావ్యం మమసుదివసై ర్యత్రతే నిర్విశంకాః
కండూయంతే జరఠహరిణా స్స్వాంగమంగే మదీయే. 98

ఉ. శ్రీసురసింధుతీరమున ♦ శీతనగోపలసీమయందుఁ బ
ద్మాసన వర్తినై శివును ♦ పాస్తి యొనర్చుచు యోగనిద్రచే
భాసిలుచున్న నాతనువు ♦ పైఁ దమమేనులతీటదీఱ న
త్రాసములై కురంగములు ♦ రాపులు సేయుట గల్గునేకదా. 98

తా, గంగాతీరమున హిమగిరియందలి యొక శిలయందు పద్మాసనము వైచుకొని కూర్చుండి బ్రహ్మచింతనము జేయుచు సమాధియందుండగా యందలి ముసలిజింకలు

కదలక మెదలకయుండ నామేనిని నాకుచుండెడి దినములు నీకు ఎన్నడు ప్రాప్తించు నోకదా!

శ్లో. పాణిః పాత్రం పవిత్రం భ్రమణపరిగతం భైక్షమక్షయ్య మన్నం
విస్తీర్ణం వస్త్రమాశాదశకమపమలం తల్ప మస్వల్పముర్వీం
యేషాం నిస్సంగతాంగీకరణపరిణతస్వాంతసంతోషిణ స్తే
ధన్యా స్సన్య స్తదైన్యవ్యతికరనికరాః కర్మనిర్మూలయంతి. 99

ఉ. పాత్రము పాణిపంకజము ♦ భైక్షము భోజ్యమనల్పతల్ప మీ
ధాత్రి దిశాష్టకంబు పరి ♦ ధానమగున్ భువి నేరి కాసుచా
రిత్రల సంగతాగుణాధు ♦ రీణులు రీణసుఖానుభూతికిం
బాత్రులు మోహపాశముల ♦ బాసి దహింతురు కర్మబీజమున్. 99

తా. పాణియే పవిత్రమయిన పాత్రగాను, బిచ్చమెత్తుకొని తెచ్చుకొన్న అన్నమే తరుగనిదిగాన, పదిగన్కులే ము కిరీటి బట్టలుగాను భూమియే పాన్పుగాను గలిగి నిస్సంగమువలన పరిపాకమునొందిన మనస్సుగలిగి సంతసించు పుణ్యాత్ములు దైన్యముచే గలుగు కష్టములన్నియు విడచి జన్మపరంపరలంగూర్చు కర్మబంధముల నిర్మూలనము చేయుదురు.

శ్లో. మాత ర్మేదిని తాత మారుత సఖే తేజ స్సుబంధో జలః
భ్రాత ర్వ్యోమ నిబద్ధయేవ భవతామంత్యః ప్రణామాంజలిః
యుష్మత్సంగవశోపజాతసుకృతిస్ఫారస్ఫురన్నిర్మలా
జ్ఞానాపా స్తమ స్తమోహమహిమా లీయే పరబ్రహ్మణి. 100

మ. జననీ మేదిని తాత మారుత వయ ♦ స్యా వహ్ని చుట్టంబ జీ
వనమా సోదర తారకాపథమ భ ♦ వ్యపేమ సంధిల్ల మీ
కొనరింతుం జరమప్రణామము భవ ♦ ద్యోగస్ఫురత్పుణ్య సం
జనితజ్ఞాననిర స్తమోహతతి నై ♦ సద్బ్రహ్మముం బొందెదన్. 100

తా. మాతృసమానయగు నోభూమీ! పితృసమానవగు వాయూ! చెలిసమానవగు తేజమా! మంచిబంధువగు జలమా! తోబుట్టువగు నాకాశమా! ఇదిమీకు గడపటిసారి చేమోడ్చి మ్రొక్కెదను. మీతోడి స్నేహమువలన గలిగిన సుకృతముచే నాకుమిక్కిలి బ్రకాశించుచున్న విమలజ్ఞాన ముప్పతిలగా దానిచే అజ్ఞానాంధకారము గడచినవాడనై ఆనందస్వరూపమగు పరబ్రహ్మమందు లీనుడనగు చున్నాను.

ఉ. కూడిక చెంది కొన్నతమకూరిమికీర మదెట్లు పల్కిన
స్వేదుక చేయుచందమున నీదయఁ గాంచిననాకవిత్వమే
జాడ వహించి యున్నఁ గడు సమ్మదమే ఘటియించు నీకు బె
ద్దాడపురీనివాస నిజదాసశివంకర సోమశంకరా! 102

శా. తారామండలకుండలీశ్వర సుధాతారామరత్నోజ కాం
తారామర్త్యగజాఁబుజ పరిభవకాంతారామగౌర ప్రభా
దారాలంకృతవామ భాగ బుధమందారాగ యోగీంద్రబృం
దారాధ్యాంఘ్రిసరోరుహద్వితయ వేదారామఖేలత్ప్రికా! 102

మాలిని. పరిణుతకుధరకన్యాపాలసాదృశ్యహేతు
పరిణయభరశిరస్స వాప్రిపితాబ్జారిరేఖా
పరిణవనళినపీఠోపాంతసాంతత్యసేవా
చణహరివిధిరామాచామరోద్వీజ్యమానా! 103

క. సంతోషభాష్ప వారిని
రంతరదృగ్గలజభర్తృహరిసంయమిరాట్
శాంతస్వాంతనిశాంతని
శాంతోజ్జ్వలబోధదీప! శరవరచాపా! 103

—♦గద్య♦—

ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షవీక్షాపాత్ర యేనుఁగు
లక్ష్మణకవిరాజపౌత్ర తిమ్మనార్యపుత్ర వివిధ విద్వజ్జన
విధేయ లక్ష్మణకవి నామధేయ ప్రణీతంబయిన
సుభాషిత రత్నావళి కావ్యంబునందు వైరాగ్య
శతకంబున తృష్ణాదూషణాదిదశ
ప్రకరణంబులుగల
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

అధిక శ్లోకములు.

శ్లో. విశేకవ్యాకోశే వికసతి శమే శ్యామతితృషా
పరిష్వంగే తుంగే ప్రసరతి తరాం సా పరిణతిః
జరా జీర్ణైశ్వర్య గ్రసన గహనాక్షేపకృపణః
కృపా పాత్రం యస్యాం భవతి మరుతా మప్యధిపతిః.

మ. శమముం జారువివేక యుక్తిని వికా ♦ సంబొందఁగా దృష్ణ దు
శ్శమమౌ పట్టునువీడఁగాఁ గలుగు నా ♦ సౌఖ్యాతి రేకంపుఁ బా
కమునుం జూడ జరా విజీర్ణ విభవ ♦ గ్రాసాగతాక్షేప వి
శ్రమదీనంబగు వేల్పుఱేని దశయున్ ♦ జాలిం దగం జేయదే.

శ్లో. పురా విద్వత్తాసీదుపశమవతాం క్లేశహతయే
గతా కాలేనాసౌవిషయసుఖసిద్ధ్యైవిషయిణాం
ఇదానీం తు ప్రేక్ష్య క్షితితలభుజ శ్శాస్త్రవిముఖా
నహో కష్టం సాపి ప్రతిదిన మదోధః ప్రవిశతి.

చ. చదు వది తొల్లి శాంతి పర ♦ సంతతి వంతలఁ బొందుచుండె దాఁ
బదపడిఁ గామలోలజన ♦ పాళిసుఖంబులు గూర్పఁజొచ్చె న
య్యది మఱి శాస్త్రదూరమతు♦లౌ పతు లిప్పు డుపేక్షసేయఁగాఁ
బొదుపరి నాఁడు నాఁటికిని♦ బ్రుంగుమఁ గ్రుంగుచు నున్న దక్కటా.

శ్లో. అతిక్రాంతః కాలో లటభలలనాభోగసుభగో
భ్రమంత శ్శ్రాంతాస్స్మ స్సుచిర మిహ సంసార సరణౌ
ఇదానీం స్వస్సింధో స్తటభువి సమాక్రందనగిర
స్సుతారైః పూత్కారై శ్శివశివశివేతి ప్రతనుమః.

ఉ. చారుముఖీ సుఖైకరతి ♦ జానగు కాలము వోవు దెంచె సం
సారపుఁ ద్రోవఁ ద్రిమ్మరుటఁ ♦ జాల శ్రమంబునుగల్గె నింకఁ బూ
త్కార పురస్సరంబుగను ♦ దైవతరంగిణి తీరసీమనే
పారు నెలుంగునన్ శివశి ♦ వాయని కూయిదు వారమెంతయున్.

శ్లో. అహో ధన్యాః కేచిత్త్రుటితభవబంధవ్యతికరా
వనాంతేచిన్వాంతో విషమవిషయాశీవిషగతిం
శరచ్చంద్రజ్యోత్స్నాధవళగగనాభోగసుభగాం
నయంతే యే రాత్రిం సుకృతచయచింతైకశరణాః.

ఉ. దారితబంధులై విషయ ♦ దారుణసర్పవిమార్గదూరులై
భూరితపోవనంబునను ♦ బుణ్యచయైకపరాయణాత్మతన్
శారదచంద్రికాధవళ ♦ చారునభోపరిభాసమానమై
వారక వెల్గురేల్ గడపు ♦ వారలు మాయురె యెంతధన్యులో.

శ్లో. మహాదేవో దేవ స్సర దపిచ స్సైవామరసరి
ద్గుహా ఏవాగారం వసనమపి తా ఏవ హారితః
సుహృద్వా కాలోయంవ్రిత మిద మదైన్య వ్రత మితి
కియద్వా వక్ష్యామో వటవిటప ఏవాస్తు దయితాః.

మ. దివిషద్వాహిని మాకు వాహిని మహా ♦ దేవుండె దేవుండు బ
ల్లవియే మాకు గృహంబు నీదశ దిశ ♦ ల్బాగైన పుట్టంబు మ్మృ
త్యువ చూడంజెలికాఁడు సువ్రతమునేం ♦ తోయీయాఁబుదైన్యవ్రతం
బు విచారింపఁగ వేయునేల వటస ♦ ద్భూజంబె కంజాక్షియున్.

శ్లో. జ్ఞానం సతాం మానమదాదినాశనం
కేషాంచిదేత న్మదమానకారణం

స్థానం వివిక్తం యమినాం విముక్తయే
కామాతురాణా మతికామకారణం.

క. జ్ఞానమ్ము మద్యమానంబుల
మానుచు సుజనులకు చిచ్చు ♦ మఱికొందఱకున్
జ్ఞానికిఁ గామికి విజన
స్థానమ్ము ముక్తియును రక్తి ♦ దానొసగుగతిన్.

శ్లో. శయ్యా శైలశిలా గృహం గిరిగుహా వస్త్రం తరూణాం త్వచః
సారంగా స్సుహృదో నను క్షితిరుహాం వృత్తిః ఫలైః కోమలైః
యేషాం నైర్ఝర మంబుపాన ముచితం రత్యైచ విద్యాంగనా
మన్యే తే పరమేశ్వరా శ్శిరసి యై ర్బద్ధో స సేవాంజలిః.

చ. శిలదగు శయ్య యిల్లుగుహ ♦ చీరయునార చెలుల్ కురంగముల్
నలువగు పండ్ల నిర్ఝరజ ♦ లంబులమన్కియు మాఱుకేళికిం
జెలువయు విద్యయై యమరఁ ♦ జేతుల నొదల మోడ్చియున్నలం
గొలువక యుండువారలె యు ♦ కుంఠిత భూరి కృతార్థు లారయన్.

శ్లో. సత్యామేవ త్రిలోకీసరితి హరశిరశ్చుంబినీవిచ్ఛటాయాం
సద్వృత్తిం కల్పయంత్యాం వటవిటపిభవై ర్వల్కలై స్సత్ఫలైశ్చ
కోయం విద్వాన్విపత్తి జ్వరజనితరుజాతీవ్ర దుఃఖాసికానాం
వక్త్రం వీక్షేత దుస్థేయదిహినబిభృయాత్స్వేకుటుంబేనుకంపామ్.

చ. హరుతల సొకుపొకముడి ♦ యంచితకాంతుల మించుగంగయున్
దరి గలమ్రానిపండులను ♦ నారల నల్వగు ప్రొప్పుఁజూపనే
వెరవరి గాని పేదఱిమి ♦ వేదన బొక్కు బిడ్డలాం
డ్రురదయఁ జూడకుండినఁ గ ♦ డుం బెనువంతల దారిఁద్రొక్కునే.

శ్లో. ఉద్యానేషు విచిత్రభోజన విధి స్తీవ్రాతి తీవ్రంతపః
కౌపీనా వరణం సువస్త్రమమితం భిక్షాటనంమండనం
ఆసన్నం మరణంచ మంగళ సమం యస్యాంసముత్పద్యతే
తాంకాశీంపరిహృత్య హంత విబుధై రన్యత్ర కింస్థీయతే.

చ. అరిది మహాతపంబు చెలు ♦ వానెల దోటలఁ గుడ్పువిందుగా
గరువపుగోచి బల్వలువ ♦ గాఁ దిరిపం బది భూషణంబుగా
మరణము దాపు మంగళస ♦ మంబుగ సొంపలరారునెందు నా
యిరవగు కాశివీడి బుధు ♦ లేటికి నొండొక చోటనుండగన్.

శ్లో. నాయంతే సమయో రహస్యమధునా నిద్రాతినాథోయది
స్థిత్వా ద్రక్ష్యసి కుప్యతి ప్రభు రితి ద్వారేషు యేషాం వచః
చేతస్తా నపహాయ యాహి భవనం దేవస్య విశ్వేశితు
ర్నిర్దౌవారికనిర్దయాఖ్యపరుషం నిస్సీమ శర్మ ప్రదం.

శా. నీకుం గా దిది వేళ మంతనము సూ ♦ నిద్రించెడిన్ నాథుఁడుం
బోకే నిల్చియుఁ జూచితేఁ గినియుఁ బో ♦ పొమ్మన్నయవ్వాకిటుల్
వీఁకన్ వీడి మనంబవేగ చనుమా ♦ విశ్వేశు సద్మంబుకై
నీకుంగల్గు సుఖంబు కూ్రరుల రయన్ ♦ లేరందుదౌవారికుల్.

శ్లో. అకించనస్య దాంతస్య
శాంతస్య సమచేతసః
సదా సంతుష్ట మనస
స్సర్వా స్సుఖమయాదిశః.

క. దాంతుఁడు నకించనుఁడును
శాంతుఁడు సమచిత్తవృత్తి ♦ సంయుతుఁడు సదా

సంతుష్టుడునగు వానికి
సంతత మెల్ల దిశలు సుఖ ♦ సంతతి మయమున్.

శ్లో. ఉత్తిష్ఠ క్షణ మేక ముద్వహ గురుం దారిద్ర్య భారంసఖే
శ్రాంతస్తావ దహం చిరం మరణజం సేవేత్వదీయం సుఖం
ఇత్యుక్తోధన వర్జితే వ సహసా గత్వాస్మశానే శవో
దారిద్ర్యా స్మరణం వరం పరమితిజ్ఞాత్వైవ తూష్ణీంస్థితః.

శా. ఆరుంబేదరయొకండు ప్రేతమునుడా ♦ యంబోయి యోమిత్రయీ
దారిద్ర్యంబును గొమ్ము లెమ్ము మృతిచే ♦ తం గన్నసౌంపిమ్మువే
సారం జొచ్చితి నంచు వేడశవముం ♦ జావెంతయుకా మేలు మేల్
దారిద్ర్యంబున కంటె నంచు నదియుం ♦ దాబల్కకుండెం గదుకా.

శ్లో. ఏతా హసంతి చ రుదంతిచ కార్యహేతో
ర్విశ్వాస యంచిత పరంనచ విశ్వసంతి
తస్మాన్న రేణ కుల శీల సమన్వితేన
నార్య స్స్మశాన ఘటికా ఇవవర్జనీయే.

తే. గీ. చిగురుబోండులు కార్యంబు ♦ నిగుడు కొఱకు
నగుదు రేడ్తురు నమ్మింతురి ♦ నమ్మ రొరుల
గాన కుల శీల వంతుండు ♦ మాన వలయు
నారులను వల్లకాటి ప ♦ నంల్లబోలె.

శ్లో. క్వచిద్వీణా వాదః క్వచి దపిచ హాహేతి రుదితం
క్వచి ద్విద్వద్గోష్ఠీ క్వచిదపి సురామత్తకలహః

క్వచి ద్వాణీమారమ్యా క్వచిదపి గళత్పుష్టవపుషో
నజానే సంసారః కి మమృత మయః కిం విషమయః.

చ. ఒకయెడ వీణియల్ మెరయ ♦ నొక్కెడహాయని యేడ్పు విన్పువే
ఱొకయెడ సూరిగోష్ఠి మఱి♦యొక్కెడ త్రాగి యొనర్చు చివ్వయొం
డొకట బెడంగుఁ జేడియలు ♦ నొక్కట గుష్ఠముగాఱు నారులా
నొకటి యెఱుగరా దమృత ♦ మోమఱి సంసృతి దా విషంబొకో.

శ్లో. చలా లక్ష్మీ శ్చలాః ప్రాణా
శ్చలం జీవిత యౌవనమ్
చలాచలేచ సంసారే
ధర్మ ఏకో హి నిశ్చలః.

క. చలము సిరి చలము ప్రాణము
చల మరయఁగ జీవనంబు ♦ జవ్వన మటచం
చలమగు సంసారము నం
దలఁపగ నిశ్చలన మొక్క ♦ ధర్మము కాదే.

పుష్పగిరి తిమ్మకవి కృత

నీతిశతకము.

అవతారిక — ఏనుగు లక్ష్మణార్యుని నీతిశతకంబు నందలి పద్య రత్నంబులకంటె పుష్పగిరి తిమ్మనార్యుని నీతిశతక పద్యంబులు వాడుకలో లేకపోయినను నుత్తమంబులని పలువురచే కొనియాడబడుటచే నా పద్యంబులనిందు బొందుపరచుచున్నాను.

ఉ. శ్రీలసమానభానుశిఖిశీతమయూఖరుచుల్ గ్రమించి ది
క్కాలపదాద్యుపాధులనుగాంచక యంతము లేక జ్ఞానమా
త్రాంఘ్రిఘనాద్వితీయపరమాకృతి స్వానుభవైకగమ్యమై
చాల వెలుంగు శాంతమయశాశ్వత తేజముఁ గూర్చి మ్రొక్కెదన్.

ఉ. బోద్ధలు మత్సరోచ్ఛలితబుద్ధుల నూఁకొనబో రహంక్రియా
బద్ధులు గావునన్ బరులు బాళిమెయిన్ స్వినలేని బోధపు
న్బద్ధతి నుప్పొంగఁ దక్కున యపండితులొల్లరు సద్వివేదన
న్నద్ధ సుభాషితంబు లివి నాతనువందె యణంగుఁ గాకికన్.

ఉ. అజ్ఞుఁడు సజ్జనోక్తులెటులైననువినున్ సులభంబుగా విశే
షజ్ఞుఁడు దెల్పినంత సరసస్థితి నూకొను జ్ఞానలేశదు
ప్రజ్ఞల దుర్విదగ్ధుఁడగు పామరుఁడే గతి తెల్పబోయిన.
ప్రాజ్ఞతఁ జెందఁ దజ్ఞుడని బ్రహ్మయు రంజిలజేయ నోపునే

చ. మకరము కోఱనున్న పెనుమానికమైన హరింపవచ్చు దు
ష్కర చలదూర్మిఘోషయగు సాగరమైన దరింపవచ్చు తీ
వ్రప్రకుపితభోగినైన బువుదండవలె న్దలదాల్పవచ్చు బా
యక ప్రతికూల మూర్ఖహృదయంబది త్రిప్పగరాదొకప్పుడున్.

చ. ఇసుకఁ బ్రయత్నత న్బిడిచి హెచ్చుగఁ దైలముఁ గాంచవచ్చుఁ బె
ల్లెసఁగెడు దప్పి స్రుక్కి మృగతృష్ణ జలంబులు గ్రోలవచ్చు నల్
దెసలఁ జరించి యొక్కపుడు దే దొరకున్ శశపున్విషాణము
న్బొసఁగదు దుర్వివేకియగు మూర్ఖుని చిత్తము ద్రిప్పనేరికిన్.

ఉ. బాలిశు చిత్త మేజనుడు బల్మి సుధోక్తుల ద్రిప్పఁబూను వాఁ
డీలవణాబ్ధిఁ దీపుఘటియింపఁగ బూనును దేనెబొట్టుచే
బాలమృణాలతంతువునఁ బన్నగరాజముఁ గట్టఁబోవు వ
జ్రాలను బెజ్జముల్ నునుపఁజాలు శిరీషసుమాంతసంహతిన్.

చ. పరమహితంబుగాఁ దగునుపాయము ననిశంబధీనమై
పరఁగెడునట్టు లజ్ఞతకు బల్వగు కప్పడమొప్పఁజేసె ము
న్సరసిజగర్భుఁ డెట్లనిన సర్వమెఱింగిన వారి రచ్చలం
దెఱుఁగని వారి కాభరణ మెంచ విశేషపు మౌనమే కదా.

చ. ఎపుడొక యింతగంటినని యేనుఁగుగీతి మదించి యుంటినో
యపుడె సమస్త విత్ప్రభుఁడనైతి నటంచు మదించె నామనం
బెపుడొక యించుకించుక బుధేంద్రుల చెంతనెఱింగికొంటినో
యపుడె విమూర్ఖతాత్త దురహంకృతి వీడె జ్వరంబుకైవడిన్.

చ. తొరగెడు జొల్లున న్దడిసి దుష్టపుగంపున జేరరాక లోఁ
బురువులు గాఱ నంజుడును బోఁడిమి లేనినరాస్థిఁ జొక్కుచు
న్గొఱికెడు కుక్కపార్శ్వమునకు న్జనుదెంచిన యింద్రుఁగాంచిన
న్బొరయదు శంక క్షుల్లకులు బొందిన తక్కువ లెక్కసేతురే.

చ. సురపురినుండి శంకరుని జూటముజూటము వాసిగట్టుగ
ట్టురువడి పీడి భూమి భువినుండియు వారధి వార్ధి నిల్వక
య్యురగుఁలోకము న్బొరసియు న్మఱసె న్మఱి గంగ గావున
న్మఱకులు స్థానము ల్విడిచి నూఱుముఖంబుల గాసిఁ జెందరే.

చ. సురుచిర శాస్త్రపాఠ పరిశుద్ధవచస్కులు శిష్టదేయ ను
స్థిరనిగమాగము ల్గడుఁ బ్రసిద్ధులునౌ ఘనులేన్నృపాలుచే
బారసిరో లేమి యక్కొడవ భూపతిదే ఘను లైనవారి లే
మరసి పరీక్షకుండు వెల యల్పము సేసిన రత్న మల్పమే.

చ. కవఁబడ దెవ్వ రేబలిమి గైకొనవచ్చి నిచ్చలున్ సుఖం
బెనయఁగఁ జేయు నర్థులకు నిచ్చిన హెచ్చు యుగాంతవేళలం
దును జెడ దట్టివిద్య యనునూత్నధనంబు గడించి కొన్న వా
రిని సవరింప నేరని కుభృత్తులతో డపరోధమేటికిన్.

చ. అధిగతవేదశాస్త్ర పరమార్థుల బండితులైన వారి నీ
వధిప! నిరాకరింపవల దల్పతృణోపమనీదు లక్ష్మి య
య్యధికుల నడ్డగింపఁ గలదా మదవార్యసితోరుగండభా
కృ ధరః భేభ రాజములకుం బిసతంతు వదేమి యడ్డమో.

చ. అల కమలాసనుండు మదినల్క వహించిన నేని యంచపై
లలిత సరోజినీ వనవిలాస నివాసము మాన్పఁగాక దా
బలియుఁడనంచు దాని దగుపాలును నీరును నేర్పరించు నే
ర్పులఁ గలసుప్రసిద్ధ యశము న్హరియించుట కి న్సమర్థుఁడే.

చ. జలకము గంధముల్ గుసుమచారుశిరోజములున్ భుజాంగదం
బులు శశిగౌరహారముఖభూషలు మర్త్యుఁ నలంకరిం పలే
వలర నలంకరించు విమలాంచితసంస్కృతవాణియొక్కటే
పొలుపఱుసొమ్ము లెల్లఁ జెడిపోవదు వాక్యనుభూషణంబిలన్.

చ. నరులకు దాచిపెట్టినధనంబను జిక్కనిరూపు శ్రీయశ
స్కరియును భోగభాగ్యసుఖకారిణియున్ గురుకోటికి న్మహో

గురువు విదేశబంధువును గూర్చిన దైవము రాజవశ్యముం
వెరవు సువిద్యయే ధర నవిద్యుఁడె పో పశువర్గమిట్టిదే.

చ. క్షమ మది నున్ననేల కవచం బదియేటికి క్రోధమున్న దా
యమలయనేల చిచ్చు పరమౌషధమేల సుహృత్తు గల్గ మూ
ర్ఖమనుజుఁడున్న నేల ఫణి దివ్య మదేల సువిద్యయున్న సి
గ్గమరినసొమ్ము లేల కవితాఢ్యత గల్గిన రాజ్యమేటికిన్.

చ. పరిజనకోటిపైఁ గరుణ బంధులపై మొగమాట మల్పులం
దరతియుఁ బ్రీతి సాధుజనులం దిలఱేనియెడ న్నయంబు తెం
పరుల పయిన్ బుధాళియెడ నార్జవముం గురులందు నోర్పు బి
త్తరులెడ ధూర్తతం దెలుపు ధన్యులయందె తగు న్జగద్గతుల్.

చ. మతిగలజాడ్యముల్ చెరచు మాటలసత్యము గూర్చు మానము
న్నతి నొనయించు బాపములు నాశ మొనర్చు మనంబున న్బ్రస
న్నత గదియించు దిక్కులఘనంబుగఁ గీర్తులు నించు సాధుసం
గతి యిక నేవిశేషములు గల్గఁగఁ జేయదు మర్త్యకోటికిన్.

చ. చతురమతి ప్రసిద్ధము వచఃపరిశుద్ధి ప్రబంధవర్ధన
స్థితి కలనా సమృద్ధి రససిద్ధియుఁ గాంచి యగణ్యపుణ్యభా
గతులితకీర్తి దేహధరులై సుకవీశ్వరులెయ్యెడ న్జరా
మృతిజనితోగ్రభీతులు వహింపక యిప్పుడు నున్నవారిలన్.

ఉ. వాఁడె కులీనుఁ డుత్తముఁడు వాఁడె రసజ్ఞుఁడు వాఁడె యార్యుఁడున్
వాఁడె బహుశ్రుతుండు మఱి వాఁడె గుణాఢ్యుఁడు వాఁడె వక్తయున్
వాఁడు సురూపియంచు ధనవంతుని నందఱు నెంతు రెంతయుం
బోఁడిమి గాన సర్వగుణముల్ గనకాశ్రియ భూతముల్గదా.

ఉ. ఆఁకట నుఱ్ఱిక్కిన న్మదిమి సంగము చిక్కినఁ గష్టదుర్దశ
లోఁకిన గాంతిదక్కిన నసువ్రజము స్జనుచున్న డస్సిన
స్వీఁక మదేభకుంభపదవీపిశితస్పృహఁ జెందు సింగ ము
ట్జాఁకట వాడుపు ల్మెసవునో యభిమాని మృగేంద్రుఁ డెయ్యెడన్

ఉ. స్నాయువసాదు లల్పములు నంజుడులే దది పంకదూష్య మా
హేయపుటస్థిఁ గుక్క భుజియించుచు రంజిలు దాన తృప్తునుం
బాదుదు ప్రాప్తజంబుకము మాని మృగేంద్రము చించునేనుఁగన్
డాయుదు రెల్ల వారు కదుడస్సియు శక్తి కొలందికోరికల్.

చ. బలువిడి తోఁక ద్రిప్పి పతిపాదములూనుచు గ్రిందవాలుచు
న్వాలికిలి నేలపైఁబడుచు వేమఱునో యుదరంబె చూపుచు
న్బిలుకురు కుక్క కొక్కవడి పెట్టరు ధీరతఁ జూచుచున్ మదా
వళము భుజించు జాటుశతవాక్కుల బెన్గవణంబు లిమ్ములన్.

చ. ఎడతెగకిట్లు సంసరణ మిల్లపుడున్ బరివర్తిలంగ నే
యొడ మృతిఁబొంది యెవ్వఁ డుదయింపఁడు పుట్టకకేమి యెవ్వఁ డీ
పుడమి జనింపఁ దత్కులము భూరిసమున్నతిఁ జెందు వాని దే
యొడలును జన్మము న్బరుపు లొక్కొకవో బదికోట్లు పుట్టవే.

ఉ మాసర వాసనైన కుసుమస్తబకాకృతి రెండువృత్తుల
న్భాసిలు మానశాలియగు ప్రాజ్ఞుఁ డదెట్లనఁగా బురంబు దా
జేసిన సర్వలోకములు జెల్వగ నౌదల దాల్పనుండు న
య్యాసలు వాసిన న్దపసియై వనసీమల నుండు నెమ్మదిన్.

చ. అల గురుభార్గవప్రభృతు లైదుగురు న్మరువొంద వారిపై
వలుగక శీర్షమాత్రయుతు డయ్యునుజూడు విశేష విక్రమే

చ్ఛలుగల రాహుదైత్యపతి చంద్ర దినేంద్రుల బట్టు నిర్జర
స్థలమున బర్వవేళల యశంబున కింతె మహద్విరోధముల్.

చ. ఘనుఁ డహిభర్త భోగఫలకంబున దాల్చు జగంబులెల్ల నా
యన నలకూర్మరాజు చరమాంగమునన్భరియించు నాసుగుణా
ఢ్యుని ధరియించు ఘోణిమణి యాను దదంగభరంబనాదృతి
న్వనధి యయారె యార్యుల యుదార చరిత్రములా విచిత్రముల్.

ఉ. ఆకడ దండిక్లేశవశుఁడై కృశియింపఁగ గాంచుచున్న మై
నాకునకు న్పయోధి భువనంబులఁ గూలుట సర్వమా సడిం
జేకొనుకంటె దృప్త సురశేఖర భూరి శిఖి స్ఫులింగ కీ
లాకర భీకరోరుకులిశాహతి జచ్చిన గీర్తి గల్గదే.

చ. కరము బ్రకాశమొందు రవికాంత మచేతనమయ్యు జూచితే
యెఱ బఱి కంబు కోపమొక యించుక భానుఁడు పాదమూఁదినన్
గఱకఱి జెందినట్టు లధికత్వరమండెడుఁ జండతేజమున్
బొరసిన పూరుషుల్ పరులు పూనిమొనర్చు నవజ్ఞలోర్తురే.

ఉ. సింగముగన్న యక్కూఁదము చిన్నది యయ్యు నభంగవాసనా
సంగత భృంగదాన ఝరసంగమలీమసగండరంగమా
తంగ విభంగ భంగులకు దాటు బలాఢ్యులకిన్ స్వభావమీ
యంగు వయోవిశేషము పరాక్రమసంపదకుఁ బ్రధానమే.

చ. కులము రసాతలస్థలిని గూలిన మంచిగుణంబధోగతిం
బొలసిన శీలమద్రితటభూమిని జాఱి విదగ్ధమైన ద్వి
ట్కుల హరశౌర్యమందుఁ బిడుగుల్ పడినన్ గడుమేల్ ధనంబెకా
వలె నదిలేనిచోఁ దృణలవంబులుగా గుణకోటులిన్నియున్.

చ. కుమతులతోఁచరన్ నృపతి కూటమిచే యతి లాలనన్ సుతుం
డమహితవిద్య విప్రు డనదాత్మజుచేఁ గుల మల్పుచే సుశీ
లము త్రిప హేలచే గృషి యలక్ష్యతఁ జెల్మి ప్రవాసవృత్తి వి
య్యు మరతి దుర్ణయాప్తి సిరి యర్థము లీవిఁ బ్రమాదతన్ జెడున్.

చ. అనుపమ దానభోగవిలయంబులన న్దగు మూఁడు మార్గముల్
దనరు ధనంబునందది యుదారమతిన్ మనుజుండొసంగి దా
ననుభవిగావలెన్ బుధుల కర్థుల కావలె లేక మూలయిం
టనె పెనుఁగాంక్షదాఁప నది దక్కదు మూఁడవ త్రోవఁగైకొనున్.

ఉ. శాణవిలీఢరత్న మరిసందళితాంగ జయాఢ్యుఁడున్ మద
క్షీణగజంబు నిర్జలవిశీతలసైకతశారదాపగా
శ్రేణి కళావశిష్టశశి చెల్వుసిచే రతిఁజిక్కుబాల వి
శ్రాణనలీలఁ బేదగిలురాజులు మింతురు కార్శ్యమొందియున్.

ఉ. చేరెడుగంజికోస మొరుచెంగటి కేఁగుచు డస్సియున్నవాఁ
డే రమఁ జెంది వెన్క జగమెల్లఁ దృణంబుగ నెంచు నర్థముల్
మీఱిన యందునన్ దుదనులేక యణంగిన యందున న్నరున్
జేరును బెక్కవస్థలు గృశించుట మించుట దాననే కదా.

చ. తడవ నిబద్ధి యొక్కపుడు దబ్బఱ యొక్కెడ నిష్ఠురోక్తి లో
క్కెడఁ బ్రియవాద మొక్కపుడు హింసయొకప్డు దయాళుభావ మొ
క్కెడ ధనకాంక్ష యొక్కపుడు నిచ్చుట లొక్కెడ వెచ్చ మొక్కెడన్
గడన యొకప్డుగా గణికకైవడి నా నృపనీతి నైకతన్.

చ. ఇల యను ధేనువున్ బిదుక నిచ్చ జనించిన యేని రాజ నీ
వెలమిని దూడఁ బెంచినటు లెప్పుడు లోకము బ్రోవవయ్య నీ

వలన జనంబు లెస్సయయి వర్ధిలు చుండినఁ గల్పవల్లియుం
బలె సకలేప్సితార్థఫలవర్గము లీధర యీనకుండునే.

ఉ. భూరితరాజ్ఞకీర్తియును భూసురరక్షయుఁ బాత్రదాతయై
మీఱుట భోగమొందుటయు మిత్రులఁ బ్రోచుమనాఁగ లొప్పనీ
యాఱు గుణంబు లేన్నృపులయందు రహింపవొ వారినూర కే
యాఱడి గొల్వనేల గలదా ఫలమాశ్రితకోటి కెంతయున్.

చ. వనజభవుండు మున్నొసట వ్రాసిన దెంతయొ యంత కొంచమో
ఘనమొ సురాద్రినున్న మరుఘట్టముఁ జేరిన వచ్చు హెచ్చరా
దనఘ వృథావ్యథ ల్గనకు మాఢ్యుల చెంత ధరింపు ధైర్యమూ
నిన ఘటికెచ్చునే జలము నీరధి ముంచిన నూత ముంచినన్.

ఉ. కారణ మింత లేకొకరిఁ గాంచినఁ గిన్కవహించు టాత్మని
ష్కారుణికత్వ మొందుటొరు కాంతఁ దలంచుట లన్యవిత్తము
ల్గోరుట బంధులు న్సుజనులు న్గను మేలు సహింపకుండుటల్
క్రూరవిచారులౌ నరులకున్ మృషగాదు స్వభావసిద్ధముల్.

చ. లలితకళావిలాససమలంకృతుఁడైనను దుర్జనుండు చెం
తలవసియింపఁగాఁ దగఁ డనర్ఘుఁడు వానిఁద్యజింప నేతగున్
గలితనవారుణారుణధగద్ధగితోరుఫణామణిప్రభల్
గల వని చెంత నున్న భయకంప మొనర్పదె సర్పమేరికిన్.

చ. త్రప జడవృత్తి సద్వ్రతము దంభము శుద్ధతమైదుబంకు ని
ష్కృపుఁడు గురుండు బుద్ధిప్రియరీతులు వల్కుట దైన్యవృత్తి తే
జపుఁ బన గర్వమౌ స్థిరుఁడశక్తుఁడు వక్త బహుప్రజల్పుఁడం
చెపుడును నిందసేయు ఖలుఁ డే సుగుణంబిఁక వాఁడు మెచ్చునో.

చ. అవగుణ మేల లోభ మొనయన్ గొల లేటికి గొండెమున్న స
త్యవచన మున్న నేల తప మాత్మశుచింగనఁ దీర్థమేల మే
లవు సుజనత్వ మేల సుగుణాళి మహాత్వమె చాలు సొమ్ము లే
ల విభవ మేల విద్యప్రబలన్ సడిఁజెందిన మృత్యువేటికిన్.

చ. పగలిటఁ గాంతిలేని శశిప్రాయము దేఱిన భామ పద్మినిం
దగులమి రిత్తయౌఁగొలన నక్షరరూప వదాస్యమున్ ధనా
శగల ప్రభుండు లేమి ననిశంబుఁ గృశించుబుధుండు భర్తయో
లగమున నుండు సూచకుఁ డిలన్ విడఁగూడని సప్తశల్యముల్.

ఉ. ఆతత చండకోప దహనాక్షయ రూక్ష కటాక్షులైన ధా
త్రీతల నేతలందుఁ గలదే తనవారును ప్రీతి తప్పినన్
ఘాతయ సేయఁ జాతురధికత్వరమందెడు వహ్ని వ్రేల్చుఁ హో
హోత నటంచు సంటుకొన నోరిచి శీతల వృత్తిఁ జూపునే.

ఉ. ఊరక యున్న మూగ వచనోద్ధతి జూపిన గొంటుచేరువన్
జేరిన దంట దవ్వుల వసించినచో నసమర్థుఁ డోర్పుతో
నోరిచి కొన్న భీరుఁడు దురుక్తులు సైచిన జాతిహీనుఁడం
చాఱడి బెట్టు రాజవశమా నృపసేవ యగత్య మేరికిన్.

చ. సకలబలావళిన్ బ్రియ మొనంగఁ బ్రకాశ మొనర్చి హెచ్చి పా
డికిఁ జొరలేక తాముసు ఘటించినదుష్టతమాధకక్రియా
ప్రకరము లన్నియున్ మఱచి భాగ్యముచే సిరిఁజెఁగి సర్వదా
మకు డగుదుష్టదృష్టిఁ బడి సౌఖ్యము లెవ్వరు గందు రిమ్మహిన్.

ఉ. హెచ్చిలుఁ దొల్తఁ బిమ్మటక్షయించును రేపటిపూఁటనీడ నాఁ
గుచ్చితుచెల్మి దొల్తఁగడుగొంచమ యైమఱి మీఁద హెచ్చుచున్

వచ్చు వివేకిమచ్చిక ధురీణంబుగ మాపటిపూటనీడ నా
నిచ్చలు నిత్తెఱం గెఱింగి నెయ్యము సేయదగు న్వివేకితోన్.

ఉ. నీరముఁ బూరి సంతసము నిచ్చలు జీవనమై పొసంగ నె
వ్వారికిఁ గీడు సేయక ప్రివర్తులు మీనమృగార్యులందు ని
ష్కారణవైర మూనెదరు కష్టులు దాశకిరాతసూచకుల్
వారిజగర్భుకట్టడయొ వారిదయారహితస్వభావమో.

చ. వరగుణరీతి బ్రీతి గురుపట్ల వినీతి బుధాప్తి వాంఛయున్
దఱచుగ విద్య నాస్థయు సధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చ భక్తి మతినిగ్రహశక్తియు దుష్టసంగమం
దరతియు గూర్చి యొప్పెడుమహాత్ములఁ గూర్చినమస్కరించెదన్.

ఉ. ఆపదలందు ధైర్యము మహాభ్యుదయంబున నోర్పు ప్రౌఢవా
చాపటిమంబు రచ్చలను సంగరరంగమున న్బరాక్రమా
టోపము కీర్తి నిచ్చయుఁ గదున్ వ్యసనంబు శ్రుతిన్ దలిర్ప బ్రి
జ్ఞాపరు లొప్పుచుందు రివి సాజములై తమయందు బొందఁగన్.

చ. కరమున శ్లాఘ్యదాన మెసఁగన్ దల శ్రీగురుపాదవందనం
బారయ ముఖంబు సత్వరమఁ బూంజయాన్పదవృత్తి బాహులన్
మెఱయ మహోచ్ఛవృత్తి మదిమించ శ్రుతంబు శుతిద్వయిన్ దగన్
సిరులు వినా విభూషలుగఁ జేయుదు రీగుణముల్ మహామహుల్.

చ. ఒకరిధనంబుఁ గోర కనృతోక్తులు వల్కక వధ్యునైనఁ జం
పక తగువేళ నీవి కలమాత్రము మానక నన్యుఁ గూర్చి ప
ల్కక గురుభక్తి వీడ కతికాంక్షలఁ గూడక భూతమైత్రిబా
యక సరుఁ డున్న మంచితెరువంచు శ్రుతుల్ స్మృతులెంచు నావుడున్

ఉ. సంపదఁ గన్నవేళ గుణశాలులచిత్తము, గ్రూరవృత్తి వ
ర్తింపక నూత్నవల్లవశిరీషను నుత్పలకోమలస్థితిన్
సొంపు వహించు నాపదలు సోఁకినవేళ విశాలశైలని
ష్కంపతటస్థలస్ఫురదఖండశిలాకృతిఁ గర్కశంబగున్.

చ. నయగతిఁబ్రీతి ప్రాణములు నాశిలినన్ మలినత్వ మింతలే
మియు ఖలు లన్నఁ జేరమియు మిత్రుల నొచ్చియువేడఁబోని యు
న్కియు వెతలందుఁ దాల్మియు మనీషులజాడ మెలంగుటల్ బుధా
శయములు కత్తిమీద పెనుసాము లి వెవ్వరిచేత నేర్చిరో.

ఉ. ఎంతయు దాముగుప్తముగ నిత్తురు సజ్జను లిల్లు జేర బూ
జింతురు ప్రీతి జేసినది సెప్పరు మేల్ సభ నెంతు రన్యమె
ప్పింపన కుగ్గడింతు రసయిందురు శ్రీగలగర్వ మంచిత
స్వాంతులు కత్తిమీదిపెనుసాము లి వెవ్వరిచే నెఱింగిరో.

చ. బలువుగఁ గ్రాగుసయ్యినుముపైఁ బడతోయకణంబు నాశిలున్
బొలుపరి తామరాకుపయి ముత్యపురూపున నిల్చుఁగొంతసే
పల జలబిందువే యుషధియందలిశక్తిని బ్రాలి ముత్యమై
మలయును దత్సమం బధమమధ్యమనుత్తమ సఖ్యముల్ క్రియల్.

చ. తగుఁడవళ్ళఁ దండ్రికి ముదం బొదలించినవాడె పుత్రుడున్
మగనికి సంతసం బెసగ మక్కువ జూపినదే పురంధ్రి ప్రే
మ గలిగి కల్మిలేముల సమంబుగ వర్తలువాఁడె మిత్రు డీ
ముఁగురు లభింతు రచ్ఛమతి మున్ సుకృతంబు లొనర్చువారికిన్.

చ. ఒరులకు నమ్రులై ఘనత నొంది పరస్తుతి నాత్మసద్గుణ
స్ఫురణ వెలార్చి యన్యుపయి బూనియు స్వార్థములుద్వహించి ము

ష్కరుల దురుక్తి యుక్తు లతిశాంతిని మార్చి తదార్తి గాదు లై
యురు దగుచర్యల న్మెలఁగు నార్యులు పూజ్యులు గారె యేరికిన్

చ. ఫలముల బిక్కటిల్లియును బాదపముల్ గను నమ్రభావముల్
జలధరపంక్తి దవ్వుల నెసంగియు నమ్రత నిచ్చు దోయముల్
గలిమిఁ జెలంగియుర్ ఘనులు గర్వముఁ జెందక యుందు రింతయున్
దలఁప బరోపకారులగు ధన్యులకైన స్వభావకృత్యముల్.

చ. చెవు లురుకుండలద్యుతులచేతను గాదు శ్రుతి న్వెలుంగు ర
త్నవలయయుక్తిఁగాదు కయి దానముచేఁ జెలఁగున్ దయామతిన్
సవు రగువారిదేహములు చందనకుంకుమరచ్చచేతఁ గా
దవనిఁ బరోపకారమహిమాతిశయంబునఁజాల శోభిలున్.

చ. జలజపరంపరన్ సురుచిసంపద నింపునినుండు కైరవో
త్పలనికరంబుల స్గరము భాసిలఁ జేయుసుధాంశుఁ డంబుదా
వళి తనయంతఁ దా గురియు వర్షము హర్షముఁ జెంద లోక మి
ట్లలఘుమతుల్ స్వయంగతపరార్థహితుల్ సుకృతుల్ దలంపగన్.

చ. ఒరులపనుల్ ఘటి తురు నిజోద్యమముల్ద్యజియించి యుత్తముల్
పరులపనుల్ స్వకార్యములుఁ బాయక పూనుదు రుర్వి మధ్యముల్
పరహితముల్ స్వజార్థరతిభగ్న మొనర్తురు మర్త్యరాక్షసుల్
పరహిత మూరకే చెరచు పామరు లెవ్వరొతోప దాత్మకుల్.

ఉ. పాపము సేయనీడు హితపద్ధతిఁ గూర్చు రహస్యమా
దాపను జూచు సద్గుణవితానము లంద తెఱుంగ నెంచు దా
నాపద వచ్చి న్వీడుప డక్కఱవేళల నిచ్చు దీర్చు సం
తాపము మంచిమిత్రుడని తద్గుణముల్ బుధు లెంతు రెంతయున్.

చ. తను గలసెన్ జలంబు లని దానికి బాల్ స్వగుణంబొసంగి వెం
టనె యిది గావఁగాబడునెడన్ జల మౌర్వ్యత కాకనింకె న
య్యనుగు విపత్తు సైపక మహాగ్ని బడంగ దొడంగె బాలు గ్రి
క్కున జలమంతలోఁ గలయ గ్రమ్మతె నిట్టివిసాధుమైత్రముల్.

ఉ. ఇందె శయించినాఁడు కమలేశ్వరుఁ డిందె వసించె దద్విప
ద్బృందము లిందె చెందె శిఖరిచ్ఛటలున్ శరణంబు బాడబం
బుం దగి నిందె యుందె ఘనపుష్కలముఖ్యము లున్నవద్దిరా
యొందున గాన మెంతబరు పీడఁధీంద్రుని మేను వూనెడిన్.

ఉ. ఆతతలోకధారిచరమాంగలసత్కమఠేంద్రుఁ డొక్కఁడే
జాతుఁడు జన్మ మన్న ధ్రువజన్మమె సద్గ్రహచక్రవర్తన
స్ఫీతతక్రిందమీఁద హితశీలురు గానిజముల్ వృథాచ్ఛదా
జ్జాతభవాండ భాండఫలజంతుసముల్ మృతజాతు లేటికిన్.

ఉ. ఆస నడంపు మాను క్షమ యాపకు గర్వము నాడు సత్యమే
దోసము సేయఁబోకుము బుధు ల్సనుతో్రవనె పొమ్ము విద్వదు
త్థాన మొనర్పు ముగ్రరిపులన్ శమియింపు వహింపు కీర్తి పం
తా్రసులఁ బ్రోవుసద్గుణము నాఁపుమివే కద సాధుకృత్యముల్.

మనసులు వాక్కు లంగములు మానితపుణ్యసుధాప్రపూర్ణతం
దనరనిజోపకారు లుదితత్రిజగజ్జనులై పరు ల్పరిం
చినపరమాణుమాత్రగుణశీలము లద్రులు చేసి హర్షతో
యనిధుల నోల లాడుచు మహామహు లుందురు కొంద ఱిద్ధరన్.

పరుఁడు ప్రబోధకుం డశని ఘోరభువా లమరుల్ స్వసైనికుల్
[illegible] ఏబభరి ఘోర నవ [illegible] ధు ద [illegible]

ట్లరు దగుబల్మి గల్గియు బలారి బలా రిపుధాటి కోడఁడే
శరణము దైవమే పురుషశక్తి పృథా యది యేల కాల్పనే.

చ. అనువుల నాసగ్రుంగ దను వఱియుఁ బెద్ద మనుంగ సంద్రియో
ల్లసన మణంగ నాకట నలంగుచు నోటన రేయిఁయెల్క బె
ట్టెసరఁగ దానవస్థలరి డిగ్గన లోగొను భోగి తత్సువన్
వెస జను దైవ మిడునా క్షయవృద్ధుల స్వస్థత నుండుటే జనుల్.

ఉ. లేవడి బొందియుఁ వెతల లీవఁతఁ బొందియు లేచు గ్రక్కునన్
దైవబలంబునన్ బుధుఁ డుదారతఁ గందుక వృత్తిహత్తిదు
ర్భావుఁడు తద్విధంబున వి[illegible]ద్దవచ్చిన నొచ్చి నాశిలున్
లేపక మంటిముద్ద ఘటించి జడి గొట్టి యణంగుకై వడిన్.

చ. వడి నెద యెడ బట్టలవాఁ డొకఁ డెండను నెత్తి మండ నల్
గడలను నీడచో టరసి కానక దవ్వుల తాటిచెట్టు గ
న్పడఁ జని క్రింద నిల్వ నలపండు పడన్ దల బ్రద్దలయ్యె నె
య్యెడలకుఁ జన్న దైవహతు నించుక డించక ముంచునాపదల్.

చ. గజభుజగంబులన్ బలుఖగంబులఁ గట్టుట సూర్యచంద్రులన్
గజబిజి చేసి దుర్గ్రహము కౌర్యమున న్గబళించియేచుటల్
ఋజుమతు లౌ మహాత్ములు దరిద్రత వేగుట జూచి యయ్యయో
నిజగతి నెంత చేసె నతినిష్ఠుర దైవమటంచు గుందుచున్.

చ. సరసగుణాద్యశేషగుణసంపద నిల్వ నిధాన మౌ మహా
పురుషశిఖామణిన్ భువికి భూషణరాజముగా సృజించి య
త్తెఱఁ క్షణభంగురంబుదను యని నొనర్చినయేని యేటి నే
ర్పరి విధి యాతఁ డూనినయపండితభావము కాక [illegible]

అతులసుధారసైక విధియై సకలౌషధు లేలునాథుఁడై
శతభిషగన్వితోద్గమనసంభృతుఁడై శివమౌళిభాగలం
కృతమతియై వెలుంగు శశి యొప్పుడుఁ బాయఁడు రాజయక్ష్మ హా
హతవిధిపాక మేదొరలకైనను దాఁట నలంఘ్యమేకదా!

హతవిధి యస్మత్కులాలవరుఁ డాత్మయునం దగు సృష్టికిన్ మహో
ద్ధతిఁగొని ముద్ద చేసి వ్యధ యన్ పృధుచక్రముఁ జేర్చి యాపద
న్నతఘనదంతఘాటన మనంబును బల్మిఁ ద్రిప్పుచున్నవాఁ
డతఁ డిఁక నేమి సేయునో కదా చెలికాడ వెఱుంగవేమియున్.

పతివిధి యేమి యెవ్వనికిఁ బాలిట మొసఱ్చునొ వచ్చు సంతతం
బతనికి నిచ్చుసంశ్రియ మహాశ్రియముల్ గుఱి గాపు సర్వది
క్ప్రతతులు నిండి మేఘములు ప్రత్యహముం గురియంగ నేయునీ
ప్సితములు గల్గె ద్విత్రిజలబిందువులే కద చాతకాళికిన్.

అంబుజబాంధవుం డహరహంబును దగ్గఱివారి గూడి యే
యంబరఖండ మూని తిరుగాడుచునుండును గ్రుంకుదాఁక న
య్యంబరఖండ మొందియె సుధాంశుఁడు ద్రిమ్మరు రాత్రు లెల్లదే
వంబె ఘటించినన్ గడువవచ్చునె దుర్గతి యెంతవారికిన్.

ఉరుగణయోగి భర్తృహరి చమత్కృతిసంఘటింపఁగాఁ
గరము దనర్చునీతిశతకం బది పట్టి తెనుంగుబాసచేఁ
దిరముగఁ జెప్పెఁ బుష్పగిరితిమ్మన చంపకమాలికాపరం
పరలు శివాంఘ్రిపూజలుగఁ బండితు లెంతయు సంతసింపగన్.

క. ఈ కావ్యము లిఖియించినఁ
జేకొని చదివినను వినిన శిష్టుల కెల్లన్
శ్రీకంఠుఁ డిచ్చుఁ గరితుర
గా కల్పానల్ప సురిచి రాయుష్యంబుల్.

పుష్పగిరి తిమ్మ కవికృత

నీ తి శ త క ము

సంపూర్ణము.

శారదాముద్రాక్షరశాల, రాజమండ్రి—1988.